శ్రీ Communications

# ఆంధ్రప్రదేశ్ సామాజిక, ఆర్థిక సర్వే 2009-10


సంకలనం

**డి.వి.రఘురాం**

ఎం.ఏ, పిజిడిహెచ్ఆర్ఎం, డిటిఈఎం

9290010274, 9030893956

# ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ఒక సమీక్ష

ఆంధ్రప్రదేశ్ సహజ వనరులతో పాటు, మానవ వనరులలోనూ సుసంపన్నమైంది. అనేక రకాలైన సామాజిక, ఆర్థికపరమైన సానుకూలతలు రాష్ట్రానికి ఉన్నాయి. 275.04 లక్షల హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణంతో దేశంలో 8.37 శాతం భూభాగాన్ని ఆక్రమిస్తూ వైశాల్యం రీత్యా దేశంలో నాలుగో అతిపెద్ద రాష్ట్రంగా ఉంది. 2010 మార్చి 1 నాటికి 8.40 కోట్ల జనాభాతో దేశంలో జనాభా రీత్యా ఐదవ అతిపెద్ద రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తన ఘనతను చాటుకుంటోంది. మొత్తం నికర సాగుయోగ్యమైన భూమి 102.39 లక్షలు హెక్టార్లు ఉన్నట్లు అంచనా. ఇది మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 37.2 శాతం. అదే విధంగా రాష్ట్రంలో 63.8 లక్షల హెక్టార్ల మేర అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 23.2 శాతం మేర అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్రం దేశంలోనే రెండవ అతిపొడవైన (974 కి.మీ.) సముద్ర తీరరేఖను కలిగి ఉంది. రాష్ట్రంలోని మొత్తం నదీ వ్యవస్థ యొక్క ఉపరితల నీటి పరిమాణం 2,764 శతకోటి ఘనపుటడుగులు. ఇందులో 75 శాతం నీరు నదీ జలాల ద్వారానే లభ్యమవుతోంది. భారతదేశంలో నదీ జలాలచే సుసంపన్నం చేయబడిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి.

**ఆర్థిక వ్యవస్థ :**

ఆరు దశాబ్దాలలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ పడుతూ లేస్తూ నేడీ స్థితికి చేరుకుంది. స్వాతంత్ర్యానంతరం భారతదేశ ఆర్థిక వ్యవస్థలాగానే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ కూడా 1980 నుండి వేగవంతంగా పురోభివృద్ధి సాధిస్తోందని నిపుణులు సైతం అంగీకరిస్తారు.

1980లలో దేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో వృద్ధి 5.68 శాతంగా నమోదు కాగా, రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి) 3 శాతం వృద్ధి సాధించింది. అయితే 1990వ దశకం మధ్యలో వృద్ధిరేటు పడిపోనారంభించింది. 1995-2002 మధ్య దేశ జిడిపి సగటున 6.13 శాతం వృద్ధి సాధించగా, రాష్ట్ర జిఎస్‌డిపి వృద్ధిరేటు సగటు 5.67 శాతానికి పడిపోయింది. ఏదేమైనప్పటికీ అనేక ప్రధాన రంగాలలో 10వ పంచవర్ష ప్రణాళిక మధ్య కాలంలో చేపట్టిన కొన్ని సంస్కరణల వల్ల జాతీయ స్థాయి వృద్ధి రేటును చేరుకునే దిశగా ముందుకు సాగుతోంది. ఈ ప్రణాళిక కాలంలో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 7.65 శాతం కాగా, రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి) 7.42 శాతం వృద్ధి సాధించింది. దేశీయ స్థూల దేశీయోత్పత్తి కంటే రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు కొంచెం తక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించినప్పటి నుండి పంచవర్ష ప్రణాళికల్లో సాధించిన అత్యధిక వృద్ధిరేటు ఇదేనని చెప్పవచ్చు. 9వ ప్రణాళిక (1997-98 నుండి 2001-02) కాలంలో గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ (జిఎస్‌డిపి) 5.59 శాతానికి జరిగింది. పదవ ప్రణాళిక (2002-03 నుండి 2006-07)లో 8.33 శాతానికి వృద్ధి చెందింది.

**స్థూలార్థిక సగటులు :**

2004-05 నుండి 2008-09 కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడింది. ఇదేకాలంలో దేశ ఆర్థిక వ్యవస్థ 8.47 శాతానికి పెరగగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 9.07 శాతం వృద్ధి చెందింది. 2008-09 సత్వర అంచనాల ప్రకారం 1999-2000 స్థిరధరలలో జిఎస్‌డిపి రూ.2,51,431 కోట్లుగా అంచనా వేయగా ఇది 2007-08 (తాత్కాలిక అంచనాల)లో రూ.2,39,372 కోట్లుగా నమోదైంది. వృద్ధిరేటు 5.04 శాతంగా నమోదైంది. ఇందులో ప్రాథమిక రంగం 1.20 శాతం వృద్ధి సాధించగా, ద్వితీయ రంగం 0.22 శాతం, గౌణరంగం 9.58 శాతం వృద్ధిని సాధించాయి. ప్రస్తుత ధరల వద్ద రాష్ట్ర తలసరి ఆదాయం 2008-09 సత్వర అంచనాల ప్రకారం రూ.40,902 లకు చేరుకుందని అంచనా వేశారు. తాత్కాలిక అంచనాల ప్రకారం 2007-08లో సాధించిన తలసరి ఆదాయం రూ.35,600 కంటే ఇది 14.89 శాతం అధికం కావడం విశేషం. 1999-2000 స్థిరధరల వద్ద రాష్ట్ర తలసరి ఆదాయం 2007-08లో రూ.26,229 నుండి 2008-09 నాటికి 4.32 శాతం వృద్ధిచెంది రూ.27,362కి చేరింది.

**పబ్లిక్ ఫైనాన్స్ :**

రాష్ట్రం యొక్క సొంత పన్నుల ద్వారా వచ్చిన రెవెన్యూ వనరుళ్ల 2007-08 సం॥తో పోలిస్తే 2008-09 సంవత్సరానికి 16శాతం పెరిగి రూ.33,358 కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరు అమ్మకపు పన్ను. రాష్ట్ర సొంత పన్నేతర రెవెన్యూ 2007-08తో పోలిస్తే 2008-09సం॥రానికి 37శాతం పెరిగి రూ.9,683 కోట్లకు చేరింది. దీని ద్వారా 2008-09 ఆర్థిక సంవత్సరంలో రూ.21,852 కోట్ల రూపాయల ఆదాయం

పొందగా, 2007-08లో రూ.19,026 కోట్లు వసూలయింది. ఈ ఏడాది కాలంలో రాష్ట్రం అమ్మకపు పన్ను వసూళ్లలో 14.85 శాతం వృద్ధి సాధించింది. 2008-09 సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.75,264 కోట్లు రూపాయలు కాగా, అందులో మూలధన వ్యయం 13.77 శాతం ఉంది.

**ప్రజాపంపిణీ వ్యవస్థ :**

2009 మార్చి 31 నాటికి రాష్ట్రంలో మొత్తం 43,060 చౌకధరల దుకాణాలు ఉండగా, ఇందులో 6,947 పట్టణ ప్రాంతాల్లో, 36,113 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి.

**వాతావరణ పరిస్థితులు :**

రాష్ట్రం పొందే వార్షిక వర్షపాతంలో 70 శాతం నైరుతి రుతుపవనాల ద్వారానే పొందుతోంది. 2009-10 నైరుతి రుతుపవన కాలంలో రాష్ట్రంలో 454 మి.మీ. సాధారణ వర్షపాతం నమోదయింది. ఇది సాధారణ వర్షపాతం 624 మి.మీ. కంటే 27 శాతం తక్కువ. ఈశాన్య రుతుపవనాల కాలంలో సాధారణ వర్షపాతం 224 మి.మీ. వర్షపాతం కాగా, 2009-10లో 185 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదయింది. ఇది సాధారణ వర్షపాతం కంటే 17శాతం తక్కువ.

**వ్యవసాయం 2009-10 ముందస్తు అంచనాలు :**

2009-10 అంచనాల ప్రకారం ఆహార ధాన్యాల సాగు విస్తీర్ణం 2008-09 కంటే 42.73 లక్షల హెక్టార్ల తక్కువ. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2008-09 సంవత్సరం కంటే 105.82 లక్షల టన్నులు తక్కువ. బియ్యం ఉత్పత్తి 2008-09 కంటే 83.80 లక్షల టన్నులు తక్కువని అంచనా వేశారు. 2009-10 ఖరీఫ్ ప్రకారం 2008-09 కంటే బియ్యం సాగు విస్తీర్ణం 28.03 లక్షల హెక్టార్లు తక్కువని అంచనా.

**పంటల భీమా :**

జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఏఐఎస్) కింద 2009-10 రబీ సీజన్‌లో 11 పంటలకూ బీమా కల్పించగా, 2009 ఖరీఫ్ సీజన్‌లో 20 పంటలకు బీమా సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం గ్రామం యూనిట్‌గా 2008 సీజన్ నుండి 22 జిల్లాల్లో ఒక ప్రధాన పంటకు భీమాను అమలు చేస్తున్నారు. ఎన్ఏఐఎస్ కాకుండా వాతావరణ ఆధారిత పంట భీమా పథకాన్ని గుంటూరు జిల్లాలో మిర్చి పంటకు పైలెట్ ప్రాజెక్టుగా 2009 ఖరీఫ్ సీజన్‌లో ప్రవేశపెట్టారు.

**సహకారం :**

రాష్ట్రంలో 2,940 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఎసిఎస్) పని చేస్తున్నాయి. పిఎసిఎస్‌లోని రైతు సభ్యులకు 35.25 లక్షల కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేసారు. వీటి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ 2009-10 ఆర్థిక సంవత్సరంలో సొసైటీల ద్వారా రైతులకు 2788.54 కోట్లరూపాయల పంట రుణాలను అందజేసింది.

**పండ్ల తోటలు:**

రాష్ట్రంలో విభిన్న వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలు ఉన్నాయి. దీనికనుగుణంగానే రాష్ట్రం విభిన్న రకాల పండ్ల తోటలకు ఆలవాలంగా నిలిచింది. పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, దుంపకూరలు, తోట పంటలు, పూల తోటలకు ప్రసిద్ధి గాంచింది. 2008-09లో 19.89 లక్షల హెక్టార్లలో పండ్లతోటలను సాగుచేస్తున్నారు. పండ్లతోటల సాగు విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో మొదటి స్థానంలో, ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో, సాగు విస్తీర్ణంలో మూడవ స్థానంలో ఉంది. మామిడి, బత్తాయి, నిమ్మ, బొప్పాయి, ఆయిల్‌ఫామ్, టమాట ఉత్పత్తిలో మొదటి స్థానంలో సపోటా, ఉల్లి, ద్రాక్ష, దానిమ్మ ఉత్పత్తిలో నాలుగోస్థానంలో ఉంది. 2008-09లో రూ.2,111.30 కోట్ల విలువ చేసే 1.70 లక్షల టన్నుల పండ్లతోటల ఉత్పత్తులను రాష్ట్రం నుండి ఎగుమతి చేశారు.

**పశుసంపద :**

రాష్ట్రంలోని పశువుల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు 22 వెటర్నరీ పాలిక్లినిక్స్, 3 సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ హాస్పిటల్స్, వెటర్నరీ ఆసుపత్రులు, 1,826 వెటర్నరీ డిస్పెన్సరీలు, 42 మొబైల్ వెటర్నరీ క్లినిక్‌లు, 3,110 గ్రామీణ పశువైద్యశాలలు ఉన్నాయి. సమగ్ర నమూనా సర్వే ప్రకారం 2009-10 సంవత్సరంలో రాష్ట్రంలో మొత్తం 47.59 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి. 8934 మిలియన్ గుడ్లు, 3.14 లక్షల మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తి జరిగింది.

**మత్స్యసంపద :**

ఉప్పునీటి రొయ్య, మంచినీటి పెద్ద రొయ్యల ఉత్పత్తిలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. మంచినీటి చేపల ఉత్పత్తి రెండవ స్థానంలో నిలిచిన రాష్ట్రం మొత్తం సముద్ర చేపల ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉంది. 2009-10లో రాష్ట్రంలో 6.88 లక్షల టన్నుల చేప, రొయ్యల ఉత్పత్తి జరిగింది. ఇది భారతదేశపు మొత్తం సముద్రపు ఎగుమతుల ద్వారా ఆర్జించిన దానిలో 40 శాతం వరకు ఉంటుంది.

## అటవీ సంపద :

రాష్ట్రంలో 63,814 చ.కి.మీ.ల మేర అడవులు విస్తరించి ఉన్నాయి. ఇవి రాష్ట్రం మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో 23.2 శాతం ఉంటాయి. 2008-09 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి అటవీ ఉత్పత్తుల ద్వారా 87.19 కోట్ల రూపాయలు, 2009-10లో 42.92కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 8,499 వన సంరక్షణ సమితులు ఉన్నాయి. వీటి ద్వారా 23.94 లక్షల హెక్టార్ల అటవీ భూములను పరిరక్షిస్తున్నారు. మరో 6.66 లక్షల హెక్టార్ల ధ్వంసమైన అడవులను పునరుద్ధరిస్తున్నారు.

## పట్టు సాగు :

పట్టు పరుగుల పెంపకం రాష్ట్రంలో లక్షలాది మందికి, ప్రత్యేకించి మహిళా శ్రామికుల్లో 60శాతం ఉపాధి కల్పిస్తోంది. పట్టు ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో రెండవ స్థానంలో ఉంది. 2009-10లో రాష్ట్రం 6,698.59 మెట్రిక్ టన్నుల పట్టు గూళ్లను, 5,526 మెట్రిక్ టన్నుల ముడి పట్టును ఉత్పత్తి చేసింది. పట్టు సాగు ద్వారా రాష్ట్రంలో 4.19 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు.

## మార్కెటింగ్ :

రాష్ట్రంలో మొత్తం 317 మార్కెట్ కమిటీలు, 891 నోటిఫైడ్ మార్కెట్లు ఉన్నాయి. వీటి ద్వారా 2008-09లో రాష్ట్ర ప్రభుత్వానికి 184 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

## పరిశ్రమలు మరియు కార్మికులు :

1991 ఆగస్ట్‌లో ఇండస్ట్రియల్ పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత 2009 సెప్టెంబర్ 30 వరకు 6, 689 ప్రతిపాదనలతో కూడిన రూ.4,37,925 కోట్ల విలువ గల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 11,13,817 మందికి ఉపాధి లభించింది. ఈ ప్రతిపాదనలలో 2,931 ప్రతిపాదనలు రూ.54,786 కోట్లతో 4,37,344 మందికి ఉపాధి కల్పిస్తూ ఉత్పత్తి ప్రారంభించాయి.

సింగిల్ విండో చట్టం ప్రారంభించినప్పటి నుండి 70,302 క్లియరెన్సులలో 40,129 యూనిట్లు (మైక్రో, స్మాల్, మీడియం అండ్ లార్జ్ యూనిట్లు) రూ.2,32,958 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలతో 2009 సెప్టెంబర్ 30 నాటికి 9,40,869 మందికి ఉపాధి కల్పించాయి. 2009 సెప్టెంబర్ 30 నాటికి 2009-10 సంవత్సరంలో 3,164 మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్థాపించబడి రూ.1,776 కోట్ల పెట్టుబడితో 66,270 మందికి ఉపాధి కల్పించాయి. 103 స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ఈజడ్)లకు అనుమతి లభించగా, వాటిలో 73 ఎస్ఈజడ్‌లను నోటిఫై చేసారు. నోటిఫై చేసిన వాటిలో 40 ఎస్ఈజడ్‌లు ఇప్పటికే పనులు ప్రారంభించి 36,269 మందికి ప్రత్యక్షంగా, 19,507 మందికి పరోక్షంగా, మొత్తం 54,776 మందికి ఉపాధి కల్పించడం జరిగింది.

2006-07లో 29 స్టేట్‌లెవల్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మొత్తం టర్నోవర్ రూ.25,320.64 కోట్లు, కాగా, వీటిలో 18 స్టేట్ లెవల్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లు రూ.756.71 కోట్లు ఆదాయం సంపాదించాయి.

మౌలిక వసతుల కల్పన, ఆకర్షణీయమైన విద్యుత్ టారిఫ్‌లతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సరళీకరణ విధానాల ద్వారా రాష్ట్రంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రాక క్రమేణా పెరుగుతోంది. 2005 జనవరి నుండి 2009 సెప్టెంబర్ నాటికి రూ.16,178.95 కోట్ల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి.

పారిశ్రామికోత్పత్తి సూచి సంఖ్య (ఐఎన్ఐపి) 2009(ఏప్రిల్-అక్టోబర్) మధ్య కాలంలో అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోల్చుకుంటే 3.9 శాతం వృద్ధి సాధించింది.

## ఖనిజాలు :

రాష్ట్రం ప్రధాన ఖనిజాల ఉత్పత్తి, ఉత్పత్తి చేసిన వాటి విలువలో దేశంలోనే రెండవ స్థానంలో ఉంది. మైనర్ ఖనిజాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం. మైనింగ్ ద్వారా రాష్ట్రం 1754.51 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జిస్తోంది.

2008-09 కాలంలో రాష్ట్రం 100 నుండి 110 మిలియన్ టన్నుల పారిశ్రామిక ఖనిజాలు, 200 మిలియన్ క్యూబిక్ మీటర్ల రాళ్ళు, బిల్డింగ్ మెటీరియల్‌ను ఉత్పత్తి చేసింది. రాష్ట్రం బైరైట్స్, లైమ్‌స్టోన్ ఉత్పత్తిలో దేశంలో ప్రథమ స్థానంలో ఉంది. దేశ ఖనిజ ఉత్పత్తిలో రాష్ట్రం 9 నుండి 10 శాతం అందిస్తోంది. 2008-09లో దేశ ఖనిజ విలువ ఉత్పత్తిలో రూ.15,966 కోట్ల విలువగల సహకారాన్నందించింది.

## వాణిజ్యం-ఎగుమతులు:

రాష్ట్రం నుండి 2007-08లో 57,343 కోట్ల రూపాయల విలువైన ఎగుమతులు జరగగా, 2008-09 నాటికి 16.31 శాతానికి పెరిగి 66,698 కోట్ల రూపాయలకు పెరిగాయి. ఔషధాలు, ఫార్మాస్యూటికల్స్, తోలు, సముద్ర ఉత్పత్తులు, వ్యవసాయ మరియు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు అధికంగా ఎగుమతువుతున్నాయి. 2008-09లో మొత్తం ఎగుమతులలో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 50శాతానికి పైగా ఆక్రమించాయి.

### సాగునీరు :

వెనుకబడిన, కరువు ప్రాంతాలలో సాగునీటి వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. 86 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞాన్ని ప్రారంభించింది. ఇందులో 44 మేజర్, 30 మీటియం, 4ఫ్లడ్ బ్యాంక్స్, 8 ఆధునీకరణ ప్రాజక్టులున్నాయి.

మైనర్ ఇరిగేషన్ మరియు ఏపిఎస్ఐడిసితో కూడిన జలయజ్ఞం ప్రాజెక్టుల వల్ల 2004-05 నుండి 2008-09 వరకు 19.96 లక్షల ఎకరాలకు నీటి వసతి మరియు 3.08 లక్షల ఎకరాల స్థిరీకరణ (మొత్తం 23.04 లక్షల ఎకరాలు) కల్పించారు.

2006-07 రిఫరెన్స్ సంవత్సరంగా నిర్వహించిన 4వ మైనర్ ఇరిగేషన్ సెన్సస్ ప్రకారం రాష్ట్రంలో 20.06 లక్షల మైనర్ సాగునీటి వనరులు ఉన్నాయి.

### విద్యుత్ :

1959 నుండి 2009 సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థాపక సామర్థ్యం 213 నుండి 13986.89 మెగావాట్లకు పెరిగింది. విద్యుత్ వినియోగదారుల సంఖ్య 27 లక్షల నుండి 212.27 లక్షలకు పెరిగింది. 2009 సెప్టెంబర్ చివరి నాటికి 3,880 సబ్‌స్టేషన్లు 6,93,584 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ్ యోజన పథకం క్రింద 2005-06 నుండి 2009-10 నాటికి 13,066 ప్రాంతాలను, 25,32,351 గ్రామీణ గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు.

### రహదారులు :

రాష్ట్రం గుండా 15 జాతీయ రహదారులు 4,648 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. రోడ్లు మరియు భవనాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 69,051 కిలోమీటర్ల రహదారులు విస్తరించి ఉన్నాయి. ఇందులో 10,519 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు, 32,170 కిలోమీటర్లు జిల్లా ప్రధాన రహదారులు, 21,714 కిలోమీటర్లు గ్రామీణ రహదారులు ఉన్నాయి. వీటికి తోడు 1,29,317 కి.మీ.ల మేర పంచాయతీరాజ్ రోడ్లు విస్తరించి ఉన్నాయి. ఆర్ అండ్ బి రిఫరెన్స్ ప్రకారం రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్ ఒక చదరపు కిలోమీటర్‌కు 0.23 కి.మీ. మరియు 1000 మంది జనాభాకు 0.86 కి.మీ.లు ఉంది.

### రవాణా :

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రోడ్డు రవాణా కీలకపాత్ర పోషిస్తోంది. ఆర్‌టిసి బస్సుల సంఖ్య 2009 సెప్టెంబర్ చివరి నాటికి 21,390 ఉన్నాయి. బస్సు, సిబ్బంది నిష్పత్తి 6.04, ఉద్యోగుల ఉత్పాదకత 2008-09, 2009-10 సంవత్సరాల మధ్య 58 కి.మీ.ల నుండి 60 కి.మీ.లకు పెరిగింది. ఎపిఎస్ఆర్‌టిసి 7 జోన్లు, 23 రీజియన్లు, 202 డిపోలను, 1.15 లక్షల ఉద్యోగులను కలిగి ఉంది.

### విమానాశ్రయాలు :

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ 2001-02 నుండి 2008-09 నాటికి సిఏజిఆర్ 18.9 శాతంగా నమోదు చేసుకుంది. ఇందులో అంతర్జాతీయంగా 25.4 శాతం, దేశీయంగా 10.9 శాతం నమోదయింది. 2009-10 మొదటి అర్థభాగంలో దేశీయ సరకు సిఏజిఆక: 15.5 శాతం వృద్ధి సాధించగా, అంతర్జాతీయ సరకు సిఏజిఆర్ 2.6 శాతం తగ్గింది.

### నౌకాశ్రయాలు :

భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రధాన పోర్ట్ విశాఖపట్టణంలో ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 13 పోర్టులున్నాయి.

### కమ్యూనికేషన్స్ :

2010 జనవరి నాటికి రాష్ట్రంలో 16,146 పోస్టాఫీసులు, 104 హెడ్ పోస్టాఫీసులు, 2,335 సబ్ పోస్టాఫీస్‌లు, 13,676 బ్రాంచ్ ఆఫీస్‌లు, 31 ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ సబ్ ఆఫీసులు ఉన్నాయి. 4,180 టెలిఫోన్ ఎక్చేంజ్‌లు 149 టెలిగ్రాఫ్ ఆఫీసులు ఉన్నాయి. ట్రాయ్ నివేదిక ప్రకారం టెలిఫోన్ కనెక్షన్ల సంఖ్య 438.94 లక్షలున్నాయి.వీటిలో 24.55 లక్షలు ల్యాండ్‌లైన్ కాగా, 413.39 లక్షలు వైర్‌లెస్ కనెక్షన్లున్నాయి.

### బ్యాంకింగ్ :

2009 సెప్టెంబర్ ఆఖరు నాటికి రాష్ట్రంలో 6,641 బ్యాంక్ కార్యాలయాలు ఉండగా, రాష్ట్ర ప్రజలు 2,21,651 కోట్ల రూపాయలను డిపాజిట్ చేయగా, బ్యాంకులు 2,24,549 కోట్ల రూపాయలు రుణాలుగా ఇచ్చాయి. రాష్ట్రంలో క్రెడిట్-డిపాజిట్ రేషియో 101.31శాతంగా ఉంది. ఆర్‌బిఐ ప్రకారం ఇది 60శాతం ఉండాలి.

### పర్యాటక రంగం :

ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఎపిటిడిసి) రాష్ట్రంలో పర్యాటక రంగ సమగ్రాభివృద్ధికి మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తోంది. ఇందులో భాగంగా హోటళ్ళు, రిసార్టులు, టూరిస్ట్ ప్యాకేజ్‌లు, పడవలు మొదలగు వాటిని అభివృద్ధి

చేస్తోంది. 2008-09లో ఎకో టూరిజంలో భాగంగా 6నూతన ఎకోటూరిజం డెస్టినేషన్స్‌ను ప్రమోట్ చేసారు.

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విజ్ఞాన సహజంగా తీర్చిదిద్దేందుకు సర్వవిధాలా కృషి చేసింది. ఇందుకోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి వచ్చిన అన్ని ప్రయోజనాలను ప్రతి పౌరునికి, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటోంది. 2008-09 సంవత్సరంలో రూ.32,509 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు చేయడం ద్వారా రాష్ట్రం దేశంలో 4వ స్థానంలో నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో 2008-09లో ఎగుమతుల వృద్ధి రేటు 24.5శాతం. ఇది జాతీయ స్థాయిలో 20.65 శాతం మాత్రమే. 2008-09లో ఈ రంగంలో 2,51,786 మందికి ఉపాధి లభిస్తున్నది. జాతీయ ఐటి ఎగుమతుల్లో రాష్ట్రం 15శాతం వాటా ఆక్రమించింది. రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో 52.09శాతం ఐటి రంగం ఆక్రమించింది.

**జనాభా:**

దేశ జనాభాలో రాష్ట్రం 7.2శాతం వాటా కలిగి ఉంది. ఇదే 1961లో 8.3శాతంగా నమోదైంది. రాష్ట్ర జనాభా 1901లో 19.1 మిలియన్లుండగా, 2001లో 76.2 మిలియన్లుగా నమోదైంది. ఇందులో పురుషులు 38.5 మిలియన్లు, మహిళలు 37.7 మిలియన్లు. 1991-2001 మధ్య దశాబ్దకాలంలో జాతీయ స్థాయిలో జనాభా వృద్ధిరేటు 21.53 శాతం ఉండగా, రాష్ట్రంలో 14.6 శాతం నమోదయింది. దేశంలో రాష్ట్ర జనాభా వాటా 7.2 శాతంగా నమోదైంది. రాష్ట్ర సగటు జనసాంద్రత చ.కి.మీ.కు 277గా నమోదయింది. దేశ సగటు లైంగిక నిష్పత్తి 933 కాగా, రాష్ట్రంలో 978 కావడం గమనార్హం. రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల జనాభా 16.19 శాతం కాగా, షెడ్యూల్డు తెగల జనాభా 6.59 శాతం.

**విద్య :**

1991లో రాష్ట్రంలో అక్షరాస్యత 44.08 శాతం ఉండగా 2001 నాటికి 60.47 శాతం ఉంది. అఖిలభారత స్థాయిలో ఇది 64.84 శాతంగా ఉంది. రాష్ట్ర ప్రజల్లో పురుషుల్లో 70.32 శాతం, మహిళల్లో 50.43 శాతం అక్షరాసులుగా గుర్తింపు పొందారు.

2008 సెప్టెంబరు 30 నాటికి రాష్ట్రంలో అన్ని రకాల స్కూళ్లల్లో 136.59 లక్షల మంది నమోదు చేసుకున్నారు. అందులో 56.86 లక్షల మంది ప్రాథమిక పాఠశాలల్లోనూ, 24.92 లక్షల మంది అప్పర్ ప్రైమరీ స్కూళ్లలోనూ, 53.70 లక్షల మంది హైస్కూళ్లలోనూ చదువు కోసం నమోదు చేసుకున్నారు.

**ఇంటర్మీడియట్ విద్య :**

రాష్ట్రంలో వివిధ యాజమాన్యాల క్రింద 4,611 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. 479 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, 12 గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులను బోధిస్తున్నారు. ఇంటర్మీడియట్ స్థాయిలో రెగ్యులర్ విద్యార్థులు 2008 మార్చి పరీక్షల్లో 60.15 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**ఉన్నత విద్య:**

రాష్ట్రం మొత్తం మీద 249 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 179 ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో యేటా 3,64,726 మందికి పైగా విద్యనభ్యసిస్తున్నారు. వీటికి తోడు 656 ఇంజనీరింగ్ కళాశాలలు, 703 ఎంసిఎ కళాశాలలు, 881 ఎంబిఎ కళాశాలలు, 278 బి-ఫార్మసీ కళాశాలలు, 213 పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి.

**కుటుంబ సంక్షేమం:**

రాష్ట్రంలో 2008 నాటికి జనన, మరణ, శిశుమరణాల రేటు 18.4, 7.5, 52 శాతం నమోదయ్యాయి. జాతీయ స్థాయిలో 22.8, 7.4, 53 శాతంగా నమోదు అయ్యాయి. జాతీయ స్థాయిలో పురుషుల సగటు ఆయుఃప్రమాణం 65.8 సంవత్సరాలు, మహిళా సగటు ఆయుఃప్రమాణం 68.1 సంవత్సరాలుగా అంచనా వేశారు. ఇదే రాష్ట్రంలో 65.4, 69.4 సంవత్సరాలు. ఆంధ్రప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ సమగ్రమైన, నాణ్యమైన ఆరోగ్య, వైద్య సేవలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తోంది. 1,570 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 12,522 ఉప కేంద్రాలు, 131 పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రాలు, 82 పోస్ట్‌మార్టమ్ యూనిట్లు, 267 అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా కుటుంబ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. వెనుకబడిన ప్రాంతాల్లో సాధారణ కాన్పులు జరిగేందుకు వీలుగా 800 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల తల్లి, బిడ్డల ఆరోగ్య కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

**ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (ఎపివివిపి) :**

ఎపివివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 233 ఆసుపత్రులు ఉన్నాయి. వీటిలో 17 జిల్లా ఆసుపత్రులు, 58 ఏరియా ఆసుపత్రులు, 122 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు పని చేస్తున్నాయి. 10 ప్రత్యేక ఆసుపత్రులు, 26 డిస్పెన్సరీలు

ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులు ఔట్‌పేషంట్, ఇన్‌పేషంట్ సేవలతో పాటు, డయాగ్నోస్టిక్ సేవలు, లేబరేటరీ సేవలు అందిస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో ఇవి వేదికగా ఏర్పడి మలేరియా, క్షయ, కుటుంబ సంక్షేమం, ఎయిడ్స్ మొదలగు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 1,569 మంది డాక్టర్లు రెగ్యులర్ ప్రాతిపదికన, 427 మంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన, 3,347 నర్సింగ్ స్టాఫ్ రెగ్యులర్ ప్రాతిపదికన, 343 నర్సింగ్ స్టాఫ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన, 2,161 మంది రెగ్యులర్ పారామెడికల్ స్టాఫ్ మరియు 119 మంది కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఈ ఆసుపత్రిలలో పనిచేస్తున్నారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ :

రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కమ్యూనిటీ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఆరోగ్యశ్రీ / ఆరోగ్యశ్రీ-1 పేరిట అమలు పరిచారు. దీనిని 2007 ఏప్రిల్‌లో తీవ్రమైన వ్యాధులబారిన పడిన నిరుపేద కుటుంబాలకు సహాయం అందించడానికి ఏర్పరిచారు. ఆరోగ్యశ్రీ-2ను 2008 ఏప్రిల్‌లో 942 వ్యాధులకు చికిత్స అందించడానికి రూపొందించారు. ఈ పథకం క్రింద ప్రతికుటుంబానికి సంవత్సరానికి రూ.2లక్షల రక్షణ కల్పిస్తారు.

కమ్యూనిటీ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం పేదలు తమ జబ్బులకు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో అధునాతన శస్త్ర చికిత్సలు, వైద్యం, ఆహారం, రవాణా వంటివి రోగులకు ఉచితంగా లభిస్తున్నాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ చికిత్స, శస్త్ర చికిత్స, కిమో థెరపీ, రేడియో థెరపీ, న్యూరో సర్జరీ, మూత్ర పిండాల జబ్బులు, కాలిన గాయాలు పోలీట్రామా వంటి గుర్తించిన జబ్బులకు వైద్యం, శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం బీమా ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఆరోగ్య కార్డులు (రాజీవ్ బీమా కార్డు) జారీ చేసింది. ఈ పథకాన్ని అమలు చేసినప్పటి నుంచీ (2007 ఏప్రిల్ 1న ఆరోగ్య శ్రీ-1, 2008 జూలై 17న ఆరోగ్య శ్రీ - 2) 86 ప్రభుత్వ 266 ప్రైవేట్, మొత్తం 352 ఆసుపత్రులు ఈ వ్యవస్థలోకి వచ్చాయి. 7,153 వైద్య శిబిరాలు నిర్వహించి 13,73,177 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో 2,23,429 మందికి ఔట్ పేషంట్లు గానూ, 2,08,110 మందికి ఇన్‌పేషంట్లుగాను వైద్యం అందించగా, 1,78,309 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

### ఆరోగ్యం:

అయోడిన్ లోపం వల్ల తలెత్తే వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు వాటి నివారణకు రాష్ట్రంలో నూరు శాతం కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత నేషనల్ అయోడిన్ డెఫిషియెన్సీ డిసార్డర్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం పిహెచ్‌సి, జిల్లాస్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2009-10 సంవత్సరంలో 64.77 లక్షల మంది పాఠశాల విద్యార్థులకు పరీక్షలు చేయడం జరిగింది.

### మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం:

ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అనుబంధ పౌష్టికాహారం, ఇమ్యూనైజేషన్, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, హెల్త్ చెకప్‌లు నిర్వహిస్తున్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం. రాష్ట్రంలో 73,944 అంగన్‌వాడి సెంటర్లతో 385 వెసిడిఎస్ ప్రాజెక్టులు మంజూరయ్యాయి. వీటిలో 300 గ్రామాల్లో, 29 గిరిజన ప్రాంతాలలో, 56 పట్టణ ప్రాంతాలలో ఉన్నాయి.

### వికలాంగుల సంక్షేమం :

ప్రస్తుతం రాష్ట్రంలో వికలాంగుల కోసం 40 వసతి గృహాలు, 3 హోమ్‌లు ఉన్నాయి. వీటిద్వారా 4,215 మందికి వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. వికలాంగ విద్యార్థుల కోసం 11 ఆశ్రమ పాఠశాలలనునిర్వహిస్తున్నారు. 1850 వీటి ద్వారా 1730మంది వికలాంగ విద్యార్థులకు విద్యనందిస్తున్నారు. రెండు గురుకుల జూనియర్ కళాశాలల ద్వారా 120 మంది విద్యార్థులకు ఇంటర్మీడియట్‌స్థాయి వరకు విద్యావకాశాలు కల్పిస్తున్నారు.

వికలాంగుల జీవనోపాధి కోసం 20 శాతం మార్జిన్ మనీగా, 80 శాతం జాతీయ బ్యాంకుల ద్వారా ఆర్థిక పునరావాస, అభివృద్ధిపదకం కింద రుణ సౌకర్యం కల్పిస్తోంది. అన్ని ప్రయోజనాలు సక్రమంగా అందేందుకు వీలుగా వికలాంగులకు బహుళ ప్రయోజన గుర్తింపు కార్డులను ప్రభుత్వం అందజేస్తోంది.

### వెనుకబడిన తరగతుల సంక్షేమం :

వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 1,422 వసతి గృహాలను నిర్వహిస్తోంది. డీనోటిఫైడ్ సంచార తెగల కోసం 14 వసతి గృహాలు నడుపుతోంది. 2009-10 సంవత్సరంలో వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో 1.79 లక్షల మంది ప్రవేశపొందారు. మొత్తం 1422 వసతి గృహాలలో 802 ప్రభుత్వ బిల్డింగులలో ఉన్నాయి. 44 బిసి రెసిడెన్షియల్

స్కూళ్ళలో (28 బాలురు, 16 బాలికలు) 14,792 మంది విద్యార్థులున్నారు. 2009లో రెసిడెన్షియల్ స్కూళ్ళలో పదవతరగతి ఉత్తీర్ణతా శాతం 99.60. రాష్ట్రంలో 44 బి.సి. గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ రాష్ట్రంలో మార్జిన్ మనీ కార్యక్రమం, రాజీవ్ అభ్యుదయ యోజన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## సాంఘిక సంక్షేమం :

షెడ్యూల్డు కులాల విద్యార్థుల కోసం రాష్ట్రంలో 2,358 వసతి గృహాలు ఉండగా, వాటిలో 2.48 లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీటికి తోడు 79 ఆనంద నిలయాలు కూడా ఎస్‌సి విద్యార్థులు కోసం ప్రభుత్వం నిర్వహిస్తోంది. 152 ఎస్‌సి కళాశాల హాస్టళ్లు పనిచేస్తున్నాయి. ఎ.పి. స్టడీ సర్కిల్ సివిల్ సర్వీసెస్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. 2001 జనాభా లెక్కల ప్రాతిపదికన 2006-07 ఆర్థిక సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ విభాగాల ప్రణాళిక నిధులనుండి స్పెషల్ కాంపోనెంట్ ప్రణాళికకు కేటాయించే నిధులను 15 శాతం నుండి 16.2 శాతానికి పెంచింది. షెడ్యూల్డు తెగల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 599 ఆశ్రమ పాఠశాలలు, 442 వసతి గృహాలు, 4, 317 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు నిర్వహిస్తోంది. వీటికి తోడు గిరిజన సంక్షేమ శాఖ 56 గురుకుల పాఠశాలలు, 49 గురుకుల జూనియర్ కళాశాలలు, ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్ కొరకు 12 రెసిడెన్షియల్ స్కూళ్ళు, 4 ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు, 2 అప్‌గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు, 3 స్కూల్స్ ఆఫ్ రెసిడెన్షియల్, 90 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, 3 జూనియర్ కాలేజెస్ ఆఫ్ ఎక్సలెన్స్ 41 మిని గురుకులాలను నిర్వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ మైనారిటీల బలహీన వర్గాలకు మార్జిన్ మనీ రుణాలను, రుణాలను అందజేస్తోంది.

## యువజన సేవలు :

రాష్ట్రంలోని అన్ని జనావాసాలను కవర్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువశక్తిపేరుతో ఒక ప్రాధాన్యతా స్వయం ఉపాధి కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. 2008-09 ఆర్థిక సంవత్సరంలో 21,724 యూనిట్లకు 159.42 కోట్ల రూపాయలు కేటాయించారు.

## గృహకల్పన:

బలహీనవర్గాల గృహకల్పన కార్యక్రమం క్రింద 2009 సెప్టెంబర్ వరకు 91,73,067 లక్షల ఇళ్ళను నిర్మించారు. ఇందులో 84,36,505 లక్షల గృహాలు గ్రామీణ ప్రాంతాల్లో, 7,36,562 లక్షల గృహాలను పట్టణ ప్రాంతాల్లో నిర్మించారు.

## ఔటర్‌రింగ్ రోడ్డు ప్రాజెక్ట్ (ఓఆర్ఆర్):

హైదరాబాద్, సికిందరాబాద్ జంట నగరాలతో పాటు, వీటిచుట్టూ ఉన్న మున్సిపాలిటీల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం 158 కిలోమీటర్ల ఔటర్‌రింగ్ రోడ్ నిర్మాణ ప్రాజెక్టును చేపట్టింది. ఇది 8 లైన్లతో గంటకు 120 కి.మీ. వేగంతో ప్రయాణించేలా రూపొందించారు.

## గ్రామీణాభివృద్ధి:

గ్రామీణాభివృద్ధికి రాష్ట్రంలో అమలవుతున్న కార్యక్రమాలలో వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, కరువు ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం, ఎడారి అభివృద్ధి కార్యక్రమం, సమగ్ర బంజరు భూమి అభివృద్ధి కార్యక్రమం, ఇందిర ప్రభ ముఖ్యమైనవి.

కేంద్రప్రాయోజిత పథకమైన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎపిఆర్‌జిఇఎస్) ను రాష్ట్రంలోని 19 జిల్లాల్లో అమలు చేస్తున్నారు. భారీ యంత్రాలను తొలగించడం, మధ్యదళారి వ్యవస్థలను తగ్గించడం, మహిళా శ్రామికులకు పురుషులతో సమాన వేతనం, సామాజిక పర్యవేక్షణ అనేవి ఈ చారిత్రాత్మక పథకంలోని కొన్ని ముఖ్యమైన అంశాలుగా చెప్పవచ్చు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబంలోని పని చేయగలిగిన వారందరికీ కనీసం 100 రోజుల పాటు వేతన ఉపాధి కల్పిస్తారు. సామాజిక ఆడిట్ నిర్వహణ బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖ చేపడుతుంది.

9.33లక్షల స్వయం సహాయక బృందాలు, 36,391 విలేజ్ సమాఖ్యలు, 1099 మండల సమాఖ్యలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. దేశం మొత్తంలో రాష్ట్రం 27.74 శాతం స్వయం సహాయక బృందాలను కలిగి ఉంది.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 18 సంవత్సరాల పై వయస్సు కలిగిన స్వయం సమాయక బృందాలలోని మహిళలకు తమ వృద్ధాప్యంలో సామాజిక భద్రత కొరకు ప్రభుత్వం డాక్టర్ వై.ఎస్.ఆర్ అభయహస్తం పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం క్రింద 2009 నవంబర్ నాటికి 41 లక్షల మంది సభ్యులు నమోదు చేసుకోగా రూ.15 కోట్లను పంపిణీ చేసారు.

సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (ఎస్‌జిఆర్‌వై) కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 75:25. ఈ కార్యక్రమం క్రింద ఆహారధాన్యాలనుకేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందజేయవలసి ఉంటుంది. ఈ కార్యక్రమం క్రింద కమ్యూనిటీ, సామాజిక, ఆర్థికపరమైన ఆస్తుల, మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకం అదనపు వేతన

ఉపాధిని, ఆహార భద్రతను కూడా కల్పిస్తోంది. ఈ పథకం క్రింద మూడుకిలోల ఆహార ధాన్యాలను వేతనం కింద అందజేస్తారు. పనికి ఆహార పథకం పరిధిలోకి రాని మూడు జిల్లాల్లో సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజనను అమలు చేస్తున్నారు.

**రాజీవ్ పల్లెబాట:**

నాయకులకు, ప్రజలకు మధ్య నేరుగా చర్చలకు అవకాశం కల్పించేందుకు ప్రారంభించిన కార్యక్రమమే రాజీవ్ పల్లెబాట. ఈ ప్రక్రియ క్రింద ప్రజలు తమ సమస్యలనే నేరుగా తమ నాయకులకు తెలియజేసేందుకు అవకాశం కలిగింది. రాజీవ్ పల్లెబాట కార్యక్రమం సందర్భంగా 54,540 పిటీషన్లు ప్రజల నుండి అందాయి. ఈ సందర్భంగా ప్రజలకు 1,195 హామీలు ఇవ్వడం కూడా జరిగింది. వీటిలో 96.66 శాతం పిటిషన్లను, 90.30 శాతం హామీలను నెరవేర్చడం జరిగింది.

**రాజీవ్ నగరబాట :**

రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో సుపరిపాలనను మరింతగా అభివృద్ధి చేయడం, అన్ని పట్టణ స్థానిక సంస్థలలో మౌలిక సేవలను విస్తృత పరచడం, పట్టణ ప్రాంత ప్రజల జీవితాలను మెరుగుపరచడమనే లక్ష్యాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2005 జనవరి 9న రాజీవ్ నగరబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇచ్చిన 748 హామీలలో 618 హామీలను నెరవేర్చారు.

**పేదరికం :**

ప్రణాళికా సంఘం విడుదల చేసిన అధికారిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2004-05లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 11.2 శాతం, 28.0 శాతంగా నమోదయింది. మొత్తం రాష్ట్రంలో పేదరికం 15.8 శాతం ఉంది. ఇదే కాలంలో దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 28.3 శాతం, 25.7 శాతంగా నమోదయింది. మొత్తం దేశంలో పేదరికం 27.5 శాతం ఉంది.

**ఉపాధి మరియు నిరుద్యోగం :**

రాష్ట్రంలో 1993-94 నుండి 1999-2000 కాలంలో ఉపాధి వృద్ధి జాతీయస్థాయిలో పోల్చుకుంటే తక్కువగా ఉంది. ఇది 1999-2000 నుండి 2004-05 కాలంలో రెట్టింపయింది. శ్రామికశక్తిలోని వెయ్యి మందిలో నిరుద్యోగులుగా ఉన్న వ్యక్తుల సంఖ్యను నిరుద్యోగరేటుగా నిర్వచించారు. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ప్రాంతాలలో కంటే గ్రామీణ ప్రాంతాలలోనే నిరుద్యోగరేటు అధికంగా ఉంది.

**11వ పంచవర్ష ప్రణాళిక:**

11వ పంచవర్ష ప్రణాళిక మొదటి/రెండు సంవత్సరాలలో 7.89 శాతం సగటు వృద్ధి సాధించింది. ఇది జాతీయస్థాయి వృద్ధి 7.86 శాతం కంటే అధికం. మొదటి మూడు సంవత్సరాలలో ప్రణాళికా సంఘం రూ.1,07,997 కోట్ల మొత్తానికి ఆమోదం తెలిపింది. ఇందులో ఇప్పటి వరకు రూ.75,725 కోట్లు ఖర్చు చేసారు.

*****

# స్థూలార్థిక సగటులు

## స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి):

రాష్ట్ర దేశీయోత్పత్తి (ఎస్‌డిపి)నే రాష్ట్ర ఆదాయం అని కూడా అంటారు. దీనికి సంబంధించిన సగటులు ప్రణాళిక, విధానాల రూపకల్పనకు ఎంతగానో దోహదపడతాయి. అనేక సంవత్సరాలుగా ప్రాథమిక డేటా లభ్యతలో వస్తున్న మెరుగుదల వల్ల, రాష్ట్ర ఆదాయ సమగ్ర సమీక్షా విధానాన్ని రూపొందించుకుని, ప్రాథమిక డేటాను అభివృద్ధిపరుచుకోవడంతో పాటు, ఆధార సంవత్సరాన్ని (బేస్‌ఇయర్)ను ఎప్పటికప్పుడు మార్చుకోవడం జరుగుతోంది. ఫలితంగా రాష్ట్ర దేశీయోత్పత్తి ఆధార సంవత్సరాన్ని ఎప్పటికప్పుడు మార్చుకోవడానికి వీలవుతోంది. రాష్ట్ర దేశీయోత్పత్తిని అంచనా వేయడానికి రెండు పద్ధతులను అనుసరిస్తున్నారు. ఒకటి ఆదాయ ఉత్పత్తి (ఇన్‌కమ్ ఆరిజినేషన్) పద్ధతి కాగా, రెండవ ఆదాయ సంభవ పద్ధతి (ఇన్‌కమ్ అక్రూయింగ్) పద్ధతి.

ఇన్‌కమ్ ఆరిజినేషన్ పద్ధతిలో భౌతికంగా రాష్ట్ర భౌగోళిక సరిహద్దుల పరిధిలో ఉన్నటువంటి ఉత్పత్తి కారకాల ద్వారా ఉత్పత్తి అయిన ఆదాయాన్ని రాష్ట్ర ఆదాయం లేదా రాష్ట్ర దేశీయోత్పత్తి పరిగణిస్తారు. ఇది రాష్ట్రంలోని సరుకుల మరియు సేవల మొత్తం విలువను తెలియజేస్తుంది. నిర్దిష్ట కాల పరిమితికి సంబంధించిన ఈ అంచనాలు ఆర్థికాభివృద్ధి స్థాయిల్లో వస్తున్న మార్పుల పరిధిని, దిశను తెలియజేస్తాయి. రాష్ట్ర దేశీయోత్పత్తిలోని రంగాల వారి కూర్పు ఒక నిర్దిష్ట కాల పరిమితిలో ఆర్థిక వ్యవస్థలోని విభిన్న రంగాల సాపేక్ష స్థాయి గురించిన అవగాహన కలుగజేస్తుంది. ఇది కేవలం ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న వాస్తవ నిర్మాణాత్మక మార్పులను సూచించడమే గాక, మొత్తం ఆర్థికాభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనకు మార్గం సుగమం చేస్తుంది. ఈ అంచనాలను రాష్ట్ర మొత్తం జనాభాతో కలిపి అధ్యయనం చేసినపుడు అందుబాటులో ఉన్న తలసరి నికర సరుకుల, సేవల ఉత్పత్తిని తెలియజేస్తుంది. లేదా రాష్ట్రంలోని ప్రజల జీవన ప్రమాణాలను తెలియజేస్తుంది.

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి)ని 1999-2000 స్థిర ధరల వద్ద 2008-09 ఆర్థిక సంవత్సరానికి ముందస్తు అంచనాల ప్రకారం రూ. 2,51,431 కోట్లుగా అంచనా వేశారు. ఇది 2007-08 ఆర్థిక సంవత్సరపు సత్వర అంచనాల ప్రకారం జిఎస్‌డిపి రూ. 2,39,372 కోట్లు. అనగా 2008-09లో జిఎస్‌డిపి 5.04 శాతం వృద్ధిరేటు సాధించింది. ప్రాథమిక రంగం 1.20 శాతం వృద్ధిరేటును నమోదు చేసుకోగా, ద్వితీయరంగం 0.22 శాతం, గౌణరంగం 9.58 శాతం వృద్ధిరేట్లను సాధించాయి.

## రంగాల వారి వృద్ధిరేట్లు :

2000-2001 నుండి 2008-09ల మధ్య

టేబుల్ : 2:1

### 1999-2000 స్థిర ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి, భారతదేశం జిడిపి

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | భారతదేశం | |
|---|---|---|---|---|
| | జిఎస్‌డిపి (రూ.కోట్లలో) | వృద్ధిరేటు (శాతం) | జిడిపి (రూ.కోట్లలో) | వృద్ధిరేటు (శాతం) |
| 2000-01 | 1,39,312 | 8.16 | 18,64,300 | 4.35 |
| 2001-02 | 1,45,185 | 4.22 | 19,72,605 | 5.81 |
| 2002-03 | 1,49,142 | 2.73 | 20,48,287 | 3.84 |
| 2003-04 | 1,63,085 | 9.35 | 22,22,759 | 8.52 |
| 2004-05 | 1,76,379 | 8.15 | 23,88,768 | 7.47 |
| 2005-06 | 1,94,437 | 10.24 | 26,16,101 | 9.52 |
| 2006-07‘ | 2,16,140 | 11.16 | 28,71,120 | 9.75 |
| 2007-08÷ | 2,39,372 | 10.75 | 31,29,717 | 9.01 |
| 2008-09% | 2,51,431 | 5.04 | 33,39,375 | 6.70 |

‘సవరించిన అంచనాలు, తాత్కాలిక అంచనాలు, % సత్వర అంచనాలు ÷ ముందస్తు అంచనాలు

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్, సిఎస్ఓ, న్యూఢిల్లీ

టేబుల్ 2.2

**ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్, భారతదేశ తలసరి ఆదాయాలు**

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | భారతదేశం | |
|---|---|---|---|---|
| | తలసరి ఆదాయం (రూ. లలో) | వృద్ధిరేటు (శాతం) | తలసరి ఆదాయం (రూ. లలో) | వృద్ధిరేటు (శాతం) |
| 1999-00 | 15,507 | -- | 15,881 | -- |
| 2000-01 | 17,195 | 11.46 | 16,688 | 5.08 |
| 2001-02 | 18,573 | 8.02 | 17,782 | 6.56 |
| 2002-03 | 19,434 | 4.64 | 18,885 | 6.20 |
| 2003-04 | 21,931 | 12.85 | 20,871 | 10.52 |
| 2004-05 | 23,925 | 9.09 | 23,198 | 11.15 |
| 2005-06 | 26,662 | 11.44 | 26,003 | 13.54 |
| 2006-07(R) | 30,439 | 14.17 | 29,524 | 12.73 |
| 2007-08(P) | 35,600 | 16.96 | 33,283 | 12.64 |
| 2008-09(Q) | 40,902 | 14.89 | 37,490 | |

(P: Provisional , Q: Quick, A: Advance)

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్, సిఎస్ఓ న్యూఢిల్లీ

జిఎస్‌డిపిలో రంగాల వారి వృద్ధిరేట్లలో చెప్పుకోదగ్గ మార్పులు వచ్చాయి. జిఎస్‌డిపిలో 2000-2001 కాలంలో ప్రాథమిక రంగం వాటా 24.1 శాతం ఉండగా, 2008-09లో 30.2 శాతానికి పెరిగింది. ద్వితీయ రంగం వాటా 22.6 శాతం నుండి 24.9 శాతానికి పెరిగింది. గౌణరంగం వాటా మాత్రం 47.2 శాతం నుండి 51 శాతానికి పెరిగింది.

ప్రాథమిక రంగంలో వ్యవసాయం ఒక్కటే 1.80 శాతం వృద్ధిరేటును నమోదు చేసుకుంది. ఆహారధాన్యాల ఉత్పత్తి 2008-09లో 204.21 లక్షల టన్నులు కాగా, 2007-08లో 198.17 లక్షల టన్నులు ఉంది. వృద్ధిరేటు 3.05గా ఉంది. పశుసంపద రంగం 6.87 శాతం వృద్ధిరేటు నమోదు చేసుకోగా, మత్స్యసంపద రంగం 5.90 శాతం వృద్ధిరేటును, అటవీరంగం 1.30 శాతం, వృద్ధిరేటును నమోదు చేసుకున్నాయి.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి), భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) :

1999-2000 స్థిర ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి, భారతదేశ జిడిపిని ఇచ్చిన టేబుల్ 2.1లో పరిశీలించవచ్చు.

టేబుల్ 2.3

**ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్, భారతదేశ స్థూల స్థిర మూలధనకల్పన**

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | భారతదేశం | |
|---|---|---|---|---|
| | జిఎఫ్‌సిఎఫ్ (రూ. కోట్లలో) | వృద్ధిరేటు (శాతం) | జిఎఫ్‌సిఎఫ్ (రూ.కోట్లలో) | వృద్ధిరేటు (శాతం) |
| 2000-01 | 31,365 | 7.14 | 4,77,818 | 4.69 |
| 2001-02 | 34,677 | 10.56 | 5,38,179 | 12.63 |
| 2002-03 | 34,784 | 0.31 | 5,85,010 | 8.70 |
| 2003-04 | 40,671 | 16.92 | 6,87,890 | 17.59 |
| 2004-05 | 48,535 | 19.34 | 8,95,980 | 30.25 |
| 2005-06 | 64,987 | 33.90 | 11,12,602 | 24.18 |
| 2006-07 | 80,383 | 23.69 | 13,43,843 | 20.78 |
| 2007-08(P) | 97,488 | 21.28 | 16,05,440 | 19.47 |

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్‌స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్, సిఎస్ఓ న్యూఢిల్లీ

### తలసరి ఆదాయం:

తలసరి ఆదాయం ప్రజల జీవన ప్రమాణాల స్థాయిని తెలియజేస్తున్నది. ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయాన్ని 2008-09 (సత్వర అంచనాలు) ఆర్థిక సంవత్సరానికి 40,902గా అంచనా వేశారు. 2007-08 (ముందస్తు అంచనాలు)లో రూ. 35,600 నమోదయింది తలసరి ఆదాయం వృద్ధిరేటు 14.89గా నమోదయింది. 1999-2000 స్థిర ధరల వద్ద తలసరి ఆదాయం 2008-09లో రూ. 27,362 కాగా, 4.32 శాతం వృద్ధి సాధించింది. ప్రస్తుతం ధరల వద్ద ఆంధ్రప్రదేశ్, భారతదేశ తలసరి ఆదాయాలను టేబుల్ 2.2లో చూడవచ్చు.

### స్థూల జిల్లా దేశీయోత్పత్తి :

జిల్లా ఆదాయాన్ని ఆ జిల్లా భౌగోళిక సరిహద్దుల లోపల ఉత్పత్తి అయిన సరుకుల, సేవల ఆర్థిక విలువల మొత్తంగా నిర్వచిస్తారు.

### స్థూల స్థిర మూలధన రూపకల్పన (జిఎఫ్‌సిఎఫ్):

ఒక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక సామర్థ్య వృద్ధి ఆ రాష్ట్ర మూలధన అర్జనరేటు ఆధారపడి ఉంటుంది. దీనినే ఆ రాష్ట్ర మూలధన కల్పనను అంచనా వేయడం ద్వారా మదింపు చేస్తారు.మూలధన అర్జన రేటు ఎంత అధికంగా ఉంటే, ఆ ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక సామర్థ్య వృద్ధి అంత తక్కువగా ఉంటుంది. మూలధన అర్జనరేటు అల్పంగా ఉంటే తక్కువ స్థాయి ఉత్పత్తికి కూడా ఎక్కువ వ్యయం అవుతుంది. కాబట్టి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల విధానాల రూపకల్పనలో మూలధన కల్పన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది ప్రభుత్వ రంగం అదేవిధంగా ప్రయివేటు రంగాలలో పెట్టుబడుల సంభావ్యతలను తెలియజేస్తుంది. అంతేకాకుండా ఈ సంంత్సర కాలంలో సృష్టించిన ఆస్తులను తెలియజేస్తుంది. స్థూల మూలధన అంచనా (జిసిఎఫ్)లలో స్థూల స్థిర మూలధన రూపకల్పన (జిఎఫ్‌సిఎఫ్), స్టాక్ మార్పులు ఉంటాయి. అయితే స్టాక్ మార్పులు అనేక ఒడిదుడుకులకు గురవుతుంటాయి. అంతేకాకుండా ప్రయివేటు రంగంలోని అనేక పారిశ్రామిక గ్రూపుల వద్ద స్టాక్‌కుసంబంధించిన సరైన సమాచారం అందుబాటులో ఉండదు. కాబట్టి జిసిఎఫ్ కంటే జిఎఫ్‌సిఎఫ్‌ను ఉత్తమ సూచికగా పరిగణిస్తారు. రాష్ట్ర స్థాయిలో జిఎఫ్‌సిఎఫ్‌ను కొలిచేందుకు వ్యయ విధానాన్ని అనుసరిస్తారు. రాష్ట్ర సరిహద్దుల వెంబడి మూలధన వస్తువుల ఎగుమతులు, దిగుమతుల వివరాలు, రాష్ట్రం వెలుపల నుండి వచ్చే నికర వనరుల ప్రవాహానికి సంబంధించిన డేటా ఉండదు కాబట్టి వ్యయ పద్ధతిని అనుసరిస్తారు. తాజా డేటా అందుబాటులో ఉన్నందున పారిశ్రామిక గ్రూపులు జిఎఫ్‌సిఎఫ్‌ను 2005-06, 2007-08 సంవత్సరాలకు సమీక్షించుకున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు తాజా అధ్యయనాలు వార్షిక ఎకౌంట్ల ఆధారంగా ప్రయివేటు కార్పొరేటు రంగ జిఎఫ్‌సిఎఫ్‌ను అంచనావేశారు.

ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ స్థూల స్థిర మూలధన రూపకల్పన విలువను 2007-08 సంవత్సరానికి రూ. 97,488 కోట్లుగా అంచనా వేశారు. ఇది 2006-07 సంవత్సరపు జిఎఫ్‌సిఎఫ్ రూ.80,383 కోట్ల కంటే 21.28 శాతం అధికం. 2007-08 కాలంలో జాతీయ స్థాయిలో జిఎఫ్‌సిఎఫ్ రూ. 16,05,440 కోట్లు. ఇది 2006-07 జిఎఫ్‌సిఎఫ్ (రూ.13,43,843 కోట్లు) కంటే 19.47 శాతం అధికం. ఆంధ్రప్రదేశ్, భారతదేశాల సంవత్సరాల వారి జిఎఫ్‌సిఎఫ్‌ను టేబుల్ 2.3లో చూడవచ్చు.

స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి)లో స్థూల స్థిర మూలధన కల్పన (జిఎఫ్‌సిఎఫ్) నిష్పత్తి రాష్ట్ర స్థాయిలో ఒక సంవత్సర కాలంలో పెట్టిన పెట్టుబడుల ఉత్పాదకత సంభావ్యతలను కొలిచేందుకు ఒక సూచిక ఉపయోగపడుతుంది. 2000-01 నుండి 2007-08ల మధ్య పెట్టుబడుల ధోరణులను టేబుల్ 2.4లో చూడవచ్చు.

**టేబుల్ 2.4**

**జిఎస్‌డిపిలో జిఎఫ్‌సిఎఫ్‌ఉత్పత్తి**

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | భారతదేశం |
|---|---|---|
| 2000-01 | 20.50 | 22.73 |
| 2001-02 | 20.54 | 23.62 |
| 2002-03 | 19.18 | 23.83 |
| 2003-04 | 19.94 | 24.97 |
| 2004-05 | 21.15 | 28.45 |
| 2005-06 | 25.12 | 31.02 |
| 2006-07 | 26.78 | 32.55 |
| 2007-08 | 27.69 | 33.99 |

**మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆంధ్రప్రదేశ్, సిఎస్‌ఓ, న్యూఢిల్లీ**

టేబుల్ 2.5

**రంగాలవారీగా జిఎఫ్‌సిఎఫ్ (రూ.కోట్లలో)**

| | ఆంధ్రప్రదేశ్ | | భారతదేశం | |
|---|---|---|---|---|
| సంవత్సరం | ప్రభుత్వ రంగం | ప్రయివేటు రంగం | ప్రభుత్వంరంగం | ప్రయివేటు రంగం |
| 2000-01 | 10,772(34.34) | 20,593(65.66) | 1,35,699(28.40) | 3,42,119(71.60) |
| 2001-02 | 13,102(37.78) | 21,575(62.22) | 1,47,709(27.45) | 3,90,470(72.55) |
| 2002-03 | 10,485(30.14) | 24,299(69.86) | 1,54,213(26.40) | 4,30,029(73.60) |
| 2003-04 | 11,789(28.99) | 28,882(71.01) | 1,77,736(25.84) | 5,10,154(74.16) |
| 2004-05 | 13,670(28.23) | 34,835(71.77) | 2,01,912(22.54) | 6,94,068(77.46) |
| 2005-06 | 19,386(29.83) | 45,601(70.17) | 2,50,577(22.52) | 8,62,025(77.48) |
| 2006-07 | 23,774(29.58) | 56,608(70.42) | 3,13,859(23.36) | 10,29,984(76.64) |
| 2007-08 | 28,914(29.66) | 68,574(70.34) | 3,93,336(24.50) | 12,12,104(75.50) |

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఆంధ్రప్రదేశ్, సిఎస్ఓ,న్యూఢిల్లీ

రంగాల వారీగా జిఎఫ్‌సిఎఫ్ అనగా 2000-01 నుండి 2007-08 వరకు ఆస్తుల సృష్టిలో ప్రయివేటు, ప్రభుత్వ రంగాల భాగస్వామ్యాన్ని టేబుల్ 2.5లో చూడవచ్చు. ఈ టేబుల్‌లో చూపిన విధంగా 2000-01, 2007-08 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా, భారతదేశంలో కూడా ఆస్తుల సృష్టి ప్రభుత్వ రంగంలో కంటే ప్రయివేటు రంగంలోనే అధికంగా జరిగింది.

★★★★★

# పబ్లిక్ ఫైనాన్స్

గడిచిన మూడుసంవత్సరాలలో రెవెన్యూ, ద్రవ్యలోట్లలో గుర్తించదగ్గ స్థిరత్వాన్ని తేవడం ద్వారా ద్రవ్య సంస్కరణలు చివరకు ఫలితాలను అందించాయి. రెవెన్యూ వ్యయం తగ్గించడమే రాష్ట్ర ద్రవ్య నిర్వహణ మూలస్తంభంగా మిగిలిపోయింది. కేంద్ర ప్రభుత్వ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించడం, గత మూడు సంవత్సరాలలో అమల్లో ఉన్న తక్కువ వడ్డీరేట్లు కూడా ద్రవ్య నిర్వహణపై ఉన్న వత్తిడిని తగ్గించడానికి దోహదపడ్డాయి. ఆరోగ్యం, విద్య వంటి అభివృద్ధి రంగాలలో ప్రభుత్వ ఉపాధిని పెంచడానికి విజ్ఞతతో కూడిన విధానాన్ని ప్రభుత్వం చేపట్టింది.

**ఆదాయ సమీకరణ :**

గడిచిన మూడు సంవత్సరాలలో పన్ను ఆదాయ సగటు వృద్ధిరేటు 19.36 శాతంగా ఉంది. విలువ ఆధారిత పన్ను (వ్యాట్)ను ప్రవేశపెట్టిన మొదటి సంత్సరం 2005-06లో పన్ను వసూళ్లలో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, 2006-07 నుండి 2008-09 సంవత్సరాలలో వ్యాట్, ఎపిజిఎస్‌టి వసూళ్లలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. పన్నేతర ఆదాయంలో నుండి వచ్చేరాయల్టీ 37 శాతం పెరగడంతో పన్నేతర ఆదాయంలో కూడా మంచి వృద్ధి కనిపించింది.

**పునర్వ్యవస్థీకరణ వ్యయాలు - మూల ధన వ్యయంపై ప్రత్యేక దృష్టి:**

రాష్ట్రం యొక్క సొంత పన్నుల ద్వారా వచ్చిన రెవెన్యూ వసూళ్లు 2007-08 సం॥తో పోలిస్తే 2008-09 సంవత్సరానికి 16శాతం పెరిగి రూ.33,358 కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరు అమ్మకపు పన్ను. రాష్ట్ర సొంత పన్నేతర రెవెన్యూ 2007-08తో పోలిస్తే 2008-09సం॥రానికి 37శాతం పెరిగి రూ.9,683 కోట్లకు చేరింది. దీని ద్వారా 2008-09 ఆర్థిక సంవత్సరంలో రూ.21,852 కోట్ల రూపాయల ఆదాయం పొందగా, 2007-08లో రూ.19,026 కోట్లు వసూలయింది. ఈ ఏడాది కాలంలో రాష్ట్రం అమ్మకపు పన్ను వసూళ్లలో 14.85 శాతం వృద్ధి సాధించింది. 2008-09 సంవత్సరంలో మొత్తం వ్యయం రూ.75,264 కోట్లు రూపాయలు కాగా, అందులో మూలధన వ్యయం 13.77 శాతం ఉంది.

2008-09 కాలంలో మొత్తం వ్యయంలో మూలధన వ్యయం 13.77 శాతం ఉంది. 2009-10 రివైజ్డ్ అంచనాల ప్రకారం మూలధన వ్యయం మొత్తం బడ్జెట్‌లో 17.27 శాతంగా అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు త్వరగా పూర్తికావడానికి అనుగుణంగా సాగునీటి రంగానికి కేటాయింపులు పెంచడం కూడా మూలధన వ్యయం పెరుగుదలకు ప్రధాన కారణమైంది. అయినప్పటికీ సబ్సిడీలకు పెట్టే రెవెన్యూ వ్యయం ప్రధానంగా బియ్యం, పెన్షన్లు, సామాజిక సంక్షేమ స్కాలర్‌షిప్పులు, విద్యుత్ రంగానికి ఇచ్చిన సబ్సిడీల కారణంగా గణనీయంగా పెరిగింది.

**సొంత వసూళ్లు :**

అంతకు ముందు సంంవత్సరంలో పోల్చుకుంటే 2008-09లో రాష్ట్ర ప్రభుత్వం సొంత పన్ను వసూళ్లు 16 శాతం పెరిగి, రూ.33,358 కోట్లకు చేరుకున్నాయి. పన్ను వసూళ్లలో అమ్మకపు పన్ను, ఎక్సైజ్, మోటారు వాహనాల పన్నులు,స్టాంపులు, రిజిస్ట్రేషన్లు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నేతర ఆదాయం 2008-09లో 37 శాతం పెరిగి రూ.9,683 కోట్లకు పెరిగింది.

**కేంద్ర ప్రభుత్వ బదిలీలు :**

కేంద్ర పన్నుల వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే వాటా 2008-09లో 11,802 కోట్లకు చేరింది.

**అప్పులు, వడ్డీల చెల్లింపులు :**

ప్రభుత్వ అప్పులపై వడ్డీచెల్లింపులు 2007-08లో రూ. 7589 కోట్లు కాగా, 2008-09 సంవత్సరానికి రూ. 8,057కోట్లకు పెరిగాయి. వడ్డీ చెల్లింపులు 2008-09లో ముందు సంవత్సరం కంటే 6.17శాతం పెరిగాయి.

**ద్రవ్యలోటు :**

ద్రవ్యలోటు జిఎస్‌డిపిలో 2007-08 మరియు 2008-09 సంవత్సరాలకు 2.68 శాతం, మరియు 3.34 శాతంగా నమోదైంది.

# ధరలు, వేతనాలు, ప్రజాపంపిణీ

**ధరలు :**

ధరలు ఉత్పత్తి పరిమాణాన్ని వినియోగపు తీరును ప్రభావితం చేస్తాయి. అందువల్ల సమాజంలోని మెజారిటీ సెక్షన్ నిత్యం వినియోగించే ఆరు సరుకులు బియ్యం, కందిపప్పు, వేరుశనగనూనె గింజలు లేని చింతపండు,ఎండుమిర్చి, ఉల్లిగడ్డల ధరలను ప్రతిరోజూ పర్యవేక్షించేందుకు రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సరుకుల ధరలను డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ నుండి, రాష్ట్రంలోని 102 కేంద్రాల నుండి ప్రతిరోజూ తెలుసుకోవచ్చు.

**ధరలసూచి :**

ఇది కాలం, భౌగోళికప్రాంతం, ఇతర అంశాలను బట్టి ధరల స్థాయిలో వచ్చే మార్పును కొలిచే ఒక సాంఖ్యిక పరికరం. దీనిని ఆర్థిక కార్యకలాపాల కొలమానంగా కూడా పరిగణిస్తారు.

వినియోగదారీ వస్తువుల ధరలు ప్రజల్లోని ఒక పెద్ద వర్గాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవి ప్రజలను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో తెలుసుకోవడం రపభుత్వ బాధ్యత. అందుకే ప్రభుత్వం వినియోగదారీ ధరల సూచి (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్- సిపిఐ) ఒక గొప్ప పరికరంగా ఉపయోగపడుతుంది. వస్తువుల,సేవల చిల్లర ధరల స్థాయిలో వచ్చే మార్పులను కొలవడానికి దీనికి ఒక సాధనంగా ఉపయోగిస్తారు. సాధారణంగా పారిశ్రామిక కార్మికులు పట్టణ ప్రాంత నాన్ మాన్యువల్ ఉద్యోగులు, వ్యవసాయ కార్మికులు ఈ సూచీలో పరిధిలోకి వస్తారు. రాష్ట్రంలోని పారిశ్రామిక కార్మికుల వినియోగదారీ ధరల సూచి (సిపిఐ-ఐడబ్ల్యు) ను రాష్ట్రంలోని 12 కేంద్రాలు (హైదరాబాద్, గుంటూరు, గూడూరు, విశాఖపట్నం, వరంగల్, కొత్తగూడెం, విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, ఆదోని, ఎన్.ఎస్.బి. కాంప్లెక్స్, ఎం.జి.పి. కాంప్లెక్స్) నుండి సేకరించిన సమాచారాన్ని సంగ్రహించి, 1982=100 ఆధార సంవత్సరంగా లెక్కిస్తారు.

పాత ఆధారంగా సంవత్సరం 1982=100 స్థానంలో 2006 జనవరి నుండి నూతన ఆధార సంవత్సరం 2001=100ను ప్రవేశపెట్టారు. నూతన ఆధార సంవత్సరం 2001=100తో పారిశ్రామిక కార్మికుల సిపిఐను నిర్మించి, సంగ్రహ పరిచేందుకు కేంద్ర సిరీస్, రాష్ట్ర సిరీస్‌ల కోసం రాష్ట్రంలోని 12 నూతన కేంద్రాలను ఎంపిక చేశారు. అవి 1. హైదరాబాద్, 2. విశాఖపట్నం, 3. వరంగల్, 4. గుంటూరు, 5. విజయవాడ, 6. గోదావరిఖని, 7. విజయనగరం-చిట్టివలస, 8. కాకినాడ - రాజమండ్రి, 9. జగ్గయ్యపేట - మిర్యాలగూడ , 10 తిరుపతి - రేణిగుంట, 11. కొత్తగూడెం - పాల్వంచ, 12. నిజామాబాద్ -బోధన్.

సిమ్లాలోని లేబర్‌బ్యూరో మొదటి ఆరు కేంద్రాల సూచిని సెంట్రల్ సిరీస్ కింద సంగ్రహిస్తుంది. మిగిలిన ఆరు కేంద్రాల సూచిని రాష్ట్ర సిరీస్ కింద డైరక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్

**టేబుల్ 4.1**

**పారిశ్రామిక కార్మికుల వినియోగదారీ ధరలసూచి**

**ఆధారసంవత్సరం 1982 = 100**

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | భారతదేశం |
|---|---|---|
| 2003-04 | 491 | 500 |
| 2004-05 | 504 | 502 |
| 2005 - 06 (ఏప్రిల్ - డిసెంబర్) | 523 | 536 |
| 2006 (జనవరి - మార్చి) + | 119 | 119 |
| 2006-07+ | 125 | 125 |
| 2007 (ఏప్రిల్ -నవంబర్) + | 131 | 132 |

\+ నూతన ఆధార సంవత్సరం 2001 = 100

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ లేబర్ బ్యూరో

**టేబుల్ 4.2**

**పట్టణ ప్రాంత నాన్ మాన్యువల్ ఉద్యోగుల వినియోగదారీ ధరలసూచి**

ఆధార సంవత్సరం 1984-95 = 100

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | భారతదేశం |
|---|---|---|
| 2005-06 | 487 | 456 |
| 2006-07 | 521 | 486 |
| 2006 (ఏప్రిల్- నవంబర్) | 514 | 480 |
| 2007 (ఏప్రిల్ -నవంబర్) | 549 | 512 |
| మార్పు శాతం | 6.8 | 6.7 |

**మూలం : సెంట్రల్ స్టాటిస్టికల్ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ**

టేబుల్ 4.3

**వ్యవసాయ కార్మికుల వినియోగదారీ ధరలసూచి**

ఆధార సంవత్సరం 1986-87 = 100

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | భారతదేశం |
|---|---|---|
| 2008 (ఏప్రిల్ - సెప్టెంబర్) | 456.67 | 440.17 |
| 2009 (ఏప్రిల్ - సెప్టెంబర్) | 513.50 | 491.50 |
| మార్పు శాతం | 12.44 | 11.66 |

మూలం : సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ

స్టాటిస్టిక్స్ సంగ్రహ పరుస్తుంది. 2009ఏప్రిల్ - సెప్టెంబర్ కాలంలో సిపిఐ - ఐడబ్ల్యు రాష్ట్రంలో 14.08 శాతం. దేశంలో 10.56శాతం పెరిగింది.

### ఆంధ్ర ప్రదేశ్‌లోని వ్యవసాయ సరుకుల రాష్ట్ర సగటు టోకు ధరల సూచీ సంఖ్యలు :

సిమ్లాలోని లేబర్ బ్యూరో 1986-87 ఆధార సంవత్సరంగా వ్యవసాయ కార్మికుల కోసం కన్జ్యూమర్‌ప్రైస్ ఇండెక్స్ నంబర్స్ (సిపిఐ) సంగ్రహపరచింది. 2009 ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో సిపిఐ-ఏఎల్ రాష్ట్రంలో 12.44 శాతం, దేశంలో 11.66 శాతం పెరిగింది.

### వేతనాలు :

సామాజికంగానే కాకుండా ఆర్థికపరంగా కూడా గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ కార్మికులు, చేతివృత్తిదారులు శ్రామిక శక్తిలోని బలహీన వర్గాలుగా చెప్పవచ్చు. సమాజంలోని ఇతరసంఘటిత రంగ వర్గాలు లాగా వీరు తమ వాణిని సమర్థవంతంగా వినిపించలేరు. అందుకే అసంఘటిత రంగంలో ఉన్న వీరిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. వీరి వేతనాలను కూడా వేతన విధానాల పరిధిలోకి తీసుకురావలసిన అవసరం ఉందని గ్రహించింది. రాష్ట్ర నలుమూలలా ఉన్న 66 సెంటర్ల నుండి వీరి వేతన విధానాల కొరకు గణాంక సేకరణ జరుగుతుంది. రాష్ట్రంలోని చేతి వృత్తి దారుల, వ్యవసాయ కార్మికుల సగటు దినసరి వేతనాలను టేబుల్ 4.4లో చూడవచ్చు.

### ప్రజా పంపిణీ:

### చౌకధరల దుకాణాలు :

2009 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 43,060 చౌకధరల దుకాణాలు నిర్వహణలో ఉన్నాయి. వీటిలో 6,947 పట్టణ ప్రాంతాల్లో ఉండగా, 36,113 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. సగటున ప్రతి చౌకధరల దుకాణం పరిధిలో 535 రేషన్ కార్డులు/ కుటుంబాలు ఉన్నాయి. ప్రతి 2,000 మంది వ్యక్తులకు ఒక చౌకధరల దుకాణం ఉండాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రమాణం కాగా, రాష్ట్రంలో ప్రతి 1,965 మందికి ఒకచౌక ధరల దుకాణం ఉంది.

టేబుల్ 4.4

**రాష్ట్రంలోని చేతివృత్తిదారుల, వ్యవసాయ కార్మికుల సగటు దినసరి వేతనాలు (రూ.లలో)**

| కేటగిరి | 2008 (ఏప్రిల్ - సెప్టెంబర్) | 2009 (ఏప్రిల్ - సెప్టెంబర్) |
|---|---|---|
| వడ్రంగి | 116.55 | 132.69 |
| కమ్మరి | 99.28 | 109.59 |
| చర్మకారులు | 76.01 | 84.76 |
| వ్యవసాయ కార్మికులు | | |
| పురుషులు | 92.99 | 112.17 |
| మహిళలు | 69.24 | 83.95 |

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ & స్టాటిస్టిక్స్

### సబ్సిడీ బియ్యం పథకం :

దారిద్ర్యరేఖకు దిగువన కుటుంబాల వారికి లక్ష్యిత ప్రజాపంపిణీ వ్యవస్థ (టిపిడిఎస్) ద్వారా బియ్యాన్ని కిలోకు రూ.2 ధర వద్ద సబ్సిడీ రేట్లతో సరఫరా చేయడానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఆహార భద్రత కల్పించడం, తద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

### కిరోసిన్ :

55,368 లీటర్ల కిరోసిన్‌ను ఎల్‌పిజిలేని బిపిఎల్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నారు.

### ఐరిస్ ఆధారిత రేషన్‌కార్డులు:

అందరికీరేషన్‌కార్డులు అందించడం, బోగస్,నకిలీ, డూప్లికేట్ కార్డులను నిరోధించడం లక్ష్యంగా 2005 జూన్ 26నుండి రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పట్టణాలలో ఐరిస్ ఆధారిత రేషన్ కార్డు జారీ ప్రక్రియ ప్రారంభమైంది. హైదరాబాద్ జిల్లాలో ఈ ప్రక్రియ 2006 జనవరి 2న ప్రారంభం కాగా,గ్రామీణ ప్రాంతాలలో 2006 జనవరి 24న మొదలైంది. డిజిగ్నేటెడ్ ఫోటోగ్రాఫర్ లొకేషన్స్ (డిపిఎల్) ద్వారా ఐరిస్ ఆధారిత రేషన్ కార్డులను జారీచేస్తున్నారు. ఇందుకోసం 100 శాశ్వత డిపిఎల్‌లను ఏర్పాటు చేసారు.

ఆంధ్రప్రదేశ్‌లో 187.61 లక్షల తెల్లకార్డులు, 15.58లక్షల అంత్యోదయ అన్నయోజన (ఎఎవై) కార్డులు, 93,200 అన్నపూర్ణకార్డులు, 29.50 లక్షల పింక్‌కార్డులతో కలిపి మొత్తం 2009 డిసెంబర్ 31 నాటికి 233.62 లక్షల ఐరిస్ ఆధారిత కార్డులు ఉన్నాయి.

## కనీస మద్దతు ధరకు వరి, మొక్కజొన్న, ఇతర తృణధాన్యాలు, పప్పుధాన్యాల సేకరణ:

వరికి గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రమాణాలకు అనుగుణంగా లేని వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రమాణాలను, ధరలో కోతలను, కనీస మద్దతు ధరలను సవరించింది.

నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ (ఎఫ్ఎక్యూ)ను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ప్రమాణాలకుఅనుగుణంగా లేని వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రమాణాలను, ధరలో కోతలను,కనీస మద్దతు ధరలను సవరించింది.

నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ (ఎఫ్ఎక్యూ) వరి ధాన్యాన్ని కనీస మద్దతుధర అయిన రూ.980 (గ్రేడ్-ఏ), రూ.950 (సాధారణ) +బోనస్ రూ.50 (క్వింటాల్‌కు) తగ్గకుండా ప్రభుత్వ సంస్థలు ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా,రైస్ మిల్లర్లుకొనుగోలుచేసే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2008-09, 2009-10 ఆర్థిక సంవత్సరాలలో కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రభుత్వ సంస్థలు కొనుగోలు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యాల వివరాలను టేబుల్ 4.5లో చూడవచ్చు.

**టేబుల్ 4.5**

**కనీస మద్ధతు ధరకు సేకరించిన వరి, మొక్కజొన్న**

(లక్షల మెట్రిక్ టన్నులలో)

| ధాన్యం | 2008-09 | 2009-10 (17.01.2010వరకు) |
|---|---|---|
| వరి | 11.61 | 0.63 |
| మొక్కజొన్న | 1.76 | -- |

**మూలం : పౌరసరఫరాల శాఖ**

2008-09, 2009-10 ఆర్థిక సంవత్సరాలలో బియ్యం సేకరణ పంపిణీ వివరాలను టేబుల్ 4.6లో చూడవచ్చు.

**టేబుల్ 4.6**

**బియ్యం సేకరణ, పంపిణీ వివరాలు**

(లక్షల మెట్రిక్‌టన్నులలో)

| సంవత్సరం | పంట సం॥లో సేకరించిన బియ్యం | ఆర్థిక సం॥లో పంపిణీచేసిన బియ్యం |
|---|---|---|
| 2008-09 | 90.28 | 34.33 |
| 2009-10 (2009 డిసెంబర్ 31 నాటికి) | 15.51 | 24.17 |

మూలం : పౌరసరఫరాల శాఖ

## మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ :

ఉల్లిగడ్డలు, చింతపండు, కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు మొదలగు నిత్యావసర వస్తువుల ధరలను బహిరంగ మార్కెట్‌లో నియంత్రించి, వినియోగదారులకు అందుబాటు ధరలలో అందజేయడంతో పాటు, వాటిని చౌకధరల దుకాణాలు, రైతుబజార్లలో సబ్సిడీ ధరలకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమాలను చేపట్టింది. 2008-09 కాలంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఆపరేషన్స్ క్రింద కందిపప్పు, పామాయిల్‌ను చౌకధరల దుకాణాలు, రైతు బజార్ల ద్వారా సరఫరా చేసింది. సరఫరా చేసిన వస్తువుల పరిమాణాలు, ధరలు, అందించిన సబ్సిడీలను టేబుల్ 4.7లో చూడండి.

**టేబుల్ 4.7**

**సబ్సిడీ ధరలకు అందజేసిన వస్తువుల వివరాలు**

| వస్తువు | వినియోగ దారునికి అందించినధర | పంపిణీ చేసినవి (క్వింటాల్స్) |
|---|---|---|
| కందిపప్పు | 30.00 (కిలో/రూ) | 1,012 ఎం.టి. |
| పామాయిల్ | 35 (లీ/రూ) | 98,489 ఎం.టి. |

**మూలం : పౌరసరఫరాల శాఖ**

# వ్యవసాయం, దానిఅనుబంధ కార్యకలాపాలు

**వ్యవసాయం :**

ఇటీవల కాలం నిస్తేజకర పరిస్థితులు ఎదురైనప్పటికీ, ఆర్థిక వ్యవస్థలో దాని భాగస్వామ్యం క్రమంగా తగ్గుతున్నప్పటికీ రాష్ట్రంలోని/ దేశంలో 60శాతం మంది ప్రజలకునేటికీ వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. శ్రామిక శక్తికి ఆహారభద్రత, ఉపాధి కల్పిస్తోంది. 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయ రంగం నాలుగు శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా నిర్ణయించారు. దీనిని చేరుకోవాలంటే వ్యవసాయ ఆదాయాలు క్రమంగా పెరగాలి. ఈ రంగంలో అదనంగా ఉన్న శ్రామిక శక్తి ప్రత్యామ్నాయ గ్రామీణ వ్యవసాయేతర రంగంలో లాభదాయకమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. దీనికి బలమైన ముందుకు తీసుకెళ్లే అనుసంధానంకావాలి. ఇటీవల కాలంలో చేపట్టిన వ్యవసాయ, సాగునీటి విధానాలు ఆహార పంటల ఉత్పాదకతను పెంచడంతో పాటు, ఈ అనుసంధానాలనుస్థాపించడం, వాటిని బలోపేతం చేయడంపై కూడా ప్రత్యేక దృష్టిసారించాయి. వేరుశనగ, మిర్చి, పత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలు, అన్ని రకాల పండ్లతోటలకు రాష్ట్ర ప్రభుత్వంపెద్దపీట వేస్తున్న నేపథ్యంలో ఇటువంటి వ్యవసాయ రంగ ద్వితీయ అనుసంధానాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**భూవినియోగం:**

రాష్ట్రం మొత్తం భౌగోళిక విస్తీర్ణం 275.04 లక్షల హెక్టార్లు, భౌగోళిక విస్తీర్ణం మొత్తంలో 39.8 శాతం నికర సాగు విస్తీర్ణం కింద ఉండగా, 22.6 శాతం అడవుల కింద, 9.6 శాతం బీడు భూముల కింద, 9.6 శాతం వ్యవసాయేతర అవసరాల కింద, 7.5 శాతం చవిటి నేలలుకింద ఉన్నాయి. మిగిలిన 10.9 శాతం భూములు (ఇతర బీడు భూములు, బంజరు భూములు, పచ్చిక మైదానాలు, తోట పంటలు, తోపులు) కింద ఉన్నాయి.

**వర్షపాతం:**

రాష్ట్రం పొందే వార్షిక వర్షపాతంలో 70 శాతం నైరుతి రుతుపవనాల ద్వారానే పొందుతోంది. 2009-10 నైరుతి రుతుపవన కాలంలో రాష్ట్రంలో 454 మి.మీ. సాధారణ వర్షపాతం నమోదయింది. ఇది సాధారణ వర్షపాతం 624 మి.మీ. కంటే 27 శాతం తక్కువ. ఈశాన్య రుతుపవనాల కాలంలో సాధారణ వర్షపాతం 224 మి.మీ. వర్షపాతం కాగా, 2009-10లో 185 మి.మీ. వర్షపాతం మాత్రమే నమోదయింది. ఇది సాధారణ వర్షపాతం కంటే 17శాతం తక్కువ.

**విస్తీర్ణం, ఉత్పత్తి:**

2009-10 అంచనాల ప్రకారం ఆహార ధాన్యాల సాగు విస్తీర్ణం 2008-09 కంటే 42.73 లక్షల హెక్టార్ల తక్కువ. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2008-09 సంవత్సరం కంటే 105.82 లక్షల టన్నులు తక్కువ. బియ్యం ఉత్పత్తి 2008-09 కంటే 83.80 లక్షల టన్నులు తక్కువని అంచనా వేశారు. 2009-10 ఖరీఫ్ ప్రకారం 2008-09 కంటే బియ్యం సాగు విస్తీర్ణం 28.03 లక్షల హెక్టార్లు తక్కువని అంచనా.

2009-10 ఖరీఫ్‌లో ఆహార ధాన్యాల సాగువిస్తీర్ణం 42.75 లక్షల హెక్టార్ల కంటే తక్కువ అంచనా. కాగా, 2008-09లో 67.00 లక్షల హెక్టార్లకు పడిపోయింది. వేరుశెనగ సాగువిస్తీర్ణం 13.34 లక్షల హెక్టార్ల నుండి 17.34 లక్షల హెక్టార్లకు పెరిగింది. 2009-10లో 105.62 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అంచనాలు వేశారు.

**పంట ఇంటెన్సిటీ :**

స్థూల పంట విస్తీర్ణానికి, నికర పంట విస్తీర్ణానికి గల మధ్య నిష్పత్తిని క్రాప్ ఇంటెన్సిటీ అంటారు. 2008-09 సంవత్సరానికి క్రాప్ ఇంటెన్సిటీ 1.27గా లెక్కించారు.

రాష్ట్రంలో స్థూల సాగునీటి సౌకర్యం కలిగిన విస్తీర్ణం 2007-08లో 62.85 లక్షల హెక్టార్లు కాగా, 2008-09 నాటికి ఇది 7.3 శాతం పెరిగి 67.41లక్షల హెక్టార్లకు చేరుకుంది.

నికర సాగునీటి సౌకర్యం గల భూములు విస్తీర్ణం 2007-08లో 46.44 లక్షల హెక్టార్లు ఉండగా, 2008-09లో 3.8 శాతం పెరిగి 48.81 లక్షల హెక్టార్లకు పెరిగింది.

**భూ కమతాలు :**

భూ కమతాలకు సంబంధించిన డేటాను 1970-71 నుండి నాలుగు సంవత్సరాలకు ఒకసారి భూ కమతాల సెన్సస్ రూపంలో సేకరిస్తున్నారు.చివరి సారిగా 2005-06లో ఈ డేటాను సేకరించారు. 2000-01లో రాష్ట్రంలో సగటు భూకమత విస్తీర్ణం 1.25 హెక్టార్లు కాగా, 2005-06నాటికి 1.20 హెక్టార్లకు పడిపోయింది.

వ్యవసాయ ఆదాయాలను మెరుగుపరచేందుకు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగ వాటాను పెంచేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ఎంతగానో కృషి చేస్తోంది.

**మిషన్ మరియు వ్యూహాలు :**

తక్కువ సాగు ఖర్చుద్వారా నిలకడైన వ్యవసాయ ఉత్పత్తిని సాధించడం, తద్వారా రైతు రాబడి పెంచాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ దిగువ వ్యూహాలను అనుసరిస్తోంది.

- విస్తరణ విధానాన్ని పునర్వ్యవస్థీకరించడం
- అధునాతన వ్యవసాయ ప్రయోగాలలో రైతులను సంపన్నులను చేయడం
- ఉపయోగకరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందేజేయడం ద్వారా వ్యవసాయ శాఖ సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడం.
- సకాలంలో ఇన్‌పుట్ సరఫరాకు హామీ ఇవ్వడం
- ఇన్‌పుట్స్‌ను క్రమబద్ధీకరించడం, నాణ్యతానియంత్రణ
- భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగానికి సిఫారసులు
- విత్తన ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు రైతులను ప్రోత్సహించడం.
- సమీకృత పౌష్టికాల నిర్వహణ (ఐఎన్ఎం), సమీకృత పురుగు మందుల నిర్వహణ (ఐపిఎం), సమర్థవంతమైన నీటి యాజమాన్యం మొదలగు వాటి ద్వారా సమీకృత పంటల యాజమాన్యాన్ని పెంపొందించడం.
- ప్రపంచ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని పెంచేందుకు సహజ సాగు పద్ధతులను ప్రోత్సహించడం.
- జింకు లోపాన్ని సరి చేయడం
- ఉత్పాదకతను పునరుద్ధరించడానికి సమస్యాత్మక నేలలను తిరిగిసాగులోకి తేవడం.
- వ్యవసాయ భూముల అభివృద్ధికి, పర్యావరణ స్థిరత్వానికి వాటర్‌షెడ్ విధానాన్ని అనుసరించడం ద్వారా సహజ వనరుల యాజమాన్యాన్ని అనుసరించడం
- కరువు, వరదలు,వడగండ్ల వానల సందర్భంలో విపత్తు నిర్వహణ
- తక్కువ అపాయం, తక్కువ ఖర్చుగల పంటలసాగును ప్రోత్సహించడం
- వ్యయ నియంత్రణ వ్యవసాయ పద్ధతుల కోసం యాంత్రీకరణ
- వ్యవసాయం, దానిఅనుబంధ కార్యకలాపాలలో సాంకేతిక, పర్యవేక్షణా ప్రయోజనాలను పొందేందుకు రైతుమిత్రగ్రూపులను ప్రోత్సహించడం
- రైతులందరికీ వ్యవసాయ పరపతి లభించేలా చేయడం
- మహిళా సాధికారత, లైంగిక తుల్యత
- ఇంటర్నెట్ సేవల ద్వారా రైతులకు పంట ఉత్పత్తి, ఇన్‌పుట్ సరఫరా, మార్కెటింగ్ వంటి వాటిపై ఏ రోజుకారోజు సమాచారాన్ని అందించడం

**ఉత్పాదక స్థాయిలను పెంపొందించడం :**

- వ్యవసాయ పరిస్థితుల ఆధారితుత్పత్తి ప్రణాళికలను అభివృద్ధి చేయడం ద్వారా పంట ఉత్పదకతను పెంపొందించడం.
- సమర్ధవంతమైన విస్తరణ కార్యక్రమాల ద్వారా మెరుగుపరిచిన సాంకేతిక పరిజ్ఞానాలను విస్తరింపజేయడం
- ఐఎన్ఎం, ఐపిఎం, నీటి యాజమాన్యం, పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీస్ వంటి మెరుగైన పంట యాజమాన్య పద్ధతులలో రైతులకు అవగాహన కల్పించడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం.
- సాగు వ్యయాన్ని తగ్గించడానికి మెరుగైన వ్యవసాయ పద్ధతులను, యంత్రాలను అందజేయడం
- భిన్న పంటల కార్యక్రమాన్ని అమలుచేయడం
- కరువులు, వరదలు, తుఫాన్ల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పునరావాసం కల్పించడం, ప్రత్యామ్నాయ పంటల ఇన్‌పుట్స్ అందజేయడం ద్వారా రైతులకు సహకరించడం.
- వర్షధార ప్రాంతాలకు జాతీయ వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రాజెక్ట్ (ఎన్‌డబ్ల్యుడిపిఆర్ఎ)ను మెట్ట భూముల వ్యవసాయాభివృద్ధికి అమలు చేయడం
- భూసార పరీక్షల ఆధారిత ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, పచ్చిరొట్టె, వర్మీ కంపోస్ట్ వాడకాన్ని పెంచడం, సమస్యాత్మక నేలల్లో సాగును పునరుద్ధరించడం, సూక్ష్మ పోషక లోపాలను సరిదిద్దడం వంటి చర్యల ద్వారా భూసారాన్ని మెరుగు పరచడం.
- అత్యధిక మంది రైతులకు, కౌలుదారులకు పరపతిసౌకర్యం అందుబాటులో ఉండేలా చూడటం.

**ముఖ్యమైన కార్యకలాపాలు :**

**ఆదర్శరైతు :**

వ్యవసాయ విస్తరణ సేవలను బలోపేతం చేసే దృష్టితో ప్రభుత్వం ఆదర్శరైతులను నియమించాలని నిర్ణయించింది. వీరు గ్రామ స్థాయిలో ఫెసిలిటేటర్లుగా వ్యవహరిస్తారు. రాష్ట్రంలో 50,000 మంది ఆదర్శరైతులను నియమించాలని ప్రణాళిక రూపొందించగా 49,161 మందిని నియమించారు. ప్రతి 200, 250 భూకమతాలకు ఒక ఆదర్శరైతును ఏర్పాటు చేస్తారు. 10వ తరగతి ఉత్తీర్ణుడై ఉండి, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యం

కలిగిన 40 సంవత్సరాల లోపు వయస్సుగల వారిని ఆదర్శరైతులుగానియమిస్తారు. ఆదర్శరైతులు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న పొలంబడి, విత్తనగ్రామ కార్యక్రమం, శ్రీసాగు, వర్మీ కంపోస్ట్, సాంద్ర వ్యవసాయం వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. పశుసంవర్ధక శాఖ, ఉద్యానవనాల శాఖ, పట్టుసాగు, చక్కెర, ట్రాన్స్‌కో,సాగునీటి, మార్కెటింగ్, బ్యాంకులు నిర్వహించే కార్యక్రమాలకు అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారు. నేలల రకాలు, పంటల పరిధి,గొర్రెలు ఆవులు,చేపలచెరువులు, పరపతి లభ్యం వంటి వివరాలతో కూడిన రిజిష్టర్లను కూడా ఆదర్శరైతులు నిర్వహిస్తున్నారు.

### జోనల్ పరిశోధన మరియు విస్తరణ సలహా మండలి సమావేశం (జడ్‌ఆర్‌ఇఎసి) :

పంటల యాజమాన్యానికి అవసరమైన వ్యూహాలను చర్చించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయంతొమ్మిది వ్యవసాయ శీతోష్ణస్థితి జోన్లలో పంట నిపుణులను, వ్యవసాయ శాఖ విస్తరణ సిబ్బందిని, ఎంపిక చేసినరైతులను ఆహ్వానించి జడ్‌ఆర్‌ఇఎసి సమావేశాలను నిర్వహించింది.

### ఆదర్శరైతుల నెలవారీ సమావేశాలు :

రానున్న నెలకు అవసరమైన ప్రణాళికను రూపొందించేందుకు మండలంలోని ఆదర్శరైతులను ఆహ్వానించి నెలలోని ప్రతిమూడవ సోమవారం నాడు వ్యవసాయశాఖ, దాని అనుబంధ శాఖల సిబ్బంది మండల కేంద్రంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఆదర్శరైతుల అనుభవాలను తెలుసుకుని, భవిష్యత్ ప్రణాళికను రూపొందిస్తున్నారు. ఆదర్శరైతులకు పాడిపంటలు మ్యాగజైన్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. ఈ మ్యాగజైన్లనను సాధారణ రైతులు 10 రూపాయల నామమాత్రపు రుసుం చెల్లించ పొందవచ్చు.

### విస్తరణ సిబ్బంది, శాస్త్రవేత్తల నెలవారి క్షేత్ర సందర్శన :

ప్రతి మొదటి శనివారం వ్యవసాయ శాఖ సిబ్బంది, డిఎటిటి సెంటర్ శాస్త్రవేత్తలు సంబంధిత గ్రామాల ఆదర్శరైతులతో కలసి రెండు, మూడుగ్రామాలలో పంట పొలాలను సందర్శిస్తున్నారు. అక్కడి పరిస్థితులను బట్టి రైతులకు సాంకేతిక సేవలు అందిస్తున్నారు.

### పాడిపంటలు :

వ్యవసాయ మాసపత్రిక 'పాడిపంటలు'లో మార్పులు, చేర్పులు చేసి అందులో రైతులకు సంబంధించిన అన్ని శాఖల నుండి ఆర్టికల్స్, సందేశాలను ప్రచురిస్తున్నారు. దీనితో పాటు పండ్లతోటలు, పట్టు పరిశ్రమ, పశుపోషణ, చేపల చెరువులు,సాగునీరు బ్యాంకింగ్‌కు సంబంధించి ఆర్టికల్స్ కూడా ప్రచురిస్తున్నారు.

### భూసార పరీక్ష :

భూమిలో ఉన్న పోషకాలను అంచనా వేసేందుకు,ఎరువుల వాడకాన్ని సిఫారసు చేసేందుకు భూసార సరీక్షలు నిర్వహిస్తారు. మన రాష్ట్రంలో 22 జిల్లా భూసార పరీక్షా కేంద్రాలు, 2 ప్రాంతీయ భూసార పరీక్షాకేంద్రాలు, 4 సంచార భూసార పరీక్షా కేంద్రాలు, 57 వ్యవసాయ మార్కెట్ కమిటీ పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. భూసార పరీక్షలో విద్యుత్ కండక్టవిటీ, పిహెచ్ (ఆమ్ల/క్షారగుణ సూచి), స్థూల పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషియం స్థాయిలను అంచనా వేస్తారు. జిల్లా స్థాయి పరీక్షాకేంద్రాలు వీటికి తోడు సూక్ష్మ పోషకాలైన జింకు, ఇనుము,రాగి, మాంగనీసు స్థాయిలను, నీటిని కూడా విశ్లేషిస్తారు.

### సింగిల్ విండో డయాగ్నోస్టిక్ స్కీమ్ క్రింద జిల్లా భూసార పరీక్ష లేబరేటరీల (ఎస్.టిఎల్) ఏర్పాటు:

అధీకృత ప్రయోగశాలలు లేనిచోట 19 విత్తన పరీక్ష కేంద్రాలు, 17 ఎరువుల పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షాకేంద్రాలలో విత్తన శాంపిళ్లను, ఎరువుల శాంపిళ్లను విశ్లేషిస్తారు. రైతులు, డీలర్లు, ఉత్పత్తిదారులు లేదా మరెవరైనా సరే విత్తనాలు, ఎరువుల శాంపిళ్లను పరీక్షచేయించుకోవచ్చు.

### విత్తనాల పంపిణీ :

2009 ఖరీఫ్ సీజనులో 17 లక్షల క్వింటాళ్ల విత్తనాలు సబ్సిడీ కింద పంపిణీ చేయాలని అంచనా వేయగా, 13.14 లక్షల క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేశారు. దీని సబ్సిడీ విలువ రూ.153.23 కోట్లు. రబీసీజన్‌లో 16.66 లక్షల క్వింటాళ్ళ విత్తనాలు పంపిణీ చేయాలని అంచనా వేయగా 11.08 లక్షల క్వింటాళ్ళు పంపిణీ చేసారు.

### ఎరువుల విధానం :

2008-09 సంవత్సరంలో మొత్తం 30.70 లక్షల మెట్రిక్ టన్నుల పోషక ఎరువులు అవసరమని తేలింది. ఇందులో ఖరీఫ్ సీజన్‌కు 16.05 లక్షల మెట్రిక్ టన్నులు, రబీ సీజన్‌కు 14.65 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం. పోషకాల వారీగా నత్రజని 17.20 లక్షల మెట్రిక్ టన్నులు, భాస్వరం 8.52 లక్షల మెట్రిక్ టన్నులు, పొటాషియం 4.98 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం.

టేబుల్ 5.1

### 2009లో ఎరువుల వినియోగం

(లక్షల మెట్రిక్ టన్నుల్లో)

| ఉత్పత్తి | 2009 ఖరీఫ్ వినియోగం | రబీ వినియోగం | మొత్తం వినియోగం |
|---|---|---|---|
| యూరియా | 13.50 | 14.00 | 24.22 |
| డిఎపి | 5.00 | 3.80 | 9.57 |
| ఎంఓపి | 3.25 | 3.30 | 5.55 |
| ఎస్ఎస్‌పి | 1.50 | 0.95 | 2.02 |
| కాంప్లెక్స్ ఎరువులు | 11.50 | 8.43 | 16.81 |
| ఇతర ఎరువులు | 1.00 | 0.75 | 1.52 |
| మొత్తం | 35.75 | 29.53 | 59.69 |

మూలం : వ్యవసాయ శాఖ

### పురుగు మందులు :

2009-10 కాలంలో 2009 ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు మొక్కల సంరక్షణకు 226 మెట్రిక్ టన్నుల పురుగు మందులను వినియోగించారు. ఇది రికార్డు స్థాయి అత్యల్ప వినియోగం కావడం గమనార్హం. రాష్ట్రంలో పురుగు మందులు వినియోగ ధోరణిని టేబుల్ 5.2లో చూడవచ్చు.

టేబుల్ 5.2

### రాష్ట్రంలో పురుగు మందుల వినియోగం

(మెట్రిక్ టన్నుల్లో)

| సంవత్సరం | వినియోగం |
|---|---|
| 2001-02 | 3,850 |
| 2002-03 | 3,401 |
| 2003-04 | 2,333 |
| 2004-05 | 2,781 |
| 2005-06 | 1,918 |
| 2006-07 | 1,394 |
| 2007-08 | 1,541 |
| 2008-09 | 1,381 |
| 2009-10 (2009 సెప్టెంబర్ వరకు) | 226 |

మూలం : వ్యవసాయశాఖ

### వ్యవసాయ యంత్రీకరణ పథకం :

విభిన్న వ్యవసాయ కార్యకలాపాలను స్వల్ప వ్యవధిలో,స్వల్ప ప్రయాసతో నిర్వహించేందుకు అవసరమైన వ్యవసాయ యంత్రాలకు గత దశాబ్దకాలంగా ప్రాముఖ్యత పెరుగుతోంది. అధునాతన పనిముట్లకు రైతుల నుండి కూడా డిమాండ్ పెరుగుతోంది. ఆధునిక పద్ధతులు, యంత్రాల వల్ల సాగు సామర్థ్యం పెరగడంతోపాటు,సాగు వ్యయంకూడా తగ్గతోంది. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల నాణ్యత కూడా పెరుగుతోంది. సాగు చేసే పంట రకాలు, నేల స్థితిగతులు స్థానిక పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయ యంత్రాలను రైతులకు అందిస్తున్నారు. రూ. 45,000ల గరిష్ట పరిమితితో 50 శాతం వరకు రాయితీ ధరలపై వీటిని అందజేస్తున్నారు. ఈ పథకం క్రింద సాధించిన ప్రగతిని టేబుల్ 5.3లో చూడవచ్చు.

టేబుల్ 5.3

### వ్యవసాయ యంత్రాల సరఫరా

| సంవత్సరం | లబ్దిదారుల సంఖ్య | సబ్సిడీ వ్యయం (రూ.లక్షల్లో) |
|---|---|---|
| 2000-01 | 6,590 | 253.38 |
| 2001-02 | 9,342 | 333.41 |
| 2002-03 | 47,390 | 596.35 |
| 2003-04 | 50,000 | 1664.50 |
| 2004-05 | 47,568 | 2290.94 |
| 2005-06 | 73,140 | 3625.34 |
| 2006-07 | 92,929 | 5230.66 |
| 2007-08 | 70,306 | 4,349.15 |
| 2008-09 | 1,79,312 | 10,720.26 |
| 2009-10 (2009 డిసెంబర్ వరకు ) | 84,466 | 3905.00 |

మూలం : వ్యవసాయ శాఖ

### పంటల భీమా :

జాతీయ వ్యవసాయ భీమా పథకాన్ని రాష్ట్రంలో 2000 ఖరీఫ్ నుండి అమలు చేస్తున్నారు. ఈ పథకం అమలులో వ్యవసాయ శాఖ, వ్యవసాయ భీమా కంపెనీ (అమలు సంస్థ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ భాగం పంచుకుంటున్నాయి.

### లక్ష్యాలు :

- కరువు, తుఫాను పురుగులు, తెగుళ్ళ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఆర్థికపరమైన మద్దతు అందజేయడం
- పంట దెబ్బతిన్న తరువాత తదుపరి పంట సీజన్‌కు రైతు పరపతి అర్హతను పునరుద్ధరించడం
- గింజ ధాన్యాలు, పప్పుధాన్యాలు,నూనె గింజల పంటలకు మద్దతు ఇవ్వడం, ప్రోత్సాహం అందించడం

### భిమా పరిధిలోకి వచ్చే పంటలు :

2009 ఖరీఫ్ సీజన్‌లో 20 పంటలను భీమా పరిధిలోకి తెచ్చారు. అవి. 1. వరి, 2.జొన్న, 3.సజ్జ. 4. మొక్కజొన్న, 5. మినుము, 6.పెసర, 7. కందిపప్పు, 8. సోయాబీన్, 9. వేరుశనగ(ఐ) 10. వేరుశనగ (యుఐ) 11. పొద్దుతిరుగుడు, 12. ఆముదం 13. చెరకు(పి), 14. చెరకు(ఆర్), 15. పత్తి(ఐ), 16 పత్తి (యుఐ), 17. మిరప(ఐ)18. మిరప (యుఐ) 19. అరటి, 20.పసుపు

2009-10 రబీ సీజన్‌లో 11 పంటలకు భీమాను వర్తింపజేశారు. అవి 1. వరి 2. జొన్న (యుఐ), 3. మొక్కజొన్న. 4. పెసర, 5. మినుము, 6. వేరుశనగ, 7.పొద్దుతిరుగుడు, 8. మిరప, 9. ఉల్లిగడ్డ. 10. మామిడి. 11. కంది.

### అమలుతీరు :

రుణం పొందిన రైతులందరూ తప్పనిసరిగా పంట భీమా పరిధిలోకి వస్తారు. రుణాలు పొందని రైతులు స్వచ్ఛందంగా భీమాచేయించుకోవచ్చు. ప్రీమియం చెల్లింపులో చిన్న సన్నకారు రైతులకు 10 శాతం రాయితీ సౌకర్యం కల్పించారు.

### గ్రామం యూనిట్‌గా పంటల భిమా :

రైతులకు ప్రత్యేకించి చిన్న, సన్నకారు రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2005, 2006 సంవత్సరాల ఖరీఫ్ సీజన్‌లో పైలట్ ప్రాతిపదికన ఐదు జిల్లాల్లో గ్రామాన్ని ఒక భీమా యూనిట్‌గా తీసుకుంది. 2007లో పైలట్ ప్రాజెక్టును జిల్లాకు ఒక పంట చొప్పున 10 జిల్లాల్లో అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీచేసింది. 2008 ఖరీఫ్ సీజన్‌లో గ్రామాన్ని ఇన్సూరెన్స్ యూనిట్‌గా ఎన్ఏఐఎస్ 22 జిల్లాల్లో ఒక ప్రధాన పంటకు భీమాసౌకర్యం కల్పించింది.

### వ్యవసాయ పరపతి :

2009-10 పరపతి ప్రణాళికలో రూ. 32,500 కోట్లు వ్యవసాయ పరపతిగా అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

### రైతుమిత్ర బృందాలకు పరపతి :

రాష్ట్రంలోని చిన్న, సన్నకారు, కౌలు రైతులతో కూడినరెండు లక్షల రైతు మిత్ర బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం 2003 జూన్‌లో ఆదేశాలు జారీచేసింది. అనంతరం 2.03 లక్షల రైతు మిత్ర బృందాలు ఏర్పాడ్డాయి. అదనంగా మరొక లక్ష రైతు మిత్ర బృందాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం మరలా 2005 డిసెంబర్‌లో ఆదేశాలుజారీ చేసింది వీటిలో ప్రత్యేకించిచిన్న సన్నకారు రైతులు, కౌలుదారులు మాత్రమే ఉండాలని నిబంధన విధించింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా 34, 245 అదనపు నూతనరైతు మిత్ర బృందాలు ఏర్పడ్డాయి. 23,451 బ్యాంకు ఖాతాలను తెరిచారు. ఈ మొత్తం రైతు మిత్ర బృందాల్లో 10,605 రైతు మిత్ర బృందాలు ప్రత్యేకంగా కౌలు రైతులతో ఏర్పడ్డాయి. వీటిలో 1,24,773 మంది కౌలురైతులు సభ్యులుగా ఉన్నారు.

### పరపతి అనుసంధానం :

రైతుమిత్ర బృందాలకు రుణాలు అందజేసేందుకు 204-05లో రాష్ట్ర ప్రభుత్వం 13 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు క్రింద 4,527 రైతు మిత్ర బృందాలకు రూ. 29.14 కోట్లు రుణాలు అందజేశారు. 2005-06 సంవత్సరంలో ఈ పైలట్ ప్రాజెక్టును రాష్ట్రంలోని 22 జిల్లాలకు విస్తరించారు. మొత్తం 14,361 రైతుమిత్ర బృందాలకు 157.66 కోట్లరూపాలయ పరపతిని అందజేశారు. దీని ద్వారా 49,587 మంది కౌలు రైతులు లబ్ధి పొందారు. 2006-07లో అదనంగా మరో 12,559 రైతుమిత్ర బృందాలకు 162.00 కోట్లరూపాయలు రుణం అందజేశారు. 2007-08 ఆర్థిక సంవత్సరంలో 27,23 మంది కౌలు రైతులకు రూ. 20.49 కోట్లరుణాలు అందజేశారు. ఆర్ఎంజి టెక్నికల్ అప్‌గ్రేడేషన్ స్కీమ్‌తో పాటు 34,078 రైతుమిత్ర బృందాల రైతులకు 255.00 కోట్ల రూపాయలు పరపతి అందజేయాలని ప్రతిపాదించారు.

### రైతుమిత్ర బృందాల ద్వారా ఇన్‌పుట్ పంపిణీ :

వ్యవసాయ శాఖ ద్వారా సరఫరా చేయబడిన రాయితీలతో కూడిన జిప్సమ్, జింక్ సల్ఫేట్, వ్యవసాయ యంత్రాలను రైతుమిత్ర బృందాల ద్వారా పంపిణీ చేశారు. రైతుమిత్ర బృందాలకు ప్రత్యేకించి సహకార, ప్రయివేటు దుకాణాలను లేని మారుమూల ప్రాంతాల్లో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరా చేసేందుకు రైతు మిత్ర బృందాలకు అనుమతిచ్చారు.

### పొలం బడి కార్యక్రమం:

పురుగుల కారణంగా భారతదేశంలో యేటా రూ. 90,000 కోట్లరూపాయల పంట నష్టపోతుంది. పురుగు మందుల అవశేషాలు అధికంగా ఉన్నాయనే కారణంగా విదేశాలు భారతదేశపు ఎగుమతులను తిరస్కరిస్తున్న కారణంగా ఏటా సంభవిస్తున్న నష్టాల విలువ రూ. 4,000 కోట్లు. పురుగు మందుల వాడకం వల్ల ఇంకా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. విషపూరిత పురుగుమందుల

వల్లమరణాలు సంభవిస్తున్నాయి. నయం కానటువంటి క్యాన్సర్,నరాల వ్యాధులు సంభవిస్తున్నాయి. తల్లిపాలల్లో డిడిటి అవశేషాలు ఉండటం, నకిలీ పురుగుమందుల కారణంగా పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు మొదలగు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇన్ని సమస్యలు తలెత్తుతున్నప్పటికీ పురుగులు మాత్రం నశించక పోగా,కొత్త కీటకాలు పుట్టుకొస్తున్నాయి. వీటి నియంత్రణ అసాధ్యమవుతోంది. ఈపరిస్థితిలో మార్పు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'పొలంబడి' కార్యక్రమాన్ని ప్రారంభించింది. పంటలను ఆశించే కీటకాలను నాశనం చేసేందుకు పర్యావరణానికిఅనుకూలమైన ప్రమాణాలను పాటించడం, తద్వారాసాగు వ్యయాన్ని తగ్గించడం, ఉత్పత్తి నాణ్యతను పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. వీటన్నింటి ద్వారా మార్కెట్లో అధిక ధరలు పొందడం, మంచి ఫలితాలు రాబట్టడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యాలలో ప్రధానమైనవి.

ఈ కార్యక్రమం సమీకృత పంట యాజమాన్యం పద్ధతులు అనుసరించడం ద్వారా ఆర్థిక నిర్ణయాలు తీసుకునే విధంగా రైతులకు సాధికారత కల్పించింది. 2009-10లో రెండు/మూడు సార్లు ఎంఏఓ, ఏఈఓ ఆ మండలంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆయన వద్ద శిక్షణ పొందిన ఆదర్శరైతులు తమ గ్రామాల్లో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించి, మిగతా రైతులుకు శిక్షణ ఇస్తారు. పొలంబడిలో పాల్గొన్న రైతులకు వరి, మొక్కజొన్న, కంది, వేరుశనగ, ఆముదం, పొద్దుతిరుగుడు, పత్తి పంటల సాగుపై పుస్తకాలను అందజేస్తారు.

### ప్రపంచవాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) సెల్ :

రైతుల్లో ప్రపంచవాణిజ్య సంస్థ దృక్పథాల పట్ల అవగాహన కల్పించడం, డబ్ల్యుటిఓ సవాళ్లను స్వీకరించేలా వారిని సన్నద్ధం చేయడం కోసం రాష్ట్రంలో 2005 నవంబర్ మాసంలో డబ్ల్యుటిఓ సెల్‌ను ఏర్పాటు చేశారు.

### జిఐపై ఎన్ఎఆర్ఎం అధ్యయనం :

2007 ఏప్రిల్,మే నెలల్లో అంక్టాడ్ ప్రాయోజకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఆరు ఉత్పత్తులపై ఎన్ఎఆర్ఎం 'వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తుల జిఐ రిజిస్ట్రేషన్‌పై సామాజిక, ఆర్థిక ప్రభావాలపై అధ్యయనం' నిర్వహించింది. ఇందులో డబ్లుటిఓ సెల్ కూడా పాలుపంచుకుంది. 'డబ్ల్యుటిఓ ఎస్‌పిఎస్ & టిబిటి ఒప్పందాల వల్ల వ్యవసాయంపై ప్రభావం' అనే అంశంపై 2007 జూలైలో హైదరాబాద్‌లో జాతీయ వర్క్‌షాపు నిర్వహించారు.

### అగ్రికల్చర్ టెక్నాలజి మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) :

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన 'సపోర్ట్ టు స్టేట్‌ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్స్ ఫర్ ఎక్స్‌టెన్షన్ రిఫార్మ్స్'ను అమలు చేసేందుకు భారత ప్రభుత్వం 10వ పంచవర్ష ప్రణాళికా కాలంలో అనుమతించింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ) అనే స్వయం ప్రతిపత్తి గల జిల్లా స్థాయి సంస్థ ద్వారా అమలు చేస్తారు. దేశ వ్యాప్తంగా 2005 జూన్ 01న ఈ స్కీమ్‌ను అభివృద్ధి చెందుతున్న జిల్లాల్లో ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో హైదరాబాద్ తప్ప మిగిలిన అన్ని జిల్లాల్లో 90:10 కేంద్ర, రాష్ట్ర వాటాలతో అమలు పరచబడుతోంది. ఈ పథకం కింద కొన్ని కీలక సంస్కరణ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. అవి....

- నూతన సంస్థాగత ఏర్పాట్లు
- వ్యవసాయంతో సంబంధం ఉన్న శాఖలన్నింటిని ఒకచోటికి చేర్చడం
- బహుళ సంస్థ విస్తరణ వ్యూహాలు
- విశాల ప్రాతిపదికన విస్తరణ సేవలు అందించడం
- విస్తరణలో సామూహిక దృక్పథం
- లైంగిక అసమానతలను తొలగించడం
- విస్తరణ సేవల నిలకడత్వం

### జెండర్ సెల్ :

వ్యవసాయాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ మిషనరేట్‌లో జెండర్ సెల్‌ను ఏర్పాటు చేశారు.

### రాష్ట్రీయ కృషి వికాస్ యోజన:

ఉత్పాదకత, ఉత్పత్తులను పెంచడం ద్వారా స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల వాటాను పెంచేందుకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన క్రింద కేంద్ర ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ, ఉద్యానవనాల శాఖ, పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ, పట్టుసాగు శాఖ, మార్కెటింగ్ శాఖ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఇఆర్‌పి)లను సమన్వయ పరచి ఆంధ్రప్రదేశ్‌కు ఒక సమగ్ర వ్యవసాయ ప్రణాళికను సిద్ధంచేశారు. రంగాల వారీ ఉత్పత్తి వ్యత్యాసాలను గుర్తించి, వ్యూహాలను సమగ్రంగా విశ్లేషించి ప్రణాళికలను సిద్ధం చేశారు. అదేవిధంగా జిల్లాల వారీగా కూడా సమగ్రప్రణాళికలను రూపొందించారు. 2009-10లో రూ.410 కోట్ల నిధులతో అమలుపరచారు.

## జాతీయ ఆహార భద్రత మిషన్ :

బియ్యం, గోధుమ, పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్‌ను ప్రారంభించింది. జాతీయాభివృద్ధి మండలి 53వ సమావేశం (2007 మే 29న)లో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం, పప్పుధాన్యాలు మాత్రమే ఈ మిషన్ పరిధిలోకి వస్తాయి. ఈ కార్యక్రమాన్ని 2007-08 రబీ సీజన్ నుండి ఎంపిక చేసిన జిల్లాల్లో అమలు చేసారు.

| బియ్యం | పప్పుధాన్యాలు |
|---|---|
| 1. అదిలాబాద్ | 1. అదిలాబాద్ |
| 2. గుంటూరు | 2. అనంతపురం |
| 3. ఖమ్మం | 3. కడప |
| 4. కృష్ణ | 4. తూర్పుగోదావరి |
| 5. మహబూబ్‌నగర్ | 5. గుంటూరు |
| 6. మెదక్ | 6. ఖమ్మం |
| 7. నల్గొండ | 7. కృష్ణా |
| 8. నెల్లూరు | 8. కర్నూలు |
| 9. శ్రీకాకుళం | 9. మహబూబ్‌నగర్ |
| 10. విశాఖపట్నం | 10. నల్గొండ |
| 11. విజయనగరం | 11. నిజామాబాద్ |
| | 12. ప్రకాశం |
| | 13. శ్రీకాకుళం |
| | 14. వరంగల్ |

## సహకారం :

సహకార శాఖ సహకార చట్టాలను అమలుచేస్తూ సహకార సంఘాలను పర్యవేక్షిస్తుంది. రైతులకు, సమాజంలోని బలహీన వర్గాలకు ఫలవంతంగా సేవలందిస్తున్న సహకార ఉద్యమం 100 వసంతాలను పూర్తి చేసుకుంది. సహకార ఉద్యమం వివిధ రంగాల్లో సాధించిన వాటిని తెలియజేస్తూ, సహకార ఉద్యమ సూత్రాలు, తత్వంపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి సహకార వారాన్ని పాటిస్తారు. ఈ వారంలో సొసైటీ సభ్యులకు, మేనేజింగ్ కమిటీ సభ్యులకు సెమినార్లు, శిక్షణా కార్యక్రమాల వంటి అనేక కార్యకలాపాలు నిర్వహిస్తారు.

## గ్రామీణ పరపతి సహకార సంఘాలు:

ప్రస్తుతం మనరాష్ట్రంలో మూడంచెల గ్రామీణ పరపతి సహకార వ్యవస్థ అమల్లో ఉంది. ఇందులో రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు అత్యున్నత స్థాయిలో ఉంటుంది. జిల్లా స్థాయిలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డిసిసిబిలు), గ్రామీణ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పిఎసిఎస్)లు గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నాయి. పిఎసిఎస్‌లలో సభ్యులైన 35.25 లక్షల మంది రైతులకు కిసాన్ కార్డులను జారీ అందజేశారు. సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణపై ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ వైద్యనాథన్ కమిటీ చేసిన సిఫారసులకు అనుగుణంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లోఉన్న పిఎసిఎస్‌ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తిచేశారు. గతంలో రాష్ట్రంలో మొత్తం 4,465 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పిఎసిఎస్) ఉండగా, పునర్వ్యవస్థీకరణ తరువాత వాటి సంఖ్య 2,940కు తగ్గింది.

## సమీకృత సహకార అభివృద్ధి ప్రాజెక్టు (ఐసిడిపి):

ఐసిడిపి ఆంధ్రప్రదేశ్‌లో 1989 నుండి అమల్లోఉంది. ఈ ప్రాజెక్టును ఇప్పటికే తూర్పు గోదావరి, నిజామాబాద్‌ఫేజ్ - 1, ఫేజ్ - 2 కృష్ణా, కర్నూలు, నల్గొండ, చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో ఇప్పటికే అమలు చేయగా,విశాఖపట్నం, మెదక్,వరంగల్, నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి, కడప, మహబూబ్‌నగర్, అనంతపురం, ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డిజిల్లాల్లో అమల్లో ఉంది. ఖమ్మం, ప్రకాశం జిల్లాలకు ఐసిడిపి మంజూరుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ( ఎన్‌సిడిసి)కి ప్రాజెక్టు నివేదకలను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింది. ఐసిడిపి ద్వారా వ్యవసాయం, దాని అనుబంధరంగాల అభివృద్ధి కోసం సహకార సంఘాలను ఎన్‌సిడిసి గోడౌన్లు స్టోరేజీ సౌకర్యం వంటి మౌలిక వసతులను కల్పిస్తుంది.

## మార్కెటింగ్ సహకార సంఘాలు :

రాష్ట్రంలో 22 జిల్లాల మార్కెటింగ్ సంఘాలు (డిసిఎంఎస్) ఉన్నాయి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందించేందుకు ఈ సంఘాలు వ్యవసాయ ఉత్పత్తులను రైతుల వద్ద నుండి కొనుగోలు చేస్తాయి. ఇవి స్థానికంగా ఎరువులు, విత్తనాలు, వినియోగదారీ వస్తువులు. స్టేషనరీ వస్తువులను విక్రయిస్తాయి. దీనితో పాటు ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ తరపునవిత్తనాలను కూడా సేకరిస్తాయి. మార్క్‌ఫెడ్ తరపున వ్యవసాయ ఉత్పత్తులను కొనగోలు చేస్తాయి.

## ఎ.పి. మార్క్‌ఫెడ్:

ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్‌ను 1957లో ఏర్పాటు చేశారు. ఇది సహకార మార్కెటింగ్ సంఘాల అత్యున్నత సంఘాల అత్యున్నత సంస్థగా వ్యవహరిస్తుంది. ఇది ఎరువులు, జిప్సమ్ మొదలగు వంటి వ్యవసాయ ఇన్‌పుట్‌లను సరఫరాచేయడమే కాకుండా, కనీస మద్దతు ధర కింద, మార్కెట్ ఇంటర్వెన్షన్

స్కీమ్ కింద వ్యవసాయ ఉత్పత్తులను రైతుల నుండి కొనుగోలు చేస్తుంది. రాష్ట్రంలో 1987లో సింగిల్‌విండో వ్యవస్థను ఏర్పరిచారు.

2009-10లో రూ.757.61 కోట్ల టర్నోవర్ సాధించింది. 2009-11లో రూ.1264 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్, హైదరాబాద్:

ఇది సహకార విద్య శిక్షణ అందించే అత్యున్నత సంస్థ. ఎపిఎస్‌సియు కింద మరో ఆరు సహకార శిక్షణా కేంద్రాలు పని చేస్తుండగా, వాటిలో మూడింటిని యూనియన్‌లో విలీనం చేశారు. ఎపిఎస్‌సియు ఎంపిక చేసిన పిఎసిఎస్, డిసిసిబిల సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సహకార సమాచారం అనే మ్యాగజైన్‌ను ప్రచురిస్తుంది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణసాగునీటిసంస్థ లిమిటెడ్, హైదరాబాద్.

దీనిని 1981లో రిజిష్టర్ చేశారు.షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర బలహీన వర్గాలకు చెందిన సన్న చిన్నకారు రైతుల పొలాలకు సాగునీరివ్వడానికి బోరుబావులు తీయడం,సాగునీటి సౌకర్యంకల్పించడం దీనిప్రధాన లక్ష్యం. 2009-10 (నవంబర్ 2009 వరకు) 8 కోట్ల పనులు పర్యవేక్షించింది.

## గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు (ఆర్ఇసిఎస్ఓ):

రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు నిర్వహించబడుతున్నాయి. 663 గ్రామాల పరిధిలో ఇవి పనిచేస్తున్నాయి. ఈ సంఘాలు డిస్కమ్‌ల నుండిపెద్దఎత్తున విద్యుత్‌ను కొనుగోలు చేసి తమ పరిధిలోని వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు పంపిణీచేస్తాయి. ఈ సంఘాల పరిధిలో మొత్తం 4,50,000 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీలు మూలధనం రూ.9.63 కోట్లు.

## వినియోగదారుల సహకార సంఘాలు :

రాష్ట్రంలోని గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ధరలను అదుపులో ఉంచి నాణ్యమైన సరుకులను వినియోగదారులకు చౌకధరలకు అందించడంలో వినియోగదారుల సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 919 వినియోగదారుల సహకార సంఘాలు పనిచేస్తున్నాయి. 2009 మార్చి నాటికి వీటి టర్నోవర్ రూ.151.30 కోట్లు. ప్రభుత్వ వసతి గృహాలు, తదితరాలకు కొన్నిచోట్ల వినియోగదారుల సహకార సంఘాలే టెక్స్ట్‌పుస్తకాలు,నోటుపుస్తకాలు, వస్త్రాలు, టపాకాయలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేస్తున్నాయి.

## బలహీన వర్గాల సహకార సంఘాలు :

బలహీన వర్గాల సహకార సంఘాలలో లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘాలు, సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు ఇతరాలు ఉన్నాయి.

### ఎ.లేబర్‌కాంట్రాక్ట్ సహకార సంఘాలు:

ఇవి రాష్ట్రంలో మూడంచెలలో పనిచేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగాఉన్న 6,714 ప్రాథమిక స్థాయి లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘాలలో 3,99,321 మంది సభ్యులుగా ఉన్నారు. వీటికి సంబంధించి 23జిల్లా సమాఖ్యలు ఉండగా, రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ అత్యున్నత స్థాయి సంస్థగా వ్యవహరిస్తోంది.

### బి. సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు :

ఇవి కూడా మూడంచెలుగా పనిచేస్తున్నాయి. ప్రాథమిక స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా 2,295 సిజెఎఫ్ఎస్‌లు ఉండగా, వాటిలో 1,92,716 మంది సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23జిల్లా సమాఖ్యలు పనిచేస్తుండగా,రాష్ట్ర స్థాయిలో ఎపిసిజెఎఫ్ఎస్ ఫెడరేషన్ అత్యున్నతస్థాయి సంస్థగా వ్యవహరిస్తుంది.

2,295 సిజెఎఫ్ఎస్‌ల పరిధిలో 2,62,776 ఎకరాల భూమి ఉండగా, అందులో 89,567 ఎకరాల భూమిని అభివృద్ధిచేశారు. 1,73,209 ఎకరాల భూమిని అభివృద్ధి చేయాల్సి ఉంది.

### సి. ఎన్‌సిడిసి ఆర్థికసహకారం:

రాష్ట్రంలోని సహకార సంఘాల ద్వారా సాగునీటి సౌకర్యం, జల సంరక్షణ, మౌలిక వసతుల కల్పనకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సిడిసి) ఆర్థిక సహకారం అందిస్తోంది. ఉత్తమ స్థాయిలో సేవలందిస్తూ ఆర్థిక అవసరాలు కలిగిన శ్రామిక సహకార సంఘాలు డైరెక్ట్ ఫండింగ్ స్కీమ్' క్రింద ఎన్‌సిడిసి నుండి నేరుగా ఆర్థికసహకారం పొందవచ్చు.

## సహకార ట్రిబ్యునళ్లు :

రాష్ట్రంలో మొత్తం నాలుగు సహకార ట్రిబ్యునళ్లు ఉన్నాయి. వీటిలో రెండింటిని హైదరాబాద్, విజయవాడలలో 1993లో ఏర్పాటుచేశారు. మిగతా రెండింటిని వరంగల్, విశాఖపట్నంలలో 2003లో ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 కింద జారీచేసిన ఆదేశాలన్నీ

సహకార ట్రిబ్యునళ్ల న్యాయాధికార పరిధిలోకి వస్తాయి. ఎపిఎంఎసిఎస్‌చట్టం 1995 కింద వచ్చే వివాదాలు కూడా వీటి పరిధిలోకే వస్తాయి. 2009 సెప్టెంబర్ 30 నాటికి 1,542 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

### పండ్లతోటల సాగు :

స్వాతంత్ర్యనంతరం మొదటి కొన్ని పంచవర్ష ప్రణాళికల వరకు ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఉండేది. అయితే కాలం గడిచేకొద్ది పండ్లతోటలు, ఉద్యానవనాల సాగు కూడా క్రమంగా వ్యవసాయంలో ప్రాధాన్యత సంతరించుకుంటోంది. పండ్లతోటల సాగు పెద్దసంఖ్యలో వ్యవసాయధార పరిశ్రమలు ఏర్పడటానికి అవకాశం కల్పించడంతో పాటుపెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తోంది. వ్యవసాయ రంగంతోపాటు రాష్ట్రస్థూల దేశీయోత్పత్తిలో కూడా పండ్లతోటల సాగు వాటా క్రమంగా పెరుగుతోంది. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో వ్యవసాయం రంగ వాటా 15 శాతం కాగా,పండ్లతోటల సాగు వాటా 4 శాతం వరకు ఉంది. వ్యవసాయపు జిఎస్‌డిపిలో దాదాపు 20 శాతం వరకు పండ్లతోటల సాగు వాటా ఉంటోంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో హార్టికల్చర్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. వివిధ రకాల పండ్లు, కూరగాయలు,మసాల దినుసులు, ఔషధ మరియు సుగంధ ద్రవ్యాల మొక్కలు, పండ్లతోటలు,పుట్టగొడుగులు,మొక్కపంటలు, అయిల్ పామ్ మొదలుగునవన్నీ హార్టికల్చర్‌పరిధిలోకివస్తాయి. ఈ రంగం...

- ఉత్పాదకత, ఉత్పత్తులను మెరుగుపరిచేందుకు వీలుగా నేలను బహుళపంటల సాగుకు ఉపయోగించుకోవడానికి వీలుకల్పిస్తుంది.
- పౌష్టికాల భద్రత కల్పిస్తుంది.
- ఉపాధి అవకాశాలను పెంచుతుంది.
- పెరుగుతున్న ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమలకు ముడిసరుకును అందిస్తుంది.
- విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని అర్జిస్తుంది.

పండ్ల తోటలసాగు కేవలం గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా, పట్టణ శివారు ప్రాంతాలకు కూడా విస్తరించడం, సాంప్రదాయ వ్యవసాయ పరిశ్రమనుండి కార్పొరేట్ రంగం స్థాయికి ఎదగడాన్ని మనం గమనించవచ్చు. ఈ ధోరణి పండ్లతోట సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడానికి, ఉత్పత్తి యాజమాన్యం, మార్కెటింగ్‌లో అధునాతన పద్ధతులను అవలంభించడానికి దోహదం చేస్తోంది. ఫలితంగా పండ్లతోటల అభివృద్ధి దృక్పథంలో గణనీయమైన మార్పు వచ్చింది. పండ్లతోటలు పెంచే వారికి, ప్రాసెసర్లకు, ఎగుమతిదారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో రాయితీలు, సహకారం, ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. రాష్ట్రంలో వివిధ రకాల పండ్లతోటల సాగు విస్తీర్ణం,ఉత్పత్తి వివరాలను టేబుల్ 5.5లో చూడవచ్చు. పండ్లతోటల సాగు విస్తీర్ణం 1982లో 3.70 లక్షల హెక్టార్లు ఉండగా, 2008-09 నాటికి 19.89 లక్షల హెక్టార్లకు పెరిగింది.

### ప్రభుత్వ కార్యక్రమాలు :

పండ్లతోటల పంటలైన పండ్లు, కూరగాయలు,పూలు, మసాల దినుసు పంటల అభివృద్ధికి, వాటికి సంబంధించిన విభిన్న రకాల కార్యకలాపాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తోంది.

### ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ :

అమూల్యమైన భూగర్భ జల వనరులను సంరక్షణ, విద్యుత్‌ను ఆదా లక్ష్యాలుగా సూక్ష్మ సాగునీటి పద్ధతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2003 నంబంర్‌లో రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించింది. సమర్థవంతమైన నీటి యాజమాన్యమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. 2009-10 సంవత్సర కాలంలో 0.54 లక్షల హెక్టార్ల భూమిని సూక్ష్మ సాగునీటి పరిధిలోకి తీసుకురావడం జరిగింది.

### రాష్ట్ర హార్టికల్చర్ మిషన్ :

నూతన తోటల ఏర్పాటు, పాత తోటలను ఆధునీకరించడం, ఐపిఎం/ఐఎన్ఎం, హెచ్ఆర్‌డి, సాంద్ర వ్యవసాయం, వ్యవసాయ యంత్రీకరణ, పోస్ట్ హార్వెస్టింగ్

**టేబుల్ 5.5**

**రాష్ట్రంలోని పండ్లతోటల వివరాలు (2008-09)**

| పంట | విస్తీర్ణం (లక్షల హెక్టార్లు) | ఉత్పత్తి (లక్షల మెట్రిక్‌టన్నులలో) |
|---|---|---|
| పండ్లు | 9.36 | 131.65 |
| తోటపంటలు | 3.86 | 6.76 |
| కూరగాయలు | 3.24 | 52.67 |
| మసాల దినుసులు | 3.03 | 11.551 |
| ఫ్లవర్స్ | 0.19 | 1.25 |
| ఔషధ & సుగంధ ద్రవ్య మొక్కలు | 0.20 | 0.77 |

**మూలం : ఉద్యానవనాల శాఖ**

మేనేజ్‌మెంట్ వంటి విభిన్న కార్యకలాపాలకు 2009-10లో రూ. 66.18 కోట్లు వ్యయం చేశారు.

**పండ్లతోటల అభివృద్ధి:**

రాష్ట్రంలో మామిడి, సిట్రస్, అరటి, జామ వంటి పలురకాల సమశీతోష్ణ ఉప సమశీతోష్ణ పండ్ల తోటలను పెద్దఎత్తున పెంచుతున్నారు. పండ్ల ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచడం, మొక్కలు నాటడానికి అవసరమైన పదార్థాలు,ఇన్‌పుట్స్ అందజేయడం, టిష్యూ కల్చర్‌ను ప్రోత్సహించడం ద్వారా అరటి ఉత్పాదకత నాణ్యతనుపెంచడం, పాత, వయసు మళ్లిన తోటల పునరుద్ధరించడం, పండ్లతోటల సాగులో వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించడం మొదలగు కార్యకలాపాలను స్టేట్ హార్టికల్చర్ మిషన్ , రాష్ట్రీయ కృషి వికాస్‌యోజన ప్రతిపాదించాయి.

**జీడిమామిడి:**

మెరుగైన ఉత్పాదకతకు అధిక దిగుబడినిచ్చే అంట్లను, వంగడాలను సరఫరా చేయడం ద్వారా జీడి మామిడిసాగును రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. నాణ్యమైన అంట్లు, ఇన్‌పుట్లను అందించడం ద్వారా జీడి మామిడిసాగు విస్తీర్ణాన్ని 1,870 హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.

**కోకోవా:**

చాకొలేట్ తయారీ పరిశ్రమకు కొకోవా పెద్ద మొత్తంలో అవసరమవుతుంది. తుఫానులు, లక్కతెగలు తదితర కారణాల వల్ల కొబ్బరి కాయలు ధరల్లో ఒడిదుడుకులు ఏర్పడుతున్నాయి. గిట్టుబాటు ధర లభించడం లేదు. అందువల్ల కొబ్బరి తోటల్లో అంతర్‌పంటగా కొకోవా సాగును ప్రోత్సహించడం ద్వారా నష్టాలను అధిగమించేలా చేయవచ్చు. సాంప్రదాయేతర ప్రాంతాలల్లో కొకోవా సాగును ప్రోత్సహించాలనేది ప్రభుత్వ వ్యూహం. 2007-08 ఆర్థిక సంవత్సరంలో కొకొవా సాగును 1,595 హెక్టార్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకోగా 2007 అక్టోబర్‌నాటికి 1,023 హెక్టార్లకు సాగు విస్తరించింది.

**కొబ్బరి :**

బహుళ ప్రయోజనకారి అయిన కొబ్బరిచెట్టు ప్రజల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక చరిత్రలో భాగమైంది. మనరాష్ట్రంలోని ప్రధాన పంటలలో కొబ్బరి పంట ఒకటి.కొబ్బరి తోటలను కాపాడుకోవడానికి పంట మార్పిడి, అంతర్ పంటలసాగు,వర్మీ కంపోస్ట్ వాడకం తదితరాలపై ఉద్యానవన శాఖ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 2009-10లో 75 డి ప్లాట్స్ ఏర్పాటు చేశారు.

**కూరగాయల సాగు:**

మానవుని ఆహారానికి తగినంత పరిమాణంలో పోషకాలను అందించడంలో కూరగాయలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ఒక్కోవ్యక్తికి ప్రతి రోజూ 200 గ్రాముల కూరగాయలు అవసరంకాగా, తలసరి కూరగాయల లభ్యత చాలా తక్కువగా ఉంది.

కూరగాయల లభ్యతనుపెంచడానికి ఉద్యానవన శాఖ రైతులకు శిక్షణకార్యక్రమాలు, డి ప్లాట్స్ నిర్వహించడంతో పాటు హైబ్రీడ్ కూరగాయల విత్తనాలను సబ్సిడీ ధరలకు అందజేస్తోంది. కూరగాయల ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి హైబ్రీడ్ విత్తనాల వాడకం పట్ల రైతుల్లో పెద్దఎత్తున ప్రచారం చేపట్టవలసిన అవసరం ఉంది. 2009-10లో 59,710 హెక్టార్లకు హైబ్రీడ్ కూరగాయలను విత్తనాల సరఫరా చేశారు.

**మసాల పంటలు :**

మిరపకాయలు, పసుపు సాగు విస్తీర్ణం ఉత్పత్తి, ఉత్పాదకలలో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో మసాల పంటల ఉత్పాదకతను పెంచవచ్చని పరిశోధనల్లో వెల్లడయింది. అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా రైతుల్లోకి తీసుకెళ్లాల్సి ఉంది.దిగుబడి అనంతరం సంభవించే నష్టాలను తగ్గించేందుకు నాణ్యమైన మొక్కలు, నిల్వపరిజ్ఞానాన్ని రైతులకు అందజేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. 2009-10లో 527 హెక్టార్లను విస్తరించారు.

**పూల తోటలసాగు:**

పండ్లతోటల సాగులో పూలతోటలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. పూలకు దేశీయ మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతోపాటు, ఎగుమతులు కూడా పెరుగుతుండటంతో పూల మొక్కలు సాగు చేసే రైతులకు అత్యధిక ఆదాయం లభిస్తోంది. అంతేకాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. 2009-10లో 2,444,000 చ.మీ.లో సాగు చేశారు.

**ల్యాండ్‌స్కేప్ అండ్ ఆర్నమెంటల్ గార్డెనింగ్ :**

పట్టణ ప్రాంత వాతావరణాన్ని కాలుష్య రహితంగామార్చడానికి చుట్టుప్రక్కల ప్రాంతాలను ఆహ్లాదకరంగా మార్చడానికి ఉద్యానవన శాఖ ప్రభుత్వ పార్కులను ఆధునీకరించాలని నిర్ణయించింది.

## పుట్టగొడుగుల అభివృద్ధి:

ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు పుట్టగొడుగులలో పుష్కలంగా లభిస్తాయి. అసంఘటిత రంగంలోనే అత్యధికంగా పుట్టగొడుగులు పెంచుతున్నారు. రాష్ట్రంలో 6 పుట్ట గొడుగుల ల్యాబ్‌లను ఏర్పరిచారు. 2009-10లో 2,010 కేజీలను ఉత్పత్తి చేసారు.

## పోస్ట్ హార్వెస్ట్‌మేనేజ్‌మెంట్ (పిహెచ్ ఎం):

పండ్లు, కూరగాయలు,పూలు త్వరగా చెడిపోయే అవకాశంఉంది. కాబట్టి పంటసాగు నుండి ప్యాకేజీ చేయడం, నిల్వచేయడం వరకు అన్నిస్థాయిల్లో జాగ్రత్తలు తీసుకుంటేనే మంచి ధరలు పలుకుతాయి. క్షేత్ర స్థాయిలో 10 శాతం.రవాణాలో 5 శాతం, ప్యాకింగ్‌లో 2 శాతం, నిల్వలో 9 శాతం, ప్రాసెసింగ్‌లో 4 శాతం వరకు, అనగా మొత్తం 30 శాతం వరకు నష్టం వాటిల్లుతోందని నిపుణులు చెబుతున్నారు.

ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యానవ శాఖ ప్యాక్ హౌస్‌లు, శీతల గిడ్డంగులు వంటి పోస్ట్‌హార్వెస్ట్ మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తోంది. పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణా తరగతులు నిర్వహిస్తోంది. 2009-10లో ఆరు టర్మరిక్ డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లకు పరికరాలందించారు.

## ఆయిల్ పామ్:

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి,ఉత్పాదకతలతో ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రథమస్థానంలో ఉంది. నాలుగులక్షల హెక్టార్ల విస్తీర్ణాన్ని రాష్ట్రంలో అయిల్ పామ్‌సాగుకు అనువైనదిగా ఉద్యానవన శాఖ గుర్తించింది. 2008-09లో రాష్ట్రంలో 17,409 హెక్టార్ల భూమిలో ఆయిల్ పామ్ సాగు చేసారు. ఆయిల్‌పామ్ అభివృద్ధి కార్యక్రమం క్రింద శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మొక్కల పంపిణీ, సాగు కావలసిన ఇన్‌పుట్స్, మైక్రో ఇరిగేషన్ సౌకర్యం, అంతర్ పంటలు వంటి వాటి విషయంలో కూడా సహకారం అందిస్తున్నారు. రాష్ట్రంలో రెండు ఆయిల్ పామ్ విత్తన తోటలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకటి ప్రభుత్వ రంగంలో రెండవది ప్రయివేటు రంగంలో ఏర్పాటు చేశారు. పశ్చిమ గోదావరిజిల్లా పెదవేగిలో ఉన్న జాతీయ అయిల్‌పామ్ పరిశోధనా కేంద్ర (ఎన్ఆర్‌సి) సాంకేతిక మార్గదర్శకత్వంలో ఈ రెండు తోటల్లో విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో ప్రభుత్వంతో కలసి 12 కంపెనీలు పనిచేస్తున్నాయి. వీటిలో గంటకు 98 మెట్రిక్ టన్నుల విత్తనాలను ప్రాసెస్ చేసే సామర్థ్యం ఉంది. ఈ కంపెనీలు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్దనుండి ఆయిల్ పామ్ గుత్తులను కొనుగోలు చేసి పాసెస్ చేస్తాయి. 2009-10లో 2,551 హెక్టార్లను అదనంగా ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకువచ్చారు.

## ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ డేటా మేనేజ్‌మెంట్:

ఉద్యానవన శాఖ ఎపిస్వాన్ సహకారంతో జిల్లాకార్యాలయాల నుండి ఆన్‌లైన్‌ద్వారా సమాచారాన్ని సేకరించి, సంగ్రహపరుస్తుంది.

## హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ :

అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి రైతులకు తెలియజేయడం, రైతుల సామర్థ్యాన్ని పెంచడానికి ఆంధ్రప్రదేశ్ హార్టికల్చర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సంస్థ ద్వారా 2009-10లో 16,310మంది రైతులకు, అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఉద్యానవన శాఖ గార్డెనర్స్ సర్టిఫికేట్ కోర్సు కూడా నిర్వహిస్తోంది.

## పశు పోషణ :

పశు పోషణను వ్యవసాయానికి అనుబంధ శాఖగా పరిగణిస్తున్నారు. పశు పోషణ పెద్దసంఖ్యలో చిన్న, సన్నకారు రైతులకు ఉపాధి కల్పించడం ద్వారా గ్రామీణార్థికవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. కరువు కాలంలో కూడా పశుపోషణ లక్షలాది మందిని ఆదుకుంది.దుర్భర వాతావరణ పరిస్థితుల్లో కూడా పశుపోషణ 60 లక్షల కుటుంబాలకు నిలకడైన ఆదాయాన్ని అందించింది. పశుపోషణకు బడ్జెట్‌లో కేటాయించిన నిధుల ద్వారా రాబడి కూడా పెద్ద మొత్తంలో ఉంటుంది. చారిత్రాత్మకంగా కూడా దీనిని వ్యవసాయ అనుబంధం రంగంగా పరిగణిస్తూ వస్తున్నారు. 11వ పంచవర్ష ప్రణాళిక ముగిసే నాటికి పశుపోషణ జిడిపిలో పంటలతో పాటు సమానమైన వాటాను పొందుతుందని అంచనా వేస్తున్నారు. ఇది వ్యవసాయరంగంలో ఆధిపత్య స్థాయి గల ఉపరంగంగా అభివృద్ధి చెందనుంది.

## ముఖ్యాంశాలు :

1. నీలి నాలిక వ్యాధి వల్ల గొర్రెల పెంపకందారులకు కలుగుతున్న నష్టాలను అరికట్టడానికి 2006-07లో గొర్రెల భీమా కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిని 2009-10లో కూడా కొనసాగిస్తున్నారు.
2. భారత ప్రభుత్వం పశు భీమా పథకంకు అనుమతినిచ్చింది. ఈ పథకం కింద 100 శాతం రాయితీ ప్రాతిపదికన పాడి పశువులకు భీమా కల్పిస్తారు. 2007-08లో కూడా కొనసాగించారు.

3. చిత్తూరు,అనంతపురం, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారత ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు.
4. రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉన్న 16 జిల్లాల్లో రైతుల పునరావాసానికి పశు పోషణ రంగం క్రింద ప్రత్యేక లైవ్‌స్టాక్ అండ్ ఫిషరీస్ ప్యాకేజీని అమలుచేస్తున్నారు.
5. 2007-08లో బ్రీడింగ్ ఆపరేషన్లను పెంచడానికి రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 500 ఇంటిగ్రేటెడ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిని జె.కె. ట్రస్ట్ గ్రామ్ వికాస్ యోజన సహకారంతో ఏర్పాటు చేసారు. వీటిని 2009-10లో కూడా కొనసాగించారు.

### పశు ఆరోగ్య కార్యకలాపాలు :

లైవ్‌స్టాక్ ఇండస్ట్రీ వృద్ధిలో పశువుల ఆరోగ్యకార్యలాపాలు కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల పశువుల ఆరోగ్యపరిరక్షణకు రాష్ట్రంలో నాలుగురకాల సంస్థలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. రాష్ట్రంలో 22 వెటర్నరీ పాలీక్లినిక్స్,3 సూపర్ స్పెషాలిటీ వెటరినరీ ఆసుపత్రులు, 278 వెటర్నరీ ఆసుపత్రులు, 1826వెటర్నరీ డిస్పెన్సరీలు, 42 మొబైల్ వెటర్నరీ క్లినిక్స్, 3110 రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్స్ ఉన్నాయి. 2009-10 సంవత్సరంలో 252.16 లక్షల కేసులకు చికిత్సనందించారు. 366.83 లక్షల టీకాలు ఇచ్చారు. వ్యాధులను ఖచ్చితంగా విశ్లేషించేందుకు రాష్ట్రంలో 22 యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ లేబోరేటరీలు (ఎడిడిఎల్) పనిచేస్తున్నాయి.

### వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్

ఈ ఇనిస్టిట్యూట్‌లో బయోలాజికల్ ప్రొడక్ట్స్ డివిజన్, డిసీజ్ ఇన్వెస్టిగేషన్ డివిజన్ అనే రెండు డివిజన్లు ఉన్నాయి. ప్రతి డివిజన్ ఒక ప్రత్యేక జాయింట్ డైరెక్టర్ నియంత్రణలో పనిచేస్తాయి.

### ప్రభుత్వ లైవ్‌స్టాక్ ఫార్మ్స్:

రాష్ట్రంలో పశువుల అభివృద్ధి కార్యకలాపాలకు మద్దతునిచ్చేందుకు, విత్తన ఎద్దుల ఉత్పత్తికి పశుసంవర్ధక శాఖ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కాటిల్ బ్రీడింగ్ ఫార్మ్ స్థాపించింది. ప్రస్తుతం రాష్ట్రంలో తొమ్మిది కాటిల్ బ్రీడింగ్‌ఫార్మ్ ఒక దాణా విత్తనాభివృద్ధి సంస్థ ఉన్నాయి. ప్రభుత్వ లైవ్‌స్టాక్ ఫార్మ్‌లో ఉన్న పశువుల వివరాలను టేబుల్ 5.6లో చూడవచ్చు.

**టేబుల్ 5.6**

**ప్రభుత్వ పశువుల ఫార్మ్‌ల వివరాలు**

| రకం | 2008-09 | 2009-10 2009 సెప్టెంబరు 30 వరకు |
|---|---|---|
| **విదేశీ జాతులు:** | | |
| జర్సీ | 17 | 10 |
| సంకరజాతి | 58 | 163 |
| పనిచేసే పశువులు | -- | 14 |
| మొత్తం | 75 | 187 |
| **దేశవాళీ జాతులు:** | | |
| ఒంగోలు | 514 | 453 |
| సాహివాల్ | 233 | 155 |
| దియోని | 24 | 23 |
| మొత్తం | 771 | 631 |
| ముర్రా | 84 | 185 |
| మొత్తం | 930 | 1003 |

మూలం : పశుసంవర్ధక శాఖ

### ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఎజెన్సీ:

నేషనల్ ప్రాజెక్ట్ ఫర్ క్యాటిల్ అండ్ బఫెలో బ్రీడింగ్ (ఎన్‌పిసిబిబి) పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం బ్రీడింగ్ ఆపరేషన్ల పూర్వ్యవస్థీకరణను ప్రారంభించింది. దీనికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తోంది. ఈ కార్యక్రమాన్ని అమలుచేయడానికి ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎపిఎల్‌డిఎ)ని స్థాపించారు. ఇది 2000 ఏప్రిల్ నుండి పనిచేయడం ప్రారంభించింది.

### శుక్లం నిల్వ కేంద్రాలు :

అత్యుత్తమ జన్యు విలువ కలిగిన ఎద్దుల ద్వారానే ఉత్తమమైన పశువుల ఉత్పత్తి సాధ్యమవుతుంది. బలమైన ఎద్దులను తయారు చేసుకోవాలంటే దేశవాళీ జాతులను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. పాల ఉత్పత్తి పెంపుదలకు కూడా దేశవాళీ ఆవులు, గేదె జాతులను అభివృద్ధి చేసదుకోవాలి. ఈ లక్ష్యాలను కేవలం కృత్రిమ గర్భధారణ ద్వారా మాత్రమే సాధించగలం. 18వ లైవ్‌స్టాక్ సెన్సస్ (పశు గణన) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 35.51 లక్షలు ఉత్తమ జాతి ఆవులు, 70.32 లక్షల ఉత్తమ జాతి గేదెలు ఉన్నాయి. రాష్ట్రంలో సంచార కృత్రిమ గర్భదారణ సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం, కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని విస్తరించడంతో రాష్ట్రంలో ఉత్పత్తికి అనువైన పశువుల జనాభా కవరేజ్ 1999లో 20 శాతం నుండి 2008-09లో 45.17 శాతానికి పెరిగింది. కృత్రిమ

గర్భధారణ నాణ్యత కూడా మెరుగుపడింది. 1999-2000లో 38 శాతంగా ఉన్న గర్భధారణ రేటు 2008-09 నాటికి 47 శాతానికి పెరిగింది.

సంతానోత్పత్తి మెరుగుదలకు శుక్లాన్ని నిల్వచేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రమంతటా విస్తరించారు. ఘనీభవించిన శుక్లాన్ని ఉత్పత్తి చేయడంలో, కోడెదూడల శిక్షణకేంద్రాలు స్థాపించడంలో, ద్రవ నైట్రోజన్‌ను రవాణా చేయడంలో జిల్లా శుక్ల నిల్వ కేంద్రాల నిర్వహణలో మెరుగుదల సాధించడానికి కూడా శుక్ల నిల్వ సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతోంది. శుక్లాన్ని నిల్వ చేయడంలో క్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ప్రాంతీయ కృత్రిమ గర్భధారణ శిక్షణకేంద్రాలను కొనసాగిస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన శుక్లాన్ని ఉత్పత్తి చేసేందుకు విశాఖపట్నం, నంద్యాల, బనవాసి, కరీంనగర్‌లలో నాలుగు శుక్ల నిల్వకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో శుక్ల ఉత్పత్తికి 258 ఉత్తమ జాతి ఎద్దులను పోషిస్తున్నారు.

### జిల్లా శుక్ల నిల్వ డిపోలు:

రాష్ట్రంలో 21 జిల్లా శుక్లనిల్వ డిపోలు పనిచేస్తున్నాయి. ఇవి రాష్ట్రంలో ఉనన 7,789 కృత్రిమ గర్భధారణ కేంద్రాలకు అవసరమైన ఘనీభవించిన శుక్లాన్ని, ద్రవ నత్రజనిని అందజేస్తున్నాయి. 7,789 కృత్రిమ గర్భధారణ కేంద్రాల ద్వారా 24.00 లక్షల పశువులకు కృత్రిమ గర్భధారణ చేయగా, 2009-10లో 19.22 లక్షల దూడలు పుట్టాయి.

### ద్రవ నత్రజని ప్లాంట్లు:

రాష్ట్ర వ్యాప్తంగా 12 ద్రవ నత్రజని ప్లాంట్లు ఉన్నాయి. ఈ ప్లాంట్లలో ద్రవ నత్రజని ఉత్పత్తి చేయడానికి ఎక్కువ వ్యయం అవుతుండటంతో వెలుపలి నుండి కొనుగోలు చేస్తున్నారు. 2009-10లో 8.38 లక్షల లీటర్ల ద్రవ నత్రజనిని కొనుగోలు చేశారు.

### పశువుల బీమా కార్యక్రమ అమలు:

భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, కర్నూల్, కడప, అనంతపూర్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలలో పశువుల భీమా కార్యక్రమ అమలుకు అనుమతించింది. ఎపిఎల్‌డిఎ ఈ కార్యక్రమాన్ని 2006-07లో అమలు చేయడం ప్రారంభించింది. 2009-10లో 39,141ఆవులు,గేదెలకు భీమా వర్తింపజేసారు.

### గోపాలమిత్ర జీవనోపాధి పథకం :

గోపాలమిత్రల పనితీరును మెరుగుపరచడానికి, ప్రోత్సహించడానికి గోపాలమిత్రల జీవనోపాధి పథకం అమలుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ పథకంక్రింద 2007 జూలై 1 నుండి ప్రతి గోపాలమిత్రకు ప్రతినెలా రూ.1200ల గౌరవవేతనం చెల్లిస్తున్నారు.

### పశుగ్రాసం, దాణా అభివృద్ధి:

శాస్త్రీయ పద్ధతులలో, తక్కువ వ్యయంతో పశుపోషణను చేపట్టాలంటే అధిక దిగుబడి గల, పోషకవిలువల గల పశుగ్రాసం ఎంతైనా అవసరం. ఎక్కువ దిగుబడినిచ్చే పశుగ్రాస పంటలను రైతుల్లోకి తీసుకువెళ్లవలసిన బాధ్యత పశుసంవర్ధక శాఖపై ఉంది. రైతులకు మెరుగైన పశుగ్రాస వంగడాలు, గడ్డి విద్దనాల సరఫరా చేయాలి. పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమాన్ని అభివృద్ధి పరిచేందుకు రెడ్డిపల్లి గ్రామంలో ఫాడర్ సీడ్ మల్టిప్లికేషన్ ఫార్మ్‌ను నిర్వహిస్తున్నారు. 2009-10లో 4.34 లక్షల ఎకరాలలో పశుగ్రాసం పండించారు.

### గొర్రెల అభివృద్ధి :

మెట్టభూములు ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలో గొర్రెల పెంపకం ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఇది సమృద్ధికరమైన ఉపాధితోపాటు, బలహీనవర్గాల వారికి, ప్రత్యేకించి గ్రామీణ పేదలకు ఆదాయాన్ని పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో బ్రీడింగ్, ఆరోగ్యం తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.

### గొర్రెల బీమా:

గొర్రెలను ఎక్కువ శాతం వెనుకబడిన తరగతులకు చెందిన పేద వర్గాల వారు పెంచుతున్నారు. పలు రకాల తెగుళ్లు, వ్యాధుల వల్లప్రతియేటా పెద్ద నంఖ్యలో గొర్రెలు చనిపోతున్నాయి. దీనివల్ల గ్రామీణ పేదలకు ఆర్థికపరంగా పెద్దఎత్తున నష్టాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గొర్రెల పెంపకందారులకు ఆర్థిక పరమైన రక్షణఖల్పించేందుకు ప్రభుత్వం 2006-07 నుండి గొర్రెల బీమా పథకాన్ని ప్రారంభించింది. 2009 సెప్టెంబర్ వరకు గొర్రెల భీమా పథకం అమలు తీరును టేబుల్ 5.7లో చూడవచ్చు.

**టేబుల్ 5.7**

**గొర్రెల భీమా పథకం వివరాలు**

| సంవత్సరం | బీమాచేయబడిన గొర్రెలు (లక్షల్లో) | ప్రీమియం కింద ప్రభుత్వం చెల్లించిన మొత్తం (రూ. లక్షల్లో) |
|---|---|---|
| 2006-07 | 32.50 | 522.25 |
| 2007-08 | 6.39 | 98.52 |
| 2008-09 | 2.16 | 124.54 |
| 2009-10 (సెప్టెంబర్ వరకు) | 1.78 | 106.48 |

**మూలం : పశుసంవర్ధక శాఖ**

## పందుల పెంపకం:

గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రాంతాలలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా మాంసాన్ని ఉత్పత్తిచేయడంలో పందుల పెంపకం ముఖ్యపాత్ర పోషిస్తోంది. పందుల పెంపకం సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర వహిస్తోంది.

పంది మాంసాన్ని సరసమైన ధరలలో అందుబాటులో ఉంచడానికి ఐటిడిఎ, ఐఆర్‌డిపి, ఎస్‌సి యాక్షన్ ప్లాన్ వంటి కార్యక్రమాల క్రింద పందుల పెంపకం అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. వివిధ పథకాల క్రింద లబ్ధిదారులకు ఉత్తమజాతి ఆడ,మగ పందులను సరఫరా చేసేందుకు రాష్ట్రంలో నాలుగు పిగ్ బ్రీడింగ్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

## పిగ్గరీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, విశాఖపట్నం :

ఈ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు పిగ్ బ్రీడింగ్‌కేంద్రాలపై సాంకేతిక నియంత్రణ కలిగి ఉండటం, పంది మాంసం అమ్మకాలను ప్రోత్సహించడంతో పాటు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఫాటెనింగ్ యూనిట్ల నిర్వహణ, దేశవాళీ పందుల సరఫరా, పందిమాంసం, మాంసం ఉత్పత్తుల మార్కెటింగ్‌లో లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందిస్తోంది. 34 ఫోర్క్ బూత్‌లు కూడా నడుస్తున్నాయి.

## పిగ్ ఫ్యాటెనింగ్ స్కీమ్ :

ఈ పథకం క్రింద షెడ్యూల్డు కులాల ప్రజలకు పునరావాసం, ఉపాధి కల్పించేందుకు విశాఖపట్నం జిల్లా షెడ్యూల్డు కులాల సొసైటీ కృష్ణపురంలో ఒక పందుల పెంపకం కాంప్లెక్స్‌ను నిర్మించింది. ఇక్కడ 25 కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. వీరు పెంచిన పందులు 70 నుండి 80 కేజీల బరువు తేలిన తరువాత వటిని వెనక్కు తీసుకుని, వారికిమూడు నుండి నాలుగు వేల రూపాయల వరకు గౌరవ వేతనం అందిస్తున్నారు.

## కోళ్ల పరిశ్రమాభివృద్ధి:

ఆంధ్రప్రదేశ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవసాయరంగ ఉపరంగం కోళ్లపరిశ్రమ. యేటా 1925 కోట్ల గుడ్ల ఉత్పత్తిలో రాష్ట్రం కోడిగుడ్లు, బ్రాయిలర్ కోళ్ల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది.

రెండు వనరాజ/ గ్రామప్రియ మల్టిప్లికేషన్ సెంటర్‌లను కడప జిల్లా చింతకొమ్మగిన్నె మండలం ఉటుకూరు,నెల్లూరు జిల్లాలోని అల్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసారు.

## మానవ వనరుల అభివృద్ధి :

పశుపోషణ రంగంలో ఎదురైన సవాళ్లు, అవకాశాలను స్వీకరించేందుకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమర్థవంతమైన సేవలందించేందుకు నిబద్ధత, పోటీతత్వ, స్ఫూర్తి కలిగి ఉండాలి. పశుసంవర్ధక శాఖ మానవవరుల అభివృద్ధి శాఖ సిబ్బందికి అవసరాల ప్రాతిపదికన నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను అమలుచేసే బాధ్యతలను నిర్వహిస్తోంది. పశువులు వాటి యజమానుల నిర్దిష్ట అవసరాలను తీర్చేవిధంగా సిబ్బంది జిల్లా, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయిలలో సిబ్బందికి మూడంచెలలో శిక్షణ అందిస్తున్నారు.రాష్ట్రంలో తొమ్మిది ప్రాంతీయ, 22 జిల్లా స్థాయి శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. 2005-06లో 10,983 మందికి శిక్షణ ఇవ్వగా, 2009-10లో 948 వెటరినీరియన్లు, 1420 పారా వెటరినీరియన్లు, 84 గోపాలమిత్రలకు శిక్షణ ఇచ్చారు.

## ప్రత్యేక పథకాలు :

### 1. ప్రధానమంత్రి ప్యాకేజీ :

16 కరువు ప్రభావిత జిల్లాలలోని రైతులకు పునరావాసం కల్పించడానికి పశుసంవర్ధక రంగం క్రింద భారత ప్రభుత్వం స్పెషల్ లైవ్‌స్టాక్ & ఫిషరీస్ ప్యాకేజీ (ప్రధానమంత్రి ప్యాకేజీ)ని ప్రకటించింది. రైతులకు అదనపు ఆదాయం కల్పించే ఉద్దేశంతో ఈప్యాకేజీని ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో అమలు చేస్తున్నారు.

### 2. ముఖ్యమంత్రి ప్రత్యేక ప్యాకేజీ :

బిపిఎల్ కుటుంబాలకు చేయూత నివ్వడానికి 2009-10లో ముఖ్యమంత్రి జీవ క్రాంతి పథకం, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనలను ప్రారంభించారు.

## మత్స్య పరిశ్రమ :

అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుండటంతో రాష్ట్రంలో మత్స్యకార రంగం గణనీయంగా అభివృద్ధి సాధించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఈ రంగం అభివృద్ధికి నూతన దృక్పథంతో కూడిన పథకాలను అమలు చేయవలసిన అవసరం ఉంది. ఈ రంగం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో విజయవంతమైన సాంస్కృతిక కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా అమల్లో ఉన్న మౌలిక వసతులను బలోపేతం చేసే కృషి ముందుకు సాగుతోంది. మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తున్న ఈ రంగం తరచుగా ప్రకృతి విపత్తులకు గురవుతుంది. మత్స్యపరిశ్రమాభివృద్ధికి మత్స్య శాఖ కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుంది.

టేబుల్ 5.8

## చేపలు రొయ్యల ఉత్పత్తి (లక్షల టన్నుల్లో)

| సంవత్సరం | సముద్ర చేపలు /రొయ్యలు | అంతర్‌జలాలు చేపలు/రొయ్యలు | ఉప్పునీటి రొయ్యలు | మొత్తం |
|---|---|---|---|---|
| 2005-06 | 2.18 | 6.31 | 0.42 | 8.91 |
| 2006-07 | 2.41 | 6.62 | 0.38 | 9.41 |
| 2007-08 | 2.54 | 7.55 | 0.47 | 10.56 |
| 2008-09 | 2.91 | 9.35 | 0.26 | 12.52 |
| 2009-10 | 1.48 | 5.15 | 0.24 | 6.88 |

2009 నవంబర్ వరకు

**మూలం : మత్స్యశాఖ**

- ☞ నిలకడైన అభివృద్ధికి హామీ ఇవ్వడం
- ☞ మత్స్యకారుల సంక్షేమాన్ని ప్రోత్సహించడం
- ☞ మౌలిక వసతుల కల్పనకు పెట్టుబడినిప్రోత్సహించడం
- ☞ ఎగుమతులను ప్రోత్సహించడం
- ☞ నైపుణ్యాలను పెంచేందుకుసంస్థలనుఏర్పాటు చేయడం

### మత్స్యపరిశ్రమ ప్రగతి :

ఉప్పునీటి రొయ్యల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌లో దేశంలో మొదటి స్థానంలో ఉంది. మంచినీటి రొయ్యల ఉత్పత్తిలో కూడా ప్రథమ స్థానంలో ఉంది. మంచినీటి చేపల ఉత్పత్తిలో రెండవ స్థానంలోనూ, మొత్తంచేపలు/రొయ్యల ఉత్పిత్తివిలువలో రెండవ స్థానంలోనూ, సముద్రచేపల ఉత్పత్తిలో ఐదవ స్థానంలోనూ ఉంది.

### చేపల/రొయ్యల ఉత్పత్తి :

ఉప్పునీటి రొయ్య, మంచినీటి పెద్ద రొయ్యల ఉత్పత్తిలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. మంచినీటి చేపల ఉత్పత్తి రెండవ స్థానంలో నిలిచిన రాష్ట్రం మొత్తం సముద్ర చేపల ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉంది. ఇది భారతదేశపు మొత్తం సముద్రపు ఎగుమతుల ద్వారా ఆర్జించిన దానిలో 40 శాతం వరకు ఉంటుంది.

2007-08లో 10.56 లక్షల టన్నులుగా ఉన్న చేపల/ రొయ్యల ఉత్పత్తి 2008-09లో 12.52 లక్షల టన్నులకు పెరిగింది. 2009-10లో రాష్ట్రంలో 6.88 లక్షల టన్నుల చేప, రొయ్యల ఉత్పత్తి జరిగింది. 2009-10లో14 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.

### అటవీ సంపద :

నేల పొరలను కాపాడటంలో,భూసారాన్ని పెంచడంలో, సురక్షితమైన గాలిని అందించడంలో, భూ క్షయాన్ని అరికట్టడంలో, నదులు, కాలువల ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడంలో అడవులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇవేకాకుండా అడవుల నుండి వంటచెరుకు, కలప, ఇతర అటవీ ఉత్పత్తులను పొందుతున్నాం.

ఆంధ్రప్రదేశ్‌లో 63,814 చదరపు కిలోమీటర్ల మేర అడవులు విస్తరించి ఉన్నాయి. ఇది మొత్తం రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 23.2 శాతం ఉంటుంది. ఇందులో 50,478 చదరపు కిలోమీటర్లు రిజర్వుడు ఫారెస్ట్‌లు కాగా,12,365 చదరపు కిలోమీటర్లు రక్షిత అటవీ ప్రాంతం, 971 చదరపు కిలోమీటర్లు అవర్గీకృత అడవులు ఉన్నాయి. మొత్తం అటవీ విస్తీర్ణంలో 29,242 చ.కి.మీలు తెలంగాణాలో, 19,563 చ.కిమీలు కోస్తాలో, 15,009 చ.కి.మీలు రాయలసీమలో విస్తరించి ఉన్నాయి.

వాస్తవానికి ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున అటవీ అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించింది మూడవ పంచవర్షప్రణాళికా కాలంనుండే, తక్కువ నాణ్యతకలిగిన ఆకురాల్చు అడవులలో పెద్దఎత్తున టేకు,యూకలిప్టస్, వెదురు మొక్కలను, ఇటీవల కాలంలో అధిక దిగుబడినిచ్చే జీడిమామిడి మొక్కలను నాటారు. 2007-08నుండి 2009-10 వరకు అడవుల్లో నాటిన ముఖ్యమైన మొక్కల రకాల వివరాలను టేబుల్ 5.10లో చూడవచ్చు. గిరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచడానికి, వారిని పోడువ్యవసాయం నుండి మళ్లించడానికి విశాఖపట్నం, తూర్పుగోదావరిజిల్లాల ఏజెన్సీ అడవుల్లోని 4,010 హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ శాఖ వాణిజ్య తరహాలో కాఫీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది.

టేబుల్ 5.9

**అడవుల్లోనాటినవివిధ ముఖ్యమైన మొక్కల వివరాలు (హెక్టార్లలో)**

| రకం | 2007-08 | 2008-09 | 2009-10 (2009 సెప్టెంబర్) |
|---|---|---|---|
| టేకు | 1,12,825 | 1,13,015 | 1,13,050 |
| యూకలిప్టస్ | 79,560 | 80,787 | 80,976 |
| నవక | 29,847 | 30,975 | 31,225 |
| జీడిమామిడి | 21,371 | 21,386 | 21,501 |
| ఎర్ర చందనం | 2,748 | 2,748 | 2,748 |
| కలప చందనం | 2,800 | 2,800 | 2,800 |
| వెదురు | 53,843 | 54,560 | 55,283 |
| కాఫీ | 136 | 136 | 136 |
| ఇతరాలు | 3,39,508 | 3,44,742 | 3,44,847 |
| ఎవెన్యూ ప్లాంటేషన్ | 12,882 | 13,222 | 13,252 |

**మూలం : అటవీశాఖ**

రివర్ వ్యాలీ ప్రాజెక్టులో భూ సంరక్షణ పథకాన్ని విశాఖపట్నం జిల్లాలోని మాచ్‌ఖండ్/సీలేరు పరివాహక ప్రాంతంలో చేపట్టారు. 1975 వరకు కోతకు గురైన 7,850 హెక్టార్ల భూమిలో మళ్లీ అడవులను పునరుద్ధరించగా, 43,120 హెక్టార్ల వ్యవసాయ భూమిలో కాంటూరు కట్టలు, ఆనకట్టలు, నదీ తీరాల స్థిరీకరణ వంటి భూ సంరక్షణ చర్యలు చేపట్టారు. 2009లో 50,156 హెక్టార్లలో అడవులను పునరుద్ధరించి 93,007 హెక్టార్ల భూమిలో నేల సంరక్షణ చర్యలు చేపట్టారు.

1971 సీజన్ నుండి ఆంధ్రప్రదేశ్ తునికాకు వ్యాపారాన్ని జాతీయం చేశారు. కాంట్రాక్టర్ ఏజెన్సీ విధానాన్ని రద్దుచేశారు. తునికాకు సేకరణపై వచ్చిన నికర ఆదాయాన్ని 2006 నుండి తునికాకు సేకరించిన కార్మికులకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. 2009 నవంబర్ నాటికి 4,35,969 ఎస్‌బిల తునికాకును సేకరించి. రూ.2,974 లక్షల స్థూల ఆదాయం లభించింది.

కలపకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అడవుల్లో పెద్దఎత్తున పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడే వెదురు, యూకలిప్టస్, వంటి మొక్కలను నాటి పెంచేందుకు 1975లో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎఫ్‌డిసి)ని స్థాపించారు. 2007 వరకు ఎపిఎఫ్‌డిసి చేపట్టిన మొక్కల పెంపకం వివరాలను టేబుల్ 5.10లో చూడవచ్చు.

టేబుల్ 5.10

**ఎపిఎఫ్‌డిసి మొక్కల నాటిన విస్తీర్ణం (హెక్టార్లలో)**

| మొక్కల రకాలు | విస్తీర్ణం |
|---|---|
| యూకలిప్టస్ విత్తన మొక్కలు | 23363.13 |
| యూకలిప్టస్ అంట్లు | 32833.62 |
| జీడిమామిడి | 11223.88 |
| వెదురు | 12168.17 |
| కాఫీ | 4,010.18 |
| టేకు | 857.37 |
| ఔషధ మొక్కలు | 524.80 |
| ఇతరమొక్కలు | 501.09 |
| మొత్తం | 85,483.05 |

**మూలం : అటవీ శాఖ**

హైదరాబాద్‌కు సమీపంలో 1,459 హెక్టార్ల విస్తీర్ణంలో కృష్ణ జింకల సంరక్షణకేంద్రం 'మహావీర హరిణ వనస్థలి'ని ఏర్పాటు చేశారు.

రాష్ట్రంలో హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసిన జూలాజిక్ పార్కులు, ఐదుజాతీయ పార్కులు (రెండు హైదరాబాద్‌లో, రంగారెడ్డి, కడప, చిత్తూరుజిల్లాల్లో ఒకటి చొప్పున), 14జింకల పార్కులు 22 అడవి జంతువుల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. రాష్ట్రంలోని అడవుల నుండి కలప, వంట చెరకు, చార్కోల్, వెదురు, బీడి ఆకులు మొదలగు ఉత్పత్తులు వస్తున్నాయి.

అటవీ రంగం నుండి 2008-09లో 87.19 కోట్లు, 2009-10 (2009 సెప్టెంబర్ వరకు) 42.92 కోట్ల ఆదాయం లభించింది.

సామాజిక అటవీ కార్యక్రమం క్రింద 2009 వర్షాకాలంలో 16.23 కోట్ల మొక్కలను అందుబాటులో ఉంచారు. రిజర్వు అడవులకు వెలుపల, రోడ్ల వెంబడి 32 కి.మీల. పొడవులో మొక్కలను నాటారు.

## కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ :

ప్రజల భాగస్వామ్యం అనే భావన ద్వారాస్థానిక కమ్యూనిటీల మద్దతు, సహకారంతో అడవుల పరిరక్షణకు, నిర్వహణకు ఎంతగానో దోహదపడుతోంది. జాతీయ అటవీ విధానం, 1988 అడవుల అభివృద్ధి, పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించింది. ఈ విధానానికి అనుగుణంగా 1999 జూన్ 1న సర్క్యులర్ జారీచేయడం ద్వారా భారత ప్రభుత్వం అటవీ యాజమాన్యంలో ప్రజలు పాల్గొనడానికి ప్రేరణ అందించింది. కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్

కార్యక్రమం 1992లో ప్రారంభమైనప్పటికీ 1994 నుండి మాత్రమే ఊపందుకుంది.

1994–95లో 133గా ఉన్న వన సంరక్షణ సమితుల సంఖ్య ప్రస్తుతం 8,499కు పెరిగింది. వీటి ద్వారా రాష్ట్రంలోని 23.94 లక్షల హెక్టార్లలో అడవులను సంరక్షిస్తున్నారు. వన సంరక్షణ సమితుల్లో సుమారు 15.38 లక్షల మంది ప్రజలు సభ్యులుగా ఉండగా, వారిలో 7.54 లక్షల మంది మహిళలు. వనసరంక్షణ సమితుల ద్వారా సుమారు 7.84 లక్షల మంది ఎస్సి, ఎస్టి లబ్ధిదారులు 6.66 లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని సంరక్షిస్తూ, లబ్ధి పొందుతున్నారు.

ప్రపంచ బ్యాంకు సహాయంతో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్రీ ప్రాజెక్టు, ఉపాధి హామీ పథకం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఇతర కార్యక్రమాల ద్వారా వచ్చే నిధులను ఈ కార్యక్రమం అమలుకు ఉపయోగిస్తున్నారు.

**పట్టుపరిశ్రమ :**

పట్టు పరుగుల పెంపకం రాష్ట్రంలో లక్షలాది మందికి, ప్రత్యేకించి మహిళా శ్రామికుల్లో 60శాతం ఉపాధి కల్పిస్తోంది. పట్టు ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో రెండవ స్థానంలో ఉంది. 2009–10లో రాష్ట్రం 6,698.59 మెట్రిక్ టన్నుల పట్టు గూళ్లను, 5,526 మెట్రిక్ టన్నుల ముడి పట్టును ఉత్పత్తి చేసింది. పట్టు సాగు ద్వారా రాష్ట్రంలో 4.19 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు.

1975లో కేవలం 300 టన్నులు పట్టుగూళ్లు మాత్రమే ఉత్పత్తి చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేడు పట్టుపరిశ్రమలో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 1981 నుండి ఆంధ్రప్రదేశ్‌లో పట్టుపరిశ్రమ వృద్ధిలోకి రానారంభించింది. ప్రస్తుతం ఏడువేల టన్నుల పట్టుగూళ్లు ఉత్పత్తిచేసే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది. పరిశ్రమ దినదినాభివృద్ధి చెందటంతో పట్టుసాగును హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్స్ శాఖనుండి వేరు చేసి, 1981లో ప్రత్యేకంగా సెరికల్చర్ డిపార్ట్‌మెంటును ఏర్పాటు చేశారు. పట్టుసాగును పేదరిక నిర్మూలన కార్యక్రమంగా అభివృద్ధి పరచాలన్నదే శాఖ లక్ష్యం. పట్టు పరిశ్రమ శాఖ విడిగాఏర్పడినతరువాత రాష్ట్రంలో ఈ పరిశ్రమ నిలదొక్కుకోవడానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు డ్రాట్‌ప్రోన్ ఏరియాస్ ప్రోగ్రామ్, సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారం అందించింది. ఈ రంగానికి పరపతి ప్రవాహాన్ని ప్రోత్సహించేందుకు కూడా గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తోడ్పడింది. ఎస్సి, ఎస్టిల ఆర్థిక ప్రగతికి పట్టుపరిశ్రమ తోడ్పడుతుందని భావించిన సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు 1983–84 నుండి ఈ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునందించసాగాయి. అనంతరం పంచాయతీ రాజ్, రెవెన్యూ, వ్యవసాయ, అటవీ మంత్రిత్వ శాఖలు కూడా ఈ పరిశ్రమకు మద్దతునివ్వనారంభించాయి. వీటికి తోడు ప్రపంచబ్యాంకు సహకారంతో నడుస్తున్న నేషనల్ సెరికల్చర్ ప్రాజెక్ట్ స్విస్ డెవలప్‌మెంట్ మిషన్‌లు రాష్ట్రంలో పట్టుపరిశ్రమ అభివృద్ధి చెందడానికి సహకారం అందించాయి. ఈ పరిశ్రమపై ఆధారపడి ఉన్నవారిలో అత్యధిక శాతం మంది చిన్న, సన్నకారు రైతులు, సమాజంలో ఆర్థికంగా బలహీనవర్గాలకు చెందిన వారే ఉన్నారు.

ఏ.పి. సిల్క్‌వార్మ్ సీడ్ & కకూన్ (కంట్రోల్) యాక్ట్, 1983 క్రింద ఎనిమిది ప్రభుత్వ కకూన్ మార్కెట్లను ఏర్పాటు చేశారు. కొన్ని రీలింగ్ యూనిట్లను క్రమబద్ధీకరించబడిన మార్కెట్లుగా గుర్తించారు. భారత ప్రభుత్వం ఎగ్జిమ్ విధానాన్ని తీసుకురావడం, దిగుమతి విధానాలను సరళీకరించడంతో 1993–94, 1994–95లలో పట్టు దిగుమతులు రెట్టింపై 5,400 టన్నులకు చేరుకున్నాయి. దీంతో భారతదేశ పట్టుపరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులు గురయింది. రైతులు మల్బరీ తోటలను పీకివేయడం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడంతోదిగుమతులను క్రమబద్ధీకరించారు. దీంతోపట్టుపరిశ్రమ పూర్తిగా నాశనం కాకుండా రక్షించబడింది. ప్రస్తుతం 2–ఎ, అంతకు పై గ్రేడ్ పట్టు దిగుమతులను మాత్రమే అనుమతిస్తున్నారు.

మార్కెట్ అవసరాలను తీర్చే విధంగా పట్టును ఉత్పత్తిచేసేందుకు పట్టుపరిశ్రమ తగుచర్యలు తీసుకుంటోంది. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది.

**ప్రాధాన్యత :**

పట్టుపురుగుల పెంపకం ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పేదలకు, నిరుద్యోగయువతకు అనువైన వ్యవసాయాధారిత నిలకడైన ఆర్థికపరిశ్రమ. ఒక ఎకరం మల్బరీ సాగు ద్వారాసంవత్సరం మొత్తం మీద నలుగురైదుగురు ఉపాధి నిరంతరం ఉపాధి పొందవచ్చు. ఈ పరిశ్రమలో 60 శాతం మంది మహిళలే పని చేయడం మరొక విశేషం.

పట్టుఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానాన్ని ఆక్రమిస్తుంది. మల్బరీ సాగుప్రధానంగా కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ, అందులోనూ ప్రత్యేకించి అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో కేంద్రీకృతమై ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో మల్బరీతోపాటు తసార్, ఇరి అనే ఇతర రకాల

పట్టు ఉత్పత్తికి కూడా అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో అటవీ ఆధారిత తసార్ ఆహార మొక్కలను పెంచుతున్నారు. తసార్ పట్టుపురుగుల పెంపకం ద్వారా గిరిజనులకు ఉపాధి దొరుకుతోంది.

## నూతన కార్యక్రమాలు :

- రైతులు పట్టుగూళ్లను పోటీ ధరలకు అమ్ముకునేందుకు వీలుగా ప్రయివేటురంగంలో రీలింగ్ యూనిట్లనుపునరుద్ధరించారు. దీనికి తోడు శ్రామికుల సేవలను సమర్ధవంతంగా వినియోగించు కునేందుకు వీలుగా రాష్ట్రంలోని 15 ప్రభుత్వ సిల్క్ రీలింగ్ యూనిట్లను పునరుద్ధరించారు.
- వట్టుగూళ్ల ఉత్పత్తి అనంతర కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు,మల్బరీ సాగు, పట్టు ఉత్పత్తి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చేందుకు 2007-08 కాలంలో ప్రయివేటు రంగంలో చైనీస్ ఆటోమాటిక్‌రీలింగ్ యూనిట్‌ను స్థాపించాలని ప్రతిపాదించారు.
- ఇది రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రయివేటు రంగంలో ఒక ఇరి ప్రాసెసింగ్‌కమ్ స్పిన్నింగ్ యూనిట్ స్థాపించాలని ప్రతిపాదించారు.
- తసార్, ఇరిసాగును ఇతర జిల్లాలకుకూడా విస్తరిస్తున్నారు.
- కోస్తా ప్రాంతాలలో పెద్దఎత్తున మల్బరీ ప్లాంటేషన్లు, కిసాన్ నర్సరీలు, సిఆర్‌సిలు, రీలింగ్ యూనిట్లు ఏర్పాటు
- రోజువారీ పట్టుగూళ్ల ధరలను రైతులకు తెలియజేసేందుకు ఎస్‌ఎంఎస్ సేవలను ప్రవేశపెట్టడం.
- పట్టుపరిశ్రమపై అందరికీ అవగాహన కల్పించేందుకు డిపార్ట్‌మెంటల్ వెబ్‌సైట్ ప్రారంభం
  ఉత్పాదకతను పెంచడానికి పట్టుపరిశ్రమ సాగు దిగువపేర్కొన్న నూతన టెక్నాలజీలను ప్రోత్సహించడానికి అన్ని రకాలైన చర్యలు తీసుకుంటోంది.
- ప్రస్తుతం ఉన్న మల్బరీ తోటలస్థానంలో అధిక దిగుబడినిచ్చే తోటలను పెంచడం
- పట్టుపురుగుల విత్తనాల సరఫరాకు ప్రత్యేక చాకీగార్డెన్ల నిర్వహణ
- 'డ్రిప్' వంటి నియంత్రిత సాగునీటి వ్యవస్థను ప్రోత్సహించడం
- పట్టుగూళ్ళ ఉత్పత్తికి ప్రత్యేక పక్కా రేరింగ్ గృహాలు
- మానవ వనరుల అభివృద్ధి
- రాష్ట్ర అవసరాలకుఅనువైన పట్టుపురుగుల ఉత్పత్తికి పరిశోధన
- మల్టిఎండ్‌సిల్క్ రీలింగ్, ట్విస్టింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు, మగ్గాలను ప్రోత్సహించడం.

## మల్బరీ సాగులో డ్రిప్ ఇరిగేషన్ :

నీరు లభించడం సమస్యగా మారుతోంది. తీవ్రమైన కరువుపరిస్థితుల కారణంగా అత్యధిక శాతం మల్బరీ తోటలు ఎండిపోతున్నాయి.కాబట్టి అందుబాటులో ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉంది. సమస్యను గుర్తించి పట్టుపరిశ్రమ శాఖ క్యాటలిటిక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద ఎకరాకు రూ.19,200 యూనిట్ వ్యయంతో డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేస్తోంది. మొత్తం యూనిట్ వ్యయంలో డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలుచేస్తోంది. మొత్తం యూనిట్ వ్యయంలో ఎస్‌సి, ఎస్‌టి మహిళా లబ్ధిదారులకు 90 శాతం సబ్సిడీ, ఇతరులకు 70 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. గరిష్ఠంగా 1.4 ఎకరాలకు రూ. 24,000 సబ్సిడీ అందజేస్తున్నారు. కేటలిటిక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (సిడిపి) క్రింద 2007 ఆగష్టు నాటికి 7,928 ఎకరాల మల్బరీతోటలకు డ్రిప్‌ఇరిగేషన్ సౌకర్యం కలగజేశారు.

## తసార్ సాగు :

అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని మూడు వేల గిరిజన కుటుంబాలు అడవుల్లో లభ్యమవుతున్న ఆహార మొక్కలపై తసార్‌పట్టు పురుగులను పెంచుతున్నారు. 2009 సెప్టెంబర్ నాటికి 10.61 లక్షల పట్టుగూళ్లను పెంచారు. 2010-11లో 200 లక్షల తసార్ పట్టుగూళ్లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

## ఎరికల్చర్ :

మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, తూర్పు గోదావరి జిల్లాల్లో ఆముదం, తాపియోకా పెద్దఎత్తున సాగు చేస్తారు.రైతులు 30 శాతం ఆముదం ఆకులను ఎరి పట్టు పురుగుల పెంపకానికి ఉపయోగిస్తారు. తద్వారా ఎకరానికి రూ.2,000 నుండి రూ.4,000 వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు. సెంట్రల్ సిల్క్‌బోర్డ్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎరికల్చర్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. 2009-10 సంవత్సరంలో 1.41 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్లను ఉత్పత్తి చేశారు.

నూతన పట్టుపురుగు జాతులను అభివృద్ధి పరచడం, అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన పట్టుగూళ్లను, పట్టును ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యాలతో 1995లో హిందూపురం కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెరికల్చర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించారు. ఈ సంస్థ స్వర్ణాంధ్ర, హేమవతి, కల్పతరువు అనే మూడు రకాల నూతన

పట్టుపురుగు జాతులను ఉత్పత్తిచేసింది. అవి సాంప్రదాయ జాతుల కంటే అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్నాయి. వీటికి తోడు సెరి గోల్డ్, సెరి శుభ్ర, సెరి శుద్ధి, సెరిరిచ్ మొదలగు నూతన జాతులను ఉత్పత్తి చేశారు.

## మార్కెటింగ్:

హైదరాబాద్ అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ మరియు లైవ్‌స్టాక్ మార్కెట్స్ యాక్ట్ 1930, మద్రాస్ కమర్షియల్ క్రాప్స్ యాక్ట్ 1933ను సమీకృత చేసి 1966లో ఆంధ్రప్రదేశ్ (అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ అండ్ లైవ్‌స్టాక్) మార్కెట్స్ యాక్ట్ 1966 పేరిట సమగ్రమైన మార్కెట్ చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు.

- వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోళ్లను క్రమబద్ధీకరించడం
- క్రమబద్ధీకరణ కోసం అధీకృత ప్రాంతాలను, అధీకృత మార్కెట్లను ప్రకటించడం
- క్రమబద్ధీకరణ కోసం ప్రది అధీకృత ప్రాంతానికి మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేయడం.
- అధీకృత వ్యవసాయ మార్కెట్ ప్రాంతాలలో వాణిజ్యం నిర్వహించేందుకు ఆసక్తి చూపుతున్న వ్యక్తులకు అనుమతి మంజూరు చేయడం
- మార్కెట్ ఫీజులను విధించడం, వసూలు చేయడం
- క్రమబద్ధీకరణ కోసం మార్కెట్ యార్డులను నిర్మించి, అభివృద్ధి చేయడం.
- వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోళ్లలో అనధికార వసూళ్లను అరికట్టడం
- మార్కెట్‌లో బహిరంగ వేలం లేదా టెండర్ పద్ధతిలో అమ్మకాలు,కొనుగోళ్లు జరిపించడం.
- మార్కెట్ సమాచారాన్ని సేకరించి రైతులకు, వ్యాపారులకు తెలియజేయడం.

రాష్ట్రంలో 317 మార్కెట్ కమిటీలు ఉండగా, వీటికింద 891 అధీకృత మార్కెట్లు ఉన్నాయి. ప్రతి మార్కెట్ కమిటీలో 11 మంది రైతులు, ముగ్గురు వ్యాపారులు, నలుగురు స్థానిక సంస్థల ప్రతినిధులు కలిపిమొత్తం 18 మంది సభ్యులు ఉంటారు. కమిటీకి ఒక ఛైర్మన్ ఉంటారు. సభ్యులందరినీ ప్రభుత్వం నామినేట్ ఏస్తుంది. ప్రతి మార్కెట్ కమిటీకి కార్యనిర్వాహక అధికారాలు కలిగిన కార్యదర్శి ఒకరు ఉంటారు. మార్కెట్ కమిటీ సిబ్బందిని ఆంధ్రప్రదేవ్ (ఎపి & ఎల్ఎస్) మార్కెట్స్ రూల్స్ 1969 ప్రకారం మార్కెట్ కమిటీ/డైరెక్టర్ ఆఫ్ మార్కె మార్కెటింగ్/ ప్రభుత్వం నియమించవచ్చు. మార్కెట్ల చట్టాన్ని ఎపి (అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ & లైవ్‌స్టాక్) మార్కెట్‌రూల్స్ 1969 సమర్థవంతంగా అమలు చేయవలసిన బాధ్యత మార్కెట్ కమిటీలపై ఉంటుంది.

రాష్ట్ర స్థాయిలో అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిషనర్ & డైరెక్టర్ మార్కెట్ కమిటీల పనితీరును పర్యవేక్షిస్తారు.వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు, కొనుగోల్లపై మార్కెట్ కమిటీలు కొనుగోలుదార్ల నుండి ఫీజు వసూలు చేస్తాయి. ఇదే మార్కెట్ కమిటీల ఆదాయ వనరు. ఈ ఫీజును మార్కెట్ల అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు ఉపయోగిస్తారు. మార్కెట్ కమిటీలు తమ వార్షిక ఆదాయంలో 10 శాతం ఆదాయాన్ని సెంట్రల్‌మార్కెట్ ఫండ్ (సిఎంఎఫ్) అనే ఒక ప్రత్యేక నిధిలో జమచేయవచ్చు. సిఎంఎఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిషనర్ & డైరెక్టర్ నియంత్రణలో ఉంటుంది. ఈ నిధి ద్వారా బలహీనంగా ఉన్న మార్కెట్ కమిటీలకుగ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడమే కాకుండా రుణాలు కూడా అందజేస్తుంది. మార్కెటింగ్ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రైతు చార్టర్‌ను రూపొందించారు.

మార్కెటింగ్ శాఖ ధరలపై నిరంతర సమాచారాన్ని అందజేయడానికి 319 మార్కెట్ యార్డులలో కంప్యూటర్లు ఏర్పాటు చేసింది. 50 మార్కెట్ యార్డులలో ఆడియో వీడియో డిస్‌ప్లే సిస్టమ్స్ (ఎవిడిఎస్) కూడా ఏర్పాటుచేసింది. వీటి ద్వారా రైతుల ప్రయోజనార్థం అన్ని ప్రధాన సరకుల రేట్లను డిస్‌ప్లే చేస్తారు. మార్కెటింగ్ శాఖ ఇంటరాక్టివ్‌వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్)ను కూడా ఏర్పాటు చేసింది. దీనిద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండైనా కేటాయించిన నంబర్‌కు ఫోన్ చేసి అన్ని ప్రధాన మార్కెట్ యార్డులలోని వ్యవసాయ ఉత్పత్తులను ధరలను తెలుసుకోవచ్చు. ధరలను ఏ రోజుకారోజు సమీక్షిస్తారు. ఐవిఆర్ఎస్ ఫోన్‌నంబరు : 23260100

## రైతుబంధు పథకం :

రైతుబంధు పథకం క్రింద 2009-10లో రూ. 20కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. ఈ పథకం క్రింద పంటలకు గిట్టుబాటుధరలు అందని పక్షంలో రైతులకు పంటపై కొంత రుణం అందజేస్తారు. 2009-10లో ఈపథకం కింద 4758 మంది రైతులు లబ్ధిపొందారు. మొదటి మూడు నెలలు ఎటువంటి వడ్డీలు వసూలు చేయరు. ఈ పథకం క్రింద రుణాలు మంజూరు చేయడానికి ఎటువంటి బడ్జెట్ నియంత్రణలు లేవు.

## రైతు బజార్లు :

రాష్ట్రంలో మార్కెటింగ్ శాఖ కింద 105 రైతుబజార్లు పనిచేస్తున్నాయి. రైతు బజార్ల ద్వారా సుమారు 45,000 మంది రైతులు సగటున ప్రతి వారం 1.75 లక్షల క్వింటాళ్ల కూరగాయలు నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ నగరాలలో సంచార రైతుబజార్లను నిర్వహిస్తున్నారు.

**రైతు అవగాహనా కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు :**

మార్కెట్ కమిటీల ఆదాయంలో 5వ శాతం ఆదాయాన్నిరైతు అవగాహనా కార్యక్రమాలకు మార్కెటింగ్ శాఖ పక్కన బెడుతోంది. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల నిధులతో ప్రతి త్రైమాసానికి ఒకసారి మార్కెటింగ్ శాఖ రైతులకు, వారిపశువులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. ఇందు కోసం ప్రతి త్రైమాసికానికి ఒక్కొక్క మార్కెట్‌యార్డు పరిధిలో రూ.20వేల వరకు ఖర్చు చేస్తున్నారు.

- ☞ సూర్యాపేట, మిర్యాలగూడ, దేవరకొండ, గద్వాల్, పరిగి, ములుగు వంటి 6 మార్కెట్లను ఆధునీకరించాలని నిర్ణయించారు.
- ☞ టెక్నాలజీ మిషన్ ఆన్ కాటన్ (టిఎంసి)క్రింద రూ.90 కోట్ల వ్యయంతో 45 క్రొత్త ప్రత్తి మార్కెట్ యార్డ్‌లను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు కాగా, 40 శాతం వ్యవసాయ మార్కెట్ కమిటీల వాటా ఉంటుంది.
- ☞ జ్యూట్ టెక్నాలజీ మిషన్ (జెటిఎం) క్రింద రాష్ట్రంలో జూట్ మార్కెట్‌లను రూ. 1.00 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.
- ☞ తిరుపతి, హైదరాబాద్, విశాఖపట్నాలలో పండ్లు, కూరగాయలు, పూలు, ఔషధాలు, మాంసం, కోడి మాంసం కోసం ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం (పిపిపి) క్రింద టెర్మినల్ మార్కెట్స్ ఏర్పాటు చేయనున్నారు.

★★★★★

# పరిశ్రమలు

కుటీర, చిన్నతరహా పరిశ్రమలను, పారిశ్రామిక సహకార సంఘాలను, పారిశ్రామిక ఎస్టేట్లను, బ్లాక్ స్థాయి శిక్షణ మరియు ఉత్పత్తికేంద్రాలను ప్రోత్సహించడానికి, చేతివృత్తిదారులకు పరపతి అందజేయడానికి పరిశ్రమల శాఖను 1960లో ఏర్పాటుచేశారు. 1978లో జిల్లాపారిశ్రామిక కేంద్రాల ఏర్పాటుతో ఈ శాఖ సాంకేతిక, ప్రమోషనల్ కార్యకలాపాలలోకి కూడా ప్రవేశించింది. పారిశ్రామిక కేంద్రాల ద్వారా పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహకారాన్ని, సేవలను అందిస్తారు. డిఆర్‌డిఎ, యువజన సేవలు, స్టెప్ సొసైటీలు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, మహిళల ఆర్థిక సహకార సంస్థలు మొదలగు ప్రభుత్వ ఏజెన్సీల సహకారంతో పరిశ్రమలు విద్యావంతులైన నిరుద్యోగుల కోసం అనేక స్వయం ఉపాధిపథకాలను ప్రోత్సహిస్తోంది.

మన రాష్ట్రానికి గరిష్ట స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడంపై పరిశ్రమల శాఖ దృష్టి కేంద్రీకరిస్తోంది. ఈ శాఖ ప్రస్తుతం ఫార్మసూటికల్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, కెమికల్స్ సముద్ర ఉత్పత్తులు,తోలు ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & కమ్యూనికేషన్స్, మ్యానుఫాక్చరింగ్ వంటి కీలకరంగాల అభివృద్ధిపై దృష్టిసారించింది.

### జిల్లాపారిశ్రామిక కేంద్రాలు :

దార్శనికత కలిగిన పారిశ్రామిక వేత్తలకు అన్ని సేవలను ఒకేగొడుగు క్రింద అందించడం జిల్లాపారిశ్రామిక కేంద్రాల ప్రాథమిక లక్ష్యం. పరిశ్రమల అభివృద్ధికి ఇవి జిల్లాలలో నోడల్ ఏజెన్సీలుగా పని చేస్తాయి. అవసరమైన పరపతి సౌకర్యాలు కల్పించడానికి విభిన్న ఆర్థిక సంస్థలతో చక్కటి సంబంధాలు కలిగిఉండటంతోపాటు ఒకపరిశ్రమ స్థాపించడానికి అవసరమైన అనుమతులు,క్లియరెన్స్‌లను కల్పించే బాధ్యతలను కూడా ఇవి చేపడతాయి. జిల్లాపారిశ్రామిక కేంద్రాలు ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన అమలు ఏజెన్సీలుగా కూడా వ్యవహరిస్తున్నాయి.

**టేబుల్ 6.1**

**2009 సెప్టెంబర్ 30 వరకు ప్రతిపాదనలోకి వచ్చిన భారీ పరిశ్రమలు**

| హోదా | ప్రతిపాదనల సంఖ్య | పెట్టుబడులు (రూ.కోట్లలో) | ఉద్యోగాల సంఖ్య |
|---|---|---|---|
| ఉత్పత్తి ప్రారంభించినవి | 2,931 | 54,786 | 4,37,344 |
| అమల్లో ఉన్నవి | 530 | 85,703 | 1,28,560 |
| ప్రాథమిక దశలో ఉన్నవి | 1,486 | 2,00,648 | 2,72,705 |
| రద్దయినవి | 1,742 | 96,788 | 2,75,208 |
| మొత్తం | 6,689 | 4,37,925 | 11,13,817 |

మూలం : పరిశ్రమల శాఖ

### సింగిల్ విండో క్లియరెన్స్ యాక్ట్ :

ఒకపారిశ్రామిక సంస్థ స్థాపనకు అవసరమైన పలు రకాల అనుమతులు, క్లియరెన్స్‌లు, అవసరమైన పర్మిషన్లను త్వరితగతిన పూర్తిచేయడం,రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం సృష్టించడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2002లో ఇండస్ట్రియల్ సింగిల్ విండో క్లియరెన్స్ యాక్ట్'ను తీసుకువచ్చింది.

ఈ చట్టం క్రింద వివిధ ప్రభుత్వశాఖలకు చట్టబద్ధమైన కాలపరిమితి విధించడంతో పాటుడీమ్డ్ అప్రూవల్స్ అనే భావనను ప్రవేశపెట్టారు. చట్టం తీసుకు వచ్చినప్పటి నుండి 2009 సెప్టెంబర్ 30 వరకు సింగిల్ విండోక్రింద రూ.2,32,958 కోట్ల పెట్టుబడులతో స్థాపించనున్న 40,129 పారిశ్రామిక యూనిట్లకు సంబంధించిన 70,302 క్లియరెన్స్‌లను ఇవ్వడం జరిగింది. ఈ పరిశ్రమలు 9,40,869 మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం కలిగి ఉన్నాయి.

### భారీ, మధ్య తరహా పరిశ్రమలు :

1991 ఆగస్టులో పారిశ్రామిక విధానాన్ని సరళీకరించినప్పటి నుండి 2009 సెప్టెంబర్ 30 వరకు ఆంధ్రప్రదేశ్‌కు రూ.4,37,925 కోట్ల పెట్టుబడులతో కూడిన 6,689 పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి ద్వారా 11,13,817 మంది ఉపాధి పొందుతున్నారు. 2009 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో వివిధ స్థాయిల్లో ఉన్న పారిశ్రామిక ప్రతిపాదనలను టేబుల్ 6.1లో చూడవచ్చు.

'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి (ఎంఎస్ఎంఇడి) చట్టం' 2006 సెప్టెంబర్ నుండి అమల్లోకి వచ్చింది. ఎంఎస్ఎంఇడి చట్టంలో నిర్దేశించిన పెట్టుబడి పరిమితుల ప్రాతిపదికన ఉనికిలో ఉన్న అనేక మధ్య, భారీ తరహా పరిశ్రమలు చిన్న, మధ్య తరహాపరిశ్రమలుగా మారాయి.

విభిన్న దశాబ్దాలలో భారీ, మధ్య తరహా యూనిట్లు, ఉద్యోగాల సగటువార్షిక వృద్ధిరేటును టేబుల్ 6.2లో చూడవచ్చు.

టేబుల్ 6.2

**భారీ, మధ్య తరహా పరిశ్రమల సగటువార్షిక వృద్ధిరేట్ల శాతం**

| కాలం | ప్రతిపాదనలు/ యూనిట్లు | ఉద్యోగాలు |
|---|---|---|
| 1961-62 నుండి 1970-71 వరకు | 18.37 | 39.72 |
| 1971-72నుండి1980-81 వరకు | 19.49 | 60.96 |
| 1981-82 నుండి 1990-91 వరకు | 13.58 | 110.43 |
| 1991 - 92 నుండి 2000-01 వరకు | 14.94 | 0.33 |
| 2001-02 నుండి 2006-07 వరకు | 33.35 | 52.10 |
| 1957-58 నుండి 2006-07 వరకు | 18.79 | 53.05 |

### మెగా ప్రాజెక్టులు :

100 కోట్ల రూపాయల కంటే అధికవ్యయం కలిగిన ప్రాజెక్టులకు మెగా ప్రాజెక్టులంటారు. 2009 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో రూ. 44,768 కోట్ల విలువైన పెట్టుబడులతో కూడిన 104 మెగా ప్రాజెక్టులు ఉత్పత్తిని ప్రారంభించాయి. రూ.76,106 కోట్ల విలువైన పెట్టుబడులు కలిగిన 81 మెగాప్రాజెక్టులు త్వరలో ఉత్పత్తిని ప్రారంభించనున్నాయి. రూ. 1,83,611 కోట్లవిలువైన పెట్టుబడులు కలిగిన 177 మెగా ప్రాజెక్టులు ప్రాథమిక దశలో ఉన్నాయి.

### విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు:

జనవరి 2005 నుండి 2009 సెప్టెంబర్ వరకు రూ. 16,178.95 కోట్ల విలువైన విదేశీ ప్రత్యక్షపెట్టుబడులతో కూడిన ప్రతిపాదనలు రాష్ట్రంలోకి వచ్చాయి.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**

| సంవత్సరం (జనవరి-డిసెంబర్) | మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|
| 2005 | 723.28 |
| 2006 | 2,517.47 |
| 2007 | 3,184.66 |
| 2008 | 6,202.98 |
| 2009 (సెప్టెంబర్ నాటికి) | 3,550.56 |
| మొత్తం | 16,178.95 |

### చిన్నతరహా పరిశ్రమలు :

చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి, అభ్యున్నతికి ఉత్తమ విధానాన్ని రూపొందించింది. 15 శాతం వార్షిక వృద్ధిరేటు సాధించడం, ఉపాధి కల్పనను పెంపొందించడం, పరిశ్రమలకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం, చిన్నతరహా పరిశ్రమలు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి, ఎగుమతి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి సహాయంచేయడం, భారీ తరహా, చిన్న తరహా పరిశ్రమల మధ్య అనుసంధానం సాధించడం, ఖాయిలా పరిశ్రమల పునరుద్ధరణకు సరైన సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ఈ విధానంలోని ప్రధాన లక్ష్యాలు.

2009 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో రూ. 1776.00 కోట్ల పెట్టుబడులతో 3,164 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించారు. వీటి ద్వారా 66,270 మంది ఉపాధి పొందుతున్నారు. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన (పిఎంఆర్‌వై)ను 1993-94 నుండి అమలుచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిడిచే ఈ పథకంక్రింద పరిశ్రమలు,సేవలు,వ్యాపారాల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి పొందేందుకు ఆర్థికసహకారం అందిస్తారు.

18నుండి 35 సంవత్సరాల మధ్య వయసు ఉండి, 8వ తరగతి లేదా ఐటిఐ లేదా ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో కనీసం 6నెలలు శిక్షణ పొంది, కుటుంబ వార్షిక ఆదాయం రూ. లక్షలోపు కలిగినవారు ఈ పథకంకింద ఆర్థికసహకారం పొందడానికి అర్హులవుతారు. వ్యాపార,సేవ రంగాలలో స్వయం ఉపాధి పొందేందుకు రూ. 2.00 లక్షలు, పరిశ్రమలు స్థాపించదలచుకున్న వారికి రూ. 5.00 లక్షలు ఆర్థికసహాయం అందిస్తారు. ఇందులో 5 నుండి 16.25 శాతం వరకు లబ్ధిదారుల వాటాకాగా, మిగతాది షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకుల ద్వారా రుణరూపేణా అందిస్తారు. దీనికి నామమాత్రపు వడ్డీ వసూలు చేస్తారు. తీసుకున్న రుణాలను మూడు నుండి ఏడు సంవత్సరాల లోపు తిరిగి చెల్లించాలి.

ఈ పథకం క్రింద లబ్ధిదారులను గరిష్టంగా రూ. 12,500ల వరకు 15 శాతం సబ్సిడీ ఇస్తారు.అయితే దీనిని లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉంచి,రుణం చివరి ఇన్‌స్టాల్‌మెంట్ చెల్లింపుకు సర్దుతారు. స్వయం సహాయక బృందాలకు గరిష్టంగా రూ.12.5 లక్షల వరకు రుణ సదుపాయం అందజేస్తారు. ఇందులో రూ. 15,000 వరకు సబ్సిడీ ఇస్తారు. ఒక పారిశ్రామిక ప్రాజెక్టు ఏర్పాటుకు ఇద్దరులేదా

అందరికంటే ఎక్కువ మంది వ్యక్తులుకలిసి ముందుకు వచ్చినవారికి రూ. 10.00 లక్షల వరకు రుణం అందజేస్తారు. 5 నుండి 10 మంది సభ్యులు గల స్వయం సహాయక బృందాలు భాగస్వాములుగా ఏర్పడి పారిశ్రామిక ప్రాజెక్ట్ కోసం ముందుకు వచ్చినపక్షంలో ఒక్కొక్క లబ్ధిదారునికి రూ. 5.00 లక్షల వరకు రుణం సదుపాయం కల్పిస్తారు. ఎస్‌సి, ఎసిటిలు, మహిళలు, మాజీ సైనికోద్యోగులు, వికలాంగులకు వయోపరిమితిలో 10 సంవత్సరాల సడలింపు ఇస్తారు.

ఈ పథకం ద్వారా ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం, ఓబిసిలకు 27 శాతం, మైనారిటీలకు 5 శాతం, మాజీ సైనికోద్యోగులకు 1 శాతం, వికలాంగులకు 3 శాతం, మహిళలకు మొత్తం మీద 30 శాతం అవకాశం కల్పిస్తున్నారు.

### ఖాయిలా పడ్డ చిన్నతరహా పరిశ్రమల పునరావాసం :

ఖాయిలా పడ్డపరిశ్రమల పునరుద్ధరించడానికి, కోలుకునే అవకాశాలున్న పరిశ్రమలకు పునరావాసం కల్పించడానికి, ఖాయిలాకు దగ్గరగా ఉన్న పరిశ్రమలను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ & రిహాబిలిటేషన్ స్కీమ్ 2006 (ఎపిఎస్ఎస్ఎస్ఐఆర్ఆర్ఎస్)' అనే నూతన సమీక్ష పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులు మొదలగు వాటిలోపేరుకు పోయిన పారు బకాయిలను పాక్షికంగానైనా చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ సిక్ ఇండస్ట్రీస్ రివైవల్ అండ్ రిహాబిలిటేషన్ ఫండ్'ను ఏర్పాటుచేసింది. ఈ నిధి క్రింద ఖాయిలా పడ్డ చిన్న తరహా పరిశ్రమల పునరుద్ధరణ కోసం కూడా బడ్జెట్‌లో కొంత కేటాయిస్తారు. ఈ నిధి క్రింద పేర్కొన్న రాయితీలు, సడలింపులు ఇచ్చారు.

### 1. యుఎల్‌సి చట్టం నుండి సడలింపు :

ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ పాలసీ 2005–2010లో ప్రతిపాదించిన విధంగా బ్యాంకులకు, ఆర్థికసంస్థలకు అనుకూలంగా మిగులు భూమిని తాకట్టుపెట్టేందుకు అనుమతిస్తారు. ఇందుకోసం అర్బన్‌ల్యాండ్ సీలింగ్ (యుఎల్‌సి) చట్టంలోని 20వ సెక్షన్ నుండి మినహాయింపు నిస్తారు.

### 2.ఆరోగ్యవంతమైన పారిశ్రామిక సంబంధాలు:

యాజమాన్యానికి కార్మిక ప్రతినిధుల మధ్య వివాదాలకు సానుకూలమైన పరిష్కారాలు కుదిరేందుకు కార్మిక శాఖ చర్యలు తీసుకుంటుంది.

### 3. బ్యాంకులు, ఆర్థికసంస్థలకు వడ్డీరేట్ల రాయితీ :

ఖాయిలా పడ్డ పరిశ్రమలకు పునరావాసం కల్పించి, అవిప్రధాన స్రవంతిలో కలవడానికి తోడ్పడే విధంగా బ్యాంకులను,ఆర్థిక సంస్థలను ప్రోత్సహించడమే సవరించిన నూతన విధానానికి వెన్నుముక వంటిది. గరిష్టంగా సంవత్సరానికి రూ.2.00 లక్షల వరకు లబ్దిపొందే విధంగా గుర్తించబడ్డ, అర్హతకలిగిన అన్ని ఖాయిలా పడ్డ పరిశ్రమలకు మూడుసంవత్సరాల వరకు 6 శాతం వడ్డీ రాయితీఇస్తారు.

### 4. వాణిజ్య పన్నుల బకాయిలువాయిదా :

పునరుద్ధరణ ప్యాకేజీ మంజూరు చేసిన తరువాత మూడు సంవత్సరాల వరకు వాణిజ్య పన్నుల బకాయిల చెల్లింపులను వాయిదా వేస్తారు. వాయిదా వేసిన బకాయిని మూడు సంవత్సరాల టాక్స్ హాలిడే తరువాత ఆరు సమాన అరర్థ సంవత్సర వాయిదాలలో వసూలు చేస్తారు.

### 5. విద్యుత్ వినియోగ ఛార్జీలలో సడలింపు:

ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ పాలసీ 2005–2010 ప్రమోషన్ పాలసీ 2005–2010ని ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, మున్సిపల్ కార్పొరేషన్లు మినహా ఇతర ప్రాంతాల్లో నెలకొన్న చిన్నతరహా పరిశ్రమల వివిధ రకాల ప్రోత్సాహకాలను అందించడానికి ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. పరిశ్రమలకు ప్రపంచ స్థాయి ప్రమాణాలను చేరుకునేవిధంగా చేయడం,ప్రపంచంలో ముందుకు వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను, అధునాతన పద్ధతులను సముపార్జించే విధంగా మద్దతు అందజేయడం ఈ విధానం యొక్క ప్రధాన లక్ష్యం.

విస్తరిస్తున్న పరిశ్రమలు, నూతన విధానానికి అనుగుణంగా ప్రస్తుత పరిశ్రమల స్థానంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలు కూడా ఈ విధానం క్రింద లబ్ధిపొందుతాయి.

### ఈ విధానం క్రింద ప్రకటించిన ప్రోత్సాహకాలు

### 1. చిన్నతరహా/టినీ పరిశ్రమలు:

1.1. రూ. 15.00 లక్షల గరిష్ట పరిమితి వరకు స్థిరమూలధన పెట్టుబడిలో 15 శాతం పెట్టుబడి రాయితీ.

1.2. పారిశ్రామిక వినియోగంకోసం పరిశ్రమకొనుగోలు చేసిన భూమికి చెల్లించిన స్టాంప్ డ్యూటీ, ట్రాన్సఫర్ డ్యూటీలను నూరు శాతం రియింబర్స్‌మెంట్ చేస్తారు.

1.3. భూమి/షెడ్లు/భవనాల లీజుపై చెల్లించిన స్టాంప్‌డ్యూటీని నూరు శాతం రీయింబర్స్ చేస్తారు.

1.4. ఫైనాన్సియల్ డీడ్స్, తనఖాలపై పరిశ్రమ చెల్లించిన స్టాంప్

డ్యూటీ,ట్రాన్స్‌ఫర్ డ్యూటీలను నూరు శాతం రీయింబర్స్ చేస్తారు.

1.5. ఎపిఐఐసి అభివృద్ధి పరిచిన పారిశ్రామిక ఎస్టేట్లు, పారిశ్రామిక అభివృద్ధి ప్రాంతాలలో ఐదు లక్షల రూపాయల లోపువిలువ గల భూములపై 25 శాతం రిబేటు.

1.6. ఈ విధానం అమల్లోకి వచ్చిన మొదటి సంవత్సరంలో యూనిట్‌కు 75పైసల చొప్పున విద్యుత్ ఛార్జీలను రియంబర్స్ చేస్తారు. ఆ తరువాత మిగిలిన నాలుగు సంవత్సరాలలో వార్షిక ప్రాతిపదికన రియంబర్స్‌మెంట్ రేటును క్రమబద్ధీకరిస్తారు. ఉత్పత్తి ప్రారంభించిన తొలి ఐదు సంవత్సరాల వరకు నూతనపరిశ్రమలు ఈ ప్రయోజనాలను పొందవచ్చు.

1.7. ఒక సంవత్సరంలో చెల్లించిన వాణిజ్య పన్నులో 25 శాతాన్ని ప్రభుత్వ గ్రాంటుగా తిరిగి పరిశ్రమకు చెల్లిస్తారు. ఇది కూడా ఉత్పత్తి ప్రారంభించిన ఐదు సంవత్సరాల వరకు అమల్లో ఉంటుంది.

1.8. టినీ, చిన్నతరహా పరిశ్రమలు తీసుకున్న టర్మ్ లోన్ల ప్రైమరీ లెండింగ్ రేట్ల (పి ఎల్ఆర్)పై 3 శాతం వడ్డీ రాయితీ ఐదు సంవత్సరాల వరకు ఇస్తారు.

1.9. టెక్నాలజీ అప్‌గ్రేడేషన్‌కు మూలధన పరికరాలపై 8 శాతం సబ్సిడీ ఇస్తారు.

1.10. పేటెంట్ రిజిస్ట్రేషన్‌కు అయిన వ్యయంలో 50 శాతం సబ్సిడీ ఇస్తారు.

ఇదే విధంగా, ఎస్‌సి, ఎస్‌టి, మహిళా పారిశ్రామిక వేత్తలకు కూడా ఈ విధానంలో భాగంగా అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తోంది.

## 2. మహిళా పారిశ్రామిక వేత్తలు:

2.1. చిన్నతరహా, టిని పరిశ్రమలకు రూ.5 లక్షల పరిమితి వరకు స్థిర మూలధన పెట్టుబడిపై అదనంగా ఐదు శాతం పెట్టుబడి రాయితీ ఇస్తారు.

2.2. 5 శాతం ప్రాజెక్టు వ్యయాన్ని సీడ్ క్యాపిటల్ అసిస్టెన్స్‌గా రూ. 5 లక్షల గరిష్ట పరిమితి వరకు జాతీయ ఈక్విటీ నిధి పథకంక్రింద అందిస్తారు.

## పావలావడ్డీ పథకం :

ప్రభుత్వం ఫుడ్‌ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్‌తో కూడిన మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజ్‌ల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి నూతన వడ్డీ రాయితీ పథకం 'పావలావడ్డీ'ని ప్రారంభించింది. 2008 ఏప్రిల్ 01 తర్వాత అర్హతగల నూతన మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజెస్‌లకు టర్మ్‌లోన్ కింద స్థిర మూలధన పెట్టుబడులను అందజేస్తారు. ఆర్‌బిఐ, ఎపిఎస్ఎఫ్‌సి, సిడ్బీలలో రిజిస్టరయిన కమర్షియల్ బ్యాంకుల ద్వారా రుణం అందజేస్తారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ :

ఆంధ్రప్రదేశ్‌లో విలువను చేర్చే ఆగ్రోపరిశ్రమలను అభివృద్ధి చేయడమే ఈ విధానం యొక్క ముఖ్య లక్ష్యం. అంతేకాకుండా ఆగ్రో పరిశ్రమల ద్వారా గ్రామీణప్రాంతాలలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు అధిక ఆదాయాలు కల్పించడం, వ్యవసాయం, వ్యవసాయానికి సంబంధించిన రంగాలలో ఉన్న అవకాశాలను, సామర్థ్యాలను గరిష్ఠంగా వినియోగించు కోవడం కూడా ఈ విధానం ప్రధాన లక్ష్యాలలో కొన్ని. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు యూనిట్‌కు రూపాయి చొప్పున విద్యుత్ చార్జీలు రియంబర్స్ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## బయోటెక్నాలజీ పార్క్ :

రాష్ట్ర వ్యాప్తంగా బయోటెక్ పార్కులు ఏర్పాటు చేయడం ద్వారా బయోటెక్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు సమీకృత సేవలతో హేతబద్ధమైన వ్యయం వద్ద అత్యున్నత నాణ్యత కలిగిన మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం భావిస్తోంది. అటువంటి మొట్టమొదటి పార్కును ప్రయివేటు ప్రమోటర్‌తో రంగారెడ్డి జిల్లా శామీర్‌పేట మండలం తుర్కపల్లిగ్రామంలో 300 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రయివేటు ప్రమోటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఈక్విటీని భరించడంతో పాటు డిజైనింగ్, నిర్మాణం, ఫైనాన్సింగ్, మార్కెటింగ్, పార్కు నిర్వహణకు బాధ్యత వహిస్తాడు.

బయోటెక్నాలజీ పార్కుకోసం ప్రభుత్వం ఒక సలహాకమిటీని ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీ అవసరమైన మౌలిక వసతులు, ఎటువంటి యూనిట్లకు స్థలం కేటాయించాలి మొదలగు విషయాపై ప్రభుత్వానికి సూచిస్తుంది. బయోటెక్నాలజీ పార్కులో ఏర్పాటు చేసిన యూనిట్లనుండి ఉత్పత్తి అయిన అత్యధిక నాణ్యత గల ఉత్పత్తులపై ప్రభుత్వం ఒక శాతం పన్ను రిబేట్‌ను ప్రకటించింది. ఐదు సంవత్సరాల వరకు స్టాంపు డ్యూటీని, రిజిస్ట్రేషన్ ఫీజును పూర్తిగా ఎత్తివేసింది.

## ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఐఐడిఎఫ్):

ప్రతిపాదిత పారిశ్రామిక ఎస్టేట్లు లేదా యూనిట్ల వద్ద మౌలిక వసతుల కల్పనకు ఆర్థికసహకారం అందించేందుకు ప్రభుత్వం 'ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఐఐడిఎఫ్)' అనేనూతన పథకాన్ని ప్రవేశపెట్టింది.

1. తాగునీరు, పారిశ్రామిక జలం
2. విద్యుత్
3. టెలికమ్యూనికేషన్లు
4. పరిశ్రమ లేదాపారిశ్రామిక ఎస్టేట్‌నుండి డ్రైనేజీ పాయింట్ వరకు డ్రైనేజ్ కాలువ ఏర్పాటు.
5. రహదారులు
6. ప్రభుత్వం ఆమోదించినటువంటి ఇతర మౌలిక వసతులు
7. కామన్ ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు
8. డిమాండ్ ఆధారిత సామాజిక మౌలికవసతుల వ్యయసృష్టి. మొదలగు వాటికి ఈ నిధి నుండి ఆర్థిక సహకారం అందిస్తారు.

పారిశ్రామిక పాలసీ విధానంలో అనర్హమైనవిగా ప్రకటించిన పరిశ్రమలు ఈ నిధి నుండి ఆర్థికసహకారం పొందడానికి అనర్హమైనవిగా పరిగణిస్తారు. పారిశ్రామికేతర ప్రాంతాలలో ప్రతిపాదించిన పరిశ్రమల ప్రాంతాలలో మౌలిక వసతుల వ్యయంలో 50 శాతం లేదా రూ. 100.00 లక్షలు ఏది తక్కువతై దానిని ఈ నిధి నుండి ఆర్థిక సహాకరంగా అందిస్తారు. మౌలిక వసతుల కల్పనకు అయ్యే వ్యయం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 15 శాతానికి మించరాదు.

## వృద్ధి కేంద్రాలు:

వెనుకబడిన జిల్లాల్లో పరిశ్రమలను ఆకర్షించే దృష్టితో భారతప్రభుత్వం విద్యుత్, నీరు, టెలికమ్యూనికేషన్ వంటిఅందుబాటులో ఉన్న మౌలిక వసతులు కల్పనకు వృద్ధికేంద్రాల (గ్రోత్ సెంటర్స్)ను అనుమతించింది. ఒక్కొక్క వృద్ధి కేంద్రానికి రూ. 30కోట్ల వ్యయమవుతుంది. దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2:1 నిష్పత్తిలో భరిస్తాయి. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి నాలుగు వృద్ధి కేంద్రాలను మంజూరు చేసింది. వృద్ధి కేంద్రాల స్థాపనకు ఎపిఐఐసి లిమిటెడ్ ఇంప్లిమెంట్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

## క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాలెన్సింగ్ స్కీమ్ (సిఐబిఎస్):

ఎస్ఎస్ఐ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాల క్రింద గుర్తించిన పారిశ్రామిక ఎస్టేట్లు, ఎస్ఎస్ఐ క్లస్టర్లులో పారిశ్రామిక అభివృద్ధికి తప్పనిసరిగా అవసరాలుగా పరిగణించే నీటి సరఫరా, విద్యుత్, రోడ్లు, ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు వంటికీలకమైన మౌలిక వసతుల అభివృద్ధికి పారిశ్రామిక అసోసియేషన్లు, సేవా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలకు నిధులను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాలెన్సింగ్ స్కీమ్ అనే నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. నిధులను ప్రభుత్వం, పారిశ్రామిక అసోసియేషన్లు,సేవా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మధ్య 1:1 నిష్పత్తిలో అందజేస్తాయి. ఖాయిలా పడ్డపరిశ్రమలు, మూతపడిన యూనిట్లు, ఖాళీప్లాట్లు 50 శాతాని కంటే ఎక్కువగా ఉన్న సందర్భాలలో ఎపిఐఐసి అంచనా వ్యయంలో 20 శాతం వాటాను, సేవా సంఘాలు 30 శాతం వాటాను భరిస్తాయి.

## సమీకృత మౌలికవసతుల అభివృద్ధి కేంద్రాలు: (ఇంటిగ్రేటెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ (ఐఐడిసి) :

ఇవి గ్రామీణ,వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వసతులను కల్పించడంతోపాటు వ్యవసాయానికి పరిశ్రమకు మధ్య బలమైన లింకును ఏర్పరుస్తుంది. ఐఐడిసి కేంద్రానికి అయ్యే వ్యయంలోకొంత మొత్తాన్ని ప్రభుత్వం గ్రాంటురూపంలో అందజేస్తుంది. మిగిలిన దానిని ఎస్ఐడిబిఐ రుణంగా ఇస్తుంది.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 6 ఐఐడిసి కేంద్రాలను మంజూరు చేసింది. వీటిని ఎపిఐఐసి లిమిటెడ్ అభివృద్ధి పరుస్తుంది.

1. ఐఐడిసి, ఉడుములపూరు, నంద్యాల దగ్గర, కర్నూలు జిల్లా
2. ఐఐడిసి,తడ, నెల్లూరు జిల్లా
3. ఐఐడిసి,కీలపట్టు (గ్రామం) నగరి, చిత్తూరుజిల్లా
4. ఐఐడిసి, మడికొండ, వరంగల్ జిల్లా
5. ఐఐడిసి, గాజులరామారం,రంగారెడ్డి జిల్లా
6. ఐఐడిసి, సూరంపల్లి, విజయవాడ, కృష్ణాజిల్లా

## ఐఐడిసి, ఉడుములపూరు :

ఈ ఐఐడిసి ఆమోదిత వ్యయం రూ. 235.99 లక్షలు. ఇందులో రెండుకోట్ల రూపాయలనుకేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా అందజేస్తుంది. మిగిలిన దానిని ఎస్ఐడిబిఐ(సిడ్బి) నుండి రుణంగా పొందుతారు.ఈ కేంద్ర అభివృద్ధికి ఎపిఐఐసి లిమిటెడ్ కర్నూలు జిల్లా నంద్యాల మండలంలో 68.55 ఎకరాల భూమి సేకరించింది. ఇందులో 92 ప్లాట్లను అభివృద్ధి చేస్తుండగా, 14ప్లాట్ల కేటాయింపులు పూర్తయ్యాయి. ఐదు యూనిట్లను ఇప్పటికే ఏర్పాటు చేశారు.

## ఐఐడిసి, తడ :

దీని ఆమోదిత వ్యయం రూ. 404.69 లక్షలు. కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా రూ.94 లక్షలు విడుదల చేయగా,ఎపిఐఐసి లిమిటెడ్ 110.86 ఎకరాలలో

అభివృద్ధిచేస్తోంది. ఇక్కడ 181 ప్లాట్లను అభివృద్ధి చేస్తుండగా, 180 ప్లాట్ల కేటాయింపులు పూర్తయ్యాయి. 65 ప్లాట్లలో మొత్తం 5 పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేశారు.

**ఐఐడిసి, కీలపట్టు :**

చిత్తూరు జిల్లాలోని కీలపట్టులో చేపట్టనున్న ఈ ఐఐడిసి ఆమోదిత వ్యయం రూ. 499.10 లక్షలు దీని అభివృద్ధి కార్యక్రమాన్ని ఎపిఐఐడిసి లిమిటెడ్ ఇంకా చేపట్టవలసి ఉంది.

**ఐఐడిసి, మడికొండ :**

వరంగల్ జిల్లాలోని ఈ ఐఐడిసి ఆమోదిత వ్యయం రూ. 452.23 లక్షలు దీని అభివృద్ధి కార్యక్రమాన్ని ఎపిఐఐడిసి లిమిటెడ్ ఇంకాచేపట్టవలసి ఉంది.

**ఐఐడిసి, సూరంపల్లి (గ్రామం), విజయవాడ :**

దీని అంచనా వ్యయం రూ. 370.00 లక్షలు కాగా, దీనిని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రీప్రీనర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎఎల్ఇఎపి) అమలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఎఎల్ఇఎపికి గ్రాంటుగా రూ. 52.33 లక్షలు గ్రాంటుగా విడుదలచేసింది. ఈఐఐడిసిని 29 ఎకరాలలో అభివృద్ధి పరుస్తున్నారు.

**ఐఐడిసి, గాజులరామారం :**

దీని అంచనా వ్యయం రూ. 347.00లక్షలు కాగా, రూ. 1.40 కోట్లను గ్రాంటుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చలేసింది. ఎఎల్ఇఎపి ఈ ఐఐడిసిని 30 ఎకరాలలో అభివృద్ధి పరుస్తోంది.

**పారిశ్రామిక మౌలిక వసతులు :**

**ప్రత్యేక ఆర్థిక మండళ్లు (ఎస్ఇజడ్):**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 103 ప్రత్యేక ఆర్థిక మండళ్ల (నోటిఫైడ్ చేసినవి – 73, ఏర్పాటుకు అనుమతులిచ్చింది. ఈ నోటిఫై చేసిన 73లో 40 పని ప్రారంభించి 35,269 మందికి ప్రత్యక్షంగా, 19,507 మందికి పరోక్షంగా, మొత్తం 54,776 మంది ఉపాధి కల్పించాయి. విశాఖపట్నం జిల్లాలోని అచ్యుతపురం, రాంబిల్లి మండలాల్లో 5448 ఎకరాల మేరకు విస్తరించి ఉన్న ప్రత్యేక ఆర్థిక మండలా (స్పెషల్ ఎకనామిక్ జోన్)న్ని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. రోడ్లు (నాలుగు లైన్లు) ,నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి బాహ్య మౌలికవసతులను ఇప్పటికే పూర్తిచేశారు. ఎస్ఇజడ్‌ను, దీనికి అంకితం చేసిన గంగవరం పోర్టును అనుసంధానం చేసే లాజిస్టిక్ కారిడార్ రూపకల్పనలో ఉంది. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ,నీటి కనెక్షన్లు వంటి సౌకర్యాలు ఏర్పాటుదశలో ఉన్నాయి.

ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఎస్ఇజడ్‌ల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) నోడల్ ఏజెన్సీగా ఉంటుంది. ప్రయివేటు రంగంలోని ఇతర ఎస్ఇజడ్‌లను సంబంధిత ప్రయివేటు సంస్థలు లేదా వ్యక్తులే అభివృద్ధిచేస్తారు.

**హార్డ్‌వేర్ పార్క్:**

- ఎపిఐఐసి లిమిటెడ్ రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల్ గ్రామంలో 1109 ఎకరాల భూమిని సేకరించి, హార్డ్‌వేర్ పార్కును స్థాపించింది. దీని ద్వారా 20,263 మంది ఉపాధి పొందారు.

**పారిశ్రామికోత్పత్తి సూచి (ఐఐపి) :**

రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి పారిశ్రామిక ఉత్పత్తి సూచి సరైన కొలబద్ద. ఒక నిర్దిష్ట కాలంలో గత ఏడాది అదే కాలంతో పోల్చుకుంటే పారిశ్రామిక రంగంలో భౌతిక ఉత్పత్తిలో వచ్చిన సాపేక్ష మార్పును ఇది సూచిస్తుంది. ఎంపికచేసిన మ్యానుఫాక్చరింగ్,మైనింగ్ & క్వారీయింగ్, విద్యుత్ యూనిట్లనుండి సేకరించిన డేటా ఆధారంగా నెలవారీ ప్రాతిపదికన పారిశ్రామికోత్పత్తి సూచీని అంచనా వేస్తారు. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో పారిశ్రామిక రంగంలోని మూడు ప్రధాన రంగాల భాగస్వామ్యాన్ని అంచనా వేయడమే ఐఐపి ప్రధాన ఉద్దేశం.

రాష్ట్రంలో పారిశ్రామికోత్పత్తి సూచీని 1993–94 ఆధార సంవత్సరంగా తయారీ రంగం క్రింద ఉన్న 17 పారిశ్రామిక వర్గీకరణలకు రెండంకెల స్థాయి వద్ద సంగ్రహిస్తారు.

పారిశ్రామికోత్పత్తి సూచి (ఐఐపి)లో అంతర్గత భాగమైన యూజ్ బేస్ట్ గ్రూపులను ప్రాథమిక వస్తువులు,మూలధన వస్తువులు, ఇంటర్మీడియట్ వస్తువులు, వినియోగ వస్తువులు అనే నాలుగు ప్రధాన గ్రూపులుగా వర్గీకరించారు. ఈ నాలుగు రంగాలు 2009 ఏప్రిల్ – అక్టోబర్ మధ్య కాలంలో అంతకు ముందు ఏడాది ఇదేకాలంతో పోల్చుకుంటే సానుకూల వృద్ధిని సాధించాయి.

**పరిశ్రమల వార్షిక సర్వే:**

రాష్ట్రంలోని పరిశ్రమల గణాంకాలకు యాన్యువల్ సర్వే ఆఫ్ ఇండస్ట్రీస్ (పరిశ్రమల వార్షికసర్వే) నే ముఖ్యమైన ఆధారం. ఈ సర్వేను సంవత్సరానికి ఒకసారి నిర్వహిస్తారు. 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తూ విద్యుత్‌ను వినియోగిస్తున్న కర్మాగారాలు లేదా 20 మంది లేదా అంతకంటే

ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తూ విద్యుత్ వినియోగించకుండా ఉండి కర్మాగారాల చట్టం 1948లోని 2ఎం (1) మరియు 2ఎం(2) కింద నమోదైన సంఘటిత రంగంలోని తయారీ రంగ కార్మాగారాలు, బీడీలు, చుట్టల కార్మికులు (ఉపాధి పరిస్థితులు) చట్టం 1966 కింద నమోదైన బీడీ, చుట్టల తయారీ యూనిట్లనుండి డేటాను సేకరించడానికి ఈ సర్వేను నిర్వహిస్తారు.

### ఈ సర్వే ప్రధాన ఉద్దేశాలు :

1. రాష్ట్ర ఆదాయంలో తయారీ రంగ పరిశ్రమల మొత్తం వాటా, అదేవిధంగా పరిశ్రమల వారీ వాటాను అంచనా వేయడం
2. తయారీ రంగ పరిశ్రమ మొత్తాన్ని, అలాగే ఒక్కొక్క పారిశ్రామిక యూనిట్‌ను క్రమబద్ధంగా అధ్యయనం చేయడం
3. రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రభావితం చేస్తున్న విభిన్న కారకాలను విశ్లేషించడం.
4. విధాన రూపకల్పనకు సమగ్ర, వాస్తవిక, క్రమబద్ధమైన ప్రాతిపదికను కల్పించడం.

### ఆంధ్రప్రదేశ్ బిజినెస్ రిజిష్టర్ :

పారిశ్రామిక రంగానికి సంబంధించి జాతీయ గణాంకాల కమిషన్ (ఎన్ఎస్‌సి) చేసిన పలు సిఫారసులను పారిశ్రామిక గణాంకాల స్టాండింగ్ కమిటీ (ఎస్‌సిఐఎస్) పరిగణనలోకి తీసుకుంది. ఎన్ఎస్‌సి చేసిన సిఫార్సులలో సమగ్ర బిజినెస్ రిపోర్టును అభివృద్ధి చేయాలన్నది కూడా ఒకటి. బిజినెస్ రిజిష్టర్‌పై నియమించిన సబ్‌గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లో ఒక పైలట్ స్టడీని చేపట్టాలని నిర్ణయించింది. బిజినెస్ రిజిష్టర్ తయారీకి కొన్ని పారామితులను పరిగణనలోకి తీసుకున్నారు. అవి. 1. యూనిట్ పేరు, చిరునామా వంటి వాటిని గుర్తించడం, 2. యూనిట్ కార్యకలాపాలు, 3. యూనిట్ కార్యకలాపాల కోడ్, 4. 20 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న యూనిట్‌లలో ఉద్యోగుల సంఖ్య, 5.యూనిట్ హోదా మొదలగునవి. పర్యవసానంగా రాష్ట్రంలో 20 మంది లేదా అంతకు పైగా కార్మికులు ఉన్న పరిశ్రమలు తయారీ రంగంలో 12,606 ఉన్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ గుర్తించింది.

రాష్ట్ర/జిల్లా స్థూలదేశీయోత్పత్తిని అంచనా వేసేందుకు కేంద్ర గణాంకాల సంస్థల మార్గదర్శకాలను అనుగుణంగా క్వార్టర్లీ ఎకానమీ వైడ్ సర్వే (క్యూడబ్ల్యుఎస్)పేరిట ఆరు పారామితులపై ప్రత్యేకంగా డేటా సేకరించడానికి పరిశ్రమల శాఖ ప్రయత్నించింది. అవి 1. ఉద్యోగుల సంఖ్య, 2. వేతనాలు, బోనస్ మొదలగు వాటిక్రింద అయ్యే వ్యయం, 3.ప్రత్యక్ష పన్నులకు ముందు లాభం, 4. స్థిరాస్తుల వ్యయం, 5.మొత్తం అవుట్‌పుట్ విలువ, 6. మొత్తం ఇన్‌పుట్ వ్యయం. పైన పేర్కొన్న ఆరు పారామీటర్లకు అనుగుణంగా డేటాను సేకరించేందుకు ప్రాంతాల వారి వర్క్‌షాపులను కూడా నిర్వహించారు.

త్రైమాసిక ప్రాతిపదికన 1. ఉద్యోగుల సంఖ్య. 2. వేతనాలు మొదలగు వాటిపై వ్యయ, 3. అవుట్‌పుట్ మొత్తం విలువ అనే మూడుపారామీటర్ల మీద, మొత్తం పారామీటర్ల మీద వార్షిక ప్రాతిపదికన డేటాను సేకరిస్తున్నారు.

### రాష్ట్ర స్థాయి ప్రభుత్వ పారిశ్రామిక సంస్థలు :

రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ పరిశ్రమలు సంఖ్య 29. ఇతర ఆదాయాలతో కలుపుకొని వీటి మొత్తం వార్షిక టర్నోవర్ రూ. 28,066.43 కోట్లు.

ఇందులో టాప్ ఫైవ్ రాష్ట్ర స్థాయి ప్రభుత్వ పరిశ్రమలు సాధించిన టర్నోవర్ 90.43 శాతం కాగా, అంతకుముందు సంవత్సరం 87.75 శాతం. మొత్తం 29 పరిశ్రమలలో పెట్టిన పెట్టుబడి రూ. 25,320.64 కోట్లు కాగా వీటిలో టాప్ ఫైవ్ పరిశ్రమల పెట్టుబడి వాటా 87.75 శాతం. అంతకు ముందు సంవత్సరం ఇది 84.51 శాతంగా లెక్కించారు.

రాష్ట్రంలో లాభాలు ఆర్జిస్తున్న టాప్ ఫైవ్‌పరిశ్రమలు సింగరేణి, ట్రాన్స్‌కో, ఎపిజెన్కో, ఎపిఐఐసి, ఏ.పి.మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్. వీటి ద్వారా మొత్తం 624.16 కోట్ల ఆదాయం లభించింది. ఇది మొత్తం ఆదాయంలో 82.48శాతం. వివరాలను టేబుల్ 6.3లో చూడవచ్చు.

**టేబుల్ 6.3**

**లాభాలు ఆర్జిస్తున్న టాప్ ఫైవ్ కంపెనీలు (2006-07)**

| పరిశ్రమ | లాభం (రూ. కోట్లలో) |
|---|---|
| సింగరేణి | 145.51 |
| ఎపి ట్రాన్స్‌కో | 57.21 |
| ఎపి జెన్కో | 286.87 |
| ఎపిఐఐసి | 45.91 |
| ఏపిఎండిసిఎల్ | 88.66 |

**మూలం : ప్రభుత్వ పరిశ్రమల శాఖ**

### గనులు & జియాలజీ :

రాష్ట్ర ఆర్థిక వృద్ధి, వనరులలో ఖనిజాలు గణనీయమైన వాటా కలిగి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను దక్షిణ భారతదేశ ఖనిజ నిలయం (స్టోర్‌హౌస్)గా అభివర్ణించడం తెలిసిందే.

అంతేకాకుండా మన రాష్ట్రాన్ని భారతదేశంలో ప్రధాన ఖనిజ ఉత్పత్తిదారుగా కూడా గుర్తించారు.

విభిన్నమైన నేలలు కలిగిన మన రాష్ట్రం అనేక ఖనిజాల ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఖనిజాలకునెలవుగా ఉంది. రాష్ట్రంలో మొత్తం 48 రకాల ఖనిజాలు లభ్యమవుతున్నట్లు గుర్తించడమైనది. వాటిలో ముఖ్యమైనవి. 1. బంగారం, 2. వజ్రం, 3. బాక్సైట్, 4. బీచ్ సాండ్స్, 5. సున్నపురావు, 6. బొగ్గు 7. చమురు & సహజవాయువు 8. మాంగనీస్, 9. డోలమైట్, 10. క్వార్ట్, 11. ఫెల్డ్ స్పార్, 12. విలువైన రత్నాలు, 13. క్లేస్, 14.సున్నం, 15. స్టీయాటైట్, 16. ముడి ఇనుము, 17. బేస్ మెటల్స్ 18. బారైట్స్, 19. యురేనియం, 20. గ్రానైట్, 21. సున్నపురాయి స్లాబులు, 22. మార్బుల్స్, 23. డైమెన్షనల్ స్టోన్స్, 24. ఇతర బిల్డింగ్ మెటీరియల్స్. వీటిలో కొన్ని ముఖ్యమైన ఖనిజాల నిల్వల అంచనాలను టేబుల్ 6.4లో చూడవచ్చు.

**టేబుల్ 6.4**

**ఖనిజ నిల్వల అంచనాలు (మిలియన్ టన్నుల్లో)**

| | |
|---|---|
| బొగ్గు | 17,146 |
| సున్నపురావు | 35,179 |
| బాక్సైట్ | 615 |
| బైరైట్స్ | 70 |
| వజ్రాలు (క్యేరట్లలో) | 18,22,955 |
| గ్రానైట్(మిలియన్ క్యూబిక్ మీ॥లో) | 2,406 |
| బంగారం (ఓర్) | 12.10 |
| బీచ్ సాండ్ | 241 |

**మూలం : గనులు మరియు జియాలజీ శాఖ**

## గనుల విధానం :

విస్తారమైన ఖనిజ సంపద కలిగిన రాష్ట్రం వాటి వెలికితీతకు, ప్రయివేటు, ప్రభుత్వ రంగాల నిర్మాణాత్మక సహకారంతో గనుల రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాలను రూపకల్పన చేసింది. గనుల రంగ అభివృద్ధికి, సమగ్రాభివృద్ధికి నేషనల్ మినరల్ పాలసీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఖనిజ వనరులను కనుగొనడం, చట్టంలోని కీలక సమస్యలు, లక్ష్యాలు, వ్యూహాలపై కేంద్రీకరిస్తోంది. రాష్ట్ర ఖనిజ సంపద సామర్థ్యాన్ని ఉపయోగంలోకి తీసుకురావడానికి మార్గదర్శక శక్తిగా వ్యవహరించడమే రాష్ట్ర మైనింగ్ పాలసీ ప్రధాన లక్ష్యం.

జిల్లా స్థాయి అధికారులు, స్టేక్‌హోల్డర్లతో నిరంతరం సంప్రదింపులు జరపడం ద్వారా ప్రభుత్వ గనుల నిర్వహణను మెరుగుపరచడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటోంది. అదనపు ప్రాంతాలను మైనింగ్ క్రిందకు తీసుకు రావడానికి, వనరుల సమీకరణకు ఖనిజ, రాయితీల దరఖాస్తులను వెనువెంటనే ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సింగిల్ విండో ఇండస్ట్రియల్ క్లియరెన్స్ క్రింద అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం కలిగిన, అధునాతన విలువను సమకూర్చే మినరల్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

## ఖనిజాల వెలికితీత హక్కులు :

ఖనిజాలు సహజ వనరులు,ఎంఎం(డిఆర్)చట్టం 1957, మినరల్‌కన్సెషన్ రూల్స్ 1960, ఎపిఎంఎంసి రూల్స్ 1966లోని నిబంధనలకు అనుగుణంగా ఖనిజాల వెలికితీత హక్కులు, లీజును మంజూరు చేస్తారు.

## నిర్వహణ వ్యవస్థ :

మైన్స్&జియాలజీ శాఖను 1887లో ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ శాఖ ప్రోత్సాహక, క్రమబద్ధీకరణ విధులు రెండింటిని నిర్వహిస్తోంది. ఖనిజాలు ఉన్న ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించడం, లీజు కోసం పెట్టుకున్న రాయితీ అప్లికేషన్లను పరిశీలించడం ఈ శాఖ ప్రధాన విధులు. సాంకేతిక అంశాల పరిశీలన,గ్రానైట్ వంటి మైనర్ ఖనిజాల లీజుల మంజూరు,పారిశ్రామిక విధాన తీర్మానం క్రింద ప్రధాన, మైనర్ ఖనిజాల తవ్వకాలకు లీజుపై ప్రభుత్వానికి సలహాలివ్వడం తదితర విధులను కూడా నిర్వహిస్తుంది.మొత్తం మినరల్ రెగ్యులేటర్ వర్క్, మేజర్, మైనర్ ఖనిజాల రెవెన్యూ వసూళ్లు ఈ శాఖ పరిధిలోకే వస్తాయి. ఈ శాఖకు రాష్ట్రంలో 34 జిల్లా కార్యాలయాలు, 8 ప్రాంతీయ కార్యాలయాలు, 4 జోనల్ కార్యాలయాలు ఉన్నాయి.

## ఖనిజ వనరులు & తవ్వకాలు :

అతి పురాతన రాతి పొరల నుండి,నూతన రాతిపొరల వరకు అగ్ని, రూపాంతర, అవశిష్ట శిలలతో భూగర్భ సంపదలో రాష్ట్రం తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఈ పొరల్లో అనేక పారిశ్రామిక, పారిశ్రామికేతర ఖనిజనిల్వలు, శిలలు లభ్యమవుతున్నాయి.

కేంద్ర, రాష్ట్ర జియోలాజికల్ సంస్థలు రాష్ట్రంలోని అత్యధిక ప్రధాన ఖనిజావశేషాలను త్రవ్వి వెలికి తీస్తున్నాయి. రాష్ట్రంలో బొగ్గు, సున్నపురాయి, బాక్సైట్, బేరైట్స్, బీచ్‌శాండ్, బంగారం, వజ్రాలు, మైకా, బంకమన్ను తదితర 48 ఖనిజాలకు సంబంధించిన విస్తార నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. మైకా, సున్నపురాయి, బేరైట్స్, బాక్సైట్ , బొగ్గు, హెవీ మినరల్ బీచ్

స్యాండ్స్, వజ్రాలు, బంగారం, డోలమైట్, చవిటి మన్ను, సిలికా ఇసుక, క్వార్జ్, ఫెల్డ్‌స్పార్, విలువైన రాళ్లు, రత్నాలు,గ్రానైట్ సున్నపురాయి వంటి నిల్వల్లో దేశంలో రాష్ట్రానికి ప్రత్యేక స్థానం ఉంది. గుర్తించిన త్రవ్వితీస్తున్న ఖనిజ నిల్వలకు తోడు తూర్పు కనుమలు,నల్లమల అడవుల్లోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో విస్తారమైన ముడి ఖనిజ నిల్వలు ఉన్నాయి. భవిష్యత్ అభివృద్ధి & వృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అగాధాల్లో ఉన్న ఖనిజ నిల్వలను కూడా తవ్వితీయాలనే ఉద్దేశంతో ఉంది. బంగారం, వజ్రాలు, వాటికి సంబంధించిన ఇతరఖనిజాల వెలికితీతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక జాతీయ, బహుళ జాతి కంపెనీలకు అనుమతిలిచ్చింది.

## తవ్వకాల కార్యక్రమం :

వజ్రాలు, బంగారం, ముడిఇనుము, బొగ్గు, డోలమైట్, బీచ్‌సాండ్ ఖనిజాలు, లాటరైట్, బాక్సైట్, గ్రానైట్ మొదలగు ఖనిజాల త్రవ్వకాల కోసం కేంద్ర, రాష్ట్ర జియోలాజికల్ ఏజెన్సీలతో కలసి రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం నిర్వహిస్తోంది.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాల కింద ప్రధాన ఖనిజాల తవ్వకాల కోసం 2,039, మైనర్, మేజర్ ఖనిజాల తవ్వకాల కోసం 9,052 క్వారీ లీజులు మంజూరు చేశారు. బొగ్గు, బేరైట్స్, చమురు & సహజ వాయువుల తవ్వకాలను ప్రత్యేకంగా ప్రభుత్వ రంగంలోనే చేపడుతున్నారు. సున్నపురాయి, డోలమైట్‌లను ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగాలు రెండింటిలోనూ చేపడుతున్నారు.

## ఖనిజాల ఉత్పత్తి :

రాష్ట్రంలో 80 నుండి 90 మిలియన్ టన్నుల ప్రధాన ఖనిజాలు, 235నుండి 250 మిలియన్ క్యూబిక్ మీటర్ల మైనర్ ఖనిజాలు ఉత్పత్తి అవుతున్నాయి. బొగ్గు,సున్నపురాయి, బేరైట్స్ చమురు & సహజవాయువుల వెలికితీత భారీ యాంత్రీకరణ రంగం క్రిందకు వస్తాయి. గ్రానైట్, డోలమైట్,ఫెల్డ్‌స్పార్, క్వార్ట్జ్, క్లే మొదలగు వాటికి వెలికితీతకు మధ్య తరహా యంత్రాలను ఉపయోగిస్తారు.కాబట్టి ఇవి మధ్యతరహా యాంత్రీకరణ పరిధిలోకి వస్తాయి. సుమారు 90 శాతం గనులు చిన్న తరహా రంగం పరిధిలోకి వస్తాయి. మిగతా 10 శాతం గనులు మధ్య తరహా లేదా భారీ తరహా రంగాల పరిధి కిందకు వస్తాయి. ఖనిజాల ఉత్పత్తిలో ప్రధాన వాటా భారీ తరహా రంగం నుండే వస్తోంది. అయితే చిన్న తరహా గనుల ద్వారా అత్యధిక శాతం మంది ఉపాధి పొందుతున్నారు.

## ఖనిజోత్పత్తుల విలువ :

ప్రధాన ఖనిజాల ఉత్పత్తి, విలువలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. మైనర్ ఖనిజాల ఉత్పత్తి,ఉత్పత్తి విలువలో దేశంలోని మొదటి స్థానంలో ఉంది. దేశంలోని మొత్తం ఖనిజాల ఉత్పత్తి విలువలో రాష్ట్రం 10 శాతం వాటాను కలిగి ఉంది. ప్రతియేటా సుమారు 900కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తోంది. కీలక ఖనిజాలైన బొగ్గు, సున్నపురాయి, బాక్సైట్, బీచ్ స్యాండ్, యురేనియం, క్లేస్, డోలమైట్,క్వార్ట్జ్, ఫెల్డ్‌స్పార్, సహజవాయువు, గ్రానైట్, బంగారం, వజ్రాలు భవిష్యత్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజన్లుగా మారనున్నాయి. 2006-07లో ఖనిజాల ఉత్పత్తి ద్వారా రూ. 8,997.76 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా నిర్ణయించగా, రాష్ట్రం రూ. 13,296.89 కోట్లు ఆర్జించింది. 2007-08 ఆర్థిక సంవత్సరంలో 2007 సెప్టెంబర్ నాటికి రూ. 3,779.06 కోట్లు ఆర్జించాలనేది లక్ష్యం కాగా, 6,827.03 కోట్ల రూపాయలు ఆర్జించడం జరిగింది.

## పరిశ్రమలు :

రాష్ట్రంలోని ఖనిజాలు మ్యానుఫాక్యరింగ్, సిమెంట్, స్టీల్, ఫెర్రో అల్లాయిస్, సౌందర్య సాధనాలు, ఆభరణాలు, నిర్మాణ, సాగునీరు, ఫార్మాసూటికల్, రసాయనాలు, ఆటోమొబైల్స్, ఆస్‌బెస్టాస్, మైకా ఇన్సులేషన్, విగ్రహాల తయారీ, కుండల తయారీ, విద్యుత్‌ఉత్పత్తి, నూనెశుద్ధి తదితర పరిశ్రమల అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.

## ఖనిజోత్పత్తి :

రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,000 కోట్లతో బాక్సైట్‌ను వెలికి తీసి, అల్యూమినియం ప్రాజెక్టులు,రూ. 2,000 కోట్లతో యురేనియం ప్రాజెక్ట్, రూ.6,000 కోట్లతో బీచ్ శాండ్ ప్రాజెక్ట్, రూ. 160 కోట్లతో ముడి ఇనుము ప్రాజెక్ట్, రూ. 50 కోట్లతో బంగారం, వజ్రాల ప్రాజెక్టులు, రూ. 3,000 కోట్లతో సిమెంట్ ప్లాంట్లు, రూ. 20,000 కోట్లతో స్టీల్ ప్లాంట్ స్థాపించడానికి చర్యలు తీసుకుంటోంది.

## బొగ్గు విధానం :

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరాలకు అనుగుణంగా బొగ్గు సరఫరాను పెంచడానికి ప్రభుత్వం 2006 అక్టోబర్‌లో బొగ్గుగనుల విధానాన్ని ప్రకటించింది. ఇతర ప్రభుత్వ రంగాలతో కలసి గిరిజన ఏజెన్సీలలో బొగ్గు గనుల త్రవ్వకానికి ప్రభుత్వం మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎండిసి)ను ఏర్పాటు చేసింది.

ఇతర రాష్ట్రాలలో కూడా ఎపిఎండిసి ద్వారా చమురు, సహజవాయువుల వెలికితీత, బొగ్గు గనుల తవ్వకాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇసుకను శాస్త్రీయ పద్ధతులలో తవ్వడం, రాష్ట్రంలోనిఇసుక నిల్వలు ఉన్న ప్రాంతాలలో వేలం నిర్వహించడం ద్వారా ఆదాయం పెంచుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2007 ఫిబ్రవరిలో ఇసుకను పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల పరిధి నుండి మైన్స్ & జియాలజీ శాఖ పరిధిలోకి బదిలీ చేశారు.

## ఖనిజ వనరులు & ఆదాయం :

దేశంలో ఖనిజాలు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలు జార్ఖండ్ (రూ. 1008 కోట్లు), రాజస్థాన్ (రూ. 809.95 కోట్లు), ఒరిస్సా (రూ. 765 కోట్లు), ఛత్తీస్ఘడ్ (రూ. 737.85 కోట్లు), మహారాష్ట్ర (రూ. 691.61 కోట్లు) తమిళనాడు (రూ. 414కోట్లు),కర్నాటక (రూ. 308 కోట్లు) లలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలోని ఖనిజ పరిశ్రమ గత కొద్ది సంవత్సరాలుగా గణనీయమైన వృద్ధి సాధించింది. ఆరు సంవత్సరాలలో ఖనిజోత్పత్తి ద్వారా వచ్చే ఆదాయం రూ. 585 కోట్లనుండి రూ. 1363.06 కోట్ల (2006-07) స్థాయికి చేరుకుంది.

## ఆదాయ సమీకరణ :

రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి, ఖనిజ వనరులను శరవేగంగా వెలికితీయడానికి అనుగుణంగా ఖనిజాలు ఉన్న భూముల పై సెస్‌వసూలు చేయాలని నిర్ణయించింది. అందుకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ది ఆంధ్రప్రదేశ్ మినరల్ బేరింగ్ ల్యాండ్స్' (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) సెస్ రూల్స్ 2005 రూపొందించింది.

## భవిష్యత్ దృక్పథం :

ప్రపంచ ఖనిజ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యత పెంచుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రగతికారమైన ఖనిజ విధానం ద్వారా విదేశీ పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌ను ఖనిజాల శోధన,తవ్వకాలు,పెట్టుబడులకు ముఖ్యమైన కేంద్రంగా ఎంచుకుంటున్నారు. గనుల శాఖ నిర్దిష్ట అధికారాలను క్షేత్ర స్థాయి అధికారులకు వికేంద్రీకరించింది. విజిలెన్స్‌ను బలోపేతం చేసింది.

## వాణిజ్య మరియు ఎగుమతుల ప్రోత్సాహం :

రాష్ట్రం నుండి ఎగుమతులను ప్రోత్సహించడానికి 1966లో ఒక ప్రత్యేకకామర్స్ & ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేశారు. రెండు విభాగాల విధులను సమన్వయం చేసుకోవడానికి ఈ శాఖను 1998లో పరిశ్రమల కమిషన్ కార్యాలయంలో ఒక విభాగంగా మార్చారు.

2002-03 నుండిరాష్ట్రంలోని ఎగుమతుల్లో ఐటి, ఐటి ఆధారిత సేవలు ప్రధాన భాగంగా మారాయి. ఐటి రంగ ఎగుమతులు నిలుకడగా పెరుగుతూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. రాష్ట్ర ఆదాయానికి గణనీయమైన వాటాను అందిస్తున్నాయి. రాష్ట్రం నుండి వ్యవసాయం, వ్యవసాయో త్పత్తులు, మాంస, సముద్ర&తోలుఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, హస్తకళల ఉత్పత్తులు, వస్త్రాలు, ఔషధాలు & ఫార్మాసూటికల్స్, ఇంజనీరింగ్ వస్తువులు,సురక్షిత రసాయనాలు, ఖనిజాలు, ఖనిజోత్పత్తులు, రత్నాల & ఆభరణాలు, అనుకరణ నగలు వరకు విదేశాలకు ఎగుమతవుతున్నాయి. రాష్ట్రం నుండి 2007-08లోరూ.57,343 కోట్ల విలువైన ఎగుమతులు జరగగా, 2008-09లో రూ. 66,698 కోట్లకు పెరిగి, 16.31శాతం వృద్ధి సాధించాయి.

*****

# మౌలిక వసతులు

**సాగునీరు :**

గోదావరి, కృష్ణా పెన్నా, వంశధార వంటి ప్రధాన నదులతో పాటుమరో 36 ఇతర నదీ జాలాలతో సస్యశామలమవుతున్న ఆంధ్రప్రదేశ్‌ను నదీరాష్ట్రంగా పిలుస్తారు. వివిధ నదీ వ్యవస్థల ద్వారా 2764 టిఎంసిల (థౌజండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్ – శతకోటి ఘనపుటడుగుల) ఆధారిత జలం లభ్యమవుతుంది. ఇందులో 1480 టిఎంసిల నీరు గోదావరీ నదీ వ్యవస్థ నుండివస్తుండగా, 811 టిఎంసిల నీరు కృష్ణానది నుండి, పెన్నా నది నుండి 98 టిఎంసిల నీరు లభ్యమవుతుంది. మిగతా నీరు ఇతర నదుల నుండి వస్తుంది.

కృష్ణా నదీ వ్యవస్థ నుండి ప్రవహిస్తున్న ఆధారిత జలాలను పలు రిజర్వాయర్లు, బ్యారేజీలు నిర్మించడం ద్వారా రాష్ట్రం పూర్తిగా వినియోగించుకుంటోంది. గోదావరి జలాలలో 720 టిఎంసిల నీటినే వినియోగించుకోగలుగుతున్నాం. సగటున ప్రతియేటా 4,000 టిఎంసిల మిగులు జలాలు నిరర్ధకంగా సముద్రంలో కలిసిపోతున్నాయి. మన రాష్ట్ర వాటా అయిన 2764 టిఎంసిల ఆధారిత జలాలలో ప్రస్తుతం ఉనికిలో ఉన్న ప్రాజెక్టుల ద్వారా కేవలం 1765 టిఎంసిల జలాన్నే ఉపయోగించుకోగలుగుతున్నాం. తాజాగా సాగునీటి సౌకర్యాన్ని విస్తరించేందుకు అవసరమైన విస్తార జల వనరులు మనకు అందుబాటులో ఉన్నాయి.

ప్రణాళిక పూర్వ కాలం (1951 వరకు)లో కృష్ణా, గోదావరి, పెన్నా నదులపై ప్రధాన ఆనకట్టలునిర్మించడం, సాగునీటి రంగంక్రింద మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా 66.77 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ ప్రాజెక్టుల వివరాలు

| ప్రాజెక్టు | పథకాలు | ఆయకట్టు (లక్షల ఎకరాల్లో) |
|---|---|---|
| మేజర్ | 11 | 30.96 |
| మీడియం | 45 | 1.93 |
| మైనర్ | 12.351 | 33.88 |

స్వాతంత్ర్యానంతరం పంచవర్ష ప్రణాళికలను చేపట్టారు. వ్యవసాయం వృద్ధిసాధించడానికి సాగునీటి రంగంలో పెట్టుబడులు పెరుగుతూ వస్తున్నాయి. మొదటి పంచవర్ష ప్రణాళికనుండి 11వ పంచవర్ష ప్రణాళిక వరకు మొత్తం రూ. 61,590.92 కోట్ల ప్రణాళికా వ్యయంతో కృష్ణా, గోదావరి నదులపై పురాతనకాలంనాటి ఆనకట్టల స్థానంలో కె.సి. కెనాల్, కడెం, టిబిసి హెచ్‌సిఎల్ మొదటి దశ, రాజోలిబండ మళ్లింపు పథకం వంటి భారీ నీటి ప్రాజెక్టులు గోదావరినదిపై బ్యారేజీ, కృష్ణా నదిపై ప్రకాశం బ్యారేజీ నిర్మించారు. వీటితోపాటు 94 ఇతర మధ్యతరహా ప్రాజెక్టులను కూడా నిర్మించారు.

నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్, తెలుగు గంగ, సోమశిల, ఎస్ఆర్‌బిసి, ఎస్‌బిఎల్‌సి, వంశధార మొదలగు ప్రాజెక్టులను కూడా ప్రణాళికా కాలంలో చేపట్టారు. ప్రస్తుతం అవి వివిధ దశల్లో ఉన్నాయి.

గోదావరి, ఇతర నదుల ద్వారా లభ్యమవుతున్న ఆధారిత జలాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు 2004లో ప్రభుత్వం 'జలయజ్ఞం' చేపట్టింది. సాధ్యమైన అన్ని వనరుల నుండి నిధుల సేకరించడం ద్వారా నీటి కొరత గల ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రస్తుతం నడుస్తున్న ప్రాజెక్టులను, నూతన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడమే జలయజ్ఞం ప్రధాన లక్ష్యం. ఇప్పటి వరకు చేపట్టిన మొత్తం ప్రాజెక్టులు 86(ఇందులో44 మేజర్, 30 మధ్య తరహా ప్రాజెక్టులు 4 ఫ్లడ్ బ్యాంక్‌లు, 8 ఆధునీకరణలు ఉన్నాయి) వీటితోపాటు ఇతర మైనర్‌సాగునీటి పథకాలు, ఎపిఎస్ఐడిసి పథకాలు కూడా ఉన్నాయి.

ప్రాధాన్యత గల ప్రాజెక్టులను అనుకున్న సమయంలో పూర్తి చేయడానికి అవసరమైన ఏజెన్సీలను నియమించడానికి, సాంప్రదాయ టెండర్ వ్యవస్థలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించడానికి ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) అనే నూతన వ్యవస్థను అనుసరిస్తున్నారు. ఏక సమయంలో దర్యాప్తు, డిజైన్, నిర్మాణాలతో పాటు హెడ్ వర్కులు సమాంతరంగా కాలువల నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడానికిఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల రైతులకు సత్వర ప్రయోజనం కలుగుతుంది.

రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన భూమి 408.94 లక్షల ఎకరాలు ఉండగా, ప్రస్తుతం వివిధ వనరుల క్రింద 309.33 లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 98.41 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు.

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసేందుకు ప్రపంచబ్యాంకు, జెబిఐసి, నాబార్డ్‌లతో పాటు ఎఐబిసి క్రింద

భారత ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం పొందుతోంది. ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల పూర్తికి నిధులను పొందడం కూడా జరుగుతోంది.

## జలయజ్ఞం కింద చేపట్టిన వివిధ ప్రాజెక్టులు :

### ఎ. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు :

1. బి.ఆర్. ఆర్. వంశధార స్టేజ్-2 మొదటి దశ, 2. వంశధార ప్రాజెక్ట్ స్టేజ్ -2 రెండవ దశ, 3. తోటపల్లి బ్యారేజి, 4. పుష్కరం ఎత్తిపోతల పథకం, 5. తాడిపూడి ఎత్తిపోతల పథకం, 6. ఇందిరా సాగర్ - పోలవరం ప్రాజెక్ట్, 7. చాగలనాడు ఎత్తిపోతల పథకం, 8. వెంకటనగరం ఎత్తిపోతల పథకం, 9.కె.ఎల్.రావు సాగర్ -పులిచింతల ప్రాజెక్ట్, 10. కందులఓబుళ రెడ్డి - గుండ్లకమ్మ ప్రాజెక్ట్, 11. పూలసుబ్బయ్య - వెలిగొండ ప్రాజెక్ట్, 12. రామతీర్థం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, 13.సోమశిలప్రాజెక్ట్, 14. సోమశిల - స్వర్ణముఖి లింకుకెనాల్, 15. తెలుగు గంగ ప్రాజెక్ట్ 16. జిఎన్ఎస్ఎస్. 17. అనంత వెంకటరెడ్డి - హెచ్ఎస్ఎస్ ఎస్, 18. గండికోట ఎత్తిపోతల పథకం, 19. గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం 20. ఎస్ఆర్బిసి, 21. పిఎబిఆర్ స్టేజ్ -2 (యాడికి కెనాల్), 22. చిత్రావతి రైట్ మెయిన్ కెనాల్ (లింగాల కాలువ), 23. మైలవరం కాలువల ఆధునీకరణ, 24. పులివెందుల బ్రాంచ్ కాలువ ఆధునికీకరణ. 25. ఎస్ఎల్బిసితో కలిపి ఎఎంఆర్పి టన్నెల్, 26. మహాత్మాగాంధీ - కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, 27.రాజీవ్ - భీమఎత్తిపోతల పథకం, 28. జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం, 29. కోయిలసాగర్ ఎత్తిపోతల పథకం, 30. అలీసాగర్ ఎత్తిపోతల పథకం, 31.అరుగుల రాజారాం - గుత్ప ఎత్తిపోతల పథకం, 32. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ -2, 33. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుండి ఎఫ్ఎఫ్సి, 34. జెసిఆర్ డిఎల్ఐఎస్, 35. శ్రీపాదసాగర్ - యల్లంపల్లిఎత్తిపోతల పథకం. 36. రాజీవ్ సాగర్ - దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం, 37. ఇందిరా సాగర్ - దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకం, 38. ప్రాణహిత - చేవెళ్ల ఎత్తిపోతల పథకం, 40. దుమ్ముగూడెం నుండి ఎన్ఎస్ టెయిల్పాండ్, 41. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం.

### బి. మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు :

1. మహేంద్ర తనయ, 2.తారకరామా తీర్థసాగరం, 3. పెద్దగెడ్డ రిజర్వాయర్, 4. వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు - ఝంఝావతి ప్రాజెక్టు, 5. పెబ్బేరు రిజర్వాయర్, 6. ముసురుమిల్లి ప్రాజెక్ట్, 7. భూపతిపాలెం, 8. సూరంపాలెం రిజార్వాయర్, 9.కొవ్వాడ కాలువ, 10. యర్రకాలువ, 11. పాలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్, 12.స్వర్ణముఖి బ్యారేజీ, 13. వలిగళ్లు, 14. నీల్వాయి, 15.ర్యాలివాగు, 16. గొల్లవాగు, 17. జగన్నాథపూర్ సమీపంలో పెద్దవాగు, 18. శ్రీ కొమరం భీమ్, 19. మథడివాగు, 20. గడ్డెన్న - సుద్దవాగు, 21. మోడికుంటవాగు, 22.కిన్నరసాని, 23. పాలెంవాగు, 24. చౌటుపల్లి హనుమంతరెడ్డి, 25. లెండి ప్రాజెక్టు.

జలయజ్ఞం ద్వారా 23.04 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడటమే కాకుండా, అదనంగా 100 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించబడుతుంది. తద్వారా వ్యవసాయ ఉత్పత్తిపెరగడమే కాకుండా,వేల మందికి అదనంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

గోదావరికి ఉపనది అయిన ప్రాణహిత నుండి 160 టిఎంసిల నీటిని మళ్లించే ప్రాణహిత - చేవేళ్ల ప్రాజెక్ట్ వంటి మెగా ఇరిగేషన్ ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం చేపడుతోంది. ఈ ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్,నల్గొండ, రంగారెడ్డి, జిల్లాల్లో సుమారు 12.20 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు ఏర్పడుతుంది. అంతేకాకుండా ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలకు తాగునీరు అందటంతో పాటు హైదరాబాద్‌లోని పారిశ్రామిక అవసరాలకు కూడా నీరు లభ్యమవుతుంది.

## మైనర్ ఇరిగేషన్ రంగం :

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్ట్ (ఎపిఇఆర్పి) క్రింద 78,00 మైనర్ ఇరిగేషన్ చెరువులను వాటిపూర్వ సామర్థ్యాస్థాయికి పునరుద్ధరించారు. 46.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిసౌకర్యం కల్పించారు.

పంచాయతీరాజ్ శాఖనుండి తీసుకున్న చెరువులను కూడా వాటి పూర్వపుస్థాయికి పునరుద్ధరించారు. భారతప్రభుత్వం, ప్రపంచబ్యాంకు సహకారంతో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ బేస్ట్ ట్యాంక్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు కింద 2,100 మైనర్ ఇరిగేషన్ చెరువులను ఐదు సంవత్సరాల కాలంలో రూ.1,044 కోట్ల వ్యయంతో పునరుద్ధరించాలని ప్రతిపాదించారు. దీని ద్వారా 6.25 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూరుతుంది.

## సంస్థాగత సంస్కరణలు :

### రైతులకు నిర్వహణ బాధ్యతల బదిలీ:

స్వయం సమృద్ధి కోసం నీటి శిస్తును తిరిగి రైతులకే చెల్లించడం, రైతు సంఘాలు నీటి యాజమాన్యం మీద దృష్టిసారించేందుకు, పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఒక ఆర్డినెన్స్ తీసుకురావడం జరిగింది.

సాగునీటి ప్రాజెక్టులు, తాగునీరు, పారిశ్రామిక, విద్యుత్ ప్రాజెక్టుల రూపకల్పనకు అవసరమైన హైడ్రోలాజికల్, హైడ్రోమెటియోరొలాజికల్, నీటి నాణ్యతకు సంబంధించిన డేటాను అంచనా వేసి, తెలియజేయడం కోసం రూ., 21.03 కోట్ల వ్యయంతో హైడ్రాలజీ ప్రాజెక్టును చేపట్టారు. దీని ద్వారా కంప్యూటరైజ్డ్ డేటాబేస్ నెట్‌వర్క్‌లను ఏర్పాటు చేస్తారు. ఈ ప్రాజెక్టు క్రింద 77 మైనర్ కాలువల మీద గేజ్ డిస్చార్జి సైట్లు, పలు రిజర్వాయర్ల వద్ద 40 డిజిటల్ వాటర్ లెవెల్ రికార్డర్లను ఏర్పాటు చేశారు. ఇవి కాక 208 స్టాండర్డ్ రెయిన్‌గేజ్‌స్టేషన్లు, 80 ఆటోగ్రాఫిక్ స్టాండర్డ్ రెయిన్ గేజ్‌స్టేషన్లు,8 పూర్తిస్థాయి వాతావరణ కేంద్రాలను స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ హైడ్రాలజీ ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంకు భారతదేశంలో మొదటి ర్యాంకు వచ్చింది. హైడ్రాలజీ ప్రాజెక్టు రెండవ దశకు ప్రపంచబ్యాంకు ఆమోదం తెలిపింది.

## మైనర్ ఇరిగేషన్ సెన్సస్ :

అఖిల భారతస్థాయిలో భారత ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమం ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌ఎంఐఎస్ పథకం కింద ఐదేళ్లకొకసారి మైనర్ ఇరిగేషన్ పనుల సెన్సెస్ నిర్వహిస్తున్నారు. దీనికికేంద్ర ప్రభుత్వం నూరు శాతం సహకారం అందిస్తోంది.

మొట్టమొదటి సెన్సస్‌ను 1986-87 రిఫరెన్స్ సంవత్సరంగా 1987-88లో నిర్వహించారు. రెండవ సెన్సస్‌ను 1993-94 రిఫరెన్స్ సంవత్సరంగా 1994-95లో నిర్వహించారు.మూడవ సెన్సస్‌ను 2001-02 రిఫరెన్స్ ఇయర్‌గా 2002-03లో జరిపారు. ఇందులో అన్ని మైనర్ ఇరిగేషన్ వనరుల వివరాలను పొందుపరుస్తారు. 2006-07 రిఫరెన్స్ ఇయర్‌గా నాలుగవ మైనర్ ఇరిగేషన్ సెన్సస్‌ను నిర్వహించారు. నాలుగవ మైనర్ ఇరిగేషన్ సెన్సస్ ప్రకారం 2006-07లో రాష్ట్రంలో 23.06 లక్షల చిన్ననీటిపారుదల వనరులున్నాయి. ఇది 2000-01లో 20.36 లక్షలు.

## భూగర్భ జలాలు :

### భూగర్భ జల శాఖ ముఖ్య కార్యకలాపాలు:

- వాటర్ షెడ్ విధానంతో నిర్దిష్టకాల పరిమితులకు భూగర్భ జల వనరులను అంచనా వేయడం, మైనర్ ఇరిగేషన్ పథకాలకు అనుమతులు ఇవ్వడం.
- వివిధ అభివృద్ధి సంస్థలు, వ్యక్తుల కోసం బావులస్థలాల ఎంపిక కోసం, పొటెన్షియల్ జోన్ల పటాల తయారీకి పూర్తిస్థాయి దర్యాప్తులు నిర్వహించడం.
- కృత్రిమ రీఛార్జి, వాననీటి సంరక్షణనిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తించడం.
- భూగర్భ జలాలను అంచనా వేయడం కోసం బోర్లు, బోరు బావులను తవ్వడం.
- ఆటోమేటిక్ వాటర్ లెవల్ రికార్డర్లతో అబ్జర్వేషన్ బావులు, స్ట్రీమ్ ఫ్లోక్ చెక్ పాయింట్ల నెటవర్క్, పీజోమీటర్ల నెట్‌వర్క్ సహాయంతో భూగర్భ జలాల స్థాయిలను పర్యవేక్షించడం.
- ఎంపిక చేసిన ప్రధాన కమాండ్ ఏరియాలలో సముచ్ఛయ అధ్యయనాలు నిర్వహించడం.
- ఏరియల్ ఫోటోగ్రాఫ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు వంటి ఆధునిక పరికరాల ద్వారా భూగర్భ జలాల స్థాయిని అంచనా వేయడం కోసం ప్రత్యేక అధ్యయనాలు.

## భూగర్భ జలాల అంచనా :

గ్రామ/మండల స్థాయిలో భూగర్భ జల అభివృద్ధి స్థాయిని అంచనా వేసేందుకు భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2004-05, 2005-06 సంవత్సరాలలో భూగర్భ జల వనరులను అంచనా వేశారు. చివరగా 2007లో అంచనా వేసి 2008లో నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం మొత్తం 1229 వారు రేషెడ్లలో 132 అత్యధికంగా, 89 అధికంగా, 175 ఒక మోస్తరుగా, 833 సాధారణంగా నీటిని వినియోగించారు. 3,449 గ్రామాలు భూగర్భ జలాలను అధికంగా వినియోగించినట్లు అంచనావేశారు. రాష్ట్రంలో మొత్తం లభ్యమవుతున్న భూగర్భ జలం 34,700 మిలియన్ క్యూబిక్ మీటర్లు (ఎంసిఎం)కాగా,సాగునీరు, పరిశ్రమలు, త్రాగునీరు తదితర అవసరాల కోసం 14,112 ఎంసిఎంల నీటిని ఉపయోగిస్తున్నారు. మిగిలిన 20,588 ఎంసిఎంల నీరు వృధాగా పోతోంది.

## విద్యుత్ :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ (ఎపిఎస్ఇబి)ని 1959లో స్థాపించారు. దీనిని 1999 ఫిబ్రవరి నుండి ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిజెన్‌కో), ఆంధ్రప్రదేశ్ పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిట్రాన్స్‌కో) అనే రెండు ప్రత్యేక కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించారు.నాలుగు పంపిణీ కంపెనీలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యాపారాన్ని 2000 ఏప్రిల్ 1న ఎపి ట్రాన్స్‌కో నుండి వేరుచేశారు. విద్యుత్ చట్టం 2003 ప్రకారం వాణిజ్య కార్యకలాపాలను నాలుగు డిస్కమ్‌లకు అప్పగించారు. 1959లో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థాపక సామర్థ్యం 213 మెగావాట్లు కాగా, 2009 నాటికి 13,986.89

మెగావాట్లకు పెరిగింది. వినియోగదారుల సంఖ్య 2.7 లక్షల నుండి 212.27 లక్షలకు పెరిగింది. సాంవత్సరిక వసూళ్ల రూ. 5.50 కోట్లనుండి రూ. 15089.92 కోట్లకుపెరిగాయి.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ సంఘం (ఏపిఈఆర్‌సి) 1999 మార్చి 31నుండి ఉనికిలోకి వచ్చింది. 2000-01 నుండి 2007-08 వరకు ఏపిఈఆర్‌సి ఎనిమిది టారిఫ్ ఆర్డర్లు ఇచ్చింది. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. వ్యవసాయానికి రోజూ 7 గంటల నుండి 9 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. పంటల దెబ్బతినకుండా ఆదుకునేందుకు అవసరమైనపుడు అదనపు సమయం కూడా సరఫరా చేస్తున్నారు. 2009-10లో రూ. 3486.15 కోట్ల మేర విద్యుత్ ఛార్జీల్లో ప్రభుత్వంరాయితీ ఇస్తోంది. 2009-10లో క్రాస్ సబ్సిడీతో కలుపుకుని మొత్తం వ్యవసాయ రంగానికి రూ.1650.45కోట్ల సబ్సిడీ ఇచ్చింది. గత సంవత్సరాలలో రైతులు ఎదుర్కొన్న కష్టనష్టాలను దృష్టిలో పెట్టుకుని 2004 మే 14 నుండి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది. రైతులు బకాయిపడ్డ రూ. 1,259 కోట్ల విద్యుత్ బకాయిలను ప్రభుత్వం రద్దు చేసింది.

మార్పు చేసిన విధానం ప్రకారం మూడు కనెక్షన్ల లోపు ఉన్న మెట్ట రైతులు, రెండున్నర ఎకరాలు లోపు పొలం ఉన్న మాగాణి రైతులు మాత్రమే ఉచిత విద్యుత్‌కు అర్హులవుతారు.మూడు విద్యుత్ కనెక్షన్ల కంటే అధిక కనెక్షన్లు ఉన్న మెట్ట రైతులు, రెండున్నర ఎకరాల కంటేఎక్కువ పొలం ఉన్న మాగాణి రైతులు, ఆదాయపు పన్ను కడుతున్న వారు,కార్పొరేట్ రైతులు ఉచిత విద్యుత్ పొందడానికి అర్హులు

టేబుల్ 7.1

**1959 నుండి 2007 మార్చి వరకు విద్యుత్ రంగ అభివృద్ధి**

| అంశం | 1959 | 2009 (సెప్టెంబర్ వరకు) |
|---|---|---|
| వ్యవస్థాపక సామర్థ్యం(మెగావాట్లు) | 213 | 13,986.89 |
| పీక్ డిమాండ్ (మెగావాట్లు) | 146 | 10,294 |
| వినియోగదారుల సంఖ్య (లక్షల్లో) | 27 | 212.27 |
| వార్షిక వినియోగం (మిలి. యూనిట్) | 686 | 36,489.63 |
| వ్యవసాయ కనెక్షన్లు(లక్షల్లో) | 0.18 | 27.07 |
| టారిఫ్ రాయితీతో కలిపి వార్షికాదాయం (రూ. కోట్లలో) | 5.50 | 15,089.92 |

మూలం: ఏ.పి ట్రాన్స్‌కో

కారు. రాష్ట్రంలో 21.67 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, అందులో 20.5 లక్షల (94.58శాతం) కనెక్షన్లు ఉచిత విద్యుత్ పొందడానికి అర్హమైనవి కాగా, 1.17 లక్షల (5.42 శాతం) కనెక్షన్లు అనర్హమైనవిగా నిర్ధారించారు.

విద్యుత్ పొదుపు ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మార్పు చేసిన విధానంలో ప్రోత్సాహకాలు, నిరుత్సాహకాలను ప్రతిపాదించారు. 2006 మార్చి నాటికి కెపాసిటర్లు, ఫ్రిక్షన్లెస్ ఫుట్ వాల్వులు వంటి విద్యుత్‌ను ఆదాచేసే పరికరాలను 2008 మార్చి నాటికి ఐఎస్ఐ పంపుసెట్లు, హెచ్‌డిపిఇ/ఆర్‌పివిసి పైపులు అమర్చుకున్న వారికి విద్యుత్ యూనిట్ ఛార్జీని 50పైసల నుండి 20పైసలకు తగ్గిస్తారు. 2009-10 ఆర్థిక సంవత్సరంలో ఉచిత విద్యుత్‌కేటగిరీ కింద మెట్ట భూమి ప్రాంతాలలో 50,000 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, చెల్లింపు కేటగిరీలో తత్కాల్ పథకం కింద 1,00,000 వరకు కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2009 సెప్టెంబర్ 30నాటికి వ్యవసాయ రంగానికి 26,446 విద్యుత్‌కనెక్షన్లను మంజూరు చేశారు. 2009 సెప్టెంబర్ 30 నాటికి 22.88 లక్షల (90.77శాతం) పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించారు. దీని ద్వారా 8 నుండి 10 శాతం విద్యుత్ ఆదా అవుతుంది.

భూగర్భ జలాలు అడుగంటి పోవడాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలకు ప్రాధాన్యత నివ్వాలని నిర్ణయించింది. 2009 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో 132 కిలోవాట్లవిద్యుత్ సరఫరాతో 6 మేజర్ ఎత్తిపోతల పథకాలు, 33 కిలోవాట్లు, 11 కిలోవాట్ల విద్యుత్ సరఫరాతో 444 మధ్య తరహా మైనర్ ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి.

### దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వినియోగదారులకు రాయితీ:

ఒక 40 వాట్ల బల్బు కలిగి ఉండి నెలలో రోజుకు 6 గంటల పాటు మాత్రమే విద్యుత్‌ను వినియోగించుకుంటున్న దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న విద్యుత్ వినియోగదారులకు నెలవారీ వినిమయ వ్యయంలో రూ.10లు రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కింద 2004-05నుండి 2009-10 వరకు రూ.91.28 కోట్ల మొత్తాన్ని విడుదలచేసింది.

2004 డిసెంబర్ వరకుఎస్‌సి/ఎస్‌టి కాలనీలు,గిరిజన ఆవాస ప్రాంతాలల్లో ఉన్న 17.67 లక్షల ఎస్‌సి/ఎస్‌టి గృహ విద్యుత్ వినియోగదారులు బకాయి పడ్డ రూ. 180.51 కోట్ల బకాయిలను ప్రభుత్వం రద్దు చేసింది. కరెంట్ కన్స్యూమర్ ఛార్జీలను 24 నెలవారీ వాయిదాల్లో చెల్లించేందుకు కూడా ఈ

పథకంలో అనుమతించారు. డిస్‌కనెక్ట్ చేసిన 7.79 లక్షల ఎస్‌సి/ ఎస్‌టి గృహ విద్యుత్ కనెక్షన్లను తిరిగి పునరుద్ధరించారు.

## యాక్సలరేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ అండ్ రీఫార్మ్స్ ప్రోగ్రామ్ (ఎపిడిఆర్‌పి) :

33 కెవి.లకు దిగువన ఉన్న సబ్ ట్రాన్స్‌మిషన్ & డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లను అప్‌గ్రేడ్ చేసేందుకు, ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం యాక్సలరేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ అండ్ రీఫార్మ్స్ ప్రోగ్రామ్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తోంది.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి), రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ (ఆర్‌ఇసి) వంటి ఇతరార్థిక సంస్థలు కూడా విద్యుత్‌లైన్లు, సబ్‌స్టేషన నిర్మాణానికి, వ్యవస్థ మెరుగుదల పనులకు, గ్రామీణ, విద్యుదీకరణ పనులకు, నూతనవ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సహాయం అందిస్తున్నాయి.

## రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన (ఆర్‌జిజివివై):

మూడు సంవత్సరాల కాలంలో రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజన (ఆర్‌జిజివివై) కార్యక్రమం క్రింద గ్రామీణ ప్రాంతాలలో మిగిలి ఉన్న 37,99,213 కుటుంబాలను, 14,334 ఆవాస ప్రాంతాలను రూ.810.33 కోట్ల వ్యయంతో విద్యుదీకరించాలని నిర్ణయించారు. 2005-06లో 4,363 ఆవాస ప్రాంతాలను, 2,89,567 గ్రామీణ కుటుంబాలను, 2006-07లో 5,483 ఆవాస ప్రాంతాలను, 4,81,696 గ్రామీణ కుటుంబాలను విద్యుదీకరించారు. 2005-06 నుండి 2009-10 మధ్య 13,066 ఆవాస ప్రాంతాలకు మరియు 25,32,351 గ్రామీణ కుటుంబాలను విద్యుదీకరించారు.

## హైవోల్టేజ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (హెచ్‌విడిఎస్) :

2009-10లో రూ. 211.82 కోట్ల వ్యయంతో 68,141 పంపుసెట్లను హెచ్‌విడిఎస్‌లోకి మార్పిడి చేశారు. 2009 సెప్టెంబర్ నాటికిమొత్తం 5,58,144 లక్షల పంపుసెట్ కనెక్షన్లు హెచ్‌విడిఎస్‌కు మార్చారు. ఇందుకు రూ. 1,178.10కోట్ల వ్యయమైంది.

## విద్యుత్ రంగంలో ఐటి సేవలు:

డిస్కమ్‌ల పనితీరును మెరుగుపరచడానికి, పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఇన్ఫర్మేషన్‌టెక్నాలజీ సేవలను ఉపయోగించుకుంటున్నారు.

- సిఎటి (కన్జ్యూమర్ ఎనాలసిస్ టూల్)
- ఎంఎటిఎస్ (మానిటరింగ్ & ట్రాకింగ్ సిస్టమ్)
- టిఐఎంఎస్ (ట్రాన్స్‌ఫార్మర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)
- పిఎంఆర్‌ఎస్ (పర్ఫార్మెన్స్ మానిటరింగ్ అండ్ రిపోర్టింగ్ సిస్టమ్)
- బుక్ కన్సాలిడేషన్ మాడ్యూల్
- రిమోట్ మీటర్ రీడింగ్ (ఆర్‌ఎంఆర్)

ఎపిట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్‌ప్లానింగ్ (ఇఆర్‌పి)ను అమలు చేస్తున్నారు. మొదటి దశ ఇప్పటికే పరీక్షలో ఉంది. దీనిని ప్రతి డిస్కమ్‌లోని ఒక ఆపరేషన్ సర్కిల్‌లో అమలు చేస్తున్నారు.

ఎస్‌ఎంఎస్‌ల ద్వారా బిల్లు సమాచారం, విద్యుత్‌కోత తదితరాలకు సంబంధించిన సమాచారాన్ని మెసేజ్‌ల ద్వారా అందించేందుకు ఇపిడిసిఎల్‌లో ఇ-వారధిని ప్రవేశపెట్టారు. యాజమాన్యం పైన పేర్కొన్న ఐటి ఆధారిత సాధనాలను ఉద్యోగుల జవాబుదారీ తనాన్ని, ఉత్పాదకతను మెరుగుపరచడానికి, పారదర్శకతను పెంచడానికి సమర్థవంతంగా ఉపయోగించుకుంటోంది.

## అవార్డులు :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రకటించి 6 మార్కులు కోల్పోయినప్పటికీ, 55.81 స్కోరుతో 2004-05 సంవత్సరానికి క్రిసిల్ రేటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం మొదటి ర్యాంకు పొందింది.

2005-06, 2006-07 సంవత్సరానికిగాను పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరువాత ట్రాన్స్‌మిషన్‌ను అందుబాటులో ఉంచడంలో దేశంలోనే ఎపి ట్రాన్స్‌కో రెండవస్థానంలో నిలిచింది. ఎపిట్రాన్స్‌కో ఎక్స్‌పర్ట్ ఛాయిస్ అవార్డ్ 2006ను పొందింది. ఏపిట్రాన్స్‌కో 2008లో కౌన్సిల్ ఆఫ్ పవర్ యుటిలిటీస్ నుండి బెస్ట్ ఓవరాల్ యుటిలిటీ పెర్ఫామెన్స్ అవార్డు 2009లో పవర్ ట్రాన్స్‌మిషన్‌లో ఐఈఈఎంఎ ద్వితీయ బహుమతి సాధించింది.

## ప్రస్తుత పరిస్థితి :

కేంద్రం నుండివచ్చే వాటాతో కలుపుకుని 2009 సెప్టెంబర్‌నాటికి రాష్ట్ర వ్యవస్థాపిత సామర్థ్యం 13986.89 మెగావాట్లు. 2009 సెప్టెంబర్ నాటికి రాష్ట్రంలోని వివిధ వనరుల ద్వారా అందుబాటులో ఉన్న విద్యుత్ 36,489.63 మిలియన్ యూనిట్లు. విద్యుత్ వినియోగదారుల సంఖ్య 2009 మార్చి నుండి 2009 సెప్టెంబర్ మధ్య 206.81 లక్షలనుండి 212.27 లక్షలకు పెరిగింది. తలసరి విద్యుత్ వినియోగం 2008-09 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 746 కిలోవాట్లకు పెరిగింది.

పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వరంగంలో ప్రాజెక్టులను నిర్మించడమే కాకుండా, గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రయివేటు రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

10వ పంచవర్ష ప్రణాళికలో అదనంగా 2,940 మెగావాట్ల అదనపు సామర్థ్యం జత కూరగా, ఇందులో రాష్ట్ర ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల నుండి 824 మెగావాట్లు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుండి 1,355 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత ప్రయివేటు ప్రాజెక్టుల ద్వారా 428 మెగావాట్లు, సాంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా 333.05 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడమైంది.

11వ పంచవర్ష ప్రణాళికా కాలం 2007-2012లో 5582.44 మెగావాట్ల అదనపు సామర్థ్యం సాధించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో రాష్ట్రం 3053 మె.వా., కేంద్రం 769.23 మె.వా., ప్రైవేట్ రంగం 1129 మె.వా. సాంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా 631.21 మె.వా. సాధించాలని లక్ష్యం.

## రోడ్లు & భవనాలు:

రాష్ట్రంలో నివాస, నివాసేతర ప్రభుత్వ భవనాల విస్తీర్ణం 1965 ఏప్రిల్‌లో 22.80 లక్షల చదరపు అడుగులు కాగా, 2009 మార్చి నాటికి 99.72 లక్షల చదరపు అడుగులకు పెరిగింది.

## రోడ్లు:

రవాణా వ్యవస్థలోని ప్రాథమికమైన వాటిలో రోడ్డు ఒకటి. అంతేకాకుండా ఇది మౌలిక వసతుల రంగంలో రోడ్డు రవాణాకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. ఆర్థికవ్యవస్థలోని అభివృద్ధికి, వేగవంతమైన వృద్ధికి క్రమబద్ధీకరణమైన రోడ్ల అభివృద్ధిఎంతో అవసరం. దేశంలోని వివిధ రవాణా వ్యవస్థల్లో దాదాపు 80 శాతం సరుకుల, ప్రయాణీకుల రవాణా రోడ్డురవాణా ద్వారానే జరుగుతోంది. రోడ్లనెట్‌వర్క్ ప్రత్యేకించి పల్లెల నుండి పట్టణాల వరకు విస్తరించి ఉన్న రోడ్లనెట్‌వర్క్ సరుకులు, సేవలు గమ్యాలకు వేగవంతంగా చేరవేయడానికి అత్యున్నత వృద్ధికి, సామాజిక సమగ్రతకు, సమాజ సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. రోడ్డు రవాణా ఉత్పాదకత, సామర్థ్యం రోడ్‌నెట్ వర్క్ లభ్యత, నాణ్యతలపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉంటుంది.

రోడ్లు, భవనాల నిర్మాణం వాటి నిర్వహణను ఒకే డిపార్ట్‌మెంట్ అధీనంలో ఉంచేందుకు 1965లో ప్రజాపనులు శాఖలోని భవనాల విభాగాన్ని రహదారుల శాఖలో విలీనం చేసి రోడ్లు & భవనాల శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ డిపార్టుమెంట్ ఉనికిలోకి వచ్చిన 1965 ఏప్రిల్ 1 నాటి పరిస్థితి:

1. డిపార్టుమెంట్ పరిధిలోని రోడ్లపొడవు 21,510 కిలోమీటర్లు
2. నివాస, నివాసేతర ప్రభుత్వ భవనాల ప్లింత్ ఏరియా 22.80 లక్షల చదరపు అడుగులు.

అప్పటి నుండి ఆర్ & బి శాఖ నాణ్యమైన రోడ్లు, ప్రభుత్వకార్యాలయాలు, రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిర్మిస్తూ సమాజానికి అత్యుత్తమమైన సేవలు అందిస్తోంది.

2009 మార్చి నాటికి రాష్ట్రంలో ఆర్&బి రోడ్‌నెట్ వర్క్ 69,051 కి.మీ.లు ఇందులో జాతీయ రహదారుల పొడవు 4,648 కి.మీలు, రాష్ట్ర రహదారుల పొడవు 10,519 కి.మీ.లు. ప్రధాన జిల్లారోడ్లు 32,170 కి.మీ.లు, గ్రామీణ రోడ్లపొడవు 21,714 కి.మీ.లు ఉంటుంది. రాష్ట్రంలో ఆర్ & బి రోడ్‌నెట్‌వర్క్‌కు సంబంధించి ప్రతి చదరపు కి.మీ.కు 0.23 కి.మీ.లు, ప్రతి వేయి మందికి 0.86 కి.మీ.ల రోడ్లు ఉన్నాయి.

## నేషనల్ హైవేస్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ (ఎన్‌హెచ్‌డిపి) మొదటి రెండు దశలు, నౌకాశ్రయాలతో అనుసంధానం :

5, 7వ నంబరుజాతీయ రహదారులు, 9వ నంబరు జాతీయ రహదారిలోని కొంత భాగాన్ని నాలుగులైన్ల రోడ్లుగా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ విధంగా మొత్తం 1,838 కిలోమీటర్ల మేర రోడ్లను నాలుగులైన్ల రోడ్లుగా విస్తరించేందుకు నిర్ణయించారు. 'గోల్డెన్ క్వాడ్రిలేటరల్ (స్వర్ణచతుర్భుజి)లో భాగంగా 1,062 కిలోమీటర్ల నిర్మాణం పూర్తయింది. 'నార్త్ సౌత్ కారిడార్' నిర్మాణంలో భాగంగా 772 కి.మీ.ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇందులో 59 కి.మీ.ల మేర పనులు పూర్తయ్యాయి. అదేవిధంగా నౌకాశ్రయంతో అనుసంధానం చేసే 12 కి.మీల రోడ్లు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన 58 కి.మీ.ల రోడ్లనిర్మాణం పూర్తయింది.

## మూడవ దశ :

ఇందులో భాగంగా 519.50 కి.మీ.ల జాతీయ రహదారులను నిర్మాణం, నిర్వహణ బదిలీ (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్-బిఓటి) ప్రాతిపదికన నాలుగు లైన్ల రోడ్లుగా విస్తరించాలని ప్రతిపాదించారు. ఈ పద్ధతిలో రోడ్లు విస్తరణ పనులు ప్రతిపాదించిన రహదారులు : ఎన్‌హెచ్-9పై హైదరాబాద్ - విజయవాడ - మచిలీపట్నం వరకు 241 కి.మీ.లు, ఎన్‌హెచ్ - 18పై కడప - మైదుకూరు - కర్నూలు

వరకు 192.5 కి.మీ.లు, ఎన్‌హెచ్ - 202పై హైదరాబాద్ - యాదగిరి వరకు 30 కి.మీ.లు, ఎన్‌హెచ్ - 205పై తిరుపతి - తిరుథాని - చెన్నైవరకు 56 కి.మీ.లు

గోదావరి, కత్తిపూడి, పామర్రు రోడ్డులో ఉన్న వైనతేయ మీద బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4963.24 లక్షలు మంజూరు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఆర్‌డిసి):

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, నిర్వహణ, ఈ రంగానికి అనుబంధమైన, తక్షణ కార్యకలాపాల నిర్వహణ లక్ష్యంతో 1998లో ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఆర్‌డిసి)ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ హైవేస్ ప్రాజెక్ట్ (ఎపిఎస్‌హెచ్‌పి) క్రింద 1,400 కి.మీ.ల మేర రోడ్లను వెడల్పుచేశారు. హెవీ పీరియాడిక్ మెయిన్‌టెన్స్ ఆఫ్ స్టేట్ హైవేస్ & మేజర్ డిస్ట్రిక్ రోడ్స్ కింద ప్రపంచబ్యాంకు రుణ సహాయంతో 1,734 కి.మీ.ల మేర రోడ్లను అభివృద్ధిపరిచారు. ప్రధానమైన రోడ్ నెట్‌వర్క్‌ల అడ్డంకులను తొలగించేందుకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్వ్యవస్థీకరణ ప్రాజెక్ట్ కింద సుమారు 1,818 కి.మీల మేర రోడ్లను మెరుగుపరిచారు.

## ఆంధ్రప్రదేశ్ రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్ :

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హైవేస్ ప్రాజెక్ట్ (ఎపిఎస్‌హెచ్‌పి) లక్ష్యాలను విస్తరించడం, రవాణా వ్యయాన్ని తగ్గించడం, అడ్డంకులను తొలగించే లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ రోడ్ సెక్టార్ ప్రాజెక్ట్'ను ప్రతిపాదించింది. దీనికి భారత ప్రభుత్వం, ప్రపంచబ్యాంకు ఆమోదం తెలిపాయి. ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 3165.00 కోట్లుగా అంచనా వేశారు.

## ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం కింద రోడ్లు

1. హైదరాబాద్ - కరీంగనర్ - రామగుండం రోడ్ (రాజీవ్ రహదారి)
2. నార్కట్‌పల్లి - అద్దంకి రోడ్
3. పూతలపట్టు - నాయుడు పేట రోడ్
4. ఖమ్మం - దేవరపల్లి రోడ్
5. కడప - రేణిగుంట రోడ్
6. వరంగల్ - ఖమ్మం రోడ్
7. సూర్యాపేట - ఖమ్మంరోడ్
8. పేరెచర్ల - తోకపల్లిరోడ్
9. వరంగల్ - రాయపట్నం రోడ్

## పంచాయతీరాజ్ రోడ్లు :

2009 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ క్రింద 1,29,317 కి.మీ.ల గ్రామీణ రోడ్లు ఉన్నాయి. వీటిలో 2,854 కి.మీ.ల సిసి రోడ్లు, 31,502 కి.మీ.ల బి.టి.రోడ్లు, 22,284 కి.మీ.ల డబ్ల్యుబిఎం రోడ్లు 72,677 కి.మీల. గ్రావెల్ రోడ్లు ఉన్నాయి.

## రవాణా :

సరుకులు, ప్యాసింజర్ల రవాణాను క్రమబద్ధీకరించడం తద్వారా వాణిజ్య వ్యాపారాల వృద్ధికి దోహదపడటం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో రోడ్డు రవాణా శాఖ ప్రముఖపాత్ర పోషిస్తోంది. డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, పర్మిట్లు, టాక్సేషన్ మొదలగు సేవలను ఆన్‌లైన్ ద్వారా అందించేందుకు సమగ్రమైన డేటా బేస్‌ను రూపొందించారు. ఇ-సేవా ద్వారా తాత్కాలికంగా వాహనాలను రిజిష్టర్ చేయడానికి అధికారం పొందిన ఆటోమొబైల్ డీలర్ల వర్కును సమీకృతం చేసి లైఫ్‌ట్యాక్సును వసూలు చేసేందుకు ఒక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పరిచారు. రాష్ట్రంలో 92.28 లక్షల వాహనాలు, 95 లక్షల డ్రైవింగ్ లైసెన్సులున్నాయి.

**మోటారువాహనాలనుండి వసూలు చేసిన పన్ను ఆదాయం (రూ. కోట్లలో)**

| సంవత్సరం | పన్ను ఆదాయం |
|---|---|
| 2001-02 | 950.92 |
| 2002 -03 | 918.69 |
| 2003-04 | 1095.85 |
| 2004-05 | 1096.49 |
| 2005-06 | 1354.19 |
| 2006-07 | 1372.00 |
| 2007-08 | 1591.61 |
| 2008-09 | 1846.52 |
| 2009-10 | 2315.00 |

మూలం : రవాణా శాఖ

రవాణాశాఖ 43 ఆర్‌టిఓ ఆఫీసులు, 47 యూనిట్ ఆఫీసులు, 37 ఎంవిఐ ఆఫీసుల ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది.

## కాలుష్య నియంత్రణ :

సెంట్రల్ మోటార్ వెహికిల్స్ రూల్స్ 1989లో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా ప్రయివేటు రంగంలో అనుమతించిన 475 కాలుష్య పరీక్షా కేంద్రాలను

ఆదునీకరీంచేందుకు, వాటి మధ్య నెట్‌వర్క్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 101 కాలుష్య పరీక్షాకేంద్రాల మధ్య నెట్‌వర్క్ ఏర్పాటు చేశారు.

వాహనాల ద్వారా వస్తున్న కాలుష్యాన్ని నివారించేందుకు 15సంవత్సరాలకు పైబడిన రవాణా వాహనాలు,స్టేజ్ కారియర్స్‌ను హైదరాబాద్ ప్రాంతంలో నిషేధించారు. 15 సంవత్సరాలకు పైబడిన ప్రయివేటు, ప్రభుత్వ వాహనాలను విశాఖపట్నం ప్రాంతంలో నిషేధించారు. హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలలో 24 ఆటో ఎల్‌పిజి డిస్పెన్సింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. 38,670 ఆటో రిక్షాలు, 19,501 కార్లను ఎల్‌పిజి ఇంధనం ద్వారా నడిచే వాహనాలుగా మార్చారు.

## రోడ్డు భద్రత :

ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు, ప్రమాదాల పట్ల పౌరులకు అవగాహన కల్పించేందుకు 2005 అక్టోబర్ 2న సఫర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం క్రింద విస్తృత ప్రచారం నిర్వహించడంతో పాటు 4.34 లక్షల మంది డ్రైవర్లకు, 2.21 లక్షల మంది విద్యార్థులకు 1,515 మంది స్టేక్‌హోల్డర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

## సఫర్ కార్యక్రమం అనే అధునాతన చర్యలు చేపట్టారు. అందులో కొన్ని :

- 55 బ్రీత్‌ఎనలైజర్లు,, 38 స్పీడ్ లేజర్ గన్స్, 5 ఇంటర్సెప్టర్లు, 22 సర్విలెన్స్ కెమెరాలుకొనుగోలు చేశారు.
- హైదరాబాద్, సైబరాబాద్,రంగారెడ్డి, నల్గొండ, చిత్తూరు జిల్లాలోని తేలికపాటి వాణిజ్య వాహనాలు, మాక్సిక్యాబ్‌లు,విద్యా సంస్థల బస్సులకు వేగనియంత్రణ యంత్రాలను అమర్చారు.
- ప్రమాదాలకు కారకులైన డ్రైవర్ల లైసెన్స్‌లనుసస్పెండ్ లేదా రద్దుచేసే విధానాన్ని ప్రవేశపెట్టారు.
- రవాణా కమిషనర్ కార్యాలయంతోపాటు, అన్ని జిల్లాకార్యాలయాల వద్దరోడ్డు భద్రతాసెల్స్‌ను ఏర్పాటుచేశారు.
- రోడ్సు భద్రతకు సంబంధించినకార్యకలాపాల నిర్వహణకురోడ్డు భద్రతా నిధిని ఏర్పాటుచేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపిఎస్‌ఆర్‌టిసి):

రాష్ట్రంలో మొట్టమొదట ప్రజల రవాణా అవసరాలను తీర్చేందుకు నిజాం రైల్వేస్ ఆధ్వర్యంలో 1932లో 166 మంది సిబ్బందితో 27 బస్సులను ఏర్పాటు చేశారు. ఇవి రైల్వే స్టేషన్లకు వచ్చే ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేశారు. ఆ తరువాత 1951 నవంబర్ 1 నుండి హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వ శాఖ పరిధిలోకి వెళ్లింది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అనంతరం ఎపిఎస్‌ఆర్‌టిసి చట్టం 1951 మార్గదర్శకాలకు అనుగుణంగా 1958 జనవరి 11 నుండి ఎపిఎస్‌ఆర్‌టిసి పర్యవేక్షణలోకి వెళ్లింది.

ఎపిఎస్‌ఆర్‌టిసి క్రింద 1958లో 16 డిపోలు, వాటిక్రింద 609 బస్సులు, 5,081 సిబ్బంది ఉండేవారు. అప్పటినుండి రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల రవాణావసరాలు కూడా పెరుగుతున్నాయి. దీనితో ఎపిఎస్‌ఆర్‌టిసిని జాతీయాకరణ చేయడంతో పాటు ప్రయాణీకులకు అవసరాలకు అనుగుణంగా యేడాదికేడాది బస్సుల సంఖ్యను, సౌకర్యాలను కూడా మెరుగుపరుచుకోవడం జరుగుతోంది.

ఎపిఎస్‌ఆర్‌టిసి దేశంలోనే అతిపెద్దరోడ్డు రవాణా సంస్థగా 2000 సంవత్సరంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. 2009-10లో 99.54 శాతం వాహనాలను వినియోగించుకోవడం ద్వారా ఎపిఎస్‌ఆర్‌టిసి వాహనాల వినియోగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని 204 డిపోలను కంప్యూటరీకరించి, డయలప్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానం చేశారు సంస్థ 2009-10లో లీటరు 5.26 కిలోమీటర్ల ఇంధన సామర్థ్యాన్ని సాధించింది. సంస్థ బస్సులు ప్రతి రోజూ 77.05 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణంచేస్తూ 1.44 కోట్ల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. సిబ్బంది, డ్రైవర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రమాదాల సంఖ్య తగ్గింది. లక్ష కిలోమీటర్ల ప్రయాణానికి జరుగుతున్న ప్రమాదాల సంఖ్య తగ్గింది. లక్ష కిలోమీటర్ల ప్రయాణానికి జరుగుతున్న ప్రమాదాల రేటు 2008-09లో 0.12 శాతం ఉండగా, 2009-10లో 0.11 శాతంగా నమోదయింది.

1.15 లక్షల ఉద్యోగులతో ఎపిఎస్‌ఆర్‌టిసి రాష్ట్రంలో అతిపెద్ద యాజమాన్యాలలో ఒకటిగా నిలిచింది. బస్సు సిబ్బంది నిష్పత్తి 2008-09లో 6.13గా ఉండగా 2009-10 నాటికి 6.04కు తగ్గింది. ఉద్యోగుల ఉత్పాదకత 58 కిలోమీటర్ల నుండి 60 కిలోమీటర్లకు పెరిగింది.

## విమానాశ్రయాలు :

శంషాబాద్ వద్ద రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంలో నిర్మించారు. 74 శాతం ఈక్విటీతో ఈ విమానాశ్రయాన్ని జిఎంఆర్ - ఎంఎహెచ్‌బి అభివృద్ధిచేశాయి. ఇందులో ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెరి 13 శాతం వాటాకలిగిఉన్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 5,584 కోట్లు కాగా, తన వాటాక్రింద ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వం 5,449 ఎకరాల భూమిని 2004 ఆగస్టులో అప్పగించింది. ఈ నూతన గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంలో సిఎన్ఎస్ -ఎటిఎం సేవలను కల్పించారు. ఇది 2008 మార్చి 14న ప్రారంభించబడి 2008 మార్చి 23 నుండి సేవలు ప్రారంభించబడింది.

### నౌకాశ్రయాలు :

ఆంధ్రప్రదేశ్ 974 కి.మీ.ల తీరరేఖ కలిగి ఉంది. రాష్ట్రంలో విశాఖపట్నం వద్ద ఒక ప్రధాన ఓడరేవు ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉండగా, మరో 13 చిన్న నౌకాశ్రయాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోఉన్నాయి. కార్గోట్రాఫిక్ చైనా, ఆసియాన్ దేశాలతో భారతదేశ వాణిజ్య క్రమంగా పెరుగుతోంది. దీనివల్ల తూర్పు తీరంలో నౌకాయానానికి డిమాండ్ పెరుగుతుంది.

అంతర్జాతీయ షిప్పింగ్, కోస్టల్ షిప్పింగ్, షిప్ రిపేర్స్, ఫిషింగ్ నిర్ధిష్ట పరిశ్రమలకు క్యాప్టివ్ పోర్టులు, పర్యాటకరంగం, క్రీడలు మొదలగు కార్యకలాపాల అభివృద్ధికి వృద్ధికి నౌకాశ్రయాలు దోహదం చేస్తున్నాయి.

2011-12 నాటికి 100 మిలియన్‌టన్నుల సరుకులను రవాణా చేసే సామర్థ్యానికి రాష్ట్రంలోని నౌకాశ్రయాలనుఅభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ పోర్ట్ డిపార్ట్‌మెంట్ ప్రణాళిక రూపొందించింది.

### కాకినాడ లంగరు రేవు :

ఇది హోప్ ఐలాండ్. దీనిలో 17 కి.మీ.ల పరిధిలో విస్తరించి ఉన్న లంగరురేవు. ప్రతి యేటా 150 నుండి 200 నౌకలు ఇక్కడకు వస్తాయి. 3,000 టన్నుల సామర్థ్యం గల దాదాపు 100 పెద్ద పడవలు ఈ రేవు పరిధిలో ఉన్నాయి. ప్రయివేటు వ్యక్తుల అధీనంలో ఉన్న ఈ పడవలు సుమారు 2,000 మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఓడల రాకపోకల ద్వారా ఇక్కడ 3,000 మంది ఉపాధి పొందుతున్నారు. 2009-10లో ఇక్కడ నుండి 4.79లక్షల టన్నుల కార్గో రవాణా 2009 సెప్టెంబర్ 30 నాటికి జరిగింది.

### కాకినాడ డీప్ వాటర్ పోర్ట్ :

ఇక్కడ ప్రభుత్వం అభివృద్ధి పరిచిన మూడు డీప్ వాటర్ బెర్త్‌లను 1999లో ప్రయివేటీకరించారు. దీనిని 50 సంవత్సరాల పాటు నిర్వహించేందుకు మెస్సర్స్ ఇంటర్నేషనల్ సీ పోర్ట్స్ లిమిటెడ్‌కు అప్పగించారు. ఇందుకోసం మెస్సర్స్ కాకినాడ సీపోర్ట్స్ లిమిటెడ్ (కెఎస్‌పిఎల్) పేరుతో ప్రత్యేక ప్రాయోజక వాహకం (స్పెషల్ పర్పస్ వెహికల్)ను ఏర్పాటు చేశారు. ఈ రేవు ద్వారా 2009-10లో 62.80 లక్షల టన్నుల సరుకులను రవాణా చేశారు.

### రవ్వ పోర్ట్ :

ఇది తూర్పుగోదావరి జిల్లాలో ఉంది. రవ్వ పరిధిలోని 6 చమురు రిగ్గుల నుండి ఆయిల్‌నుసేకరించి, ఇక్కడ నుండి ట్యాంకర్ల ద్వారా ఇతర పోర్టులకు రవాణాచేస్తారు. మెస్సర్స్ కెయిర్న్ ఎనర్జీ (ఇండియా) లిమిటెడ్ ఇక్కడ సింగిల్ బోయ్ మూరింగ్ (ఎబిఎం)ను ఏర్పాటు చేసింది. 2009-10లో ఈ రేవు నుండి 9.56 లక్షలటన్నుల ముడి చమురు రవాణాకాగా, 2009 సెప్టెంబర్ 30 నాటికి రూ.2.45 కోట్ల ఆదాయం పొందింది.

### గంగవరం రేవు :

ఇది విశాఖపట్నం ఓడరేవుకు అనుబంధ రేవు. దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ప్రయివేటు భాగస్వామ్యంతో ప్రభుత్వం దీనిని బహుళార్ధక ప్రయోజన రేవుగా అభివృద్ధి చేయతలపెట్టింది. ఇందు కోసం గంగవరం పోర్ట్ లిమిటెడ్‌ను ప్రత్యేక కంపెనీని నియమించింది. గంగవరంరేవును అన్ని వాతావరణాలకు అనుకూలమైన రేవుగా అభివృద్ధి చేస్తారు. 21 మీటర్ల లోతుతో ఈ రేవు భారతదేశంలోనే లోతైనరేవు కానుంది. ఇది అత్యంత పర్యావరణానుకూల రేవుగాకూడా ప్రసిద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

### గంగవరం పోర్ట్ మొదటి దశలోని ముఖ్యాంశాలు:

- 5 బెర్తులు (ముడి ఇనుముకు 1, బొగ్గుకు, 1, ఇతర పొడిసరుకుల కోసం 1,బహుళ ప్రయోజనాలకు 1, జనరల్‌కార్గో కమ్ పోర్ట్‌క్రాఫ్ట్ 1)
- త్వరగా ఖాళీ చేసేందుకు కార్గో హ్యాండ్లింగ్ పరికరాలు
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్వహణా సామర్థ్యం
- 29 బెర్త్‌ల ఏర్పాటుకు మాస్టర్ ప్లాన్

### మచిలీపట్నం రేవు :

ఇది కృష్ణా జిల్లాలో ఉంది. 250 మత్స్యకార పడవల కోసం ఏర్పాటు చేసిన ఫిషింగ్ హార్బర్. మచిలీపట్నం రేవు ఆధునికీకరణకు మెస్సర్స్ నేషనల్ షిప్ డిజైన్ & రీసెర్చ్ సెంటర్, విశాఖపట్నం సాధ్యాసాధ్యాల నివేదికను రూపొందించింది. ఎల్ & టి - రాంబాల్ కన్సల్టెంట్ ఇంజనీర్స్ లిమిటెడ్ మచిలీపట్నం వద్ద సరుకుల రవాణా సాధ్యాసాధ్యాలకు సంబంధించిన నివేదికను సమర్పించింది.

మచిలీపట్నం రేవు ద్వారా సంవత్సరానికి 0.5 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరుగుతుందని అంచనా వేశారు. దీనితో పాటు 0.5 మిలియన్ టన్నుల సిమెంట్, ఇతర సరుకులు, 0.2 టన్నుల ఆహారధాన్యాలు, 0.1 మిలియన్ టన్నుల ఎరువులు,ఎరువుల ముడిపదార్థాలు, 1.0 మిలియన్ టన్నుల ముడి ఇనుము, 0.5 మిలియన్ టన్నుల ఇతర సరుకుల రవాణా జరుగుతోంది.

### కృష్ణపట్నం రేవు :

ఇది నెల్లూరు జిల్లాలో మొట్టమొదటి హరిత క్షేత్ర రేవు. దీనిని 1997లో ప్రయివేటీకరించారు. బళ్లారి - హోస్పేట్ ప్రాంతంలో లభించే ముడి ఇనుమును కృష్ణ పట్నం రేవు ద్వారా ఎగుమతి చేస్తారు. దీనిని 30 సంవత్సరాలపాటు నిర్వహించేందుకు కృష్ణపట్నం పోర్ట్ కంపెనీ లిమిటెడ్‌కు బిఓఎస్‌టి ప్రాతిపదికన అప్పగించారు.

### నిజాంపట్నం రేవు :

ఇది గుంటూరు జిల్లాలో ఉంది. ఇక్కడ 250కు పైగా మత్స్యకార పడవలు ఉన్నాయి. ఈ రేవును ఇంత వరకు వాణిజ్య అవసరాలకు ఉపయోగించుకోవడం జరగలేదు. ఈ రేవుకు సమీపంలో గుంటూరు,నల్గొండ జిల్లాల్లోనిసిమెంటు పరిశ్రమలు నెలకొని ఉన్నాయి. సిమెంటు ఎగుమతిదారుల ప్రయోజనార్థం ఇక్కడ ఆల్ వెదర్‌పోర్ట్‌ను ప్రయివేటు భాగస్వామ్యంతో ఇక్కడ అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికిసంబంధించిన మెస్సర్స్ రైట్స్ కన్సల్టెంట్స్ సాధాసాధ్యాల నివేదికను రూపొందించింది.

### కమ్యూనికేషన్లు:

2010 జనవరి నాటికి రాష్ట్రంలో 16,146 పోస్టాఫీసులు ఉన్నాయి. వీటిలో 104 హెడ్ పోస్టాఫీసులు కాగా, 2,335 సబ్ పోస్టాఫీసులు, 31 ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంటల్ సబ్ పోస్టాఫీసులు, 13,676 బ్రాంచ్ ఆఫీసులు ఉన్నాయి. అదేవిధంగా 149 టెలిగ్రాఫ్ ఆఫీసులు, 4,180 టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లు ఉన్నాయి.

ట్రాయ్ నివేదిక ప్రకారం 2009 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 438.94 లక్షల టెలిఫోన్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 24.55 లక్షలు ల్యాండ్‌లైన్ కనెక్షన్లు కాగా, 414.39 లక్షలు మొబైల్ కనెక్షన్లు.

### బ్యాంకింగ్ :

2009 సెప్టెంబర్ ఆఖరు నాటికి రాష్ట్రంలోని షెడ్యూల్డు బ్యాంకు కార్యాలయాల సంఖ్య 6,641 వీటిలో రాష్ట్ర ప్రజలు 2009 సెప్టెంబర్ 30 నాటికి డిపాజిట్ చేసిన మొత్తంరూ. 2,21,651 కోట్లు. బ్యాంకులు రుణాలుగా అందజేసింది రూ. 2,24,549 కోట్లు. ఆర్‌బిఐ ప్రమాణాల ప్రకారం పరపతి, డిపాజిట్‌ల నిష్పత్తి 60 శాతం ఉండాలి. 2009 సెప్టెంబర్ చివరినాటికి 101.31 శాతం ఉంది.

ఆర్‌బిఐ ప్రమాణాల ప్రకారం నికరపతిలో ప్రాధాన్యతా రంగ రుణాలు 40 శాతం ఉండాల్సింది కాగా, మన రాష్ట్రంలో 45.74 శాతానికి (రూ.98,104కోట్లకు) చేరుకున్నాయి. నికరపరపతిలో వ్యవసాయ రంగ రుణాలు 18 శాతం ఉండాలి. అయితే మొత్తం వ్యవసాయ రుణాలు 22.60 శాతం (రూ. 48,480 కోట్లు) ఉన్నాయి. నికర బ్యాంక్ పరపతి (ఎన్‌బిసి)లో చిన్నతరహా పరిశ్రమలకు ఇచ్చిన రుణాలు రూ. 21,494 కోట్లు (10.02 శాతం) ఉన్నాయి. ఇతర ప్రాధాన్యతా రంగాలకు ఇచ్చిన రుణాల మొత్తం రూ. 28,130 కోట్లు. ఇవి ఎన్‌బిసిల 13.11శాతం వరకు ఉంటాయి.

### పర్యాటక రంగం :

రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిటిడిసి)ని 1976లో ఏర్పాటు చేశారు. పర్యాటక రంగానికి అవసరమైన మౌలిక వసతులు సేవలు, ఉత్పత్తుల సృష్టిపై కేంద్రీకరించడంతో 1999-2000 సంవత్సరం నుండి పర్యాటకరంగం గణనీయమైన వృద్ధి సాధిస్తోంది. రాష్ట్రంలోని వందకు పైగా పర్యాటక కేంద్రాలలో ఎపిటిడిసి మౌలిక వసతులను అభివృద్ధి చేసింది. 2008-09లో 73.79 లక్షల్ల పర్యాటకులతో ఎపిటిడిసి వార్షిక టర్నోవర్ రూ.109 కోట్లు కాగా, 2009-10 నాటికి 77.48 లక్షల పర్యాటకులతో రూ. 117.00 కోట్లకు చేరుకుంది.

ఇకో టూరిజం, బీచ్ టూరిజం, క్రూయిజ్ టూరిజం వంటి నూతన పర్యాటక ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఎపిటిడిసి తన యత్నాలను కొనసాగిస్తోంది. 2008-09లో ఇకోటూరిజం కింద ఆరు నూతన ఇకో టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేశారు. పట్టిసీమ, గోదావరి నదిపై పాపికొండలకు ప్రారంభించిన రివర్ క్రూయిజ్ టూరిజం అనతికాలంలోనే ప్రాచుర్యం పొందింది.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రదేశాలలో 55 హోటళ్లను నిర్వహిస్తోంది. రాష్ట్రం లోపలి, వెలుపలి ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను కలుపుతూ 144 బస్సులను నడుపుతోంది. సౌండ్ & లైట్ షోలు నిర్వహిస్తోంది. రివర్ & లేక్ క్రూయిజ్ టూరిజం అనే కలను వాస్తవం చేస్తూ 117 పడవలను నడుపుతోంది.

రాష్ట్రంలో ప్రపంచశ్రేణి పర్యాటక రంగాన్ని అభివృద్ధిపై ఎపిటిడిసి ప్రాథమిక దృష్టిని కేంద్రీకరించింది. పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యకలాపాలను దిగువన పేర్కొన్న విధంగా వర్గీకరించవచ్చు.

- ☞ పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధి
- ☞ హోటళ్లు & కేటరింగ్ యూనిట్లు
- ☞ గైడెడ్ & ప్యాకేజీ టూర్లు
- ☞ లీజర్ క్రూయిజెస్ & ప్లెజర్ బోటింగ్
- ☞ సౌండ్ & లైట్ షోలు

**ఇకో టూరిజం:**

ఎపిటిడిసి ఇటీవల కాలంలో హెరిటేజ్, పిలిగ్రిమేజ్, ఇకో టూరిజం వంటి పర్యాటక రంగానికి సంబంధించిన నూతన రంగాలల్లోకి ప్రవేశించింది.

**వృద్ధి :**

గత కొద్దిసంవత్సరాలుగా ఎపిటిడిసి పర్యాటకులరాక, ఆదాయాలలో క్రమబద్ధమైన వృద్ధిని సాధిస్తోంది. పర్యాటక రంగ అభివృద్ధి ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించడం, విజన్ 2020ల వల్లే ఇది సాధ్యమవుతోంది. ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఎపిటిడిసి పర్యాటక రంగ మౌలిక వసతుల అభివృద్ధి తద్వారా నూతన పర్యాటకరంగ ఉత్పత్తులను అభివృద్ధి చేయడం, పర్యాటక కేంద్రాలను విజయవంతంగా నిర్వహించడంపై కేంద్రీకరిస్తోంది. గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని సందర్శిస్తున్న పర్యాటకుల సంఖ్య, ఎపిటిడిసి ఆదాయాన్ని టేబుల్ 7.2లో చూడవచ్చు.

టేబుల్ 7.2

**పర్యాటకుల సంఖ్య, ఆదాయం**

| సంవత్సరం | పర్యాటకుల సంఖ్య (లక్షల్లో) | ఆదాయం (రూ.కోట్లల్లో) |
|---|---|---|
| 2004-05 | 24.96 | 59.18 |
| 2005-06 | 43.83 | 76.46 |
| 2006-07 | 53.54 | 89.50 |
| 2007-08 | 62.47 | 100.89 |
| 2008-09 | 73.79 | 109.00 |
| 2009-10 | 77.48 | 117.00 |

మూలం : టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**ఎపిటిడిసి టూర్ ప్యాకేజీలు:**

ప్రయాణాన్ని ఇబ్బందులు లేకుండా, సౌకర్యవంతంగా చేయడానికి ఎపిటిడిసి రాష్ట్రంలోని, రాష్ట్రానికి వెలపల ఉన్న అనేక పుణ్యక్షేత్రాలు, పర్వత ప్రాంతాలు,సముద్ర తీర ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలను కవర్ చేస్తూ అనేక ప్యాకేజీలను ప్రకటించింది. 144 ఆధునిక తరహా బస్సులను నిర్వహిస్తోంది. పర్యాటక రంగంలో నూతన ట్రెండ్‌ను ప్రవేశపెడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా పర్యాటకుల కోసం వోల్వో బస్సులను ప్రవేశపెట్టింది. పర్యాటకాభివృద్ధి ఏజెంట్ల ద్వారా హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై,కోల్‌కతాలలో రిజర్వేషన్ కేంద్రాలను నిర్వహిస్తోంది. ప్రధాన టూర్ ఆపరేటర్లతో ఎపిటిడిసి వ్యూహాత్మకంగా భాగస్వామ్యం నెలకొల్పుకుంది. వీటి ద్వారా దక్షిణ భారతదేశంలోని ప్రధాన పర్యాటక కేంద్రాలైన చెన్నై, బెంగుళూరు, షిర్డీ, తిరుపతి, గోవా ప్రాంతాలకు బస్సులు నడుపుతోంది.

**హరిత హోటల్ చెయిన్ :**

ఎపిటిడిసి ముఖ్యమైన పర్యాటక కేంద్రాల ఉన్న ప్రాంతాలలో 'హరిత హోటల్ చెయిన్'ను అభివృద్ధి పరిచింది. ఎపిటిడిసి హోటళ్లన్నింటిలో రెస్టారెంట్, ఎసి,నాన్ ఎసి సౌకర్యాలను కల్పిస్తోంది. ప్రధాన ప్రాంతాలలో స్విమ్మింగ్ పూల్ సౌకర్యాలను కూడా కల్పిస్తోంది. ఉత్తమమైన ఆయుర్వేద చికిత్సనందించే కేరళకు చెందిన శాంతిగిరి ఆయుర్వేదిక్ క్లినిక్‌తో ఎపిటిడిసి వ్యూహాత్మక ఏర్పాట్లను కలిగి ఉంది.

**హోటళ్లు, రిసార్టులు ఉన్న ముఖ్యమైన ప్రదేశాలు :**

హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం,జంగిల్‌బెల్స్, అరకులోయ, రుషికొండ, బాసర, భద్రాచలం,వరంగల్, తిరపతి, హార్సిలీ హిల్స్, కుప్పం, యాదగిరిగుట్ట, కర్నూలు, ద్వారకా తిరుమల, శ్రీశైలం, నాగార్జునసాగర్. దిండిలలో నూతన హోటళ్లు నిర్మించారు.

**దారివెంబడి సౌకర్యాలు :**

జాతీయ రహదారులపై ప్రయాణించేవారికి ఉత్తమ సౌకర్యాలు కల్పించేందుకు ఎపిటిడిసి రహదారుల వెంబడి సూర్యాపేట, అలంకాన్‌పల్లి, ప్రజ్ఞాపూర్, లేపాక్షి, శ్రీకాళహస్తి, కామారెడ్డి, శ్రీకాకుళం, ఇచ్ఛాపురంలలో హోటళ్లు నిర్మించింది.

**వాటర్ ఫ్లీట్ :**

రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న జలాశయాలు,నదులలో ఎపిటిడిసి లేక్ & రివర్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తోంది. హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్లలో ఎంటర్‌టైన్‌మెంట్ క్రూయిజ్‌లను నడుపుతోంది. భగీరధి, భాగమతి, ఖైరున్నీసా, తదితరపడవలలో విహరిస్తూ హుస్సేన్ సాగర్ల లోని జిబ్రాల్టర్ శిలపై ఉన్న బుద్ధుని విగ్రహాన్ని అతి సమీపం నుండి సందర్శించవచ్చు. ఈ పడవల్లో వినోద కార్యక్రమాలు కూడా

నిర్వహిస్తారు.ఎపిటిడిసి ఆధ్వర్యంలో మొత్తం 117 పడవలు ఉన్నాయి.

### పారాసెయిలింగ్ :

హుస్సేన్‌సాగర్ పారాసెయిలింగ్‌చేయడం మరచిపోలేని అనుభూతిని కలగజేస్తుంది. అదేవిధంగా ఎపిటిడిసి మీరాలం చెరువు, దుర్గం చెరువు, నాగార్జునసాగర్, నెల్లూరు, శ్రీశైలం, విజయవాడ, విశాఖపట్నం, కరీంనగర్‌లలో కూడా ఎపిటిడిసి పారా సెయిలింగ్ సౌకర్యం కల్పిస్తోంది.

### నదీ ప్రయాణం :

పర్యాటకరంగంలో నూతన ఉత్పత్తులను అభివృద్ధి చేయాలనే వ్యూహంలో భాగంగా ఎపిటిడిసి 2006-07లోనదీ ప్రయాణాలను ప్రవేశపెట్టింది.రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన గోదావరినదిపై పట్టిసీమ, పేరంటాలపల్లి మధ్య నదీ ప్రయాణాన్ని ఎపిటిడిసి నిర్వహిస్తోంది. 2006-07లో సుమారు రెండు లక్షల మంది పర్యాటకులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు. ఎపిటిడిసి ప్రయోగం విజయవంతమైన తరువాత పలుప్రయివేటు సంస్థలు కూడా ఇదేవిధమైన పడవ ప్రయాణాలను నిర్వహిస్తున్నాయి. నాలుగు గంటల ప్రయాణం ఒకరాత్రి గోదావరి తీరాన ఉన్న కొల్లూరు వద్ద భసతో ఈ యాత్ర పడవ ప్రయాణంలోని అసాధారణ అనుభూతిని అందజేస్తుంది. ఈ ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని 120 సీట్ల పడవను ప్రవేశపెట్టారు.

### ఇళ్లపడవలు (హౌస్‌బోట్స్) :

కేరళలో నదీ ప్రయాణాన్ని తలపించే విధంగా ఎపిటిడిసి రాష్ట్రంలో కూడా ఐదు ఎయిర్ కండిషన్డ్ హౌస్‌బోట్లను ప్రవేశపెట్టింది. వీటిలో రెండు బెడ్‌రూములు, పడవ ప్రయాణం ద్వారా గోదావరి నది, తూర్పుకనుమల అందాలను ఆస్వాదించేందుకు ఒక డెక్ ఉంటాయి.

### సౌండ్ & లైట్ షోలు :

పర్యాటకులకు చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదల గురించి తెలియజేసేందుకు ఎపిటిడిసి హైదరాబాద్‌లోని గోల్కొండ కోట, తిరుపతి సమీపంలోని చంద్రగిరి కోటలో సౌండ్ & లైట్‌షోలను ఏర్పాటు చేసింది. ఈ రెండు బహుళ ప్రాచుర్యం పొందడంతో అమరావతిలోని ఇంటర్‌ప్రిటేషన్ కేంద్రంలో మల్టీ మీడియా షోను ఎపిటిడిసి అభివృద్ధి చేస్తోంది.

### కేంద్రీకృత ప్రాంతాలు :

మూడు ప్రాథమిక పర్యాటక కేంద్రాలైన హైదరాబాద్, విశాఖపట్నం తిరుపతిల అభివృద్ధిపై కేంద్రీకరించిన ఎపిటిడిసి వీటికి తోడు వరంగల్, కర్నూలు, విజయవాడలపై కూడా కేంద్రీకరించాలని నిర్ణయించింది.

మౌలిక వసతులను సృష్టించడం, బలోపేతం చేయడం ద్వారా దిగువన పేర్కొన్న పర్యాటక సర్క్యూట్లను అభివృద్ధి పరిచింది.

### ఇకో టూరిజం అభివృద్ధి :

రాష్ట్రంలోని ఇకోటూరిజం కేంద్రాలను గుర్తించడానికి ఎపిటిడిసి చర్యలు చేపట్టింది. ఇటీవలకాలంలో సంస్థ అనేక ప్రదేశాలలో పర్యాటక సౌకర్యాలను ఆధునీకరించి, అభివృద్ధి పరిచింది. అంతేకాకుండా బెలూం గుహలు, బొర్రా గుహలు జంగిల్ బెల్స్, దుర్గం చెరువు, ఎత్తిపోతల జలపాతం, భవానీ నదీ దీవి వంటి ప్రదేశాలలో ఇకో ప్రాజెక్టులను విజయవంతంగా అమలుచేసింది.

### కమ్యూనిటీ ఆధారిత ఇకో టూరిజం :

పర్యాటక రంగంలో నేడు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతున్న పదం ఇకో టూరిజం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి ప్రసాదించిన అనేక కొండలు, తూర్పు కనుమల లోయలు, విస్తారమైన సముద్రతీరం, నిత్యం పచ్చదనంతో కళకళలాడే అడవులు ఎన్నో ఉన్నాయి. పర్యాటకుల కోసం మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రకృతి సౌందర్యాన్ని, పర్యావరణాన్ని కాపాడే చర్యలు కూడా చేపట్టడం జరుగుతుతోంది.

కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జంగిల్ వాక్స్,ఫారెస్ట్ రిట్రీట్స్, వైల్డ్‌లైఫ్ టూరిజం, బర్డ్ వాచింగ్, ట్రెక్కింగ్‌లకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీశాఖతో కలసి కమ్యూనిటీ ఆధారిత ఇకో టూరిజంను ప్రోత్సహిస్తోంది.

### ఇకో టూరిజం అభివృద్ధికి చేపట్టిన చర్యలు:

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ, వనసంరక్షణ సమితుల సమన్వయంతో ఎపిటిడిసి 8 ఇకో టూరిజం కేంద్రాలను గుర్తించింది. అవి :

1. మారేడుమిల్లి(తూర్పుగోదావరి జిల్లా),
2. నేలపట్టు (నెల్లూరు జిల్లా),
3. మామండూర్ (చిత్తూరు జిల్లా),
4. తలకోన (చిత్తూరు జిల్లా),

5. నన్నియాల్ (చిత్తూరు జిల్లా),

6. బాలపల్లి (కడప జిల్లా),

7. ఎత్తిపోతల (గుంటూరు జిల్లా),

8. కంబాలకొండ (విశాఖపట్నం జిల్లా)

ఇకో టూరిజం ప్యాకేజీలో వైల్డ్‌లూఫ్ టూరిజం, జంగిల్ స్టేస్ మొదలుగునవి ఉంటాయి. పర్యాటక కేంద్రానికి వెళ్లి రావడానికి ఎపిటిడిసి రవాణా సౌకర్యం కల్పిస్తుంది. వసతి, బెడ్ సేవలు, ఆహారం మొదలగు సేవలను వనసంరక్షణ సమితులు అందజేస్తాయి. కమ్యూనిటీ ఫారెస్ట్‌మేనేజ్‌మెంట్ (సిఎఫ్ఎం) కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుంది.

## ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విజ్ఞాన సమాజంగా మార్చాలని కోరుకుంటోంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి వస్తున్న ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలందరికీ, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వారికీ, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి అందుబాటులోకి తేవాలన్నదే ప్రభుత్వం ధ్యేయం. ఇన్ఫర్మేషన్ & కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసిటి) పెట్టుబడులకు తుది గమ్యంగా నిలవాలని, సమాచార ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్రదారునిగా ఉండాలని ఆశిస్తోంది.

ఐటి రంగాన్ని ఒక ప్రధాన గ్రోత్ ఇంజన్‌గా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఐటి/ఐటి ఆధారిత సంస్థల స్థాపనకు అనేక సౌకర్యాలు కల్పిస్తోంది.

## ఐటి రంగం పనితీరు :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విజ్ఞాన సహజంగా తీర్చిదిద్దేందుకు సర్వవిధాలా కృషి చేసింది. ఇందుకోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి వచ్చిన అన్ని ప్రయోజనాలను ప్రతి పౌరునికి, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటోంది. 2008-09 సంవత్సరంలో రూ.32,509 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు చేయడం ద్వారా రాష్ట్రం దేశంలో 4వ స్థానంలో నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో 2008-09లో ఎగుమతుల వృద్ధి రేటు 24.5శాతం. ఇది జాతీయ స్థాయిలో 20.65 శాతం మాత్రమే. 2008-09లో ఈ రంగంలో 2,51,786 మందికి ఉపాధి లభిస్తున్నది. జాతీయ ఐటి ఎగుమతుల్లో రాష్ట్రం 15శాతం వాటా ఆక్రమించింది. రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో 52.09శాతం ఐటి రంగం ఆక్రమించింది.

ఐటి రంగం 2004-05లో జాతీయ స్థాయిలో 34 శాతం వృద్ధిరేటు సాధించగా, రూ. 8,270 కోట్ల ఎగుమతి టర్నోవర్‌తో ఆంధ్రప్రదేశ్ 64.5 శాతం వృద్ధి సాధించింది. 2005-06లో ఐటి రంగం జాతీయ స్థాయిలో 36 శాతం వృద్ధి సాధించగా. రూ.12,521కోట్ల ఎగుమతులతో రాష్ట్రంలో 51 శాతం వృద్ధి సాధించగా, రూ. 12,521 కోట్ల ఎగుమతులతో రాష్ట్రంలో 51 శాతం వృద్ధిరేటు సాధించింది. 2006-07లో ఆంధ్రప్రదేశ్ రూ. 18.582 కోట్ల విలువైన ఎగుమతులతో జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. ఆ యేదాది అంతకు ముందు సంవత్సరంతో పోల్చుకుంటే 48.4 శాతం వృద్ధిరేటు సాధించింది. ఆ సంవత్సరం జాతీయ స్థాయి సగటు వృద్ధిరేటు 32 శాతం నమోదయింది. 2008-09లో 13.7 శాతం దేశవ్యాప్తంగా ఐటి రంగం వృద్ధి నమోదు చేసుకుంటే రాష్ట్రంలో 20 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది.

### ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వృద్ధి

| సంవత్సరం | ఎగుమతులు (రూ.కోట్లలో) | ఉద్యోగులు |
|---|---|---|
| 1997-98 | 284 | 8700 |
| 1998-99 | 574 | 12,000 |
| 1999-00 | 1,059 | 25,500 |
| 2000-01 | 1,917 | 48,700 |
| 2002-03 | 2,907 | 48,700 |
| 2003-04 | 5,025 | 85,945 |
| 2004-05 | 8,270 | 1,26,920 |
| 2005-06 | 12,521 | 1,51,789 |
| 2006-07 | 18,582 | 1,87,450 |
| 2007-08 | 26,122 | 2,39,000 |
| 2008-09 | 32,509 | 2,51,786 |

మూలం : సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పర్క్స్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్

1997- 2007 మధ్య ఐటిరంగాలలో 1,87,450 మందికి ఉద్యోగావకాశాలు కల్పించగా 1,01,505 ఉద్యోగాలు 2004-05 నుండి 2006-07 మధ్య మూడు సంవత్సరాల కాలంలోనే సృష్టించబడ్డాయి. 1997 నుండి 2007 వరకు ఐదేళ్ల కాలంలో రూ. 8,001 కోట్లవిలువైన పెట్టుబడులు రాష్ట్రంలోకి రాగా, 2004-05 నుండి 2006-07 మధ్య మూడేళ్ల కాలంలోనే రూ. 4,468 కోట్లపెట్టుబడులు వచ్చాయి. 2006-07లో రూ. 18,582 కోట్ల విలువైన ఐటి ఎగుమతులు జరిగాయి. ఇవి రాష్ట్రం నుండి జరిగిన మొత్తం ఎగుమతులు

రూ. 35,672 కోట్లలో 52.09 శాతం. 2008-09లో రాష్ట్రం నుంచి ఎగుమతులు దాదాపు రూ.31,470 కోట్ల స్థాయికి చేరాయి. మొత్తం ఇండియా నుండి ఎగుమతుల ద్వారా వస్తున్న ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ నుండి 15.42 శాతం ఆదాయం వస్తున్నది. ఐటి రంగంలో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది.

### రాష్ట్రంలో ప్రధాన ఐటి కంపెనీలు :

గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపడుతున్న పెట్టుబడిదారుల అనుకూల చర్యల ద్వారా ఐటిరంగంలోనే అనేక బహుళజాతి సంస్థలు, దేశంలోని ప్రధాన ఐటి సంస్థలురాష్ట్రంలో తమ సంస్థలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయి. ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, టిసిఎస్, విప్రో, జెన్‌పాక్ట్, ఒరాకిల్, డెల్, యుబిఎస్, సీమెన్స్, సోనాటా, పట్నీ, యునిసిస్, కన్వర్జీస్, గూగుల్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను హైదరాబాద్‌లో విస్తరించాయి.

### ఉపాధి:

2008-09 నాటికి రాష్ట్రంలో ఐటీరంగ ఉద్యోగులు 2,51,786 మందికి చేరారు. దేశంలో ఐటి/ఐటిఈఎస్ రంగ ఉద్యోగులు 22,00,000 మంది ఉన్నారు. ఇందులో రాష్ట్రవాటా 11.44 శాతం.

### మానవ వనరుల అబివృద్ధి:

#### జవహర్ విజ్ఞాన కేంద్రాలు (జెకెసిలు):

ఈ కార్యక్రమాన్ని 2004లో ప్రారంభించారు. జవహర్ విజ్ఞాన కేంద్రాలను మానవ వనరులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అనుపమాన చర్యగా అభివర్ణించవచ్చు.

ఈ కార్యక్రమాన్ని ఐటి & సి డిపార్ట్‌మెంట్ అధీనంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ (ఐఇజి) నడుపుతుంది.

### జెకెసిల ముఖ్యాశాలు :

సరైన నైపుణ్యాలు అందించడం ద్వారా విద్యా నాణ్యతను మెరుగు పరచి, చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఉపాధి అవకాశాలు కల్పించడం జెకెసి లక్ష్యం.

ఉన్నత విద్యప్రమాణాలను పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో జవహర్ విజ్ఞాన కేంద్రాలనుఏర్పాటు చేశారు. జవహర్ విజ్ఞాన కేంద్రం ఉన్న కళాశాలకు శక్తివంతమైన సర్వర్, 50 కంప్యూటర్లతో సహా రూ. 25 లక్షల విలువైన కంప్యూటర్ ల్యాబ్‌నుఏర్పాటు చేస్తారు.

జవహర్ విజ్ఞాన కేంద్రాలలోప్రతి ఐదుగురు విద్యార్థులకు ఒక మెంటర్‌ను ఏర్పాటుచేసి విభిన్న సాంకేతికనైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్,కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తారు.ఆ విధంగా జెకెసిలు పరిశ్రమకు అవసరమైన అంశాలలో శిక్షణ ఇచ్చి మానవ నవరులను అందజేస్తాయి. ఇది విద్యార్థుల పాఠ్యప్రణాళికకు, పరిశ్రమకు కావలసిన నైపుణ్యాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చెరిపివేస్తుంది. జవహర్ విజ్ఞాన కేంద్ర విద్యార్థులు విశ్లేషణ, డిజైన్, అభివృద్ధి, అవసరమైన ఐటి అప్లికేషన్ల అమలుకు సంబంధించి 70 ప్రభుత్వ శాఖలలో సేవలందిస్తున్నారు. వారు విద్యార్థులుగానే నిజ జీవితానికి సంబంధించిన టీమ్‌వర్క్,టైమ్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ల డెవలప్‌మెంట్‌పద్ధతులు మొదలగునవి నేర్చుకుంటారు. కాబట్టి జెకెసి విద్యార్థులకు 'లెర్నింగ్ బై లిజనింగ్'తో పాటు 'లెర్నిరంగ్ బై డూయింగ్' పద్ధతిలో పాఠ్య ప్రణాళికకు, పుస్తకాలలోని సిద్ధాంతాలకు వెలుపల వాస్తవ విజ్ఞానాన్ని నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. 2004 నుండి జెకెసిలలో 2,01,320 మంది విద్యార్థులు శిక్షణ పొందారు.

### ప్రభుత్వ శాఖలకు ప్రాజెక్టులు:

ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ (ఐఇజి) ఎపిఎస్‌హెచ్‌సిఎల్, ఎపిఎస్ఆర్‌టిసి, ఎపియుఎస్‌బి, ఎపి హౌసింగ్ తదితర ప్రభుత్వ శాఖలకు అవసరమైన సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లు అభివృద్ధి చేసింది.

### ఇతర కార్యకలాపాలు :

ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా 9 సెంటర్లలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి బ్యాచ్‌కు 36 నుండి 38 మంది విద్యార్థులతో 260 బ్యాచ్‌లకు 'టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ ఎ ఫారెన్ లాంగ్వేజ్'ను నిర్వహించారు.

### ఇ-సేవ :

ఇది పౌర సేవల రంగంలో నూతన ఒరవడి. దీని ద్వారా చెల్లింపులు, సర్టిఫికెట్ల జారీ, పర్మిట్లు & లైసెన్సులు, అనేక ఇతర సేవలను అందిస్తున్నారు. ఎపి ట్రాన్స్‌కో, బిఎస్ఎన్ఎల్, హెచ్ఎండబ్ల్యుఎస్ & ఎస్‌బి, బిపిఓ, జిహెచ్ఎంసి, రిజిస్ట్రేషన్ & స్టాంబప్స్, వాణిజ్య పన్నులు, రవాణా, పౌరసరఫరాలు, గృహ నిర్మాణ శాఖ వంటి శాఖలు ఇ-సేవ పరిధిలోకి వస్తాయి. వీటితోపాటు రెవెన్యూ శాఖపరిధిలోని సర్టిఫికేట్ల వాల్యూయేషన్, అమెరికన్ ఎక్స్‌ప్రెస్, క్రెడిట్ కార్డ్ సేవలు, ఆర్‌టిఎ, తాత్కాలిక రిజిస్ట్రేషన్ సేవలు, అగ్నిమాపక సేవలు,రైల్వే టికెట్ రిజర్వేషన్ తదితర సేవలను కూడా అందిస్తున్నారు.

## రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ (రాజీవ్) :

ఇ-గవర్నెన్స్‌ను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడం, తద్వారా పైరుల ఉదాసీనతను కుదించడం, సేవలసామర్థ్యాన్ని మెరుగుపరచడం అనే లక్ష్యాలతో రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ (రాజీవ్)ను ప్రారంభించారు.

ప్రభుత్వం ఒక సింగిల్ విండో ఎలక్ట్రానిక్ సౌకర్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు సేవలను/ప్రయోజనాలను వేగవంతంగా, సమర్థవంతంగా అందించాలని ఉద్దేశించింది.

ప్రభుత్వం రాజీవ్ఇంటర్నెట్ విలేజ్ కార్యక్రమాన్ని 2005 ఆగస్టులో ప్రారంభించింది. ఇందులోని ముఖ్యాంశాలు.

- ఎ. గ్రామీణ కియోస్క్‌లు – గ్రామాలకు సమాచారాన్ని, సేవలను అందుబాటులోకి తేవడం
- బి. గ్రామీణ నెట్‌వర్క్ – హై బ్యాండ్ విడ్త్‌తో గ్రామీణ ప్రాంతాలను అనుసంధానం చేయడం.

ముఖ్యమైన రాజీవ్ భాగస్వాములు (పిఆర్‌పి) ద్వారా 572 కియోస్క్‌లను ఏర్పాటు చేశారు. అందులో ప్రస్తుతం 225 నిర్వహణలో ఉన్నాయి. పౌరులకు వారి ఇంటి వద్దనే సేవలందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 4687 ఉమ్మడి సేవాకేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందువల్ల నూతన కియోస్క్‌లు ఏర్పాటు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## ఎపి ఆన్‌లైన్ :

ఇది రాష్ట్ర ప్రజలకు సింగిల్ విండో ద్వారా అనేక సేవలు అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇ-గవర్నెన్స్ గేట్‌వే. ఎపిఆన్‌లైన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)తో కలిసి ప్రారంభించింది. ఇది బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులు, ప్రభుత్వ శాఖలు, పథకాలకు సంబంధించిన ఉపయుక్తకరమైన సమాచారాన్ని అందించడం వంటి సేవలను అందిస్తుంది.

ఈ పోర్టల్ పరిపాలనను, ప్రభుత్వానికి, పౌరులకు8 మధ్య ఉన్న సంబంధాలను పునర్నిర్వచిస్తోంది. ఎపి ఆన్‌లైన్ హార్డ్‌వేర్, ఇ-సేవల అభివృద్ధిపై పెట్టుబడులు పెట్టడంపై కేంద్రీకరిస్తోంది. ఇ-గవర్నెన్స్‌తో ప్రణాళిక, అమలుకు సంబంధించిన అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎపి ఆన్‌లైన్ రాష్ట్రంలో ఇ-గవర్నెన్స్‌ను చేపట్టడానికి మార్గాన్ని సుగమం చేసింది. మల్టిపుల్ డెలివరీ ఛానళ్లు, ఇళ్ళు, కార్యాలయాల ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడైనా, ఎపి ఆన్‌లైన్ సేవలను తేలికగా పొందవచ్చు.

ఎపి ఆన్‌లైన్ దిగువ పేర్కొన్న సేవలను అందిస్తుంది.

1. పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం,
2. చట్టాలు,నియమాలు
3. అందిస్తున్న సేవలు
4. ఫారాలు, ప్రొసీజర్లు
5. ముఖ్యమైన కాంటాక్టులు
6. వ్యవస్థాపరమైన పనితీరు
7. జీఓలు
8. బడ్జెట్ డాక్యుమెంట్లు
9. మెమోలు
10. వాణిజ్య ప్రకటనలు
11. టెండర్లు
12. ముఖ్యమైన సంఘటనలు

బిల్లు చెల్లింపులకు సంబంధించిన ఎపిఆన్‌లైన్ సేవలను పట్టణ ప్రాంతాలలో సర్వీస్ డెలివరీ పాయింట్ల ద్వారా అందిస్తారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ సర్వీస్ డెలివరీ పాయింట్ల ద్వారా సేవలందిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 డిపార్ట్‌మెంట్‌లు, 258 హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్‌లు, కార్పొరేషన్లు, ఏజన్సీలు రెగ్యులర్ ప్రాతిపదికన సమాచారాన్ని ఏపీ ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నాయి.

## ఎపి బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను అనుసంధానం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెస్సర్స్ అక్ష బ్రాడ్‌బ్యాండ్ లిమిటెడ్ నేతృత్వంలోని కన్సార్టియంతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని 40,000 ప్రభుత్వ కార్యాలయాలను బ్రాడ్‌బ్యాండ్ సేవల సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. దీనివల్ల అన్ని ప్రభుత్వ శాఖలు ఇ-సేవ కేంద్రాలు, రాజీవ్ కియోస్క్‌ల ద్వారా పౌర సేవలు అందించడానికి వీలువుతుంది. అయితే కన్సార్టియం భాగస్వాముల మధ్య వివాదం తలెత్తడంతో అమలు నిలిచిపోయింది. దీనికి సంబంధించిన కేసు కోర్టులో, కంపెనీ లా బోర్డ్ వద్ద పెండింగ్‌లో ఉంది. ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని 8 ఎంబిపిఎస్‌ల బ్యాండ్‌విడ్త్‌తో జిల్లా ప్రధాన కేంద్రాలతో, జిల్లా ప్రధానకేంద్రాలను 2 ఎంబిపిఎస్‌ల బ్యాండ్ విడ్త్‌తో ఆ జిల్లాలోని మండల ప్రధాన కార్యాలయాలతో అనుసంధానిస్తూ నూతన జి-జిస్వాన్ అమల్లోకి వస్తుంది. ఈ నూతన నెట్‌వర్క్ పూర్తిగా ఐపి ఆధారిత నెట్‌వర్క్ ఇదిఅన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వాయిస్, డేటా, వీడియో కమ్యూనికేషన్లను

అందిస్తుంది. టిసిఐఎల్‌ను ఈ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు.

## ఎపినెట్/శాప్‌నెట్ :

ఐటి సేవలను దూరవిద్య, టెలిమెడిసన్, వ్యవసాయ విస్తరణ సేవలు, ఇ-గవర్నెన్స్, స్వయం సహాయక బృందాలలో జాగృతి, మానవ వనరుల అభివృద్ధి తదితర రంగాలలో ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసింది. 2002 నుండి ఇన్సాట్-3బి శాటిలైట్‌ను వినియోగించుకుంటూ క్యూ బాండ్ ద్వారా ఒక ఎర్త్‌స్టేషన్ పనిచేస్తోంది. స్వయంప్రతిపత్తి గల శాప్‌నెట్ అనే సంఘం ఈ ఆపరేషన్లను నిర్వహిస్తోంది. ఎర్త్ స్టేషనుకు ఐదు వీడియో ఛానల్, 1డేటా ఛానల్ సామర్థ్యం ఉంది.

## ప్రస్తుత పనితీరు :

1. సమాచారాన్ని ప్రసారం చేసేందుకు ప్రస్తుతం ఐదు చానళ్లను ఉపయోగిస్తున్నారు వాటి వివరాలు :

ఛానల్ 1 : పాఠశాల, కళాశాల, సాంకేతిక, వైద్య విద్యారంగాలు పంచుకుంటున్నాయి.

ఛానల్ 2.: పాఠశాల, కళాశాల, సాంకేతిక, వైద్య విద్య బోధనల ప్రత్యక్ష ప్రసారం కోసం వినియోగిస్తున్నారు. దీనికి తోడు వ్యవసాయ శాఖ, వెలుగు, పోలీసు శాఖలు మొదలగునవి వీడియో కాన్ఫరెన్స్‌ల కోసం ఈ ఛానెల్‌ను వినియోగించుకుంటున్నాయి.

ఛానల్ 3 : మానవ వనరుల అభివృద్ధి, సామాజిక రంగ కార్యక్రమాలకు అంకితం చేశారు.

ఛానెల్ 4 : పాఠశాల కార్యక్రమాల కోసం

ఛానెల్ 5 : ఐఇజి ద్వారా జవహర్ విజ్ఞాన కేంద్రాలు

## ఇ- ప్రొక్యూర్‌మెంట్ :

ఇది ఇ-గవర్నెన్స్ యొక్క ముఖ్యమైన పథకాలలో ఒకటి. డిమాండ్‌ను అంచనా వేయడం దగ్గర నుండి సేకరణ, కాంట్రాక్టు పూర్తి చేయడం వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ, కొనుగోలు ప్రొసీజర్లను వాటంతటవే జరిగే విధంగా చేస్తుంది. ప్రభుత్వ శాఖల ఎలక్ట్రానిక్ ప్రొక్యూర్‌మెంటలో అత్యుత్తమ సేవలను ప్రవేశపెట్టేందుకు ఐటి సాధనాలను సమర్థవంతంగా వినియోగించుకోవడమే ఇ - ప్రొక్యూర్‌మెంట్ ప్రాథమిక లక్ష్యం.

## ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రధాన ఉద్దేశాలు :

డిమాండ్‌ను అంచనా వేయడం, జాబితా వ్యయాన్ని తగ్గించడం, ప్రభుత్వ శాఖలన్నింటిలో ఒకే విధమైన ప్రొక్యూర్‌మెంట్ ప్రొసీజర్లను ప్రవేశపెట్టడం, ప్రొక్యూర్‌మెంట్ వ్యయాన్ని తగ్గించడం, పారదర్శకత, సమర్థవంతమైన టెండరింగ్ ప్రక్రియలు. ఇ-ప్రొక్యూర్‌మెంట్ అమలుకు మెస్సర్స్ సిఎల్ ఇండియా నేతృత్వంలోని కన్సార్టియంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామిగా చేర్చుకున్నారు. భద్రతను బలోపేతంచేసేందుకు 2005 మార్చి1 నుండి డిజిటల్ సర్టిఫికెట్ల వాడకానికి చట్టబద్ధత కల్పించారు.

## అమలు తీరు :

ప్రస్తుతం ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ను సాగునీటి పారుదల శాఖ, రోడ్లు & భవనాల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్, హౌసింగ్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, హెచ్ఎండబ్ల్యుఎస్ & ఎస్‌బి, ఎపిహెచ్‌బి, ఎపిఎస్‌హెచ్‌సిలు ప్రొక్యూర్‌మెంట్ కోసం విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఎపిహెచ్ఎంహెచ్ఐడిసి, ఎపిటిఎస్, ఎపిజెన్‌కో, ఎస్‌సిసిఎల్, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ మొదలగు ప్రభుత్వ శాఖలు జరిపే ప్రొక్యూర్‌మెంట్ కార్యక్రమాలకు మద్దతు ఇస్తుంది. 27 ప్రభుత్వ శాఖలు, 41 ప్రభుత్వ రంగ సంస్థలు, 15 యూనివర్శిటీలు, 128 పట్టణ స్థానిక సంస్థలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ సేవలను వినియోగించుకుంటున్నాయి. ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు రూ.1,23,306 కోట్ల విలువైన 72,724 టెండర్ల లావాదేవీలు జరిపింది.

★★★★★

# సామాజిక వసతులు

సామాజిక, ఆర్థిక మౌలిక వసతుల అభివృద్ధి ప్రయత్నాల తుది లక్ష్యం కేవలం వ్యవసాయం, పరిశ్రమలపై ఆధారపడిన వారి జీవన ప్రమాణాలు మాత్రమే కాకుండా, విద్య, ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, నీటి సరఫరా గృహ నిర్మాణం, సామాజిక భద్రత మొదలగు రంగాల మీద ఆధారపడి జీవిస్తున్నవారి జీవితాల్లో కూడా మార్పు తేవడం. ఈ సామాజిక రంగాల మీద పెట్టిన పెట్టుబడి సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం తీసుకురావడానికి దోహదపడుతుంది. అభివృద్ధి చేపడుతోంది. ఇటువంటి చర్యలతో పాటు అనేక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా అన్ని స్థాయిల్లో పాఠశాలలో హాజరు శాతం పెరిగింది.

2008 సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని మొత్తం పాఠశాలల్లో నమోదు చేయించుకున్న విద్యార్థుల సంఖ్య 136.59 లక్షలు. వీరిలో 56.86 లక్షల మంది ప్రాథమిక పాఠశాలల్లో, 24.92 లక్షల మంది ప్రాథమికోన్నత పాఠశాలల్లో, 53.70 లక్షల మంది ఉన్నత పాఠశాలల్లో నమోదు చేయించుకోగా, ఉన్నత సెకండరీ పాఠశాలల్లో 1.11 లక్షల మంది నమోదుచేయించుకున్నారు.

మొత్తం నమోదు చేయించుకున్న విద్యార్థుల్లో ప్రాథమిక పాఠశాలల్లో 52.04 శాతం మంది ప్రాథమిక పాఠశాలల్లో 18.56 శాతం మంది ప్రాథమికోన్నత పాఠశాలల్లో 24.13శాతం మంది ఉన్నత పాఠశాలల్లో నమోదు చేయించుకున్నట్లు పై వివరాలను బట్టి తెలుస్తుంది.

### ఉపాధ్యాయులు :

పాఠశాల వ్యవస్థలో ఉపాధ్యాయుడు అతి ముఖ్యమైన మానవ వనరు. ఉపాధ్యాయుడు విద్యార్థులు విద్యను నేర్చుకోవడంలో ఒక ఫెసిలిటేటర్‌గా వ్యవహరిస్తారు. విద్యాభ్యాసంలోని అన్ని స్థాయిల్లో విజ్ఞానం, నైపుణ్యం, దృక్పథం, విలువలు పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు ఒక సాధనంగా ఉపకరిస్తారు. కాబట్టి సార్వత్రిక ప్రాథమిక విద్య లక్ష్యాన్ని సాధించడానికి పిల్లల్లో అభివృద్ధి తీసుకురావడానికి పాఠశాలల్లో అత్యుత్తమ ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని పాటించాలి. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అన్ని రకాల పాఠశాల్లో సరైన ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని పాటించేందుకు ప్రయత్నిస్తోంది. ఉపాధ్యాయులకు ఉన్న డిమాండ్, సప్లయ్‌లలో అసమతుల్యత రాకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషనలైజేషన్, డిప్లాయ్‌మెంట్, నూతన పోస్టుల సృష్టి,పెద్దఎత్తున రిక్రూట్‌మెంట్ చేపట్టడం వంటిచర్యలు చేపడుతోందవి. 2008-09 నాటికిరాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో కలిపి మొత్తం 4,49,145 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు 1,83,197 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న వారు 94,662 మంది, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న వారు 1,67,159 మంది ఉన్నత సెకండరీ పాఠశాలల్లో 4,127 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

### మధ్నాహ్న భోజనపథకం :

ఈ పథకాన్ని 2003 జనవరి 01న ప్రారంభించారు. పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచడం, పూర్తి అక్షరాస్యత సాధించడంలో భాగంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనపథకం పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తోంది. మధ్యాహ్నభోజన పథకాన్ని 46.89 లక్షల ప్రాథమిక విద్యార్థులకు 23.77 లక్షల అప్పర్ ప్రైమరీ విద్యార్థులకు,14.21 లక్షల హైస్కూల్ విద్యార్థులకు అమలుచేస్తున్నారు. ప్రభుత్వ స్థానిక సంస్థల, ప్రయివేటు ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రత్యామ్నాయ అధునాతన విద్యాకేంద్రాలు/ విద్యా హామీ పథకం కేంద్రాలకు హాజరవుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. ప్రతిరోజూ కనీసం 450 కెలోరీల శక్తినిచ్చి ఆహారాన్ని అందిస్తారు. ఇందులో 12 గ్రాముల ప్రోటీన్లు కూడా ఉండేలా చూస్తారు. ప్రతి విద్యార్థికి రోజుకు 100 గ్రాముల చొప్పున కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని ఉచితంగా అదిస్తోంది.

### కమ్యూనిటీ భాగస్వామ్యం (పాఠశాల నిర్వహణ కమిటీ) :

దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కమ్యూనిటీని పాఠశాల నిర్వహణలో పాల్గొనేలా చేస్తూ 'కమ్యూనిటీ పార్టిసిపేషన్ యాక్ట్ 1998'ను తీసుకువచ్చింది. నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించి, నిర్వహించు కునేందుకు కావలసిన అధికారాలనిస్తూ వనరులను పాఠశాల కమిటీలకు బదిలీ చేయడం జరుగుతోంది. భారత రాజ్యాంగ 73, 74వ సవరణలకు అనుగుణంగా సర్పంచ్‌లు లేదా వార్డు మెంబర్లను పాఠశాల నిర్వహణ కమిటీల చైర్‌పర్సన్‌లుగా చేస్తున్నారు.

### మైనారిటీలకు విద్య :

రాష్ట్రంలోని మైనారిటీల పురోగతికి, అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో ఉర్దూ భాషను ప్రోత్సహించేందుకు 1997-98లో అదనంగా 300 ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను సృష్టించారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం డి రిజర్వేషన్‌ను అనుమతించింది. విద్యాపరంగా వెనుకబడిన మైనారిటీలకు ఏరియా ఇంటెన్సివ్ ప్రోగ్రాం విద్యాపరంగా వెనుకబడిన మైనారిటీలను పైకి తీసుకొచ్చేందుకు ప్రాంతాల వారి విధానాన్ని చేపట్టాలని జాతీయ విద్యావిధానం కింద చేపట్టిన ఒక కార్యచరణ పథకం తెలియజేస్తుంది. దీనకనుగుణంగా నూరు శాతం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత ఏరియా ఇంటెన్సివ్‌ప్రోగ్రామ్‌ను గుర్తించిన 9 బ్లాకులలో అమలు చేస్తారు.కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 9 బ్లాకుల వివరాలు : 1. ముషీరాబాద్(హైదరాబాద్) 2. జహీరాబాద్ (మెదక్) 3. బోధన్ (నిజామాబాద్), 4.కర్నూలు, 5. ఆత్మకూరు, 6.నంద్యాల(కర్నూలు), 7. కదిరి(అనంతపురం), 8. కడప, 9. రాయచోటి (కడప).

ఈ పథకం కింద అదనపు తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, మరుగు దొడ్లనిర్మాణం, విద్యుత్ సౌకర్యం, కంప్యూటర్లు, బోధనా సామగ్రి మొదలగునవి అందించడం ద్వారా అమలుచేసేందుకు 10వ పంచవర్ష ప్రణాళికలలో రూ. 3878.25 లక్షలు కేటాయించారు.

### జిల్లా విద్య మరియు శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్‌ట్రైనింగ్ - డైయిట్) :

ప్రభుత్వం 23 ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను దశల వారీగా డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్)లు మార్చింది. 13 డైట్లలో ఉర్దూ మీడియం ప్యారలల్‌సెక్షన్లు పనిచేస్తున్నాయి. డైట్లలో మొత్తం 651 లెక్చరర్ల పోస్టులను మంజూరు చేశారు.చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరంలో గల డైట్‌లో తమిళ మీడియం ప్యారలల్ సెక్షన్ పని చేస్తోంది.

### సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) :

6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రయోజనకరమైన ప్రాథమిక విద్యను అందజేయాలనే లక్ష్యంతో 2001-02 సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ)ను ప్రవేశపెట్టారు. పాఠశాల నిర్వహణలో స్థానికులు చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా సామాజిక, ప్రాంతీయ, లైంగిక వ్యత్యాసాలను తొలగించడం కూడా సర్వశిక్షా అభియాన్ ముఖ్య ఉద్దేశం. ఎస్ఎస్ఎను ప్రస్తుతం రాష్ట్రంలో 'రాజీవ్ విద్యా మిషన్'గా పేరు మార్చారు.

### వివిధ కార్యక్రమాల ద్వారా నమోదు మెరుగుదల :

సార్వత్రిక ప్రాథమిక విద్య (యుఇఇ)ను సాధించడంలో మొదటి అడుగు 6-14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్చడం. దీనిని సాధించేందుకు రాష్ట్రంలోని అన్ని ఆవాస ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలులేదా ప్రత్యామ్నాయ విద్యాకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఐదు సంవత్సరాలకు పై బడిన పిల్లలను మొదటి తరగతిలో, బడికి వెళ్లని విద్యార్థులను రెగ్యులర్ పాఠశాలల్లో లేకబ్రిడ్జి కోర్సుసెంటర్లలోచేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2009 జూన్ 27న అన్ని జనావాసాలలో 'బడిబాట' కార్యక్రమాన్ని చేపట్టింది. కార్యక్రమం చివరిరోజున రాష్ట్ర ముఖ్యమంత్రి 'సామూహిక అక్షరాభ్యాసం' కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బడిబాట కార్యక్రమం ఫలితంగా 12,02,934 మంది ఐదు సంవత్సరాలు పైబడినవిద్యార్థులను మొదటి తరగతిలో చేర్చారు. 58,530 మంది పిల్లలను రెగ్యులర్ పాఠశాలల్లో చేర్చారు.

### ప్రాథమిక స్థాయిలో బాలికలకు విద్యకు జాతీయ కార్యక్రమం (ఎన్‌పిఇజిఇఎల్) :

ప్రాథమిక స్థాయిలో బాలికా విద్యకు అదనపు అంశాలను జత చేర్చేందుకు సర్వశిక్షాభియాన్‌కు తోడు అదనంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం అవకాశాలు లేని, 1 నుండి 8వ తరగతిలోపు మధ్యలోనే పాఠశాల మానేసిన బాలికలకు ప్రయోజనం చేకూరుస్తుంది. 2001 జనాభా లెక్కల మహిళా అక్షరాస్యత జాతీయ స్థాయి సగటు 46.13 శాతం కంటే తక్కువ ఉన్న, లైంగిక వ్యత్యాసం 21.59 శాతం కంటే ఎక్కువ ఉన్న 23 జిల్లాల్లోని 661 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద నిదానంగా నేర్చుకునే విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించడం, బాలికలను బ్రిడ్జి కోర్సులలో చేర్చడం, ఇసిఇ కేంద్రాలను ప్రారంభించడం, వృత్తి విద్యలలో శిక్షణ ఇవ్వడం లైంగిక సమస్యలకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం వంటి కార్యకలాపాలను చేపడతారు.

ఎన్‌పిఇజిఇఎల్ కార్యక్రమాన్ని 'మోడల్ క్లస్టర్ స్కూల్ విధానం'లో వికేంద్రీకరణ పద్ధతిలో అమలు చేస్తారు. ప్రస్తుతం 5,765 మోడల్ క్లస్టర్ పాఠశాలలను నిర్వహిస్తున్నారు.

### కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి) :

ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, మైనారిటీ వర్గాలకుచెందిన బాలికలకు ప్రాథమిక స్థాయిలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి) అనే నూతన పథకాన్ని 2004-05లో ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని ప్రస్తుతం అమల్లో ఉన్న సర్వశిక్షాభియాన్; ఎన్‌పిఇజిఇఎల్, మహిళా సమాఖ్య పథకాలతో సమన్వయపరచి అమలు చేస్తారు.

### మన టివి ద్వారా బోధన :

కెయు బ్యాండ్ మీద మన టివి ద్వారా రోజూ మూడున్నర గంటల పాటు ఆరు నుండి 10వ తరగతి విద్యార్థులకు సోమవారం నుండి శుక్రువారం వరకు వివిధ పాఠ్యాంశాలపై ప్రసారాలు నిర్వహిస్తున్నారు. బి.ఇడి, డి.ఇడి శిక్షణ పొందుతున్న వారికికూడా శనివారంనాడు పాఠాలను ప్రసారంచేస్తున్నారు.

### ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి :

విద్యను బలోపేతం చేయడానికి ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని తగ్గించడం ద్వారా ప్రస్తుత అభ్యసన స్థాయిలను మెరుగుపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. 1:40 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకుఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు అదనపు పోస్టులను మంజూరు చేయడానికి కట్టుబడి ఉంది.

ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి ఉన్నత పాఠశాలల వరకుఉన్న ఉపాధ్యా, విద్యార్థి నిష్పత్తిని టేబుల్ 8.1లో చూడవచ్చు.

టేబుల్ 8.1

**ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి**

| సంవత్సరం | ప్రాథమిక పాఠశాలలు | ప్రాథమికోన్నత పాఠశాలలు | ఉన్నత పాఠశాలలు |
|---|---|---|---|
| 2000-01 | 45 | 38 | 34 |
| 2001-02 | 41 | 39 | 34 |
| 2002-03 | 37 | 33 | 29 |
| 2003-04 | 35 | 31 | 31 |
| 2004-05 | 29 | 25 | 30 |
| 2005-06 | 28 | 25 | 30 |
| 2006-07 | 29 | 24 | 29 |
| 2007-08 | 28 | 23 | 28 |
| 2008-09 | 27 | 22 | 29 |

మూలం : స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్

## ఇంటర్మీడియట్ విద్య

ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రత్యేకించి ప్రభుత్వనిధులతో నడిచే కళాశాలల పాలనా వ్యవహారాలను పర్యవేక్షించే లక్ష్యంతో 1989లో కమిషనరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేశారు.

ఇంటర్మీడియట్ విద్యాస్థాయిలో సైన్స్, ఆర్ట్స్, కామర్స్‌లో సాంప్రదాయ కోర్సులు, వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. ఇంజనీరింగ్, వ్యవసాయం, హోమ్‌సైన్స్, హెల్త్ & పారామెడికల్, బిజినెస్ & కామర్స్, హ్యూమానిటీలలో రాష్ట్రంలోని 1244 జూనియర్ కళాశాలల్లో 34 వృత్తి విద్యాకోర్సులు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రంలో 804 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 205 ప్రయివేటు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, 70 ప్రయివేటు ఎయిడెడ్ కాంపోజిట్ డిగ్రీ కళాశాలలు 12 ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఉన్నాయి.

ప్రాంతీయ స్థాయిలో నలుగురు ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్లు, జిల్లా స్థాయిలో 18 మంది జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ల కార్యాలయాలు రాజమండ్రి, గుంటూరు, కడప, వరంగల్ జిల్లాల్లో ఉన్నాయి.

వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న జూనియర్ కళాశాలల వివరాలను టేబుల్ 8.2లో చూడవచ్చు.

**టేబుల్ 8.2**

**జూనియర్ కళాశాలలు**

| కేటగిరి | కళాశాలల సంఖ్య |
|---|---|
| ప్రభుత్వ జూనియర్ కళాశాలలు | 804 |
| ప్రయివేట్ ఎయిడెడ్ జూనియర్కళాశాలలు | 205 |
| ప్రయివేట్ ఎయిడెడ్ కంపోజిట్ డిగ్రీ కళాశాలలు | 70 |
| ప్రయివేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు | 2483 |
| ప్రత్యేక ప్రయివేటు వొకేషనల్ జూనియర్ కళాశాలలు | 479 |
| ఇన్సెంటివ్ జూనియర్ కళాశాలలు | 176 |
| ఇతర జూనియర్ కళాశాలలు (ఎపిఆర్‌జెసి, సామాజిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వికలాంగ సంక్షేమ, సహకార, రైల్వే) | 382 |
| ఎక్స్‌క్లూజివ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలు | 12 |
| మొత్తం | 4611 |

**మూలం : ఇంటర్మీడియట్ విద్యాశాఖ**

### ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో షిఫ్ట్ పద్ధతి రద్దు :

మొత్తం 269 జూనియర్ కళాశాలలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తుండగా, ప్రభుత్వ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పద్ధతిని రద్దుచేశారు.

### మన టివి ద్వారా పాఠాల ప్రసారం :

మన టివి ద్వారా ముఖ్యమైన సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. వీటి ద్వారా 540 ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు లబ్దిపొందుతున్నారు. ఈ సంవత్సరం నుండి దూరదర్శన్ సప్తగిరి ఛానల్ ద్వారా టెలి పాఠాలను ప్రసారం చేస్తున్నారు.

### అకడమిక్ గైడెన్స్ & మానిటరింగ్ సెల్ :

2005-06 విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర,ప్రాంతీయ, జిల్లా మరియు కళాశాల స్థాయిలో అకడమిక్ గైడెన్స్ & మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేసారు.

### ఎంసెట్, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ :

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్‌లో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించేందుకు 1987-1988లో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది.

### ప్రత్యేక ఎంసెట్ కోచింగ్ క్లాసెస్ :

సైన్స్ విద్యార్థులకు తరగతి గదివెలుపల ఎంసెట్ కోచింగ్ ఇచ్చేందుకు 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను గుర్తించారు. 2006-07లో ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఈ విద్యాసంవత్సరంలో 4000 మందికి శిక్షణ ఇచ్చారు.

### తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)చే టెక్స్ట్ పుస్తకాల సరఫరా:

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం చేస్తున్న బాలికల (దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, ఎటువంటి స్కాలర్‌షిప్‌లు పొందని వారికి టెక్స్ట్ పుస్తకాలు అందజేసేందుకు అవసరమైన నిధులు ఇచ్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) అంగీకరించింది. శ్రీ వెంకటేశ్వర పుస్తక ప్రసాదం పేరిట ఈ పథకం కింద 92,900 మంది విద్యార్థినులను లబ్ది పొందనున్నారు.

### గ్రామీణ మౌలికవసతుల అభివృద్ధి నిధి (ఆర్ఐడిఎఫ్) :

ఆర్ఐడిఎఫ్ -11 కింద ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అదనపు సౌకర్యాల కల్పనకు రూ. 43.40 కోట్ల మొత్తాన్ని 388 ప్రాజెక్టుల కొరకు మంజూరు చేశారు. గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అదనపు సౌకర్యాల కల్పనకు నాబార్డ్ - 13 కింద 272 ప్రాజెక్టుల కొరకు 58.85 కోట్లు నిధులు మంజూరు చేశారు.

### రిమోట్ ఇంటీరియర్ ఏరియా డెవలప్‌మెంట్ (ఆర్ఐఎడి) :

2008-09 ఆర్థిక సంవత్సరానికి రూరల్ ఇంటీరియర్ ఏరియా డెవలప్‌మెంట్ పథకం కింద 36 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో భవనాలు, హాస్టల్ భవనాలు, లైబ్రరీల నిర్మాణానికి రూ. 21.31 కోట్ల మొత్తాన్ని ఆమోదించారు.

### వృత్తి విద్య :

జాతీయ విద్యా విధానం 1986లో వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. మార్కెట్‌లో నిపుణులకు ఉన్న కొరతను తీర్చుడం, యూనివర్శిటీలపై అడ్మిషన్ల వత్తిడిని తగ్గించడం ఇందులోప్రధాన లక్ష్యాలుగా పేర్కొనబడ్డాయి. ఇందుకనుగుణంగా ఈ పథకం కింద రూ. 16 కోట్ల వ్యయంతో 10వ పంచవర్ష ప్రణాళికలో 290 నూతన సెక్షన్లను మంజూరు చేశారు. ఈ తరగతులను ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభించారు. వృత్తి విద్యాకోర్సుల్లో ఉత్తీర్ణులైన వారికి ఆసుపత్రులు / వ్యాపారసంస్థలు/పరిశ్రమలలో ఒక సంంవత్సరం కాలం పాటు అప్రెంటిష్ శిక్షణ ఇస్తారు. శిక్షణా సమయంలో ఎంపిక చేయబడిన విద్యార్థులకు నెలకు రూ.1440ల స్టైఫండ్ చెల్లిస్తారు. ఇందులో సగం స్టైఫండ్‌ను భారత ప్రభుత్వం శిక్షణా సంస్థలకు చెల్లిస్తారు. +2 స్థాయిలో వొకేషనల్ కోర్సుల్లో 80,000 మందికి అవకాశాలు ఉండగా, 2009-10 విద్యాసంవత్సరంలో 68,085 మంది విద్యార్థులు చేరారు. నాలుగు కళాశాలల్లో మెడికల్ ట్రాన్‌స్క్రిప్షన్ కోర్సును ప్రవేశపెట్టారు.

### స్వల్పకాలిక వొకేషనల్ సర్టిఫికెట్ కోర్సులు :

రాష్ట్రంలో 58 స్వల్పకాలిక వొకేషనల్ కోర్సులు ఉండగా, వాటిలో 14,022 మంది విద్యార్థులు చేరారు. దిస్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ఎస్ఎస్‌సి ఫెయిల్, పాసైన, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారికి, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరుకుంటున్న వారికి మూడు, ఆరు,పన్నెండు నెలల సర్టిఫికెట్ కోర్సులలో శిక్షణ ఇస్తోంది.

## కళాశాల విద్య

రాష్ట్రంలోని 249 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 179 ఎయిడెడ్ కళాశాలల పరిపాలనా కార్యకలాపాలను కళాశాల విద్యాశాఖ పర్యవేక్షిస్తుంది. వీటిలో 3,64,726 మంది విద్యార్థులు ఉన్నారు.

### ముఖ్యమైన కార్యక్రమాలు :

### నూతన కోర్సులు ప్రారంభం :

ఉన్నత విద్యలో ఇటీవల వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని కళాశాల విద్యాశాఖ అవసరాల ప్రాతిపదికన, ఉద్యోగావకాశాలు కలిగిన నూతన కోర్సులను ప్రవేశపెట్టడం ప్రారంభించింది. అందులో బయోటెక్నాలజీ, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, కంప్యూటర్ సైన్స్, కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, టూరిజం, ఎడ్వరటైజింగ్, సేల్స్ ప్రమోషన్ వంటి కోర్సులను గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వ కళాశాలల్లో పాక్షికసెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాతిపదికన ప్రవేశపెడుతున్నారు. అదేవిధంగా డిమాండ్, సౌకర్యాల లభ్యతను బట్టి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాతిపదికన ప్రతి సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులను కూడా అనుమతిస్తున్నారు.

### మహిళా వసతి గృహాల ఏర్పాటు :

మహిళా విద్యను ప్రోత్సహించేందుకు కళాశాల విద్యాశాఖ మహిళా విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించేందుకు కళాశాలలను ప్రోత్సహిస్తోంది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ 14 ప్రభుత్వ కళాశాలల్లో మహిళా వసతి గృహాలను నిర్మించేందుకు 2007-08 విద్యా సంవత్సరంలో రూ.10.34 కోట్లు మంజూరు చేసింది.

### జవహర్ విజ్ఞాన కేంద్రాలు (జెకెసిలు) :

పేద వర్గాలకు చెందిన విద్యార్థులలో నిగూఢమైన ప్రతిభా సామర్థ్యాలను, సృజనాత్మకతను వెలికి తీసేందుకు రాష్ట్రంలోని 29 ప్రభుత్వ కళాశాలల్లో జవహర్ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా విద్యార్థులు ఉద్యోగాలు పొందడానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్‌లో శిక్షణ పొందుతారు.

### ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ :

- కాలేజెస్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు.
- అక్రిడేటెడ్ కాలేజెస్, మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (నాక్ అక్రిడెటెడ్ కళాశాలల నెట్‌వర్క్) అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారు.
- రిజల్ట్స్ ఎనాలసిస్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారు.
- ఇ లెర్నింగ్
- ఇంగ్లీష్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

### నేషనల్ ఎసెస్‌మెంట్ అండ్ అక్రిడిషన్ కౌన్సిల్ (ఎన్ఎఎసి) అక్రిడిషన్:

నాక్ నుండి అక్రిడేషన్ పొందే విధంగా కళాశాలలను కళాశాల విద్యాశాఖ ప్రోత్సహిస్తోంది. కళాశాలల ప్రమాణాలను అంచనా వేసేందుకు నాక్ అక్రిడేషన్‌ను అత్యుత్తమ ప్రమాణంగా పరిగణిస్తారు. రాష్ట్రంలోని 130 ప్రభుత్వ కళాశాలలు నాక్ అక్రిడేషన్ పొందగా, అందులో 120 కళాశాలలు బిలేదా అంతకంటే పై స్థాయి గ్రేడ్ పొందాయి. 2010-11 విద్యా సంవత్సరంలో 34 ప్రభుత్వ కళాశాలలను అక్రిడేషన్‌కు సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### స్టేట్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్ (ఎస్‌క్యూఎసి) :

దిగువన పేర్కొన్న లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ క్వాలిటీ ఎస్యూరెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసింది.

- రాష్ట్రంలోని విద్యాసంస్థలకు నాక్ అక్రిడిషన్ పొందడంలో దోహదపడే విధంగా కార్యకలాపాలను, కార్యక్రమాలను రూపొందించడం, నిర్వహించడం.
- నాణ్యతను పెంచే కార్యకలాపాలను చేపట్టడం.
- అక్రిడేషన్ పొందిన తరువాత చేపట్టవలసిన కార్యకలాపాలను రూపొందించడం, నిర్వహించడం.

### ఇన్ఫర్మేషన్ & లైబ్రరీ నెట్‌వర్క్ (ఐఎన్ఎఫ్ఎల్ఐబినెట్) :

విద్యార్థులకు అవసరమైన ప్రపంచస్థాయి సమాచారాన్ని అందించేందుకు అహ్మదాబాద్‌లోని ఐఎన్ఎఫ్ ఎల్ఐబినెట్ కేంద్రం సహకారంతో రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల లైబ్రరీలను ఆధునీకరించేందుకు కళాశాల విద్యాశాఖ ఐఎన్ఎఫ్ఎల్ఐబినెట్ సౌకర్యాన్ని ప్రారంభించింది.

### మన టివి :

మన టివి ద్వారా 12 సాంప్రదాయ, 3 పునర్వ్యవస్థీకరించిన డిగ్రీ స్థాయి సబ్జెక్టులను ప్రసారం చేసేందుకు కళాశాల విద్యాశాఖ చర్యలు తీసుకుంది. రాష్ట్రంలోని 169 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకుఈ ప్రసారాలు అందుతున్నాయి. టెలికాన్ఫరెన్స్‌లు, టెలికౌన్సిలింగ్, ప్యానెల్ డిస్కషన్స్ కూడా మన టివి ద్వారా నిర్వహిస్తున్నారు.

**జిల్లా వనరుల కేంద్రాలు :**

గ్రామీణ, మారుమూల, పట్టణ శివారు ప్రాంతాలలో ఉన్న డిగ్రీ కళాశాలల విద్యార్థులు అదనపు వనరులు అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను కవర్ చేస్తూ 21 జిల్లాల్లో జిల్లాకు ఒకటి చొప్పున జిల్లా వనరుల కేంద్రాలను ఏర్పాటు చేశారు. వనరుల కేంద్రం ద్వారా ఆయా జిల్లాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రయోగశాలలు గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ఇతర మౌలిక వసతులను అనుసంధానం చేసుకోవడం ద్వారా పరస్పరం సహకరించుకుటాయి. కంప్యూటర్ సెంటర్, హెల్త్ సెంటర్ వంటి వాటిని కూడా జిల్లా వనరుల కేంద్రానికి అనుసంధానం చేస్తారు.

**నూనత పాఠ్య ప్రణాళికలు :**

ఇప్పటికీ తరగతి బోధన ప్రధానమైనప్పటికీ, విద్యార్థుల విభిన్న అవసరాలను తీర్చేందుకు భిన్నమైన ఇతర కార్యకలాపాలను కూడా బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా విద్యార్థులను ప్రపంచ స్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనే విధంగా సన్నద్ధం చేయవలసి ఉంటుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని పాఠ్య ప్రణాళికలు, బోధనా ప్రణాళికలను సమీక్షించి, అభ్యాసకుని దృష్టిలో పెట్టుకుని నూతన పాఠ్యప్రణాళికలు రూపొందించారు.

**విస్తరణ కార్యక్రమాలు :**

తన నియంత్రణలో ఉన్న కళాశాలల సమాయంతో కొన్ని సామాజికాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కళాశాల విద్యాశాఖ కృషి చేస్తోంది. 150 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు విద్యార్థులతో పాటు, సమాజానికి వినియోగదారుల హక్కులు, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ, సాంస్కృతిక సంపదలను సంరక్షించడం మొదలగు వాటిపై అవగాహన కల్పించేందుకు వినియోగదారుల క్లబ్‌లు, ఇకో క్లబ్‌లు, రిబ్బన్ క్లబ్ రిబ్బన్‌లు, హెరిటేజ్ క్లబ్‌లను ప్రారంభించాయి.

**రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డులు :**

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినమైన సెప్టెంబర్ 5న ప్రతియేటా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం యూనివర్శిటీ, కళాశాలల అధ్యాపకులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును ప్రకటిస్తుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నాడు అందజేస్తారు. ఈ సంవత్సరం 33 మంది యూనివర్శిటీ ఆధ్యాపకులకు, 36మంది కళాశాల అధ్యాపకులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డులను అందజేశారు.

**ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్స్ :**

ఇ-లెర్నింగ్ పద్ధతి ద్వారా విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వ కళాశాలల్లో 75 ఇంగ్లీష్ లాంగ్వేజ్ లాబ్‌లనుఏర్పాటు చేశారు. వీటి ద్వారా విద్యార్థులకు అత్యంత ఆధునాతన ఆడియో-విజువల్ పద్ధతుల్లో కంప్యూటర్ల ద్వారా ఆంగ్లభాషపై శిక్షణ ఇస్తారు.

## సాంకేతిక విద్య

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యపై అవగాహన పెంచడం, ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యాలుగా 1957లో సాంకేతిక విద్యాశాఖను ఏర్పాటుచేశారు. డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ (డిఐపి) పరిధి నుండి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, ఇండస్ట్రీస్ & కామర్స్ శాఖ పరిధి నుండి పాలిటెక్నిక్‌లు, ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ (ఐటిఐ) లు, కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ పరిధి నుండి సాంకేతిక విద్యా విభాగాన్ని సాంకేతిక విద్యాశాఖ పాలనా పరిధిలోకి తీసుకువచ్చారు. అనంతరం ఐటిఐలను ఉపాధి మరియు శిక్షణ శాఖ పరిధిలోకి మార్చారు.

మంచి ఇంజనీర్లను లోతైన విజ్ఞానం నైపుణ్యం, సానుకూల శ్రమ సంస్కృతి, సమర్థత, ఉత్పాదకత కలిగిన సాంకేతిక నిపుణులను వెలికి తీయడమే సాంకేతిక విద్యాశాఖను స్థాపించడంలోని ప్రధాన ఉద్దేశం. మన పరిశ్రమలను సమర్థవంతంగా పని చేయించడం, అంతర్జాతీయ పోటీలను తట్టుకునే విధంగా మన విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ శాఖ తుది లక్ష్యం.

డిప్లమా పరీక్షల నిర్వహణ, పాలిటెక్నిక్‌ల విద్యావసరాలను పరిశీలించేందుకు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ఛైర్మన్‌గా 1984లో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేశారు.

సాంకేతిక విద్యను గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు అందుబాటులోకి తేవడం, శిక్షణ, వనరులను పంచుకోవడం, నెట్‌వర్కింగ్ ద్వారా నాణ్యతను మెరుగుపరచుకోవడం, మ్యాన్‌పవర్ మ్యాచింగ్ ద్వారా గ్రాడ్యుయేట్లకు, డిప్లమా హోల్డర్లకు ఉద్యోగావకాశాలను మెరుగుపరచడం, ఉద్యోగాలకు సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టడం, పరిశ్రమకు, విద్యాసంస్థలకు మధ్య సంబంధాలను పెంచడం తదితర కార్యక్రమాలపై సాంకేతిక విద్యాశాఖ కేంద్రీకరిస్తోంది. డిగ్రీ, డిప్లమా స్థాయిలు రెండింటిలోనూ సాంకేతిక విద్యాస్థాయిని ప్రపంచ ప్రమాణాల స్థాయికి పెంచడానికి ఈ శాఖ కృషి చేస్తోంది.

ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, ఫార్మసీ కోర్సులు, ఎంసిఎ, ఎంబిఎ, ఆర్కిటెక్చర్ కోర్సులు అందిస్తున్న విద్యాసంస్థల ఏర్పాటుకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించేందుకు సాంకేతిక విద్యాశాఖ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) తో సమన్వయ పరచుకుంటోంది.

సాంకేతిక విద్యాశాఖ ప్రస్తుతం 1034 సాంకేతిక విద్యాసంస్థలను సమన్వయపరుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 665 ఇంజనీరింగ్ కళాశాలలు, 213 బి.ఫార్మసీ కళాశాలలు, 881 ఎంబిఎ కళాశాలలు, 703 ఎంసిఏ కళాశాలలు, 144 పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలల్లో 2,26,870 మంది విద్యార్థులు చేరుతుండగా, ఫార్మసీ కోర్సుల్లో 16,675 మంది, ఎంబిఎ కోర్సుల్లో 59,676 మంది, ఎంసిఎ కోర్సుల్లో 47,595 మంది, పాలిటెక్నిక్ కోర్సుల్లో 63,075 మంది చేరుతున్నారు.

ఎఐసిటిఇకి అనుబంధమైన నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిషన్ (ఎన్‌బిఎ) ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక విద్యాశాఖ రాష్ట్రంలోని డిగ్రీ, డిప్లమా స్థాయిల్లో సాంకేతిక విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తోంది. మోడర్నైజేషన్ అండ్ రిమూవల్ ఆఫ్ అబ్సోలసెన్స్ (ఎంఓడిఆర్‌ఓబిఎస్) పథకంక్రింద ల్యాబ్‌ల ఆధునికీకరణను చేపడుతోంది.

ఇండస్ట్రీ - ఇనిస్టిట్యూషన్ ఇంటరాక్షన్ సెల్స్, ఎంటర్ ప్రీనర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్స్ అమలుకు అవసరమైన రూ. 5 కోట్ల గ్రాంట్లను పొందేందుకు సాంకేతిక విద్యాశాఖ ఎఐసిటిఇతో సమన్వయంగా వ్యవహరిస్తోంది.

ఎంసెట్, ఇసెట్, పీప్, ఎడ్‌సెట్ ర్యాంకర్లకు హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, వరంగల్ కడప కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్లు నిర్వహిస్తోంది.

గ్రాడ్యుయేట్లకు, డిప్లమా హోల్డర్లకు అప్రంటీస్‌షిప్ శిక్షణ కల్పించేందుకుసాంకేతిక విద్యాశాఖ స్వయంప్రతిపత్తి కలిగిన బోర్డ్ ఆఫ్ అప్రంటీస్‌షిప్ ట్రైనింగ్ (బిఓఎటి) ఇతర సంస్థలతో ఏర్పాట్లు చేసింది. దేశంలో మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో అప్రంటీస్‌ల ఎంపిక కోసం సంస్థలను, అభ్యర్థులను ఒకేచోటకు చేర్చే వాక్‌ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిని ప్రవేశపెట్టింది. హైదరాబాద్, విశాఖపట్నం,వరంగల్‌లలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ క్యాంపులను నిర్వహిస్తున్నారు.

ఎఐసిటిఇ సహాయంతో ఇండస్ట్రీ - ఇనిస్టిట్యూషన్ ఇంటరాక్షన్‌సెల్స్ ఏర్పాటును సాంకేతిక విద్యాశాఖ ప్రోత్సహిస్తోంది.

## కుటుంబ సంక్షేమం

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని 1951లో మొదలు పెట్టారు. అనంతరం ఫలితాలు సాధించేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం విస్తరణ కార్యక్రమాలను కూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమ పరిధిలోకి తీసుకొచ్చారు. కుటుంబ నియంత్రణతో పాటు మహిళలు,పిల్లల ఆరోగ్యంపై కేంద్రీకరించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ కార్యక్రమం పేరును 70వ దశకంలో కుటుంబ సంక్షేమ కార్యక్రమంగా మార్చారు. 7వ పంచవర్ష ప్రణాళికా కాలం నుండి కుటుంబ సంక్షేమ కార్యక్రమం మహిళలు, ఐదేళ్లలోపు శిశువుల ఆరోగ్య అవసరాలపై కేంద్రీకరించింది. వ్యాక్సిన్ల ద్వారా నివారించదగ్గ వ్యాధుల కారణంగా సంభవించే శిశు మరణాలను, వ్యాధులను తగ్గించేందుకు 1985-86 నుండి యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం (యుఐపి) ను ప్రారంభించారు. పిల్లల్లో డయేరియా కారణంగా సంభవిస్తున్న మరణాలను తగ్గించేందుకు ఓరల్ రీహైడ్రేషన్ థెరపీ (ఓఆర్‌టి)ని కూడా ప్రారంభించారు. 1992-93 నుండి చైల్డ్ సర్వైవల్ అండ్ సేఫ్ మదర్‌హుడ్ (సిఎస్‌ఎస్‌ఎం) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలోని అంశాలతో పాటులైంగిక వ్యాధులు, పునరుత్పత్తికి సంబంధించిన వ్యాధుల నివారణ లక్ష్యంతో రీప్రొడక్టివ్ & చైల్డ్ హెల్త్ (ఆర్‌సిహెచ్-1) కార్యక్రమాన్ని 1997 నుండి 2005 మార్చి వరకు అమలు చేశారు.

ప్రధానమంత్రి 2005 ఏప్రిల్ 1న నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్ఆర్‌హెచ్‌ఎం)ను లాంఛనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు తక్కువ వ్యయంతో నాణ్యమైన ఆరోగ్య సేవలను అందుబాటులోకి తెచ్చేఉద్దేశంతో ప్రారంభించబడిన ఎన్ఆర్‌హెచ్ఎం ప్రసవ మరణాల రేటు,శిశుమరణాల రేటు జననాల రేటు తగ్గింపునకు కృషిచేస్తుంది.

ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థలోని నివారణ, చికిత్స, మానవ వనరుల నిర్వహణ, డయాగ్నోస్టిక్ సేవలు,లాజిస్టిక్ మేనేజ్‌మెంట్, వ్యాధులు యాజమాన్యం,డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి అనేక అంశాలను సమన్వయ పరచి మెరుగైనసేవలను అందించే విధంగా ఎన్ఆర్‌హెచ్ఎంను రూపొందించారు.

### మాతృసంబంధమైన ఆరోగ్య సంరక్షణ సేవలు :

**1. మహిళా ఆరోగ్య కార్యకర్తలు(అక్రిడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్ - ఆశ)**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత దగ్గరకు తెచ్చేందుకు ఈ పథకాన్ని 2005-06లో ప్రారంభించారు. దీనిని 21,916 గ్రామాలు (67561 నివాస

ప్రాంతాలలో) అమలు చేస్తున్నారు. హెల్త్ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించేందుకు గ్రామ పంచాయతీ ఆరోగ్య కమిటీల ద్వారా 70,700 మహిళా ఆరోగ్య కార్యకర్తలను గుర్తించారు.

## 2.సమగ్ర అత్యవసర ప్రసవ,నూతన శిశువుల సేవలు :

సిఇఎంఓఎన్‌సితో బలోపేతం చేసిన ఎఫ్ఆర్‌యు సేవల పథకాన్ని ప్రసవాల సమయంలో తల్లీబిడ్డలకు అత్యవసర సేవలు అందించే లక్ష్యంతో 2005-06లో ప్రారంభించారు. ప్రతి సిఇఎంఓఎన్‌సి కేంద్రంలో నలుగురు ప్రసవ వైద్యులు, ఒక పెడియాట్రిసియన్, ఒక అనెస్టిటిస్ట్‌లతో పాటు బ్లడ్ బ్యాంక్ లేదా బ్లడ్‌స్టోరేజీ సెంటర్ ఉంటాయి. అంతేకాకుండా ప్రతి ప్రసవానికి అవసరమైన ఔషధాలకు అదనపు బడ్జెట్ కూడా అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 158 సిఇఎంఎన్‌సి కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## 3. బ్లడ్ బ్యాంక్ & బ్లడ్ స్టోరేజ్ సెంటర్లు :

సిజేరియన్ శస్త్రచికిత్స సందర్భంలో అవసరమైన రక్తాన్ని అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని 2005-06లో ప్రారంభించారు. కాంప్రహెన్సివ్ ఎమర్జెన్సీ అబ్స్టెట్రిక్ అండ్ నియోనాటల్ కేర్ (సిఇఓఎన్‌సి) కేంద్రాలలో ఇప్పటి వరకు 20నూతన బ్లడ్ బ్యాంకులు, 89 బ్లడ్‌స్టోరేజ్ సెంటర్లను ఏర్పాటుచేశారు.

బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ స్టోరేజీ సెంటర్ల ఏర్పాటుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీగా ఏర్పాటుచేశారు. 10 బ్లడ్ బ్యాంకులు, 74 బ్లడ్ స్టోరేజ్ సెంటర్లు నడుస్తున్నాయి.

## 4. 24 గంటల తల్లీబిడ్డల ఆరోగ్య (ఎంసిహెచ్) కేంద్రాలు :

సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడటానికి,రిస్కుతో కూడిన గర్భిణీ కేసులను గుర్తించి, వాటిని ఎఫ్ఆర్‌యులకు పంపడానికి అవసరమైన సేవలను 24 గంటలు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని 1997-98లో ప్రారంభించారు.రాష్ట్రంలోని 800 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 ఎంసిహెచ్ కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. 2008-09లో వీటిలో 79,984 ప్రసవాలు జరిగాయి. 2009-10లో 2009 అక్టోబర్ నాటికి 48,396 ప్రసవాలు జరిగాయి.

## 8.జననీ సురక్ష యోజన (జెఎస్‌వై) :

ప్రసవ మరణాలు అదేవిధంగా శిశు మరణాలను తగ్గించేందుకు గాను ప్రసవాలు ఆసుపత్రులలో జరిపించుకునే విధంగా మహిళలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని 2005-06లో ప్రారంభించారు. ఈ పథకం క్రింద రూ. 1000 (జెఎస్‌వై కింద కేంద్ర ప్రభుత్వం రూ. 700, రాష్ట్ర ప్రభుత్వ సుఖీభవ పథకం కింద రూ. 300) గ్రామీణ పేద మహిళలకు అందజేస్తారు. 2006 ఏప్రిల్ 1 నుండి ఈ పథకాన్ని పట్టణ పేద మహిళలకు కూడా వర్తింపజేస్తున్నారు. జెఎస్‌వై లబ్ధిదారులు 2008-09లో 5,51,206 మంది 2009-10లో 1,29,496 మంది ఉన్నారు.

## శిశు ఆరోగ్య సంరక్షణసేవలు :

దిగువన పేర్కొన్న పథకాల అమలు ద్వారా శిశువులు,బాలలకు, ఆరోగ్య సంరక్షణ సేవలు అందిస్తున్నారు.

**1. వాక్సిన్ ప్రివెంటబుల్ డిసీజెస్ :**

కోరింత దగ్గు, డిఫ్తీరియా, ధనుర్వాతం, పోలియో, క్షయ, తట్టు, హెపటైటిస్ -బి తదితర టీకాలచే నిరోధించబడే వ్యాధులకు పిల్లలందరికీ టీకాలు ఇస్తారు. ఈ వ్యాధులను నిరోధించేందుకు బి.సి.జి, ఒ.పి.వి., డి.పి.టి. హెపటైటిస్ - బి తట్టు టీకాలు ఇస్తారు. గర్భిణీస్త్రీలకు టిటి ఇంజక్షన్ ఇస్తారు.

**2 ప్రధాన కార్యకలాపాలు :**

విటమిన్ - ఎ, ప్రతి సంవత్సరం జనవరి, జులై మాసాలలో ద్వైవార్షిక ఆరోగ్య పరీక్షలతోపాటురోజువారీ ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు

## 3. యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అమలు :

ఆర్‌సిహెచ్ - 2 క్రింద పార్ట్ సిలో భాగంగా క్రింది ఇమ్యూనైజేషన్ క్యాకలాపాలు నిర్వహిస్తున్నారు.

1. డిఐఓలకు అదనపు మొబిలిటీసపోర్ట్, 2.వాక్సిన్ ట్రాన్స్‌పోర్ట్, 3. కోల్డ్ చెయిన్ రిపేయిర్స్, నిర్వహణ, 4. డిఐఓలకు సహకరించేందుకు కంప్యూటర్ అసిస్టెంట్లు, 5. ప్రత్యామ్నాయ వ్యాక్సిన్ డెలివరీ, 6. పట్టణ ప్రాంత మురికి వాడలపై కేంద్రీకరణ, 7. డబ్ల్యుహెచ్‌వి ద్వారాపిల్లల సమీకరణ.

వీటికి తోడు దిగువన పేర్కొన్న కార్యకలాపాలను కూడానిర్వహిస్తున్నారు.

- ఎ. చిన్నచిన్న వ్యాధులకు చికిత్స నందించేందుకునెలలో ఒకరోజు గ్రామాలలో గ్రామ ఆరోగ్య & పౌష్టికాహార దినం నిర్వహించడం.
- బి. అసవరమైన సమయాలలో గిరిజన జిల్లాల్లో ఇమ్యూనైజేషన్ క్యాంపెయిన్లు నిర్వహించడం
- సి. అవసరాలకు అనుగుణంగా మీజిల్స్, ఎఎఫ్‌సి క్యాంపెయిన్లు నిర్వహించడం
- డి. ఇమ్యూనైజేషన్ గురించి ప్రజలలో అవగాహన కలిగించడం

**4. ఒక చోటకు చేర్చడం :**

జిల్లాల్లో ఆరోగ్యానికి సంబంధించిన కార్యకాలపాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుగా ఐసిడిఎస్, వెలుగు, ఆరోగ్య శాఖలను ఒకచోటకు చేర్చవలసిన అవసరాన్ని గుర్తించారు.

**5. నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్ (ఎన్ఐసియు):**

నూతనంగా జన్మించిన శిశువులకు,శిశుప్రాయంలో ఉన్న బాలలకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ పథకాన్ని 2006-07 ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ 160 ఎన్ఐసియు కేంద్రాలు స్థాపించాలని ప్రతిపాదించారు. (వీటిలో 13 బోధనా ఆసుపత్రులలో, 23 జిల్లా ఆసుపత్రులలో 16 ఏరియా ఆసుపత్రులలో, 108 సిఇఎంఓఎన్సి కేంద్రాలలో ఏర్పాటు చేసారు.)

ఎ. 124 పోస్టులు మంజూరు చేయగా 14 మంది పెడియాట్రిసియన్లను నియమించారు.

బి. ఎన్ఐసియు కేంద్రాలకు అవసరమైన పరికరాలను సేకరిస్తున్నారు.

సి. ప్రతి యూనిట్‌లో ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఇద్దరు ఎఎన్ఎంలను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించారు.

డి. ప్రతి కేంద్రానికి ఔషధాలు, ఇతర వస్తువులు అందజేయాలని నిర్ణయించారు.

## కుటుంబ సంక్షేమ సేవలు :

అర్హులైన జంటలకు దిగువన పేర్కొన్న పథకాలు అమలు చేయడం ద్వారాకుటుంబసంక్షేమ సేవలు అందిస్తున్నారు.

**1. శాశ్వత పద్ధతులు :**

స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ పాటించాలని ముందుకు వచ్చిన అర్హులైన జంటలకు కుటుంబ సంక్షేమ సేవలందించడం ద్వారాజనాభా వృద్ధిని తగ్గించడానికి ఈ పథకాన్ని 1952 నుండి అమలు చేస్తున్నారు. ఈ సేవల కింద అర్హులైన జంటలకు ట్యూబెక్టమీ, వ్యాసెక్టమీ వంటి శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు, తాత్కాలిక పద్ధతులకింద ఐయుడి, నోటి మాత్రలు, నిరోధ్‌లు వంటివి అందిస్తారు. కుటుంబ నియంత్రణ ప్రోత్సాహకాల కింద పురుషులకు రూ.1100లు,మహిళలకు రూ. 600లు అందజేస్తారు.

టేబుల్ 8.4

**కుటుంబ నియంత్రణ బీమా పథకం**

| అంశాలు | బీమా పరిమితి |
|---|---|
| స్టెరిలైజేషన్ సందర్భంగా ఆసుపత్రిలో మరణించినా లేక ఆపరేషన్ జరిగిన వారం రోజుల్లో మరణించినవారికి ఆసుపత్రి నుండి డిశ్చార్జి చేసిన తరువాత | రూ. 2,00,000 |
| 8నుండి 30 రోజుల్లో మరణించిన వారికి | రూ. 50,000 |
| శస్త్రచికిత్స విఫలమైతే | రూ. 30,000 |
| శస్త్రచికిత్స వల్ల తలెత్తిన ఆరోగ్య సమస్యలకు | రూ. 25,000 |

మూలం : కుటుంబ సంక్షేమ శాఖ

## 2.అవాంఛిత గర్భాల తొలగింపు (ఎంటిపి) సేవలు:

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ సేవలందిస్తారు. 2008-09లో 6,132 మందికి ఈ సేవలందించారు.

## 3. కుటుంబ నియంత్రణ బీమా పథకం :

స్టెరిలైజేషన్‌ను అంగీకరించిన వారికోసం ఈ పథకాన్ని 2005 నుండి అమలుచేస్తున్నారు. ఈ పథకం అమలుతీరును టేబుల్ 8.4లో చూడవచ్చు.

## 4. రాష్ట్ర జనాభా విధానం :

కుటుంబసంక్షేమ కార్యక్రమం క్రింద నాణ్యమైన సేవలందించే లక్ష్యంతో 1997లో రాష్ట్ర జనాభా విధానాన్ని రూపొందించారు. కుటుంబ నియంత్రణ క్యాంపుల సందర్భంగా షామియానాలు, తాగునీరు,మంచాలు, పరుపులు, రవాణా మొదలగు వాటిని ఏర్పాటు చేస్తారు.

ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాకు ముగ్గురు చొప్పున లక్కీడీప్ ద్వారా ఎంపిక చేసిన 69 మందికి రూ. 10,000 చొప్పున ప్రోత్సాహకాలు అందజేస్తారు.వీటిని ఆ దిగువన పేర్కొన్న ప్రమాణాలు పాటించిన వారికి అందజేస్తారు.

ఎ. ఒక బిడ్డతో స్టెరిలైజేషన్‌కు అంగీకరించిన జంటలకు

బి. ఇద్దరు ఆడపిల్లలను కలిగి ఉండి స్టెరిలైజేషన్‌కు అంగీకరించిన జంటలకు

సి. ఇద్దరు పిల్లలతోవ్యాసెక్టమీకి అంగీకరించిన జంటలకు

## పట్టణ ఆరోగ్య సేవలు :

పట్టణ మురికి వాడల్లో నివసించే ప్రజలకు వ్యాధి నిరోధక, నివారణ సేవలందించేందుకు 2000 సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థల ద్వారా 192 పట్టణ ఆరోగ్య కేంద్రాలు పనిచేస్తున్నాయి. మురికి వాడల్లో నివసిస్తున్న ప్రతి 15,000 జనాభాకు ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం ఉంది.

ఆర్‌సిహెచ్-2 కింద ఇప్పటి వరకు 75 పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసారు.

## గిరిజన ప్రాంతాల ఆరోగ్య సేవలు :

గిరిజన ప్రాంతాలలో ఆరోగ్యసేవలను బలోపేతంచేసేందుకు ఈ క్రిందిచర్యలు తీసుకున్నారు.

- గిరిజన ప్రాంతాలలో 8,500 మంది కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తలను ఏర్పాటు చేశారు.
- ఆర్‌సిహెచ్ -2 క్రింద 2005-06నుండి దిగువపేర్కొన్న చర్యలు చేపట్టారు.

1. గిరిజన ప్రాంతాలలో ఆర్‌సిహెచ్ సేవల ప్యాకేజిని ప్రవేశపెట్టారు.
2. గిరిజన ప్రజలకు వారి ఇంటి వద్దనే ఆరోగ్య సేవలకు అందించేందుకు 30 సంచార మెడికల్ యూనిట్లు పనిచేస్తున్నాయి.
3 సుదూర, మారుమూల గిరిజన ప్రాంతాల మహిళలకు సురక్షిత ప్రసవాలు జరిగేందుకూ వీలుగా బర్త్ వెయిటింగ్ హోమ్స్ నిర్మిస్తున్నారు.

## కమ్యూనిటీ ఇన్వాల్‌మెంట్ కార్యకలాపాలు :

### 1.సబ్ సెంటర్ యునైడెట్‌ఫండ్స్ :

ఈపథకాన్ని 2005-06లో ప్రారంభించారు.గ్రామ పంచాయతీ స్థాయిలో పారిశుధ్యం, ప్రజారోగ్య నిర్వహణకు, ఆరోగ్య ఉపకేంద్రాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన నిధులు సమకూర్చడం ఈ పథకం యొక్క లక్ష్యం. ఈ పథకం కింద ఒక్కొక్క ఉపకేంద్రానికి సంవత్సరానికి రూ. 10,000 నిధులు కేటాయిస్తారు.

### 2. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణకు యునైటెడ్ ఫండ్స్:

ఈ పథకాన్ని 2006-07లో ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా చేయడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం క్రింద ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంవత్సరానికి రూ. 25,000 సంవత్సర గ్రాంట్ రూ.50,000లు కేటాయిస్తారు.

### 3. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల నిర్వహణకు యునైటెడ్ ఫండ్స్:

ఈ పథకాన్ని కూడా 2006-07లోనే ప్రారంభించారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా చేయడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ పథకం క్రింద ప్రతి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి సంవత్సరానికి రూ. 50,000 బడ్జెట్ కేటాయిస్తారు.

### 4. ఆసుపత్రి అభివృద్ధి సంఘాలు :

ఈపథకాన్ని 2006-07లో ప్రారంభించారు. ఆసుపత్రులను మెరుగుపరచడం, పరికరాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆరోగ్య సేవలను ఆధునీకరించడం ఈ పథకం యొక్కప్రధాన లక్ష్యాలు.

ఎన్‌ఆర్‌హెచ్‌ఎం కింద భారత ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధి కమిటీలకు ప్రతి జిల్లా ఆసుపత్రికిరూ. 5 లక్షలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. లక్ష కార్పస్ కింద అందజేస్తుంది. ఇప్పటి వరకు అన్ని జిల్లా ఆసుపత్రులు, ప్రాంతీయ ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 1620ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేశారు.

### 5. గ్రామ స్థాయి ఆరోగ్య & పారిశుధ్య కమిటీలు :

ఈ పథకాన్ని 2006-07లో ప్రారంభించారు. గ్రామ స్థాయిలో ఆరోగ్య సేవలను గరిష్ట స్థాయి వరకు ఉపయోగించుకోవడం, నాణ్యమైన ఆరోగ్య పారిశుధ్య సేవలలో గ్రామ స్థాయి ఆరోగ్య, పారిశుధ్య కమిటీల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం, అంటు వ్యాధులను నివారించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.

పంచాయతీ సర్పంచ్ చైర్‌పర్సన్‌గా, వార్డ్‌మెంబర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఎఎన్‌ఎంలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు సభ్యులు, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లు మెంబర్ కన్వీనర్లుగా గ్రామ ఆరోగ్య & పారిశుధ్య కమిటీలను ఏర్పాటు చేస్తారు.

### 6. గ్రామీణ అత్యవసర ఆరోగ్య రవాణా పథకం (ఇఎంఆర్ఐ) - 108 :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ పేదలు అత్యవసర సమయాలలో ప్రత్యేకించి ప్రసవం, నూతన శిశువులకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆసుపత్రి ఆరోగ్య సేవలను ఉచితంగా పొందేందుకు ఒక పథకాన్ని ప్రారంభించింది.

- ☞ ఈ పథకం అమలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సత్యం కంప్యూటర్ గ్రూప్‌చే ఏర్పాటు చేయబడిన ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఇఎంఆర్ఐ) అనే స్వచ్ఛంద సంస్థను నోడల్ ఏజెన్సీగా గుర్తించింది.
- ☞ అంబులెన్స్ సేవలను రోజుకు 24 గంటల పాటు 365 రోజులూ అందుబాటులో ఉంచేందుకు ఒక ఉమ్మడి టోల్‌ఫ్రీ టెలిఫోన్ నంబర్ 108ను కేటాయించారు.

- ప్రతి అంబులెన్స్‌కు నిర్వహణా వ్యయం క్రింద ప్రతి నెల రూ. 1,12,499లు కేటాయిస్తారు.
- ప్రతి అంబులెన్స్‌కు శిక్షణ పొందిన సాంకేతిక సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఇవి ప్రతి రోజూ 8 ట్రిప్స్ తిరుగుతాయి.
- ప్రతి రోజు సుమారు 68,000 కాల్స్ వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 752 అంబులెన్స్‌లు సేవలందిస్తున్నాయి.

### 7. హెల్త్ ఇన్ఫర్మేషన్ హెల్ప్‌లైన్ (104) :

గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలు ఆరోగ్య సమస్యలపై సమాచారం పొందేందుకు వీలుగా హెల్త్ ఇన్ఫర్మేషన్ హెల్ప్‌లైన్ సేవలను ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు 104 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా 24 గంటలు ఆరోగ్యానికి సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చు. ప్రతిరోజు 36,000 కాల్స్ దీనికి వస్తాయి.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య బిమా పథకం:

ప్రభుత్వ, ప్రయివేటు నెట్‌వర్క్ ఆసుపత్రులలో పేదలకు ఆధునిక శస్త్రచికిత్సలు, థెరపీలను అందుబాటులోకి తెచ్చేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. గుర్తించిన 330 రకాల థెరపీలు, చికిత్సలకు ఈ పథకం కింద బీమా ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుంది.

పేషంట్‌కు ఈ ప్రయోజనం అందుబాటులో ఉండే విధంగా చేయడానికి ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాంతీయ ఆసుపత్రి, జిల్లాఆసుపత్రి, నెట్‌వర్క్ ఆసుపత్రుల స్థాయిలో ఒకఫెసిలిటేటర్ (ఆరోగ్యమిత్ర)ను నియమిస్తారు.

ఆరోగ్యశ్రీ కింద మొదటి దశలోమహబూబ్‌నగర్, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాలో ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ రెండవ దశలో 533 వ్యాధులు (389 సర్జికల్, 144 మెడికల్) చికిత్సకు భీమా సౌకర్యం కల్పించారు. ప్రస్తుతం మొత్తం మీద 942 వ్యాధులకు ఆరోగ్యశ్రీ భీమా కల్పించారు.

### ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ (ఏపివివిపి) :

రాష్ట్రంలోని ద్వితీయ స్థాయి ఆసుపత్రుల నిర్వహణకు 1986 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచ బ్యాంకు నిధులతో 1995-2002 మధ్య రాష్ట్రంలో 159 ఆసుపత్రులను అభివృద్ధి పరిచారు. ప్రపంచ బ్యాంకు నిధులతో నూతన భవనాల నిర్మాణం, ఆధునిక పరికరాల ఏర్పాటు తదితరాలు చేపట్టారు. సిబ్బందికి ఆసుపత్రుల నిర్వహణ, పేషంట్ల సంరక్షణ తదితర అంశాలలో శిక్షణ ఇచ్చారు. పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ద్వితీయ స్థాయి ఆసుపత్రులుగా అభివృద్ధి పరిచారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 233 ద్వితీయ స్థాయి ఆసుపత్రులు ఉన్నాయి. వాటి వివరాలను టేబుల్ 8.5లో చూడవచ్చు.

**టేబుల్ 8.5**

**ఆసుపత్రులు, పడకల వివరాలు**

| ఆసుపత్రులు | ఆసుపత్రులసంఖ్య | పడకలసంఖ్య |
|---|---|---|
| జిల్లా ఆసుపత్రులు | 17 | 4400 |
| ఏరియా ఆసుపత్రులు | 58 | 5800 |
| కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు | 122 | 4840 |
| ప్రత్యేక ఆసుపత్రులు | 10 | 824 |
| డిస్పెన్సరీలు | 26 | 0 |
| మొత్తం | 233 | 16379 |

**మూలం : ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్**

### కార్యకలాపాలు :

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ తన నియంత్రణలో ఉన్న ఆసుపత్రులలో క్రింది అంశాలకు సంబంధించిన ప్రణాళికలు, మార్గదర్శకాలు రూపొందించడమే కాకుండా, కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది.

1. ఆసుపత్రుల భవనాల, పారిశుధ్య నిర్వహణ
2. మేజర్, మైనర్ పరికరాలు అందజేత, నిర్వహణ, పర్యవేక్షణ
3. ఔషధాలు అందుబాటులోఉంచడం
4. ఉద్యోగుల నియామకం, శిక్షణ తదితర అంశాలు
5. ఆసుపత్రుల పనితీరు సమీక్ష
6. నిధుల కేటాయింపు

## ఆరోగ్యం

### అంధత్వ నివారణకు జాతీయ కార్యక్రమం (నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ బ్లైండ్‌నెస్):

అంధత్వ వ్యాప్తిని 1.4 శాతం నుండి 0.3 శాతానికి తగ్గించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని 1976లో ప్రారంభించారు. అంధత్వానికి సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న వారికి నాణ్యమైన నేత్ర సంరక్షణ సేవలు కల్పించడం, నేత్ర సంరక్షణసేవలను అన్ని ప్రాంతాలకు విస్తరించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

ఈ కార్యక్రమం క్రింద 2008-09లో 5,50,000 కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించాలని లక్ష్యంగా

పెట్టుకోగా, 5,82,318 ఆపరేషన్లు నిర్వహించారు. 2009-10లో 2009 సెప్టెంబర్ వరకు 2,95,955 ఆపరేషన్లు చేశారు.

**నేషనల్ అయోడిన్ డెఫిసియెన్సీ డిజార్డర్స్ కంట్రోల్‌ప్రోగ్రామ్:**

ఇది నూరు శాతం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం.

- అయోడిన్ లోపం వల్ల మానసిక వైకల్యంతో పాటు మెదడుదెబ్బతింటుంది. వీటిని సరైన చికిత్స ద్వారా నివారించవచ్చు.
- గర్భిణీ స్త్రీలలో అయోడిన్ లోపం వల్లపుట్టే పిల్లలకులోపాలు ఏర్పడవచ్చు.
- అయోడిన్‌లోపం వల్ల పిల్లల్లో పెరుగుదల స్తంభించిపోతుంది. చురుకుదనం లోపిస్తుంది. మానసిక వైకల్యం ఏర్పడుతుంది. వినికిడి, భాషణలకు సంబంధించిన లోపాలు సంభవిస్తాయి.

కణుతులు, అయోడిన్ లోపం వల్లతలెత్తే పరిణామాలు, వాటి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం, అయోడిన్ కలిగిన ఉప్పును వాడే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకురావడం, అయోడిన్ లోపం వల్ల సంభవిస్తున్న వ్యాధుల పరిమాణాన్ని మదింపుచేసేందుకు సర్వేలు నిర్వహించడం మొదలైనవి ఈ కార్యక్రమ లక్ష్యాలు.

2007 ఏప్రిల్‌లో దేశ వ్యాప్తంగా 50,000 సాల్ట్ టెస్టింగ్ కిట్లను అందజేశారు. 2007 అక్టోబర్ వరకు 94,727 ఉప్పు నమూనాలను పరీక్షించి, వాటిలో 49,135 నమూనాలలో ప్రమాణాల మేరకు అయోడిన్ ఉందని నిర్ధారించారు.

## పాఠశాల ఆరోగ్య కార్యక్రమం :

ఆంధ్రప్రదేశ్ పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని 1985లో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు

- పాఠశాలకువెళ్లే విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ
- వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి, నివారించడం
- పాఠశాల అధ్యాపకులతో విద్యార్థులతో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం.
- మూడు మాసాలకు ప్రథమ చికిత్స, ట్రీట్‌మెంట్ అందివ్వడం

**టుబాకో రిలేటెడ్ డిసీజెస్ అండ్ కంట్రోల్ (పొగాకు సంబంధిత వ్యాధుల నియంత్రణ)**

పొగాకు, పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల అనేక రకాల క్యాన్సర్లు, హృద్రోగాలు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి. పొగాకువాడకాన్ని నివారించడానికి, నియంత్రణకుప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరం.

పొగతాగడం నిషేధం, ఆరోగ్యసంరక్షణ చట్టం కింద ఆంధ్రప్రదేశ్ నోటిఫికేషన్లు జారీ చేసింది.

**డయాబెటిక్ కేర్ అండ్ కంట్రోల్ ప్రోగ్రాం :**

దిగువన పేర్కొన లక్ష్యాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డయాబెటిక్ కేర్ & కంట్రోల్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది.

ఎ. కమ్యూనిటీలో డయాబెటిక్ వ్యాధిని త్వరగా గుర్తించడం

బి. అన్ని ప్రాథమిక కేంద్రాలలో నెలకు ఒకసారి ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహించడం.

సి. డయాబెటిస్ & దాని పర్యవసానాలపై అవగాహన కల్పించడం

డి. ప్రజలు సమయానుసారంగా డయాబెటిక్ పరీక్షలు నిర్వహించుకునే విధంగా చైతన్య పరచడం

ఇ. పాజిటివ్ కేసులకు చికిత్స అందజేయడం,

## దోమకాటు ద్వారా సంభవించే వ్యాధులు :

1958లో జాతీయ మలేరియా నియంత్రణ కార్యక్రమం ప్రారంభించే వరకు దేశంలో ఈ వ్యాధి పెద్ద మహమ్మారిలా ఉండేది. ఏటా 170 లక్షల మంది ప్రజలు ఈ వ్యాధి బారిన పడేవారు. వారిలో 8 లక్షల మంది మరణించేవారు. ఈ కార్యక్రమం క్రింద 1977 వరకు యేటా 2 లక్షల మంది వరకు చికిత్స అందించేవారు. 1997లో ప్రపంచబ్యాంకు ఆర్థిక సహాయంతో 10 జిల్లాల్లోని గిరిజన ప్రాంతాలకోసం మలేరియా నియంత్రణ ప్రాజెక్టును ప్రారంభించారు. రాష్ట్రంలోని 105 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గిరిజన ప్రాంతాలలో మలేరియా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించి, ఈ ప్రాజెక్టును 105 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విస్తరించారు. ఈ కార్యక్రమాన్ని 2004లో నేషనల్ వెక్టార్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్‌గా మార్చారు. ఈ కార్యక్రమం క్రింద మలేరియా, జపనీస్ ఎన్సెఫిలిటిస్, అనుమానిత వైరల్ ఎన్సెఫిలిటిస్, ఫైలేరియా, డెంగ్యూ, కాలాఅజార్ వంటి వ్యాధులకు చికిత్స జరుపుతారు. దోమకాటు వల్లసంభవించే మరణాలను నివారించడం, వ్యాధులను కుదించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు.

**వెక్టార్ బోర్న్ డిసీజెస్**

| వ్యాధులు | 2008 | | 2009 | |
|---|---|---|---|---|
| | కేసులు | మరణాలు | కేసులు | మరణాలు |
| మలేరియా | 26,424 | 0 | 23,369 | 3 |
| డెంగ్యూ | 313 | 2 | 1,190 | 11 |
| చికెన్‌గున్యా | 5 | 0 | 117 | 0 |
| జపనీస్ ఎన్సిఫలిటీస్ | 16 | 0 | 34 | 0 |

మూలం : ఆరోగ్యశాఖ

## క్షయ నియంత్రణ కార్యక్రమం :

సవరించిన జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం (ఆర్ఎన్టిసిపి)ను డిఎఫ్ఐడి సహాయంతో 1995లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 2005 నవంబర్ నుండి జిఎఫ్ఎటిఎం సహాయం అందిస్తోంది.

ఈ కార్యక్రమాన్ని మొట్టమొదట 1995-96లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 2005 నవంబర్నుండి జిఎఫ్ఎటిఎం సహాయం అందిస్తోంది.

ఈ కార్యక్రమాన్ని మొట్టమొదట 1995-96లో హైదరాబాద్, మెదక్ జిల్లాల్లో ప్రారంభించారు. దశల వారీగా 2004 ఫిబ్రవరి కల్లా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 177 టిబి యూనిట్లు, 918 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపి కేంద్రాలు, 80,000 డాట్ (డైరెక్ట్లీ అబ్జర్వ్డ్ ట్రీట్మెంట్) కేంద్రాలు ఉన్నాయి.

## రాష్ట్ర ఆరోగ్య విద్య బ్యూరో:

రాష్ట్ర ఆరోగ్య విద్య బ్యూరో (ఎస్హెచ్ఇబి) క్రింద విభాగాలతో పని చేస్తోంది.

1. పరిపాలన విభాగం
2. శిక్షణ
3. విద్యార్థి ఆరోగ్య విద్య
4. మీడియా
5. ఎడ్యుకేషనల్
6. ఫీల్డ్ స్టడ్ & డిమాన్స్ట్రేషన్ సెంటర్
7. రాష్ట్ర హెల్త్ మ్యూజియం

# ఎయిడ్స్ నియంత్రణ

హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీని 1998లో రిజిష్టర్ చేశారు. హెచ్ఐవి/ఎయిడ్స్ (హ్యూమన్ ఇమ్యూనో డెఫిసియన్సీ వైరస్/ఎక్వైర్డ్ ఇమ్యూనో డెఫిసియెన్సీ సిండ్రోమ్) దేశానికి అదేవిధంగా ఆంధ్రప్రదేశ్కు పెద్ద ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఎయిడ్స్ అధికంగా ప్రబలుతున్న ఆరు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. మిగతా రాష్ట్రాలు తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, మణిపూర్, నాగాలాండ్. ఎయిడ్స్ దాదాపు 93.49 శాతం మందికి లైంగిక పరమైన సంబంధాల ద్వారానే ప్రబలుతోంది. ఎయిడ్స్ ప్రబలిన వారిలో 92 శాతం మంది 15-49 సంవత్సరాల వయసు మధ్యవారే కావడం గమనార్హం.

## ఎయిడ్స్ నియంత్రణ విధానాలు :

జాతీయ ఎయిడ్స్కంట్రోల్ ప్రోగ్రామ్-2 (ఎన్ఎసిపి-2) ప్రాజెక్టును 1999-2004 సంవత్సరాల మధ్య అమలుచేసేందుకు చేపట్టారు. 2006-07 వరకు విస్తరించారు. అమలు కాలంలో ఈ ప్రాజెక్టు సాధించిన ప్రగతి

1. హెచ్ఐవి ప్రాబల్య రేటును ఆంధ్రప్రదేశ్లో మూడు శాతానికి కంటే తక్కువకు తీసుకొచ్చారు.
2. రక్తం ద్వారా హెచ్ఐవి ఒకరి నుండి మరొకరికి బదిలీ అయ్యే రేటును 1 శాతం కంటే తక్కువకు తీసుకొచ్చారు.
3. పునరుత్పత్తి వయస్సులో ఉన్న యువత, ఇతరులలో అవగాహనా స్థాయిని 90 శాతానికి పెంచారు.
4. సెక్స్వర్కర్లలో కండోమ్ వినియోగాన్ని 90 శాతానికి పెంచారు.

జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ -3ను 2007 జూలై 6న ప్రారంభించారు. ఈ ప్రాజెక్టును 2007 నుండి 2012 వరకు అమలు చేస్తారు. 2012 నాటికి నూతనంగా ఈ వ్యాధి సోకే వారి సంఖ్యను 60 శాతం తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించారు.

## ఇన్ఫర్మేషన్ఎడ్యుకేషన్ & కమ్యూనికేషన్ (ఐఇసి):

ప్రజలలో ఎయిడ్స్ పట్ల ఉన్న అవగాహనను వారిప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, వ్యాధికి, వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి 'బి బోల్డ్' అనే అధునాతన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా కుటుంబ సభ్యులు, వైద్యులు, ఉపాధ్యాయులు, యువకులలో వ్యాధిని కనిష్ట స్థాయికి తీసుకు రావలసిన అవసరాన్ని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ప్రవర్తించవలసిన తీరు పట్ల అవగాహన కలిగిస్తారు.

హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వారిలో కేవలం 13 శాతం మంది మాత్రమే తమకు హెచ్ఐవి పాజిటివ్ఉన్నట్లు అవగాహన కలిగి ఉన్నారు. సాధారణంగా వారానికి 10,000 మంది మాత్రమే ఎయిడ్స్ పరీక్ష చేయించుకునే వారు కాగా 'బిబోల్డ్' కార్యక్రమం ప్రారంభించిన 2006 నుండి 2008లోపు ఒక మిలియన్ మందికి పైగా ప్రజలు పరీక్ష చేయించుకోవడానికి ముందుకు రావడం గమనార్హం.

**ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ & టెస్టింగ్ సెంటర్స్ (ఐసిటిసిలు) :**

వాలంటరీ కౌన్సిలింగ్ & టెస్టింగ్ సెంటర్లను ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ & టెస్టింగ్ సెంటర్లుగా మార్చారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 677 ఐసిటిసిలు పని చేస్తున్నాయి.

**మీ నేస్తం :**

మీ నేస్తం కార్యక్రమం ద్వారా 677 ఐసిటిసిలు, 95 సిసిలు, 30 ఏఆర్‌టిలు పనిచేస్తున్నాయి.

## మహిళాభివృద్ధి & శిశుసంక్షేమం :

మహిళలు, శిశువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రభుత్వ శాఖ ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. మహిళా సంక్షేమ శాఖను 1952లో మద్రాసు రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. అనంతరం ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత 1953లో ఇటువంటి శాఖనే ఏర్పాటు చేశారు. 1958లో మహిళా సంక్షేమ సేవలను తెలంగాణా జిల్లాలతోపాటురాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించారు. మహిళా సంక్షేమ శాఖ అసలు పేరును 1973లో మహిళా మరియు శిశుసంక్షేమ శాఖగా మార్చారు. మహిళలు మరియు పిల్లలపై అభివృద్ధిపై కేంద్రీకరించి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆ విధంగా 1989లో ఈ శాఖ పేరును మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖగా మార్చారు. ఈ శాఖ మొదట్లో కమ్యూనిటి డెవలప్‌మెంట్ వర్కర్ల ద్వారా మహిళల సమస్యలపై సంక్షేమ దృక్పథంతో కార్యక్రమాలు చేపట్టింది. మొదట్లో మహిళా మండళ్లు, జిల్లాషెల్టర్లు, ఆఫ్టర్‌కేర్ హోమ్స్ వంటి కార్యక్రమాలకే పరిమితమైన ఈ శాఖ అనంతరం గ్రామీణ మహిళల సమస్యలపై దృష్టి కేంద్రీకరించింది.

మహిళాభివృద్ధి & శిశుసంక్షేమ శాఖ బహుముఖ కార్యక్రమాలను ప్రధానంగా రెండు కేటగిరీలుగా విభజించవచ్చు. 1. ఐసిడిఎస్ కార్యక్రమ అమలు, 2. మహిళా, శిశుసంక్షేమ సంస్థల నిర్వహణ

**ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) ప్రాజెక్ట్:**

ఇది నూరు శాతం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం. మన రాష్ట్రంలోని 23 జిల్లాల్లో 73,944 అంగన్‌వాడీ కేంద్రాలతో 385 ఐసిడిఎస్ ప్రాజెక్టులు పని చేస్తున్నాయి. వీటి ద్వారా 1.పౌష్టికాహారం అందజేయడం, 2.ఇమ్యూనైజేషన్, 3.ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్, 4. ఆరోగ్య పరీక్షలు, 5. రిఫరల్ సేవలు, 6. ఆరోగ్య & పౌష్టికాహార విద్య తదితర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

## బాలికా - శిశు సంరక్షణ పథకం:

ఈ కార్యక్రమాన్ని 2005 మార్చిలో ప్రారంభించారు

- ప్రభుత్వం నుండి ప్రత్యక్ష పెట్టుబడులతో బాలికా శిశువుల పట్ల ఉన్న పక్షపాతాన్ని తొలగించడం
- బాలికలు 18 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహం చేసుకునే విధంగా ప్రోత్సహించడం
- బాలికల్లో డ్రాపౌట్ల రేటును తగ్గించడం.
- ఇద్దరు బాలికలు కలిగిన తల్లిదండ్రులను కుటుంబనియంత్రణ పాటించే విధంగా ప్రోత్సహించడం.
- బాలికా - శిశువుల సామాజిక, ఆర్థికసాధికారతకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడం
- బాలికలకు వ్యతిరేకమైన సాంస్కృతిక దృక్పథాలను,చర్యలను తొలగించడం
- బాలికా శిశువుహక్కుల పరిరక్షణ
- విద్యలో బాలికల పట్ల వివక్షను తొలగించి నైపుణ్యాలు పెంపొందించే, శిక్షణనిచ్చే కార్యక్రమాలు చేపట్టడం.
- ఆరోగ్య, పౌష్టికాహారాలలో బాలిక పట్ల వివక్షను తొలగించడం
- బాలికల హోదాను పెంచడంలో కుటుంబ పాత్రను బలోపేతం చేయడం
- ఈ పథకం క్రింద ఒక బాలికకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్న పక్షంలో ఆ బాలికకు 20 సంవత్సరాలు పూర్తయి తరువాత ప్రభుత్వం రూ. లక్ష అందజేస్తుంది.
- ఇద్దరు బాలికలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్న పక్షంలో ఒక్కొక్క బాలికకు 20 సంవత్సరాల తరువాత రూ.30,000 చొప్పున అందజేస్తారు.

## బాలికా సమృద్ధి యోజన :

ఇది కేంద్రప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం. 1997 ఆగస్టు 15 తరువాత జన్మించిన బాలికా శిశువులకు పోస్ట్ బర్త్‌గ్రాంట్‌గా రూ. 500.00 ఇస్తారు. స్కాలర్‌షిప్‌ల ద్వారా బాలికల విద్యను ప్రోత్సహించడం. నేషనల్ (న్యూట్రిషన్) ప్రోగ్రామ్ ఫర్ అడోలెసెంట్ గర్ల్స్ ఆరోగ్యం, పౌష్టికాహారం, సామాజిక సాధికారతల ప్రత్యేక ప్యాకేజీతో ఈ పథకాన్ని 2007-08లో 4.39 లక్షల మందికి వర్తింపజేయాలని నిర్ణయించారు.

## స్వయం సిద్ధ :

ఇందిరా మహిళా యోజన (ఐఎంవై) స్థానంలో ఇంటిగ్రేటెడ్ వుమెన్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాం పేరుతో కేంద్రప్రభుత్వం సమగ్ర, సమీకృత ప్రాజెక్టును స్వయం సిద్ధ పేరుతో ప్రారంభించింది. మహిళల స్వయం సమృద్ధిని పెంపొందించడం, వైవాహిక, సామాజిక, రాజకీయ తదితర అంశాలలో మహిళా సాధికారతను సాధించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో 38 ప్రాజెక్టులకు అనుమతించింది.

## గృహ హింస చట్టం 2005 :

గృహహింస నుండి మహిళలకు రక్షణకల్పించే చట్టం - 2005-2006 అక్టోబర్ 25 నుండి దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఈ చట్టం సమర్థవంతంగా పరిరక్షిస్తుంది. ఈ చట్టం కింద 2007-08లో 2150 కేసులు నమోదయ్యాయి.

# వికలాంగుల సంక్షేమం

- వికలాంగులకు స్వతంత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ కార్పొరేషన్ 1981లో ఏర్పాటు చేశారు.
- స్వతంత్ర వికలాంగ సంక్షేమ శాఖను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ శాఖ 1983లో ఏర్పాటైంది.
- ఒక స్వతంత్ర మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్. ప్రత్యేక వికలాంగ సంక్షేమ మంత్రిత్వశాఖను 1994లో ఏర్పాటు చేశారు. 2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో వికలాంగ జనాభా 13,64,991.

## వికలాంగ పునరావాసానికి సంబంధించిన చట్టాలు :

- వికలాంగుల (సమానావకాశాలు, హక్కుల పరిరక్షణ, పూర్తి భాగస్వామ్య) చట్టం 1995
- నేషనల్ ట్రస్ట్ ఫర్ అటిజమ్,సెరెబ్రల్ పాల్సి, మెంటల్ రిటార్డేషన్ అండ్ మల్టిపుల్ డిజబిలిటీస్ యాక్ట్, 1999
- ది రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1992
- మెంటల్ హెల్త్ యాక్ట్, 1987

2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని వికలాంగుల సంఖ్యను టేబుల్ 8.6లో చూడవచ్చు.

**టేబుల్ 8.6**

**రాష్ట్రంలో వికలాంగుల సంఖ్య**

| జనాభా | లక్షల్లో | శాతం |
|---|---|---|
| అంధత్వం కలిగినవారు | 5.82 | 42.60 |
| మానసిక వికలాంగులు | 1.55 | 11.37 |
| అంగవైకల్యం కలిగిన వారు | 4.16 | 30.47 |
| మూగవారు | 1.39 | 10.18 |
| బధిరులు | 0.73 | 5.38 |
| మొత్తం | 13.65 | 100 |

**మూలం : వికలాంగుల సంక్షేమ శాఖ**

## ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్, హైదరాబాద్ :

వికలాంగుల పునరావాసానికి ఈ కార్పొరేషన్ కింద దిగువన పేర్కొన్న చర్యలు చేపడతారు.

1. ప్రొస్థెటిక్ ఎయిడ్స్, మొబిలిటి ఎయిడ్స్ సరఫరా చేయడం
2. వ్యక్తులకు, సంస్థలకు విద్యాపరికరాలు అందజేయడం
3. సాంకేతిక, సాంకేతికర, గ్రామీణ వాణిజ్య రంగాలలో శిక్షణ ఇవ్వడం
4. ఉత్పత్తులకు మార్కెటింగ్ హామీతో ఉపాధి కల్పన ఉత్పత్తిని నిర్వహించడం
5. స్వయం ఉపాధి పథకాల పట్ల ఆసక్తి చూపే వారికి మార్జిన్ మనీ రుణాలు మంజూరు చేయడం

# వెనుకబడిన తరగతుల సంక్షేమం

రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకుసంబంధించిన 135 కమ్యూనిటీలు ఉన్నాయి. వీరు పశువుల, గొర్రెల పెంపకం, గీతవృత్తి, మట్టిపనులు, చేపలు పట్టడం, నేత, స్వర్ణకారు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగం, క్షౌర, దర్జీ, డైయింగ్, లాండ్రీ, గానుగ తదితర వృత్తులను నిర్వహిస్తున్నారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయాల కల్పనకు రాష్ట్రంలో 1,422 ప్రభుత్వ బిసి హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో 1,102 హాస్టళ్లు బాలురకు, 320 హాస్టళ్లు బాలికలకు, 14 హాస్టళ్లు సంచార తెగల వారికి ఉన్నాయి. వీటి ద్వారా 1,73,086 మంది వసతి పొందుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ కింద రాష్ట్రంలో 44 బిసి రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్వహిస్తున్నారు. వీటిలో 28 బాలురకు కాగా, 16 బాలికలకు కేటాయించారు.

## వెనుకబడిన తరగతుల వారికి ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిళ్లు :

ప్రభుత్వం రాష్ట్రంలో 8 బిసి స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా సివిల్ సర్వీసెస్, ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్, బ్యాంక్ ప్రొబేషనరీ ఆఫీసర్స్, ఎపిపిఎస్సి గ్రూప్ 1,2 డిఎస్సి, జూనియర్ లెక్చరర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్స్ ఆఫ్ పోలీస్,ఎడ్‌సెట్, ఎమ్‌సెట్, పోలీస్ కానిస్టేబుల్స్ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి శిక్షణ ఇస్తారు.

### ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ :

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, చిన్న వ్యాపారాలు, పరిశ్రమ, సేవా, రవాణా రంగాల ద్వారా

వెనుకబడిన తరగతులకు చెందిన లబ్ధిదారుల మార్జిన్ మనీ ప్రోగ్రామ్ ద్వారా రుణ సహాయం అందిస్తారు.

**రాజీవ్ అభ్యుదయ యోజన :**

పట్టణ ప్రాంతాలలోని చేతివృత్తిదారుల సంక్షేమం కోసం ఈ పథకాన్ని 2005-06లో ప్రారంభించారు.

**నేషనల్ బాక్‌వార్డ్ క్లాసెస్ ఫైనాన్స్ & డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌బిసిఎఫ్‌డిసి):**

భారత ప్రభుత్వ సామాజిక న్యాయ & సాధికారత మంత్రత్వ శాఖ పరిధిలో ఇది అత్యున్నత కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ బి.సి. సహకారార్థిక సంస్థ ద్వారా రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల వారికి ఆర్థికసహకారం అందిస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ రజక సహకార సంఘాల సమాఖ్య :**

రాష్ట్రంలోని రజకుల ఆర్థికాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ వాషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్‌ను 1982లో ఏర్పాటు చేశారు. ఈ ఫెడరేషన్ కింద దోభీఘాట్ల నిర్మాణం, మధ్యకాలిక రుణాలు వంటి పథకాలను చేపడతారు. 2009-10లో 25 నూతన దోభీఘట్ల నిర్మాణానికి రూ.50లక్షలు కేటాయించారు.

**ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సహకార సంఘాల సమాఖ్య:**

ఈ ఫెడరేషన్‌ను 1989లో ఏర్పాటు చేశారు. ఈ సమాఖ్య ద్వారా మధ్యకాలిక రుణాల మంజూరు, సంగీత పాఠశాలలనిర్వహణ, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల నిర్వహణ తదితర కార్యకలాపాలు నిర్వహిస్తారు.

## సామాజిక సంక్షేమం

దేశంలో షెడ్యూల్డు కులాల జనాభా 1991లో 105.92 లక్షలు ఉండగా 2001లో 123.39 లక్షలకు పెరిగింది. దేశం మొత్తం జనాభాలో షెడ్యూల్డు కులాల జనాభా 16.5 శాతం. 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డు కులాల జనాభా 16.19 శాతం. ఇందులో 82 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. రాష్ట్ర సగటు లైంగిక నిష్పత్తి 978 కాగా, షెడ్యూల్డు కులాల్లో 981గా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే షెడ్యూల్డు కులాల జనాభా 1961లో 88.9 శాతం ఉండగా,2001 నాటికి 82.8 శాతానికి పడిపోయింది. షెడ్యూల్డు కులాల్లో అక్షరాస్యత 53.52 శాతం.

షెడ్యూల్డు కులాల ప్రజల విద్యాభివృద్ధి, సామాజిక, ఆర్థికాభివృద్ధి, సంక్షేమం, పరిరక్షణ మొదలగునవి సామాజిక సంక్షేమ శాఖ ప్రధాన లక్ష్యాలు.

**విద్యాకార్యక్రమాలు :**

ఎస్‌సి విద్యార్థుల కోసం రాష్ట్రంలో 2,358 వసతి గృహాలను నిర్వహిస్తున్నారు. ఇందులో 1,691 బాలురకోసం, 667 బాలికలకోసం నిర్వహిస్తున్నారు.

**ఆనంద నిలయాలు :**

ప్రస్తుతం రాష్ట్రంలో 79 ఆనంద నిలయాలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో 50 శాతం సీట్లను అనాథల కోసం, మిగతా 50 శాతం సీట్లను పారిశుధ్య పనివారల పిల్లల కోసం కేటాయిస్తారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లాగే ఆనంద నిలయాలలో అన్ని వసతులు కల్పిస్తారు. ఆనంద నిలయాల వివరాలను టేబుల్ 8.7లో చూడవచ్చు.

టేబుల్ 8.7

**రాష్ట్రంలోని ఆంనద నిలయాల వివరాలు**

| సంవత్సరం | సంస్థలు | బాలురు | బాలికలు | మొత్తం |
|---|---|---|---|---|
| 1970-80 | 40 | 380 | - | 380 |
| 2002-03 | 79 | 3664 | 2521 | 6185 |
| 2003-04 | 79 | 3600 | 2992 | 6592 |
| 2004-05 | 79 | 3592 | 3393 | 6985 |
| 2005-06 | 79 | 4061 | 31.89 | 7250 |
| 2006-07 | 79 | 3475 | 3180 | 6655 |
| 2007-08 | 79 | 3709 | 3236 | 6945 |
| 2008-09 | 79 | 4100 | 3263 | 7363 |
| 2009-10 | 79 | 3962 | 3275 | 7237 |

మూలం : సాంఘిక సంక్షేమ శాఖ

**కాలేజి హాస్టళ్లు:**

ప్రస్తుతం రాష్ట్రంలో 152 షెడ్యూల్డు కులాల హాస్టళ్లు నిర్వహిస్తున్నారు. ఇందులో 71 బాలురకు, 81 బాలికలకు కేటాయించారు.

**ఇళ్ల స్థలాల పంపిణీ:**

వార్షికాదాయం రూ. 11,000లోపు ఉన్న బలహీన వర్గాల వారికి ఉచితంగా ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారు. మాగాణి ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి మూడు సెంట్లు, మెట్ట ప్రాంతాలలో 5 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 60 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తారు. ఇళ్ల స్థలాల కేటాయింపులో షెడ్యూల్డు కులాల వారికి 40 శాతం,షెడ్యూల్డు తెగల వారికి 10 శాతం, వెనుకబడిన తరగతుల వారికి 30 శాతం, మైనారిటీలకు 10శాతం, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 10 శాతం ప్రాధాన్యత ఇస్తారు.

ఇందిరమ్మ కార్యక్రమం కింద 2009-10లో రూ. 60 కోట్లు కేటాయించారు. 4,09,433 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందిరమ్మ రెండవ దశ కింద 2009-10లో 4,66,681 ఇళ్ల స్థలాలు పంపిణీచేశారు.

### ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్:

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను 1974లో ఏర్పాటు చేశారు. 2008-09లో 2,54,357 మంది ఎస్‌సి లబ్ధిదారులకు రూ. 376.57 కోట్ల మేర రుణాలు అందజేశారు. 2009-10లో రూ. 129.07 కోట్లు కేటాయించారు.

## గిరిజన సంక్షేమం

విద్య, ఆర్థికాభివృద్ధి, ఇతర కార్యక్రమాలలో గిరిజనులకు సహకారం అందించే ఉద్దేశంతో 1962లో గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. గిరిజనలు జీవితాలలోని భిన్న కోణాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు 1963లోట్రైబల్ కల్చర్, రీసెర్చ్ & ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టిసిఆర్ & టిఐ)ను ఏర్పాటు చేశారు. ఐదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో గిరిజనుల సమస్యలను సమగ్రంగా చర్చించిన తరువాత గిరిజనుల ఉప ప్రణాళిక అనే వ్యూహం వెలుగులోకి వచ్చింది. దీని అమలు కోసం ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీస్ (ఐటిడిఎ)లను ఏర్పాటుచేశారు. 6వ పంచవర్ష ప్రణాళికా కాలంలో గిరిజనులు కేంద్రీకృతమై ఉన్న చిన్ని చిన్న ప్రాంతాల అభివృద్ధికి మోడిఫైడ్ ఏరియా డెవలప్‌మెంట్ అప్రోచ్ (మాడా)ను చేపట్టారు.ప్రస్తుతం రాష్ట్రంలో 41 మాడా పాకెట్లు, 17 క్లస్టర్లు ఉన్నాయి. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ కార్యక్రమాలను డిస్పెర్స్డ్ ట్రైబల్ గ్రూప్స్ (డిటిజి) లకు కూడా విస్తరించారు.

మొట్టమొదటి సారిగా 2004లో ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాలకు 82 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరుచేశారు. రాష్ట్రంలో అన్ని గిరిజన ఆవాస ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నారు.

2001 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని గిరిజనుల సంఖ్య 50.24 లక్షలు. వీరు రాష్ట్ర జనాభాలో 6.59 శాతం ఉంటారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 5,938 గ్రామాల్లో 31,485.34 చ.కిమీలు మేర షెడ్యూల్డు ప్రాంతం విస్తరించి ఉంది. ఇది రాష్ట్ర వైశాల్యంలో 11 శాతం వరకు ఉంటుంది. రాష్ట్రంలో మొత్తం 35 షెడ్యూల్డు తెగల కమ్యూనిటీలు ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం 50.24 లక్షల గిరిజన జనాభాలో 30.47 లక్షల మంది గిరిజనులు పైన పేర్కొన్న 9 జిల్లాల్లోని షెడ్యూల్డు ప్రాంతాలల నివసిస్తుండగా, మిగతా 19.77 లక్షల మంది గిరిజనులు ఇతర జిల్లాల్లో నివసిస్తున్నారు.

2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత 60.5 శాతం కాగా, గిరిజనుల అక్షరాస్యత శాతం 37.04శాతం మాత్రమే. అందువల్ల గిరిజన సామాజిక, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రధానంగా విద్య, ఆరోగ్యం పథకాలపై కేంద్రీకరిస్తోంది.

### గిరిజన సహకార సంస్థ (జిసిసి):

అటవీ ఉత్పత్తుల కొనుగోలులో ప్రయివేటు వ్యాపారుల దోపిడీని నివారించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలోని గిరిజన సహకారం సంస్థ లిమిటెడ్ 38 అటవీ ఉత్పత్తులను ఏకస్వామ్య హక్కులతో కొనుగోలు చేస్తోంది.

### ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్):

ఆర్థికాభివృద్ధి కార్యక్రమాల కోసం గిరిజనుల వ్యవస్థాగత ఆర్థికసహాయం పొందదానికి అవసరమైన మార్జిన్‌మనీని ట్రైకార్ అందజేస్తుంది.

### ట్రిప్కో :

గిరిజన ప్రాంతాలలోని మిని హైడల్ పవర్ ప్రాజెక్టుల స్థాపనకు, ఇతర సాంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టులైన సోలార్, బయోమాస్ మొదలగు వాటి ఏర్పాటుకు ప్రభుత్వం ట్రైబల్ పవర్ కంపెనీ (ట్రిప్కో)ను ప్రోత్సహిస్తోంది. ఈ ప్రాజెక్టులను స్థానిక గిరిజనులే నిర్వహిస్తారు.

### ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ మైనింగ్ (ప్రైవేట్) లిమిటెడ్ (ట్రిమ్కో) :

కంపెనీల చట్టం 1956 కింద ట్రైబల్ మైనింగ్ లిమిటెడ్‌ను 2001లో ఏర్పాటు చేశారు. జాయింట్ వెంచర్ కంపెనీ అయిన ఇందులో ఎపి ట్రైకార్ 74 శాతం, ఎపిఎండిసి 26 శాతం వాటా కలిగి ఉన్నాయి. ట్రైబల్ మైనింగ్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు ద్వారా గిరిజన ప్రాంతాలలో మైనింగ్ నిర్వహించి గిరిజనులకు ప్రయోజనం చేకూర్చడమే ఈ కంపెనీ ప్రధాన ఉద్దేశం.

### డా.వైఎస్. రాజశేఖర రెడ్డి స్టడీ సర్కిల్ ఫర్ ఎస్.టి. :

2009 సెప్టెంబర్‌లో ప్రభుత్వం స్టడీ సర్కిల్ కమ్ ఫ్రీ ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. దీనిలో 100 సీట్లు ఉండగా 75మందితో ప్రారంభించబడింది.

### మైనారిటీల సంక్షేమం :

రెవెన్యూ సాధారణ పరిపాలన, ఉపాధి, యువజన సేవలు, విద్య తదితర శాఖల్లోని మైనారిటీలకు సంబంధించిన అంశాలను ఒకచోట చేర్చి 1993 మార్చిలో మైనారిటీల సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. 2001 జనాభా లెక్కలప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని మైనారిటీల జనాభా 82 లక్షలు. రాష్ట్రంలోని మొత్తం జనాభాలో వీరి వాటా 11 శాతం ఉంటుంది. మైనారిటీల జనాభాలో అత్యధిక శాతం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వీరిలో దారిద్ర్యరేఖకుదిగువనున్న వారి సంఖ్యకూడా అధికంగానే ఉంటుంది. వీరిలో మహిళలు సామాజికంగా, ఆర్థికంగానే కాకుండా విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నారు. మైనారిటీల ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు, అభివృద్ధికి దిగువ అంశాలపై ప్రభుత్వం కృషి చేస్తోంది.

1. ఆర్థికాభివృద్ధి
2. మహిళాభివృద్ధి
3., విద్యాభివృద్ధి
4. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి
5. ఉర్దూ భాషాభివృద్ధి, పరిరక్షణ
6. సామాజిక, సాంస్కృతికాభివృద్ధి
7. వివక్షను తొలగించడం

### ఉర్దూ అకాడమీ:

ఉర్దూ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 1975లో ఉర్దూ అకాడమీని ఏర్పాటు చేసింది.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల కమిషన్:

- ☞ ఈ కమిషన్‌ను రాష్ట్రప్రభుత్వం 1979లో ఏర్పాటు చేసింది. అనంతరం 1998లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల కమిషన్ చట్టం 1998లో తెచ్చారు.
- ☞ రాష్ట్రంలో మౌలానా ఆజాద్‌ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేశారు.
- ☞ ఉర్దూను 13 జిల్లాల్లో అధికార భాషగా గుర్తించారు.
- ☞ మైనారిటీల విద్యార్థుల కోసం రాష్ట్రంలో మూడు ఐటిఐలను ఏర్పాటు చేశారు.
- ☞ 12 జిల్లాల్లో జిల్లా మైనారిటీల సంక్షేమాధికారులను నియమించారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఫైనాన్స్ కమిషన్ :

ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధమతస్తులు, పార్శీలు తదితర మైనారిటీలలోని బలహీనవర్గాల అభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేసేందుకు జాతీయస్థాయిలో నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేసినట్లు రాష్ట్రంలోని వివిధ పథకాల అమలుకు కంపెనీ చట్టం 1956 కింద 1985లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ :

దిగువన పేర్కొన్న పథకాల అమలుకు రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ అందజేస్తుంది.

1. వక్ఫ్ సంస్థల నిర్మాణం, రిపెయిర్,నిర్వహణ,సంరక్షణ
2. వక్ఫ్ భూములపై షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి రివాల్వింగ్ ఫండ్
3. వక్ఫ్ ఆస్తుల అభివృద్ధికి ఎపి రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ రివాల్వింగ్ ఫండ్‌గా గ్రాంట్ ఇన్ ఎయిడ్
4. విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు సహకారం

## యువజన సేవలు

మారుతున్న యువజనుల కోర్కెలకు, అవసరాలకు అనుగుణంగా యువజన శాఖ యువజన సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తోంది. ఇందులో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి,ఉపాధి కల్పనకు అవసరమైన శిక్షణ వంటివి ఈ సంక్షేమ కార్యక్రమాల్లో ఉంటాయి. స్వయం ఉపాధి, శిక్షణా కార్యక్రమాలకు తోడు యువజన నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు, యూత్ ఎక్చేంజ్ కార్యక్రమాలు, యూత్ ఫెస్టివల్స్, శ్రమదాన కార్యక్రమాలు,ఎయిడ్స్ అవగాహనా క్యాంపెయిన్, సాహిత్యం, కుటుంబ నియంత్రణ వంటి యువజన సాధికార కార్యక్రమాలను యువజన శాఖ నిర్వహిస్తోంది.

### స్వయం ఉపాధి పథకాలు :

#### రాజీవ్ యువశక్తి కార్యక్రమం :

ఈ కార్యక్రమం కింద పరిశ్రమలు, సేవలు, వ్యాపార రంగాలలో స్వయం ఉపాధియూనిట్లు ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసహాయం అందిస్తారు. ఈ కార్యక్రమం కింద వ్యక్తిగత స్థాయిలో రూ. లక్ష, గ్రూపుస్థాయిలో రూ. మూడు లక్షలు 20 శాతం సబ్సిడీ, 10 శాతం లబ్ధిదారుని వాటా, 70 శాతం బ్యాంకు రుణంగా అందజేస్తారు.

# గృహ నిర్మాణం

జాతీయ గృహనిర్మాణ విధానానికి అనుగుణంగా అందరికీ గృహ వసతి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. 'హౌసింగ్ ఫర్ ఆల్' కింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌హెచ్‌సిఎల్) 2009 సెప్టెంబర్ 30 వరకు 91,73,067 ఇళ్లను నిర్మించింది.

## హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ :

హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని ప్రణాళిక, సమన్వయం, పర్యవేక్షణతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ఆగస్టు 24, 2008న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (గతంలో దీన్ని హుడాగా పిలిచేవారు)ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతం జి.హెచ్.ఎం.సి. ప్రాంతం సహా రంగారెడ్డి, భువనగిరి మున్సిపాలిటీలు, చుట్టూ ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, నల్గొండ, మెదక్, మహబూబ్‌నగర్‌కు చెందిన 54 మండల్లాలోని 849 గ్రామాలతో కలిపి 7,400 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి ఉంది. అమలు చేసిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు దిగువ విధంగా ఉన్నాయి.

### హుస్సేన్ సాగర్ చెరువు, దాని పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు:

జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జె.ఐ.సి.ఎ.) నుంచి తేలికపాటి రుణం రూ.310 కోట్లు సహా మొత్తం ఈ ప్రాజెక్టు వ్యయం రూ.370 కోట్లు)

### పి.వి. నరసింహారావు ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ వే :

శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎక్స్‌ప్రెస్ సదుపాయం కల్పించేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఎలివేటెడ్ ప్రాంత మొత్తం దూరం 11.633 కి.మీ. భూసేకరణ, సదుపాయల బదిలీ, పర్యావరణ యాజమాన్య పథకం, తదితరాలతో కలుపుకొని ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.600 కోట్లు.

సికింద్రాబాద్‌లోని పాత గాంధీ ఆసుపత్రి స్థలంలో బస్ టెర్మినస్, వ్యాపార కేంద్ర నిర్మాణం, అభివృద్ధి దాని సవరించిన అంచనా వ్యయం రూ.600 కోట్లు.

## పట్టణ నీటి సరఫరా పారిశుద్ధ్యం :

పబ్లిక్ హెల్త్ అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ అనే స్వతంత్ర శాఖను 1960 జూన్‌లో స్థాపించారు. రంగారెడ్డి జిల్లాలోని 12 మున్సిపల్ పట్టణాలతో చుట్టి ఉన్న హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగు పారుదల వ్యవస్థ అభివృద్ధి, స్థిరీకరణను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్. అండ్ ఎస్.బి.) నిర్వహిస్తోంది. ప్రజారోగ్యం మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం (పి.హెచ్. అండ్ ఎం.ఇ.) 110 మున్సిపాలిటీలు, 12 మున్సిపల్ కార్పొరేషన్ల ఇంజనీరింగ్ పనుల మొత్తం నియంత్ర చేపడుతోంది. రూ.508.17 కోట్ల వ్యయంలో ప్రస్తుతమున్న నీటి సరఫరా వ్యవస్థకు 365 ఎం.ఎల్‌డి. నీటిని అదనంగా చేర్చుతూ 934 ఎంఎల్‌డి నుండి 1,299 ఎంఎల్‌డికి పెంచనున్నారు. గత 5 సంవత్సరాల్లో పి.హెచ్ అండ్ ఎం.ఇ. కింద 54 పథకాలను చేపట్టడం జరిగింది. దీని ఫలితంగా తాగునీటి సరఫరాను 63 ఎల్.సి.సి.డి. నుండి 85 ఎల్.పి.సి.డి.లకు పెంచడం జరిగింది.

నాన్ మిషన్ పట్టణ స్థానిక సంస్థల్లో (యు.ఎల్.బి.) నీటి సరఫరా రంగం, భూగర్భ డ్రైనేజీ, వరదనీటి కాల్వలు, ఘన వ్యర్థాల యాజమాన్యంలో పట్టణ మౌలిక వసతులు కల్పించేందుకు చిన్న, మధ్య తరహా పట్టణాలకు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం (యు.ఐ.డి.ఎస్.ఎస్.ఎం.టి.) ఉద్దేశించింది. మిషన్ నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి వాటిని మినహాయించి అన్ని యు.ఎల్.బి.లకు ఈ పథకం వర్తిస్తుంది.

## జేఎన్ఎన్‌యుఆర్ఎం :

పట్టణ ప్రాంతాల సమగ్రవృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ డెవలప్‌మెంట్ (జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం.), పట్టణ పేదలకు ప్రాథమిక సేవలు (బి.ఎస్.యు.పి.), సమగ్ర గృహ వసతి మరియు మురికి వాడల అభివృద్ధి కార్యక్రమాలు/పథకాలు (జి.ఒ.ఐ. పథకాన్ని కూడా కలుపుకొని) అమలు జరుగుతున్నాయి. ఈ పథకాల కింద నీటి సరఫరా, సీవరేజ్, గృహ వసతి, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధి, ఘనవ్యర్థాల యాజమాన్యం వంటివి సహా మురికివాడల సమగ్ర అభివృద్ధి వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

## గ్రామీణ నీటి సరఫరా :

గ్రామీణ ప్రజలందరికీ సురక్షితమైన, తాగునీటి సరఫరా, ఫ్లోరైడ్, ఉప్పునీరు, ఇతర కలుషిత జలాలు లభించే ప్రాంతాలకు సురక్షిత తాగునీరు, అన్ని ఆవాస ప్రాంతాలకూ సరైన పారిశుద్ధ్య వసతులు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం మంచినీటి సమస్యను పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ఉంది. ఏప్రిల్ 1, 2009 నాటికి 3,26,506 చేతి పంపులు, 47,839 పి.డబ్ల్యు.ఎస్. పథకాలు, 476 సి.పి.డబ్ల్యు.ఎస్. (ఎస్.ఎస్.పి. స్కీంలు కూడా)లు ఉన్నాయి.

## గ్రామీణాభివృద్ధి

1985 ముందు గ్రామీణాభివృద్ధి శాఖ అటవీ & గ్రామీణాభివృద్ధి శాఖలో భాగంగా ఉండేది. 1985 అక్టోబర్‌లో గ్రామీణాభివృద్ధి విభాగాన్ని సచివాలయం నుండి నూతనంగా ఏర్పరచిన పంచాయతీరాజ్ & గ్రామాణాభివృద్ధి కమిషనరేట్‌కు బదిలీ చేశారు. అనంతరం 1994లో గ్రామీణాభివృద్ధి శాఖను పంచాయతీ రాజ్ శాఖనుండి వేరు చేసి, గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రత్యేక కమిషనర్‌ను నియమించారు. గ్రామీణాభివృద్ధి శాఖలో ప్రధానంగా రెండు విభాగాలు ఉన్నాయి. 1. డిపిఎపి & వెజ్ ఎంప్లాయ్‌మెంట్. 2. స్వయం సహాయక బృందాల విభాగం. గ్రామీణాభివృద్ధి కమిషనరేటును మరలా 2001లో గ్రామీణాభివృద్ధి కమిషనరేటు, మహిళా సాధికారత & స్వయం ఉపాధి కమిషనరేటుగా విభజించారు.

మరలా 2005లో మహిళాసాధికారత & స్వయం ఉపాధి కమిషనరేటును గ్రామీణాభివృద్ధి కమిషనరేటులో విలీనం చేశారు.

రాష్ట్రంలో జల సంరక్షణను ప్రోత్సహించడం, చెట్లను పెంచడం, భూగర, ఉపరితల నీటి వినియోగాన్ని క్రమబద్ధీకరించడం, భూ పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వాటర్, ల్యాండ్ & ట్రీస్ (ఎపి వాల్టా) చట్టం 2002ను రూపొందించింది. ఈ చట్టం 2002 ఏప్రిల్ 19 నుండి అమల్లోకి వచ్చింది. రాష్ట్ర స్థాయిలో, అదేవిధంగా జిల్లా స్థాయిల్లో, మండల స్థాయిల్లో ఎపివాల్టా అధికారులను నియమించారు. ఎపి వాల్టా చట్టం క్రింద గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు.

### డ్రాట్ ప్రోన్ ఏరియా ప్రోగ్రాం (డిపిఎపి/డిడిపి) :

1998-99 వరకు ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 నిధులతో న్విహించాయి. 1999-2000 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు 75:25 నిష్పత్తిలో అమలవుతున్నాయి. భూసారసంరక్షణ, తేమను కాపాడం, నీటిసంరక్షణ కట్టడాలు, అటవీ విస్తీర్ణాన్నీ పెంచడం, పండ్లతోటల పెంపకం తదితరాల కార్యక్రమాలను సమగ్ర మైక్రో వాటర్‌షెడ్ ప్రాతిపదికన అమలు చేయడం ద్వారా కరువు పీడిత ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. 1994-95లో ఈ కార్యక్రమాన్ని 8 జిల్లాల్లోని 69 బ్లాకుల్లో అమలు చేయగా, 1995-96లో 11 జిల్లాల్లోని 94 బ్లాకులు విస్తరించారు. అనంతపురం జిల్లాల్లోని 16 బ్లాకులను డెజర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద అభివృద్ధి చేస్తున్నారు. డిపిఎపి కింద 12 జిల్లాల్లోని 110 బ్లాకుల్లో 26.48 లక్షల ఎకరాల పరిధిలో 5,296 వాటర్ షెడ్లనుచేపట్టారు.

**వాటర్ షెడ్‌ల ప్రగతి**

| పథకం | మంజూరయినవి | పూర్తయినవి | అమలవుతున్నవి |
|---|---|---|---|
| డిపిఎపి | 4,242 | 1,608 | 2,634 |
| డిడిపి | 1,054 | 206 | 848 |
| ఐడబ్ల్యుడిపి | 1,499 | 421 | 1,078 |
| ఇతరాలు (ఐపిఆర్ఎల్‌పి, ఏపిహెచ్ఎం) | 2,506 | 2,506 | – |
| మొత్తం | 9,301 | 4,741 | 4,560 |

### ఇంటిగ్రేటెడ్ వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ (ఐడబ్ల్యుడిపి) :

నూరు శాతం కేంద్రప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఇంటిగ్రేటెడ్ వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ (ఐడబ్ల్యుడిపి) ప్రాజెక్టును 1992 నుండి చేపట్టారు. సిహెచ్. హనుమంతరావు రూపొందించిన మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న మెట్ట భూమి అభివృద్ధి కార్యక్రమం అమల్లో భారీ మార్పులు వచ్చాయి. ఐడబ్ల్యుడిపిని డిపిఎపి అమలవుతున్న జిల్లాల్లోని నాన్ డిపిఎపి బ్లాకుల్లో, నాన్ డిపిఎపి జిల్లాల్లో అమలుచేస్తారు. 2003-04లో వాటర్‌షెడ్లలో అమలు చేయడానికి హరియాలి పేరుతో భారత ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను రూపొందించింది.

### ఇందిర ప్రభ :

#### సమగ్ర భూ అభివృద్ధి ప్రాజెక్ట్ (సిఎల్‌డిపి) :

ఇందిరమ్మ పథకాన్ని 2004 నవంబరులో ప్రారంభించారు. పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసిల అధీనంలో ఉన్న అసైన్డ్ భూముల అభివృద్ధి, సమీకృత & సమగ్ర జీవనోపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం.

ఈ పథకం కింద ఎస్‌సిలకు 50 శాతం, ఎస్‌టిలకు 10 శాతం కనీస భౌతిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగజేస్తారు. 2.87 లక్షల కుటుంబాలకు చెందిన 4.12 లక్షల ఎకరాలను కవర్ చేస్తూ ఆర్ఐడిఎఫ్ - 9,10,13 ప్రాజెక్టుల కింద రూ. 599.18 కోట్ల మొత్తాన్ని మంజూరు చేశారు. ఆర్ఐడిఎఫ్-13ను 2007 అక్టోబర్‌లో ప్రారంభించారు.

### ఆంధ్రప్రదేశ్ రూరల్ లైవ్లీహుడ్స్ ప్రాజెక్ట్ (ఎపిఆర్ఎల్‌పి):

తొలుత ఈప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు అర్ధ కరువు

పీడిత జిల్లాలైన అనంతపురం, కర్నూలు, మహబూబ్‌నగర్, నల్గొండ, ప్రకాశం జిల్లాల్లో అమలుచేశారు. సానుకూల ఫలితాలు రావడంతో 2004-05 నుండి అన్ని వాటర్‌షెడ్లకు విస్తరించారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 కింద ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం :

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 సెప్టెంబర్‌నుండి అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద ప్రతి ఆర్థికసంవత్సరంలో ప్రతి కుటుంబంలో నైపుణ్యంలోని మాన్యువల్ వర్క్ చేయడానికి ఇష్టపడ్డ వారికి కనీసం 100 రోజుల వేతన ఉపాధిని కల్పిస్తారు. ప్రస్తుతం ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని 22 జిల్లాల్లో అమలు చేస్తున్నారు. మొదటి దశలో 13, రెండవ దశలో 6, మూడవ దశలో 3 జిల్లాల్లో ప్రవేశపెట్టారు.

దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈ చట్టం ప్రతి గ్రామీణ కుటుంబ వేతనంతో కూడిన ఉపాధికి డిమాండ్ చేసే అవకాశం కల్పించింది. ప్రతి కుటుంబానికి 100 రోజుల ఉపాధి కల్పించిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ఈ పథకం కింద పని స్థలం వద్ద తాగునీటి సౌకర్యం, షెడ్లు, ఐదేళ్లలోపు పిల్లలకు క్రెచ్ మొదలగు సౌకర్యాలు కల్పిస్తారు. ఈ పథకంకింద ఎవరైనా ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో ఉపాధి కల్పించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో రోజు వారీ నిరుద్యోగ అలవెన్స్ చెల్లించవలసి ఉంటుంది. మొదటి 30 రోజులకు మొత్తం వేతనంలో 1/4 వంతు, మిగతా కాలంలో 1/2 వంతుచెల్లించారు. ఈ చట్టం కింద వారంలోపు వేతనం చెల్లిస్తారు. ఈ పథకం కింద 1.జల సంరక్షణ, 2. కరువు సంరక్షణ, 3 మొక్కలునాటడం, 4.సాగునీటి పనులు, 5. భూమి అభివృద్ధి, 6. వరద నివారణ, 7. లింకు రోడ్లు పేదరిక నిర్మూలన మరియు సామాజిక సహకారకార్యక్రమాలు

### 1. ఇందిరా క్రాంతి పథం (ఐకెపి):

ఆంధ్రప్రదేశ్‌లోని 22 గ్రామీణ జిల్లాల్లోని గ్రామీణ పేద కుటుంబాలు తమ జీవితాలను,జీవన ప్రమాణాలను మెరుగు పరచుకునేలా చేయడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న అన్ని కుటుంబాలు ఐకెపి పరిధిలోకి వస్తాయి. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఇఆర్‌పి) ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తుంది. ఇందిరా క్రాంతి పథకం కింద 2009 నవంబర్ వరకుమొత్తం రూ. 2150.45 కోట్లు వ్యయం చేశారు.

**టేబుల్ 8.10**

**పావలా వడ్డీ పథకం అమలు తీరు**

| | 2006-07 | 2007-08 డిసెంబర్ వరకు |
|---|---|---|
| సహాయం పొందిన గ్రూపులు | 2,01,400 | 4,39,031 |
| అందజేసిన సబ్సిడీ (రూ. లక్షల్లో) | 5002.12 | 7042.00 |

**మూలం : గ్రామీణాభివృద్ధి శాఖ**

**టేబుల్ 8.8**

**ఇందిరా క్రాంతి పథకం అమలు తీరు**

| | 2009 నవంబర్ వరకు |
|---|---|
| ప్రాజెక్టు కింద ఏర్పడిన స్వయం సహాయక బృందాలసంఖ్య (లక్షల్లో) | 9.33 |
| వికలాంగుల స్వయం సహాయక బృందాలు | 23,391 |
| స్వయం సహాయక బృందాల్లోని మహిళ సభ్యుల సంఖ్య (లక్షల్లో) | 106.60 |
| స్వయం సహాయక బృందాల్లోని వికలాంగుల సంఖ్య (లక్షల్లో) | 2.13 |
| గ్రామసంఘాల సంఖ్య | 36,391 |
| మండల సమాఖ్యలు | |
| లబ్ధిదారుల సంఖ్య (లక్షల్లో) | 1,099 |
| ఆహార భద్రత ద్వారా లబ్ధిపొందిన కుటుంబాల సంఖ్య (లక్షల్లో) | 22.80 |
| కొనుగోలుచేసిన భూమి (ఎకరాల్లో) | 4,539.24 |
| భూమి కొనుగోలు ద్వారా లబ్ధిపొందిన కుటుంబాల సంఖ్య | 5,303 |
| 2009 నవంబర్ వరకు బ్యాంకుల ద్వారా ఇచ్చిన రుణం (రూ.కోట్లలో) | 2545.77 |

**మూలం : ఎస్ఇఆర్‌పి**

### 2. స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన యోజన (ఎస్‌జిఎస్‌వై) :

1998-99 వరకు ఉనికిలో ఉన్న ఐఆర్‌డిపి, ట్రైసమ్, టూల్‌కిట్స్, డ్వాక్రా, జిఎస్‌వై పథకాలను విలీనం చేసి

స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (ఎస్‌జిఎస్‌వై) ను అమల్లోకి తెచ్చారు. ఇది 1999 ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకమైన ఇందులో కేంద్ర ప్రభుత్వం 75 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులు కేటాయిస్తాయి.

బ్యాంకు రుణం, ప్రభుత్వ సబ్సిడీ ద్వారా పేద కుటుంబాలను దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకురావడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. స్థానిక వనరులు, దృక్పథం, స్వరోజ్‌గార్ల నైపుణ్యాలను దృష్టిలో పెట్టుకుని కార్యకలాపాలను ఎంపిక చేయడం ఈ పథకంలోని కీలకాంశం. ఈ పథకం కింద నిధులను స్వయం సహాయక బృందాలకు, స్వరోజ్‌గారీలకు సహకారం అందించేందుకు, మౌలిక వసతుల కల్పనకు, స్వరోజ్‌గారీల శిక్షణకు వినియోగిస్తారు.

## మహిళా స్వయం సహాయక బృందాలు:

గ్రామీణ పేద మహిళలకు పొదుపు అలవాటు చేయుటకు దీనిని రూపొందించారు. రాష్ట్రంలో 9.33 లక్షల బృందాలు 106.61 లక్షల పేద మహిళలను కలిగి ఉన్నాయి.

## స్టేట్ రివాల్వింగ్ ఫండ్ :

స్వర్ణజయంతి గ్రామ్ స్వరోజ్‌గార్ యోజన (ఎస్‌జిఎస్‌వై) పాటు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ రివాల్వింగ్ ఫండ్ కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను అందజేస్తోంది. 2009-10 సంవత్సరంలో ఒక్కొక్క స్వయం సహాయక బృందానికి రూ. 10,000 చొప్పున 6,804 స్వయం సహాయక బృందాలకు రివాల్వింగ్ ఫండ్ కింద రూ. 6.44 కోట్లు పంపిణీ చేశారు. వివరాలను టేబుల్ 8.9లో చూడవచ్చు.

**టేబుల్ 8.9**

**స్టేట్ రివాల్వింగ్ ఫండ్ పంపిణీ**

| | 2008-09 | 2009-10 నవంబర్ వరకు |
|---|---|---|
| సహాయం పొందిన గ్రూపులు | 29,103 | 6,804 |
| అందజేసిన సబ్సిడీ (రూ. లక్షల్లో) | 2,91,0.30 | 680.33 |

మూలం : గ్రామీణాభివృద్ధి శాఖ

## పావలా వడ్డీ:

స్వయం సహాయక బృందాలకు ఇచ్చే రుణాలపై సబ్సిడీ ఇచ్చే ఉద్దేశంతో ఈ పథకాన్ని 2004-05లో ప్రారంభించారు. ఈ పథకం 2004 జూలై 1 తరువాత తీసుకున్న రుణాలకు వర్తిస్తుంది. మూడు శాతం కంటే ఎక్కువ వడ్డీ ఉన్న రుణాలకు అదనపు వడ్డీని రియంబర్స్‌మెంట్ రూపంలో తిరిగి చెల్లిస్తారు. ఈ పథకంకింద జిల్లాలకు రూ. 75.00 కోట్లు విడుదల చేశారు. ఇందులో 2007-08 సంవత్సరానికి గాను 4,39,031 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరే విధంగా రూ. 70.42 కోట్లు విడుదల చేశారు. వివరాలను టేబుల్ 8.10లో చూడవచ్చు.

## సామాజిక సహకార కార్యక్రమాలు :

వృద్ధులకు, నేతకార్మికులకు, వితంతులకు, వికలాంగులకు, ఇందిరమ్మ పథకం అందించే పెన్షన్‌ను 2006-07 నుండి రూ. 100 నుండి రూ. 200కు పెంచారు. వివిధ డిపార్టుమెంట్ల ద్వారా అందజేస్తున్న పెన్షన్లన్నింటిని 2006-07 నుండి గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ చేశారు. ప్రతి నెలా 71,79,926 పెన్షన్లు అందజేస్తున్నారు. 2009 నవంబర్ వరకు రూ. 1,502.26 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదలచేయగా, రూ. 1,122.82 కోట్లు పంపిణీ చేశారు.

## వృద్ధాప్య పెన్షన్లు :

వృద్ధాప్య పెన్షన్లకింద 2009-10లో 17,19,398 మంది వృద్ధులకు పెన్షన్ల కింద రూ. 180.91కోట్లు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 315.68 కోట్ల మొత్తాన్ని విడుదల చేయగా, పెన్షనర్లకు రూ. 249.87 కోట్లు పంపిణీ చేశారు.

## వితంతు పెన్షన్లు:

వయస్సుతో నిమిత్తం లేకుండా పేదలైన వితంతులందరూ ఈ పథకానికి అర్హులవుతారు. 2009-10 ఆర్థికసంవత్సరంలో 46,27,385 మందికి కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 829.20 కోట్లు విడుదల చేయగా, 42,99,073 మంది పెన్షనర్లకు రూ. 701.67 కోట్లు పంపిణీ చేశారు.

## వికలాంగులకు పెన్షన్లు:

కనీసం 40 శాతం అంగవైకల్యం కలిగిన వికలాంగులు పెన్షన్ పొందడానికి అర్హులవుతారు. వీరికి ప్రతి నెలా రూ.500 ఇస్తారు. రెండు లక్షల మంది వికలాంగులకు రూ. 48 కోట్లు మొత్తాన్ని పెన్షన్ కింద కేటాయించారు. 2009-10లోరాష్ట్ర ప్రభుత్వం రూ. 357.38 కోట్లు విడుదల చేయగా, రాష్ట్రంలోని 3,55,143 మందికి రూ. 330.74 కోట్లు పంపిణీచేశారు.

## కుటుంబ ప్రయోజన పథకం (ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్):

కుటుంబ ప్రయోజనం పథకం కింద 9,511 కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు 2009-10లో రూ. 10 కోట్లు ప్రతిపాదించారు.

## సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (ఎస్‌జిఆర్‌వై):

జవహర్‌గ్రామీణసమృద్ధి యోజన (జెజిఎస్‌వై), ఉపాధి హామీ పథకం (ఇఎఎస్)లను సమీకృతం చేసి 2002-03 ఆర్థికసంవత్సరం నుండిసంపూర్ణ గ్రామీణరోజ్‌గార్ యోజన పథకాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాలల స్థిరమైన కమ్యూనిటీ, సామాజిక, ఆర్థికపరమైన ఆస్తులను సృష్టించడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో పాటు అదనపు వేతన ఉపాధి ఆహార భద్రత కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలు.

ఈ పథకం కింద ప్రతి పని దినానికి మూడు కిలోల చొప్పున ఆహారధాన్యాలు అందజేస్తారు. మిగతా వేతనాన్ని నగదు రూపంలో వారానికి ఒకసారి చెల్లిస్తారు. ఈ పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో నిధులు ఖర్చు చేస్తాయి. అయినప్పటికీ ఆహార ధాన్యాలను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. ఈ పథకాన్ని జిల్లా పరిషత్‌లు (20 శాతం), మండల పరిషత్‌లు (30శాతం), గ్రామ పంచాయతీలు (50 శాతం) అమలు చేస్తాయి. ప్రస్తుతం ఎన్‌జిఆర్‌వైను పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో అమలుచేస్తున్నారు.

## రిమోట్ అండ్ ఇంటీరియర్ ఏరియాస్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఆర్ఐఎడి) :

ఈ కార్యక్రమం అమలుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటే. ప్రజల సామాజిక,ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ద్వారా మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న యువత వామపక్ష ఉగ్రవాదం వైపు మళ్లకుండా చూడటమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. 332 మండలాల్లోని 54.38 లక్షల మంది, 5622 జనావాలలో ఈ పథకాన్ని అమలు జరుపుతున్నారు. దీని కింద దిగువపేర్కొన్న కార్యకలాపాలు చేపడతారు.

1. ఉపాధి,ఉద్యోగాల అనుసంధానిత శిక్షణ
2. విద్యకింద మౌలిక వసతులను బలోపేతంచేయడం
3. అటవీ, ఆదాయ సమస్యలను పరిష్కరించడం
4. ప్రాజెక్టు ఏరియాలోని అన్ని నివాసప్రాంతాల మధ్యరోడ్లు ఏర్పాటు
5. మైనర్ ఇరిగేషన్ కార్యక్రమం
6. గ్రామీణ నీటి సరఫరా
7. ఆరోగ్యం
8. రాష్ట్రీయ సమ వికాస్‌యోజన (ఆర్ఎస్‌వివై)

## వెనుకబడిన ప్రాంతాల గ్రాంటు నిధి (బిఆర్‌జిఎఫ్)

## (రాష్ట్రీయ సమ వికాస్ యోజన - ఆర్ఎస్‌వివై) :

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలపై కేంద్రీకరించడం ప్రధాన లక్ష్యాలుగా ఈ పథకాన్ని 10వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రణాళికా సంఘం ముందుకు తెచ్చింది. తక్కువ వ్యవసాయ ఉత్పాదకత,నిరుద్యోగం, భౌతిక,సామాజిక అంశాలలో ఉన్న వ్యత్యాసాలు మొదలగు సమస్యలు పరిష్కారంపై ఈ పథకం దృష్టి సారిస్తుంది. రాష్ట్రీయ సమ వికాస యోజన పేరును 'బ్యాక్‌వార్డ్ రీజన్స్ గ్రాంట్ ఫండ్ (బిఆర్‌జిఎఫ్)' గా మార్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెండుదశల్లో ఈ పథకాన్ని అమలు చేయడానికి జిల్లా ప్రణాళికా సంఘాలు 13 జిల్లాలను ఎంపిక చేసింది. జిల్లా కార్యాచరణ ప్రణాళికలను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి చైర్మన్‌గా ఉన్న రాష్ట్ర స్థాయిస్టీరింగ్ కమిటీకి పంపుతారు అక్కడ పరిశీలించిన తరువాత దానిని ప్రణాళికా సంఘానికి పంపుతారు.విస్తృతంగా చర్చించిన తరువాత ప్రణాళికా సంఘం జిల్లాకార్యాచరణ ప్రణాళికలను ఆమోదిస్తుంది.

## రాజీవ్ పల్లెబాట:

ప్రజలు,నాయకులతోనేరుగామాట్లాడటానికి అవకాశం కల్పించిన కార్యక్రమం రాజీవ్‌పల్లెబాట. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ నాయకులకు తెలియజేసే అవకాశం లభించింది. అదేవిధంగా నాయకులకు ప్రభుత్వ విధానలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం దొరికింది. ముఖ్యమంత్రి జిల్లాలను సందర్శించిన సందర్భంగా ప్రజల నుండి పిటీషన్లు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీలిచ్చారు. ఈ కార్యక్రమాన్ని 2004 జూన్ 13న ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద మొదటి దఫాలో అన్ని జిల్లాలను సందర్శించిన ముఖ్యమంత్రి, రెండవ దఫాతొమ్మిది జిల్లాలను సందర్శించారు. ఈ రెండుదఫాలలో ముఖ్యమంత్రి 54,528 పిటిషన్లు అందుకున్నారు. వీటిలో 96.72 శాతం పిటిషన్లకు సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి. 1,195 హామీలలో 86.19 శాతం హామీలను అమలు చేయగా, 12.39 శాతం హామీలు అమలు స్థాయిలో ఉన్నాయి.

# పేదరికం, ఉపాధి, నిరుద్యోగం

## పేదరికం :

'దేశ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే' భారతదేశ ప్రణాళికల ప్రధాన లక్ష్యమని మొదటి పంచవర్ష ప్రణాళిక వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాలలో 2400 కెలోరీలు, పట్టణ ప్రాంతాలలో 2100 కెలోరీల శక్తినిచ్చే ఆహారాన్ని తీసుకునే వర్గ నెలవారీ తలసరివ్యయం యొక్క మధ్య బిందువులు దారిద్ర్య రేఖకు 6వ పంచవర్ష ప్రణాళికా కాలంలో నిర్వచించారు. పై నిర్వచనానికి కుటుంబ వినిమయంపై 1973-74లో 28వ రౌండ్ జాతీయ నమూనా సర్వే డేటాను ప్రాతిపదికగా తీసుకున్నారు.

పేదరికాన్ని అంచనా వేసే నోడల్ ఏజెన్సీగా ప్రణాళికా సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో పేదల సంఖ్యను, పేదరికశాతాన్ని వివరాలను రూపొందిస్తుంది. 1997 నుండి పేదరిక అంచనాకు ఎక్స్‌పర్ట్‌గ్రూప్ మెథడాలజీని ఉపయోగిస్తున్నారు.

ఎక్స్‌పర్ట్ గ్రూప్ మెథడాలజీలో గ్రామీణ దారిద్ర్యరేఖను అంచనా వేయడానికి వ్యవసాయ కార్మికుల వినిమయ ధరలసూచి (సిపిఐఎల్)ను, పట్టణ దారిద్ర్యరేఖను అంచనా వేయడానికి పారిశ్రామిక కార్మికుల వినిమయ ధరల సూచి (సిపిఐడబ్ల్యు)ని ఆధారంగా తీసుకుంటున్నారు. ఈ పద్ధతిని ఉపయోగించి ప్రణాళికా సంఘం 1973-74, 1977-78, 1983, 1987-88, 1993-94 సంవత్సరాలకు సంబంధించి పేదరిక అంచనాలను 1997 మార్చిలో విడుదల చేసింది.

1999-2000 సంవత్సరపు పేదరికపు అంచనాలను 2001లో విడుదలచేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిష్పత్తిని 11.05 శాతంగా, పట్టణప్రాంతాలలో 26.63 శాతంగా అంచనా వేశారు. రాష్ట్రవ్యాప్త పేదరిక నిష్పత్తిని 15.77 శాతంగా ప్రణాళికా సంఘం అంచనా వేసింది.

2004-05 సంవత్సరానికి జాతీయ నమూనా సర్వే 61వ రౌండ్ సేకరించిన కుటుంబ వినిమయ డేటా ద్వారా లభించిన రెండు విభిన్న వినిమయ పంపిణీలనుపయోగించి ప్రణాళికా సంఘం ఎక్స్‌పర్ట్ గ్రూప్ మెథడాలజీ ద్వారాపేదరికాన్ని అంచనా వేసింది. మొదటి దానిని అన్ని ఆహార, ఆహారేతర వస్తువులకు సంబంధజంచిన 30 రోజుల యూనిఫార్మ్ రీకాల్ పిరియడ్ (యుఆర్‌పి)ను ఉపయోగించి సేకరించిన వినిమయ డేటా ఆధారంగా అంచనా వేశారు. రెండవ పద్ధతిలో తరచుగా కొనుగోలుచేసే ఐదు ఆహారేతర వస్తువులు, వస్త్రాలు, పాదరక్షలు,స్థిర వస్తువులు, విద్య, వైద్య ఖర్చులకు సంబంధించిన 365 రోజుల మిక్స్‌డ్ రీకాల్ పిరియడ్ (ఎంఆర్‌పి) పద్ధతిద్వారా సేకరించిన వినియోగదారుని వ్యయ డేటా ఆధారంగా పేదరికాన్ని అంచనా వేశారు.

ఎన్ఎస్ఎస్ 61వ రౌండ్ కుటుంబ సర్వే ఆధారంగా 2004-05 సంవత్సరానికి యుఆర్‌పి వినిమయ డేటాను ఉపయో గించుకుని వేసిన పేదరిక అంచనాలు 1993-94 అంచనాలతో సరిపోలుతున్నాయి. అదేవిధంగా ఎంఆర్‌పి వినియోగదారుల వ్యయ డేటా ఆధారంగా వేసిన అంచనాలు 1999-2000 అంచనాలతో సరిపోలుతున్నాయి. యుఆర్‌పి - వినిమయ పంపిణీపద్ధతిలో 2004-05 లో గ్రామీణ ప్రాంతాలలోపేదరికనిష్పత్తి 11.20 శాతం కాగా, పట్టణప్రాంతాలలో 28.00 శాతం.మొత్తం రాష్ట్ర వ్యాప్తపేదరిక శాతం 15.80. ఎంఆర్‌పి-వినిమయ పంపిణీడేటా ప్రకారం 2004-05లో గ్రామీణ పేదరికం 7.50 శాతం కాగా, పట్టణాలలో పేదరిక నిష్పత్తి 20.70శాతం. మొత్తం రాష్ట్రంలో పేదరిక నిష్పత్తి 11.10 శాతం.

## ఉపాధి, నిరుద్యోగం :

జాతీయ నమూనా సర్వే సంస్థ (ఎన్ఎస్ఎస్ఓ) నిర్వహించే అతి ముఖ్యమైన సర్వేలలో ఉపాధి, నిరుద్యోగంపై ఐదేళ్లకు ఒకసారి జరిపే సర్వే ఒకటి. తాజా 2004-05లో ఈ సర్వే నిర్వహించారు. ఉపాధి, నిరుద్యోగ పరిస్థితికి సంబంధించిన విభిన్న కోణాలను వెల్లడించేందుకు అవసరమైన సమాచారాన్ని ఈ సర్వే ద్వారా పొందవచ్చు. ఎటువంటి ఆర్థికకార్య కలాపాలలో పాల్గొన్న వ్యక్తినైనా శ్రామికునిగా గుర్తిస్తారు. ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో సహకరిస్తూ వేతనం పొందని సహాయకులను కూడా శ్రామికులుగా పరిగణిస్తారు.

## శ్రామికశక్తి:

వర్కింగ్ (ఉపాధి పొందిన),పనికోరుతున్న లేదా పనికి అందుబాటులో ఉన్న (అన్ ఎంప్లాయిడ్) వారుగా వర్గీకరించబడిన వారి మొత్తాన్ని కలిపి శ్రామికశక్తి అంటారు.

వెయ్యి మందికి వ్యక్తులకు శ్రామిక శక్తిలో ఉన్న వ్యక్తులను సంఖ్యను శ్రామిక శక్తి భాగస్వామ్యం (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు - ఎల్ఎఫ్‌పిఆర్)గా నిర్వచిస్తారు. 1999-2000తో పోల్చుకుంటే ఎల్ఎఫ్‌పిఆర్ 2004-05 లో పెరిగింది. అఖిల భారత సగటుతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ, పట్టణ ప్రాంత ఎల్ఎఫ్‌పిఆర్‌లు రెండూ అధికంగా ఉన్నాయి.

**వర్క్‌ఫోర్స్ (ఎంప్లాయిడ్):**

ఏదో ఒక ఆర్థిక కార్యకలాపంలో పాల్గొన్న వ్యక్తిని వర్క్‌ఫోర్స్‌లో భాగంగా గుర్తిస్తారు. వెయ్యి మంది వ్యక్తులలో ఉపాధి పొందిన వ్యక్తుల సంఖ్యను వర్క్‌ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (డబ్ల్యుఎఫ్‌పిఆర్) అంటారు. దీనిని ప్రస్తుత రోజువారీ ప్రాతిపదికన అంచనా వేస్తారు. దీని ప్రకారం మొత్తం రోజులో అతడు/ఆమె నాలుగు లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేస్తే వారిని ఉపాధి లేదా పనిని పొందిన వారుగా పరిగణిస్తారు.

**శ్రామిక శక్తి:**

వర్కింగ్ (ఉపాధిపొందిన), పని కోరుతున్న లేదా పనికి అందుబాటులో ఉన్న (అన్ ఎంప్లాయిడ్) వారుగా వర్గీకరించబడినవారి మొత్తాన్ని కలిపి శ్రామిక శక్తి అంటారు.వెయ్యి మందికి వ్యక్తులకు శ్రామిక శక్తిలో ఉన్న వ్యక్తులను సంఖ్యను శ్రామిక శక్తి భాగస్వామ్యరేటు (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు - ఎల్ఎఫ్‌పిఆర్)గా నిర్వచిస్తారు. 1999-2000తో పోల్చుకుంటే ఎల్ఎఫ్‌పిఆర్ 2004-05లో పెరిగింది. అఖిల భారత సగటుతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ, పట్టణప్రాంత ఎల్ఎఫ్‌పిఆర్‌లు రెండూ అధికంగా ఉన్నాయి. 1999-2000తో పోల్చుకుంటే 2004-05లో రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల పురుషులు, మహిళల వర్క్‌ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు తగ్గింది. పట్టణప్రాంతాలలో పెరిగింది. అఖిల భారత సగటుతో పోల్చుకుంటే డబ్లుఎఫ్‌పిఆర్ ఆంధ్రప్రదేశ్‌లో అధికంగానే ఉంది.

**ఉపాధి వృద్ధి:**

1993-94 నుండి 2004-05 మధ్యరాష్ట్ర మరియు అఖిల భారత స్థాయిలోఉపాధి పరిస్థితిని టేబుల్ 9.1లో చూడవచ్చు. భారతదేశ సగటుతో పోల్చుకుంటే మిశ్రమ వార్షిక ఉపాధి వృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో చాలా తక్కువగా ఉంది.

**టేబుల్ 9.1**

**ఉపాధి వృద్ధి & స్థితిస్థాపకత**

| ఉపాధి వృద్ధి స్థితిస్థాపకత | ఆంధ్రప్రదేశ్ | భారతదేశం |
|---|---|---|
| మిశ్రమ వార్షిక ఉపాధి వృద్ధిరేటు (1993-94 నుండి 1999-2000 వరకు) | 1.44 | 1.89 |
| మిశ్రమ వార్షిక ఉపాధి వృద్ధిరేటు (1999-2000నుండి 2004-05 వరకు) | 2.65 | 4.42 |
| ఉపాధి స్థితిస్థాపకత (1993-94 నుండి 1999-2000 వరకు) | 0.11 | 0.13 |
| ఉపాధి స్థితిస్థాపకత (1999-2999 నుండి 2004-05 వరకు) | 0.43 | 0.74 |

**మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ & స్టాటిస్టిక్స్**

స్థూల దేశీయోత్పత్తికి అనుగుణంగా ఉపాధి కల్పనలో వచ్చేమార్పును సూచించే ఉపాధి స్థితిస్థాపకత ఆంధ్రప్రదేశ్ అదేవిధంగా భారతదేశ స్థాయిలో కూడా చాలా తక్కువగా ఉంది.

**ఉపాధి మరియు శిక్షణ :**

**సంఘటిత రంగంలో ఉపాధి :**

జాతీయ ఎంప్లాయిమెంట్ సర్వీస్ రోజువారీ నిర్వహణను భారత ప్రభుత్వం నుండి 1956లోరాష్ట్ర ప్రభుత్వానికి బదిలీచేశారు. జాతీయ స్థాయిలో విధాన రూపకల్పన చేసిన ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌ల నిర్వహణ, పరిపాలను రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయి. రాష్ట్రంలోని అన్ని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లను కంప్యూటరీకరించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

ఎంప్లాయ్‌మెంట్ మార్కెట్ ఇన్ఫర్మేషన్ (ఇఎంఐ) ప్రకారం 1966 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్ సంఘటిత రంగంలో 8,900 సంస్థలు ఉన్నాయి. వీటిలో 3,123 ప్రభుత్వ రంగంలోఉండగా, మిగతా 5,777 ప్రయివేటు రంగంలో ఉన్నాయి. గడిచిన 43 సంవత్సరాల కాలంలో 2009 మార్చినాటికి వ్యవస్థాపనల సంఖ్య 21,474కు పెరిగింది. వీటిలో 13,668 ప్రభుత్వ రంగంలో ఉండగా, ప్రయివేటు రంగంలో 7,806 ఉన్నాయి.

ఉపాధి విషయానికొస్తే 1966లో సంఘటిత రంగంలో 9.57 లక్షల మంది ఉపాధి పొందుతుండగా వారిలో 6.5 లక్షల మంది ప్రభుత్వ రంగంలో 3.01 లక్షల మంది ప్రయివేటు రంగంలో పనిచేస్తుండేవారు. 2009 మార్చి నాటికి సంఘటిత రంగంలోఉపాధి పొందుతున్న వారి సంఖ్య 20.83 లక్షలకుపెరిగింది. వీరిలో ప్రభుత్వ రంగం ద్వారా ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 13.57 లక్షలు (65.8 శాతం) కాగా ప్రయివేటు రంగం ద్వారాఉపాధి పొందుతున్న వారి సంఖ్య 7.26 లక్షలు (34.2 శాతం).

1964 సంవత్సరంలో మొత్తం 37,944 ఖాళీలను గుర్తించగా, ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లలో నమోదు చేయించుకున్న వారి సంఖ్య 2.13 లక్షలు. వీరిలో 35,875 మందికి ఉద్యోగాలు లభించాయి.

2009 సంవత్సరంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లలోనమోదు చేసుకున్నవారి సంఖ్య 88,107 లక్షలు కాగా, 5,746 ఖాళీలనుగుర్తించారు. అయితే 693 మందికి మాత్రమే ఉపాధి ఇప్పించ గలిగారు.

**రాజీవ్ ఉద్యోగశ్రీ :**

నిరుద్యోగ యువతకు ప్రయివేటు రంగంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతన ఉపాధి కల్పన పథకాన్ని ప్రారంభించింది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు 2007 జూలైలో 'రాజీవ్ ఉద్యోగశ్రీ' అనే సొసైటీని స్థాపించింది.

**రాజీవ్‌ఉద్యోగ శ్రీ లక్ష్యాలు :**

1. నిరుద్యోగ యువతకు, యాజమాన్యాలకు / పరిశ్రమకు ఫెసిలిటేటర్‌గా వ్యవహరించడం
2. రానున్న రెండు సంంత్సరాలలో 10 లక్షల మంది యువకులకు ఉద్యోగాలు సాధించడం. ఇందులో5 లక్షల మందికి ఐటి,ఐటి ఆధారిత సేవల రంగంలో,మరో 5 లక్షల మందికి ఇతర రంంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించడం.
3. ఉపాధి సామర్థ్యాన్ని గుర్తించడం
4. ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాలు పొందడానికి అనువైన శిక్షణను అందించడం

వస్తున్న అవకాశాలకు అనుగుణంగా నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ఎనిమిది ప్రభుత్వ శాఖలు ఉపాధి కల్పన కార్యక్రమాన్ని చేపట్టాయి.

1. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ (ఐఇజి)
2. కళాశాల విద్యాశాఖ
3. యువజన సేవల శాఖ
4. గ్రామీణాభివృద్ధి శాఖ కింద ఉపాధి కల్పన మార్కెటింగ్ మిషన్
5. మున్సిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధిశాఖ
6. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్
7. ఉపాధి & శిక్షణ శాఖ
8. సాంకేతిక విద్యాశాఖ

రాజీవ్ ఉద్యోగశ్రీ ప్రారంభించక ముందు కూడా ఈ ఎనిమిది శాఖలు ఉపాధి కల్పన ప్రక్రియలో ఉన్నాయి. 2005, 2006, 2007 సంవత్సరాలలో 1.98 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించాయి.

**నిరుద్యోగం:**

ఐదుసంవత్సరాలకు ఒకేసారి సర్వేలు నిర్వహించడం ద్వారా జాతీయ నమూనా సర్వే సంస్థ (ఎన్‌ఎస్‌ఎస్‌ఓ) నిరుద్యోగ అంచనాలనుతెలియజేస్తుంది. అతడు/ఆమె పనిని కోరుతూ లేదా పనికోసం అందుబాటులో ఉన్నప్పటికీ సంబంధిత కాలంలో దీర్ఘకాలం పాటు ఏ పనిచేయకున్నట్లైతే అటువంటి వ్యక్తులను నిరుద్యోగులుగా గుర్తిస్తారు.

శ్రామిక శక్తిలో వెయ్యిమంది వ్యక్తులకు నిరుద్యోగులుగా ఉన్న వ్యక్తులను నిరుద్యోగ రేటుగా నిర్వచిస్తారు. ఇది శ్రామికశక్తిలో వినియోగింపబడిన భాగాన్ని తెలియజేస్తుంది.

కరెంట్ డెయిలీ స్టేటస్ (సిడిఎస్) నిరుద్యోగ అంచనా మొత్తం నిరుద్యోగ శాతం పదాలలో నిరుద్యోగాన్ని తెలియజేస్తుంది. అనగా వారంలో మొత్తం శ్రామిక శక్తిలోని మొత్తం వ్యక్తుల నిరుద్యోగ పని దినాల నగటును తెలియజేస్తుంది. సిడిఎస్ నిరుద్యోగ రేటు దీర్ఘకాలిక, అదేవిధంగా వారాంతపు నిరుద్యోగ రేటును అంచనా వేయడానికి సమగ్రమైన ప్రమాణం.

సిడిఎస్ ప్రకారం ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా అఖిల భారతస్థాయిలో 1993-94 పేండి 2004-05 మధ్య నిరుద్యోగ రేట్లు పెరిగాయి. సిడిఎస్ ప్రకారంపట్టణ ప్రాంత మహిళలలో మినమా ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పట్టణ ప్రాంతాలలో కంటే గ్రామీణ ప్రాంతాలలోనే నిరుద్యోగరేటు అధికంగా ఉంది.

# 11 పంచవర్షప్రణాళిక అమలు తీరు (2007-12)

### 11 పదకొండవ పంచవర్షప్రణాళిక (2007-12) :

రెండవ పంచవర్ష ప్రణాళికతో పాటు ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలన ఉపాధి కల్పనపై కేంద్రీకరించి అనేక విధానాలను, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వాలు చేపట్టినఅనేక కార్యక్రమాలు కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. 10వ పంచవర్ష ప్రణాళికా కాలానికి మరింత మెరుగయ్యాయి. గడిచిన ప్రణాళికా కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పలు సవాళ్లను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో తాజా సవాళ్లను ఎదుర్కొనేందుకు సంసిద్ధమవుతోంది.

### 11వ పంచవర్ష ప్రణాళికా భవిష్యద్దర్శనం, లక్ష్యాలు:

ప్రోత్సాహకరమైన వృద్ధిరేటుతో భారతదేశం 11వ పంచవర్ష ప్రణాళికలో ప్రవేశించింది. 10వ పంచవర్ష ప్రణాళికలో సాధించిన ఉత్తేజకరమైన వృద్ధితో రాష్ట్ర ప్రభుత్వం 11వ పంచవర్ష ప్రణాళికకు రంగాల వారీగా కొన్ని లక్ష్యాలు నిర్దేశించుకుంది. వ్యవసాయరంగం 5 శాతం పారిశ్రామిక రంగం 10 శాతం, సేవారంగం 11 శాతం వృద్ధి సాధించాలని, మొత్తం మీదస్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో 9.5 శాతం వృద్ధి సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు.

పేదరికాన్ని నిర్మూలించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆరోగ్య, విద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవడం, సమానావకాశాలు కల్పించడం, విద్య, నైపుణ్యాల అభివృద్ధిద్వారా సాధికారత కల్పించడం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించడం, మహిళా గ్రూపులను గుర్తించడం, సుపరిపాలన అందించే విధంగా వేగవంతమైన వృద్ధి సాధించడమే 11వ పంచవర్ష ప్రణాళిక ముఖ్య లక్ష్యం.

11వ పంచవర్ష ప్రణాళికా కాలంలోప్రణాళికా సంఘం రాష్ట్రాలకు 13 లక్ష్యాలను నిర్దేశించింది. అవి.

1. జిడిపి వృద్ధిరేటు
2. వ్యవసాయ వృద్ధిరేటు
3. నూతన పని అవకాశాలు
4. పేదరిక నిష్పత్తి
5. ప్రాథమిక పాఠశాలల్లో డ్రాపౌట్ రేట్లు
6. అక్షరాస్యత
7. అక్షరాస్యతలో లైంగిక వ్యత్యాసం
8. శిశుమరణాల రేటు
9. ప్రసవ మరణాల రేటు
10. జననాల రేటు
11. పిల్లల్లో పౌష్టికాహారం లోపం
12. మహిళలు, బాలికల్లో ఎనీమియా
13. లైంగిక నిష్పత్తి

### 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రం నిర్దేశించుకున్న లక్ష్యాలు :

1. అదనంగా 80 లక్షల ఎకరాల భూమిని ఆయకట్టు పరిధిలోకి తేవడం
2. విద్యుత్ రంగంలో 12 శాతం వృద్ధి సాధించడం
3. పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం
4. ఉపాధి అవకాశాలను పెంచే విధంగా సేవారంగాన్ని విస్తరించడం
5. పర్యావరణాన్ని పునరుద్ధరించడం
6. సామాజిక ఐక్యతను కాపాడేందుకు అంతరాలను తగ్గించడం
7. అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం
8. గ్రామీణ మౌలికవసతులను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి చేయడం
9. అర్బన్ మేనేజ్‌మెంట్
10. మౌలిక వసతులప్రాజెక్టు
11. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
12. షెల్టర్ ఫర్ ఆల్

### 11వ ప్రణాళిక 2007-08లో ఆర్థికాభివృద్ధి :

11వ ప్రణాళికమొదటి సంవత్సరంలో జిఎస్‌డిపి వృద్ధి(1999–2000) స్థిరధరల ప్రకారం 10.75 శాతంగా నమోదవగా దేశ జిడిపి వృద్ధి 9.01 శాతంగా నమోదైంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక రంగం వృద్ధిరేటు 16.86 శాతం, ద్వితీయరంగం 10.45 శాతం, తృతీయ రంగం 8.01 శాతం నమోదవగా ఇదే కాలంలో దేశంలో ప్రాథమికరంగం 4.86 శాతం, ద్వితీయ రంగం 8.10 శాతం, తృతీయ రంగం 10.85 శాతం వృద్ధిరేటు నమోదయ్యాయి.

### 2008-09లో ఆర్థికవృద్ధి :

2008–09లో స్థిరధరల ప్రకారం జిఎస్‌డిపి (సత్వర అంచనాల ప్రకారం 5.04 శాతంగా నమోదవగా దేశ జిడిపి వృద్ధి 6.70 శాతంగా నమోదయింది.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రాథమిక రంగం వృద్ధిరేటు 1.20 శాతం, ద్వితీయరంగం 0.22 శాతం, తృతీయ రంగం 9.58 శాతం నమోదవగా ఇదే కాలంలో దేశంలో ప్రాథమికరంగం 1.60 శాతం, ద్వితీయ రంగం 3.88 శాతం, తృతీయ రంగం 9.67 శాతం వృద్ధిరేటు నమోదయ్యాయి.

## 2009-10లో ఆర్థికవృద్ధి :

2009-10లో (1999-2000) స్థిర ధరల ప్రాకరం అర్థవార్షిక అంచనాల ప్రకారం జిఎస్‌డిపి వృద్ధిరేటు 7.28 శాతంగా నమోదవగా దేశ జిడిపి వృద్ధిరేటు 6.99 శాతంగా నమోదైంది.

మొదటి రెండేళ్ళ కాలంలో జిఎస్‌డిపి సరాసరి 7.89 శాతం వృద్ధి చెందింది. ఇదేకాలంలో దేశ జిడిపి 7.86 శాతంగా నమోదయింది. ఇదేకాలంలో ప్రాథమిక రంగం వృద్ధి రాష్ట్రంలో 9.03 శాతం కాగా దేశంలో 3.23 శాతం ద్వితీయ రంగం రాష్ట్రంలో 5.33 శాతం కాగా దేశంలో 5.99 శాతం నమోదవగా, తృతీయ రంగం రాష్ట్రంలో 7.89 శాతం వృద్ధి సాధించింది.

## వ్యవసాయ రంగం :

11వ ప్రణాళిక కాలంలో వ్యవసాయరంగ వృద్ధిరేటు 4 శాతం లక్ష్యంగా నిర్దేశించారు. 11వ ప్రణాళిక మొదటి మూడేళ్ళలో రూ.9617.20 కోట్లు సబ్సిడీగా అందించడం వల్ల సంవత్సరానికి సుమారు 20 లక్షల మంది రైతులు లబ్దిపొందారు. 11వ పంచవర్షప్రణాళికా కాలంలో మొదటి సంవత్సరం రాష్ట్రంలో 198.17 లక్షల టన్నుల ఆహార ధ్యాన్యాల ఉత్పత్తి జరిగింది. 2008-09లో 204.21 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధించింది.

## జలయజ్ఞం :

నదుల ద్వారా లభ్యమవుతున్న ఆధారిత జలాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు 2004లో ప్రభుత్వం 'జలయజ్ఞం' చేపట్టింది. సాధ్యమైన అన్ని వనరుల నుండి నిధుల సేకరించడం ద్వారా నీటి కొరత గల ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రస్తుతం నడుస్తున్న ప్రాజెక్టులను, నూతన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడమే జలయజ్ఞం ప్రధాన లక్ష్యం. ఇప్పటి వరకు చేపట్టిన మొత్తం ప్రాజెక్టులు 86(ఇందులో44 మేజర్, 30 మధ్య తరహా ప్రాజెక్టులు 4 ఫ్లడ్ బ్యాంక్‌లు, 8 ఆధునీకరణలు ఉన్నాయి) వీటితోపాటు ఇతర మైనర్‌సాగునీటి పథకాలు, ఎపిఎస్ఐడిసి పథకాలు కూడా ఉన్నాయి. 11వ ప్రణాళికలో 2007-08 నుండి 2009 డిసెంబర్ వరకు 12.26 లక్షల ఎకరాలకు నీరందుతోంది. ఇందులో 2.20 లక్షల ఎకరాలను స్థిరీకరించారు. 2007-09 నుండి 2009-10 కాలంలో సాగునీటి రంగానికి 41.57 శాతం కేటాయింపులు పెరిగాయి.

## అందరికీ ఇళ్లు :

ప్రభుత్వ సహాయంతో 11వ పంచవర్షప్రణాళికా కాలంలో మొదటి సంవత్సరం రాష్ట్రంలోని 26.51 లక్షల పేదకుటుంబాలు తమ సొంత ఇళ్లను నిర్మించు కోగలిగారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ నివాస సౌకర్యం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## మధ్యాహ్న భోజన పథకం :

ఈ పథకాన్ని 2003 జనవరి 01న ప్రారంభించారు. పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచడం, పూర్తి అక్షరాస్యత సాధించడంలో భాగంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనపథకం పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తోంది. మధ్యాహ్నభోజన పథకాన్ని 46.89 లక్షల ప్రాథమిక విద్యార్థులకు 23.77 లక్షల అప్పర్ ప్రైమరీ విద్యార్థులకు,14.21 లక్షల హైస్కూల్ విద్యార్థులకు అమలుచేస్తున్నారు. ప్రభుత్వ స్థానిక సంస్థల, ప్రయివేటు ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రత్యామ్నాయ అధునాతన విద్యాకేంద్రాలు/ విద్యా హామీ పథకం కేంద్రాలకు హాజరువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తారు. ప్రతిరోజూ కనీసం 450 కెలోరీల శక్తినిచ్చే ఆహారాన్ని అందిస్తారు. ఇందులో 12 గ్రాముల ప్రోటీన్లు కూడా ఉండేలా చూస్తారు. ప్రతి విద్యార్థికి రోజుకు 100 గ్రాముల చొప్పున కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని ఉచితంగా అదిస్తోంది. ఈ పథకం కింద 2007-08లో రూ.177.41 కోట్లు, 2008-09 లో రూ.206.61 కోట్లు, 2009-10 (2009 డిసెంబర్ వరకు) రూ.144.00 కోట్లు ఖర్చు చేసారు. మొత్తం ఈ ప్రణాళికలో రూ.528.02 కోట్లు ఖర్చు చేసారు.

## సర్వశిక్షా అభియాన్ :

2010 నాటికి 6 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రయోజనకరమైన ప్రాథమిక విద్యను అందజేయాలనే లక్ష్యంతో 2001-02 సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ)ను ప్రవేశపెట్టారు. పాఠశాల నిర్వహణలో స్థానికులు చురుకుగా పాల్గొనేలా చేయడం ద్వారా సామాజిక, ప్రాంతీయ, లైంగిక వ్యత్యాసాలను తొలగించడం కూడా సర్వశిక్షా అభియాన్ ముఖ్య ఉద్దేశం.

ఈ పథకం కింద 2007-08లో రూ.466.26 కోట్లు, 2008-09లో రూ.945 కోట్లు, 2009-10 (2009 డిసెంబర్ నాటికి) రూ.411.93 కోట్లు మొత్తం రూ.1823.19 కోట్లు ఖర్చుచేసారు. ఈ పథకంలో భాగంగా మూడేళ్ళలో 128 నూతన స్కూలు భవనాలు నిర్మించారు.

**ఆరోగ్య శ్రీ :**

రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కమ్యూనిటీ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఆరోగ్యశ్రీ / ఆరోగ్యశ్రీ-1 పేరిట అమలు పరిచారు. దీనిని 2007 ఏప్రిల్‌లో తీవ్రమైన వ్యాధులబారిన పడిన నిరుపేద కుటుంబాలకు సహాయం అందించడానికి ఏర్పరిచారు. ఆరోగ్యశ్రీ-2ను 2008 ఏప్రిల్‌లో 942 వ్యాధులకు చికిత్స అందించడానికి రూపొందించారు. ఈ పథకం క్రింద ప్రతికుటుంబానికి సంవత్సరానికి రూ.2లక్షల రక్షణ కల్పిస్తారు.

కమ్యూనిటీ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం పేదలు తమ జబ్బులకు నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో అధునాతన శస్త్ర చికిత్సలు, వైద్యం, ఆహారం, రవాణా వంటివి రోగులకు ఉచితంగా లభిస్తున్నాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ చికిత్స, శస్త్ర చికిత్స, కిమో థెరపీ, రేడియో థెరపీ, న్యూరో సర్జరీ, మూత్ర పిండాల జబ్బులు, కాలిన గాయాలు పోలీట్రామా వంటి గుర్తించిన జబ్బులకు వైద్యం, శస్త్ర చికిత్సలకు ప్రభుత్వం బీమా ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఆరోగ్య కార్డులు (రాజీవ్ బీమా కార్డు) జారీ చేసింది. ఈ పథకాన్ని అమలు చేసినప్పటి నుంచీ (2007 ఏప్రిల్ 1న ఆరోగ్య శ్రీ-1, 2008 జూలై 17న ఆరోగ్య శ్రీ - 2) 86 ప్రభుత్వ 266 ప్రైవేట్, మొత్తం 352 ఆసుపత్రులు ఈ వ్యవస్థలోకి వచ్చాయి. 7,153 వైద్య శిబిరాలు నిర్వహించి 13,73,177 మందికి పరీక్షలు నిర్వహించారు. వారిలో 2,23,429 మందికి ఔట్ పేషంట్లు గానూ, 2,08,110 మందికి ఇన్‌పేషంట్లుగాను వైద్యం అందించగా, 1,78,309 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

పథకం ప్రారంభం నుండి 2007 ఏప్రిల్ నాటికి మొత్తం 15,353 మెడికల్ క్యాంపులు నిర్వహించి 26.81 లక్షల రోగులను పరీక్షించారు. ఇందులో 7.2 లక్షల మంది రోగులకు అవుట్ పేషంట్లుగా అందజేసారు. ఇన్ పేషంట్స్‌గా 5.7 లక్షల మంది, 4.94 లక్షల మందికి ఆపరేషన్లు చేసారు.

**స్వయం సహాయక బృందాలు :**

2009 డిసెంబర్ నాటికి 9.34 లక్షల స్వయం సహాయక బృందాలు 1.07 కోట్ల గ్రామీణ మహిళలను సభ్యులుగా కలిగి ఉన్నాయి. వీటిలో 53 శాతం బ్యాంక్ లింకేజ్ కలిగి ఉన్నారు.

**ఐటీ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విజ్ఞాన సహజంగా తీర్చిదిద్దేందుకు సర్వవిధాలా కృషి చేసింది. ఇందుకోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి వచ్చిన అన్ని ప్రయోజనాలను ప్రతి పౌరునికి, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటోంది. 2008-09 సంవత్సరంలో రూ.32,509 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు చేయడం ద్వారా రాష్ట్రం దేశంలో 4వ స్థానంలో నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో 2008-09లో ఎగుమతుల వృద్ధి రేటు 24.5శాతం. ఇది జాతీయ స్థాయిలో 20.65 శాతం మాత్రమే. 2008-09లో ఈ రంగంలో 2,51,786 మందికి ఉపాధి లభిస్తున్నది. జాతీయ ఐటి ఎగుమతుల్లో రాష్ట్రం 15శాతం వాటా ఆక్రమించింది. రాష్ట్ర మొత్తం ఎగుమతుల్లో 52.09శాతం ఐటి రంగం ఆక్రమించింది.

ఐటీ ఎగుమతులు 2005-06లో రూ.12.521 కోట్లు కాగా 2006-07లో రూ.18,582 కోట్లు, 2007-08లో రూ. 32,509 కోట్లు, 2008-09లో రూ.31,470 కోట్లుగా నమోదైంది.

**గ్రామీణాభివృద్ధి :**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం - 2005 ఫిబ్రవరి 02, 2006న అమల్లోకి వచ్చింది. దీని క్రింద వేతనంతో కూడిన 100 పని దినాలను సంవత్సరానికి వేతనంతో కూడిన 100 పని దినాలను సంవత్సరానికి కల్పించాలి. రాష్ట్రంలో 22 జిల్లాలోని 1098 మండలాల్లో ఈ పథకం అమలవుతోంది. ఈ పథకం ప్రారంభించి నప్పటి నుండి 2009 అక్టోబర్ 09 వరకు రూ.7567 కోట్లను ఖర్చుచేసారు. ఈ పథకం ద్వారా 1.19 కోట్ల గృహాలకు 22 జిల్లాలలో జాబ్‌కార్డ్స్ అందజేసారు.

**ఇందిరా ఆవాస్ యోజన :**

ఇది కేంద్ర ప్రభుత్వంచే నడపబడుతున్న పథకం. ఇందులో కేంద్రం, రాష్ట్రం వాటా 75 : 25. ఈపథకానికి 2007-08లో 168.39 కోట్లు, 2008-09లో 734.34 కోట్లు, 2009-10లో 2009 డిసెంబర్ నాటికి 994.16 కోట్లు వినియోగించారు.

**ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) :**

ఐసిడిఎస్‌కో 2007-08లో రూ.292.50 కోట్లు, 2008-09లో రూ.420.20 కోట్లు, 2009-10లో రూ.350.18 కోట్లు ఖర్చు చేసారు. మొత్తం రాష్ట్రంలో 385 ఐసిడిఎస్ ప్రాజెక్టులు, 73944 అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి.

**స్టేట్ హార్టికల్చరల్ మిషన్ :**

ఇది హార్టికల్చర్ రంగాభివృద్ధికి నిర్దేశింపబడింది. ఈ రంగానికి 2008-09 లో రూ.128.84 కోట్లు, 2009-10లో రూ.66.18 కోట్లు ఖర్చు చేసారు. 11వ ప్రణాళికలో ఇప్పటి వరకు ఈ మిషన్ ద్వారా 3.71 లక్షల రైతులు లబ్ధి పొందారు.

## ముఖ్యాంశాలు

2009-10 సామాజిక, ఆర్థిక సర్వేలో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక గణాంకాలను పేర్కొన్నారు. పబ్లిక్ ఫైనాన్స్ ధరలు ప్రజాపంపిణీ వ్యవస్థ, వ్యవసాయం, అనుబంధ వృత్తులు, పరిశ్రమలు, ఆర్థిక మౌలికసౌకర్యాలు, సామాజిక మౌలికసౌకర్యాలు, పేదరికం నిర్మూలణ, ఉపాధి కల్పన, నిరుద్యోగం వంటి అంశాల గురించి గణాంకాలను వివరణను ఇచ్చారు. వివిధ జిల్లాల్లో తలసరి ఆదాయాన్ని స్థూల రాష్ట్ర, జిల్లా డొమెస్టిక్ ప్రొడక్ట్‌ను జిల్లావారి తలసరి ఆదాయాలను పేర్కొన్నారు. తలసరి ఆదాయం ప్రస్తుత ధరల వద్ద, స్థిర ధరల వద్ద (ప్రాతిపదిక 1999-2000) సంవత్సరం లెక్కించి వివరంగా ఇచ్చారు.

ప్రస్తుత ధరల వద్ద గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రజల వార్షిక తలసరి ఆదాయం రూ. 35,600. 2006-07లో ఇది రూ. 30,439 మాత్రమే ఉండేది. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కంటే విశాఖపట్నం (51,146), కృష్ణాజిల్లా (41,139), కడప (46,305), రంగారెడ్డి జిల్లా (43,400), హైదరాబాద్ జిల్లా (51,856), మెదక్ జిల్లా (42,052) ముందు ఉన్నాయి. హైదరాబాద్, విశాఖ పట్నంలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉండటం అవి రెండు నగరాలు కావడమేనని వేరుగా చెప్పనవసరం లేదు. రాష్ట్ర తలసరి ఆదాయం కంటే స్వల్పంగా ఎక్కువగా ఉన్న జిల్లాలు తూర్పుగోదావరి (36,335), పశ్చిమ గోదావరి (37,194) పేర్కొన్నారు.

కొంచెం తక్కువగా ఉన్న జిల్లాలు ప్రకాశం (35,472), కరీంనగర్ (33,844), నల్గొండ (34,138). రాష్ట్ర తలసరి ఆదాయం కంటే బాగా వెనుకబడి ఉన్న జిల్లాలు శ్రీకాకుళం (24,298), విజయనగరం (25,498), వరంగల్ (26,306), ఆదిలాబాద్ (29,187), నిజామాబాద్ (26,241), చిత్తూరు (28,147), మహబూబ్‌నగర్ (27,959), కర్నూలు (29,362), తలసరి ఆదాయాల్లో వెనుకబడి పోయాయి. దీనిని బట్టి తలసరి ఆదాయాల్లో శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, కర్నూలు, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలు వెనుకబడి ఉన్నాయని గుర్తించాల్సి ఉంటుంది.

### ముక్కలవుతున్న కమతాలు :

రాష్ట్రంలో వ్యవసాయ కమతాల విచ్ఛిన్నం యుధేచ్ఛగా సాగుతున్నట్లు 2000-2001, 2005-06 గణాంకాలను పరిశీలిస్తే తేటతెల్ల అవుతుంది. 2001 సంవత్సరం రాష్ట్రంలో వ్యవసాయ కమతాలు 115.31 లక్షలు ఉంటే ఇప్పుడు వాటి సంఖ్య 120.45 లక్షలకు పెరిగింది. అలాగే తలసరి కమతం విస్తీర్ణం 1.25 హెక్టార్లు నుంచి 1.20 హెక్టార్లకు పడిపోయింది. పెద్ద కమతాల సంఖ్య 66 వేల నుంచి 56 వేలకు పడిపోయింది. మధ్యస్థాయి కమతాల సంఖ్య 5.01 లక్షల నుంచి 4.87 లక్షలకు పడిపోయింది. అయితే సన్నకారు రైతుల సంఖ్య 70.23 లక్షల నుంచి 74.18 లక్షలకు పెరిగింది. చిన్న కమతాల సంఖ్య 25.18 లక్షల నుంచి 26.39 లక్షలకు పెరిగింది. సెమిమీడియం వ్యవసాయ కమతాల సంఖ్య 14.23 లక్షల నుంచి 14.44 లక్షలకు చేరింది. దీనిని బట్టి రాష్ట్రంలో చిన్న సన్నకారు రైతుల సంఖ్య పెరుగుతున్నట్లు, భూమి పెద్ద కమతాల నుంచి చిన్న కమతాలవైపు మళ్లుతున్నట్లు చెప్పవచ్చు.

### పెరుగుతున్న ఎరువుల వినియోగం:

రాష్ట్రంలో ఎరువుల వినియోగం క్రమంగా పెరుగుతుంది. 2009-10లో 32.74 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించినట్లు సర్వే పేర్కొన్నది. అంతకుముందు సంవత్సరం ఈ వినియోగం 30.70 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. 2005-06 సంవత్సరం నుంచి క్రమాభివృద్ధి కన్పిస్తున్నది. రాష్ట్రం మొత్తం మీద సాధారణ వర్షపాతం కంటే ఈశాన్య రుతుపవనాలు 27 శాతం, నైరుతి రుతుపవనాలు 17 శాతం తక్కువగా ఉన్నవి. కోస్తా ఆంధ్రలో ఈసారి -25 శాతం వర్షపాతం నమోదు అయింది. రాయలసీమలో -11, తెలంగాణాలో -10శాతం వర్షపాతం నమోదు అయింది.

### రాష్ట్రం అప్పు రూ. 1,22,830 కోట్లు:

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిర్వహించేందుకు ప్రపంచబ్యాంక్, ఇతర సంస్థల నుంచి తెస్తున్న అప్పులు తడిసి మోపెడవుతున్నాయి. బడ్జెట్ గణాంకాల ప్రకారం రాష్ట్రంపై ప్రస్తుతం రూ. 1,22,830 కోట్ల అప్పు ఉంది. ఆర్థిక సర్వే విశ్లేషణ ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా 8.40 కోట్లు. అంటే ఒక్కో పౌరుడిపై ఉన్న అప్పు రూ. 14,622.65. ఈ లెక్కన నలుగురు సభ్యులు గల ఒక కుటుంబంపై రూ. 58,490 రుణం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖ 'సామాజిక ఆర్థిక సర్వే, పేరుతో జిల్లాల అభివృద్ధిపై గణాంకాలను ప్రకటించింది. ప్రాంతీయ అసమానతలు, వెనుక బాటుతనంపై వాదాలు, ప్రతివాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సర్వేకు ప్రాధాన్యం ఏర్పడింది. సర్వే ప్రకారం 2007-08 ఆర్థిక సంవత్సరంలో ఆయా జిల్లాల వార్షిక తలసరి ఆదాయం (రూపాయల్లో), స్థూల జిల్లా ఉత్పత్తి (రూ.కోట్లలో) ఇలా ఉన్నాయి.

| జిల్లా | తలసరి ఆదాయం | ర్యాంకు | స్థూలఉత్పత్తి | ర్యాంకు |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | 51,856 | 1 | 25,272 | 1 |
| విశాఖపట్నం | 51,146 | 2 | 24,837 | 2 |
| కడప | 46,305 | 3 | 14,293 | 8 |
| రంగారెడ్డి | 43,400 | 4 | 21,552 | 3 |
| మెదక్ | 42,052 | 5 | 14,154 | 9 |
| కృష్ణా | 41,139 | 6 | 20,696 | 4 |
| ఖమ్మం | 37,194 | 7 | 11,442 | 17 |
| ప.గోదావరి | 36,898 | 8 | 16,302 | 7 |
| తూ.గోదావరి | 36,335 | 9 | 20,635 | 5 |
| ప్రకాశం | 35,472 | 10 | 12,534 | 14 |
| నెల్లూరు | 34,442 | 11 | 10,835 | 18 |
| నల్గొండ | 34,138 | 12 | 13,210 | 12 |
| కరీంనగర్ | 33,844 | 13 | 14,081 | 10 |
| గుంటూర్ | 32,277 | 14 | 16,452 | 6 |
| అనంతపూర్ | 32,255 | 15 | 13,804 | 11 |
| కర్నూలు | 29,362 | 16 | 12,315 | 15 |
| ఆదిలాబాద్ | 29,187 | 17 | 8786 | 20 |
| చిత్తూరు | 28,147 | 18 | 12,604 | 13 |
| మహబూబ్‌నగర్ | 27,959 | 19 | 11,530 | 16 |
| వరంగల్ | 26,306 | 20 | 10,185 | 19 |
| నిజామాబాద్ | 26,241 | 21 | 7409 | 21 |
| విజయనగరం | 25,498 | 22 | 6503 | 23 |
| శ్రీకాకుళం | 24,298 | 23 | 7115 | 22 |

ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా ఆర్థిక మాంద్యం నెలకొన్నప్పటికీ రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. ఈ పెరుగుదల జాతీయ తలసరి ఆదాయం కంటే అధికంగా ఉండటం విశేషం. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం శాసనసభకు సమర్పించిన 'సామాజిక ఆర్థిక సర్వే' నివేదికలో స్పష్టం చేసింది. ఆర్థిక మాంద్యంలోనూ వ్యవసాయం, పరిశ్రమలు, సర్వీసుల రంగం పెరుగుదలను నమోదు చేశామని వెల్లడించింది. 2008-09 ఆర్థిక సంవత్సరం సత్వర అంచనాల (క్విక్ ఎస్టిమేట్స్) ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం సగటు 40,902 రూపాయలు కాగా, అంతకుముందు సంవత్సరంలో ఆదాయం 35,600 రూపాయలు మాత్రమే. ప్రజల తలసరి ఆదాయం పెరుగుదల 14.89 శాతంగా నమోదు అయింది. తలసరి ఆదాయం 2007-08 ఆర్థిక సంవత్సరం ప్రొవిజనల్‌గా హైదరాబాద్ జిల్లాలో 51,856 రూపాయలతో ప్రథమ స్థానంలో, విశాఖపట్టణం 51,146 రూపాయలతో రెండోస్థానం, కడప 46,305 రూ పాయలతో మూడోస్థానంలో ఉంది. 2004-09 మధ్యకాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలంగా పుంజుకున్నట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ 'సామాజిక ఆర్థిక సర్వే'లో స్పష్టం చేసింది. 9.07 శాతం బ్రహ్మాండమైన పెరుగుదల నమోదైంది. ధరల విషయానికి వస్తే బియ్యం, కందిపప్పు, మిర్చి, ఉల్లిపాయల ధరలు 12.44 శాతం (ఏప్రిల్-సెప్టెంబర్ 09) పెరిగితే వేరుశెనగ నూనె, చింతపండు ధరలు తగ్గినట్లు పేర్కొనడం విశేషం. ఆర్థిక మాంద్యం పర్యాటక రంగానికి పెద్దగా ఇబ్బందులు సృష్టించలేదని నివేదిక వెల్లడిస్తోంది. 2008-09 సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం దాదాపు రెండున్నర లక్షల పర్యాటకులు పెరుగుతుండగా ఆదాయం రూ. ఎనిమిది కోట్లు అధికంగా రానుంది.

## దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు

| | |
|---|---|
| జాతీయస్థాయిలో పట్టణాల్లో | : 25.7 శాతం |
| రాష్ట్ర స్థాయిలో పట్టణాల్లో | : 28 శాతం |
| జాతీయస్థాయిలో గ్రామాల్లో | : 28.3 శాతం |
| రాష్ట్ర స్థాయిలో గ్రామాల్లో | : 11.2 శాతం |
| 1991 నుంచి ప్రతిపాదిత పరిశ్రమలు | : 6,689 |
| ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలు | : 2,931 |
| ప్రతిపాదిత పెట్టుబడులు | : రూ. 4.37 లక్షల కోట్లు |
| ఇంతవరకు వచ్చిన పెట్టుబడులు | : రూ. 54,786 కోట్లు |
| విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు | : రూ. 16,178 కోట్లు |
| మొత్తం రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు | : 29 |
| లాభాలు గడిస్తున్నవి | : 18 |
| రాష్ట్రంలో రేషన్‌కార్డులు | : 2.33 కోట్లు |
| తెల్లరేషన్ కార్డులు | : 1.87 కోట్లు |
| గులాబీ కార్డులు | : 29.50 లక్షలు |
| అంత్యోదయ అన్న యోజన | : 15.58 లక్షలు |
| అన్నపూర్ణ కార్డులు | : 93 వేలు |

## భూగర్భ జలాలు

| | |
|---|---|
| అతి వినియోగం జరిగిన మండలాలు | : 138 |
| సమస్యాత్మక మండలాలు | : 89 |
| సెమీ క్రిటికల్ | : 175 |

## ఆయుర్ధాయం

| | |
|---|---|
| జాతీయస్థాయిలో పురుషులు | : 65.8 సం. |
| రాష్ట్రంలో పురుషులు | : 65.4 సం. |

| | |
|---|---|
| జాతీయస్థాయిలో మహిళలు | : 68.1 సం. |
| రాష్ట్రంలో మహిళలు | : 69.4 సం. |

## రాష్ట్ర స్థూల ఉత్పత్తి (2008-09)

| | |
|---|---|
| సేవల రంగం | : 50.95 శాతం |
| వ్యవసాయం | : 24.13 శాతం |
| పరిశ్రమల రంగం | : 24.92 శాతం |
| సాఫ్ట్‌వేర్ ఎగమతులు | : రూ. 32,509 కోట్లు |
| ఆహార ధాన్యాల ఉత్పత్తి | : 204 లక్షల టన్నులు |
| వ్యవసాయ తిరోగమనం | : 1.80 శాతం |

## సర్వే హైలెట్స్:

- గత అయిదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పురోగమించింది. 2004-05,2008-09 మధ్యకాలంలో జాతీయ ఆర్థిక వృద్ధి 8.49 శాతం ఉండగా రాష్ట్రం 9.07 శాతం వృద్ధి రేటు సాధించింది.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జిఎస్‌డీపి)లో రూ. 2,51,431 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం రూ. 2,39,372 కోట్లే. ఇందులో 5.04 శాతం వృద్ధి రేటు నమోదైంది.
- ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి రేటు 1.20, 0.22, 9.58 శాతం నమోదైంది.
- వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి ఆరునెలల్లో జిఎస్‌డిపి 7.28 శాతానికి పెరగవచ్చని అంచనా. గతేడాది జాతీయ స్థాయిలో ఈ రేటు 6.99 శాతం నమోదైంది.
- తలసారి ఆదాయం ఈ ఏడాది రూ. 40,902గా నమోదు కావచ్చని అంచనా. గతేడాది ఈ మొత్తం రూ. 35,600కు పరిమితమైంది. ఇందులో 14.89 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఇదే కాలానికి జాతీయ స్థాయిలో తలసరి ఆదాయం రూ. 37,490 ఉండవచ్చని అంచనా.
- గతేడాది ఖరీఫ్ సీజన్‌లో 42.73లక్షల హెక్టార్లలో పంట దిగుబడి సాధించింది. అకాల వర్షాలు, వైపరీత్యాల గతంలో కంటే ఈ సారి పంట విస్తీర్ణం తగ్గవచ్చని అంచనా. ఉత్పత్తి అంచనా కూడా 105.62 కంటే తగ్గుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.
- ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 67.41 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. గతేడాది ఈ సంఖ్య 62.85 కే పరిమితమైంది. ఇందులో 7.3 శాతం వృద్ధి రేటు కనిపించింది.
- జలయజ్ఞం, చిన్ననీటి పారుదల కింద 2004-05 నుంచి 2008-09 మధ్యకాలంలో కొత్తగా 19.96 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. అలాగే 3.08 లక్షల ఎకరాలను స్థిరీకరించారు.
- పంట బీమా పథకం కింద ఖరీఫ్ సీజన్‌లో గుంటూరు జిల్లాలో ఎండు మిరపకాయలు, రబీ సీజన్ కింద కడప, అదిలాబాద్, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ధనియాల పంటకు బీమా కల్పించారు.
- గత ఆర్థిక సంవత్సరంలో గనులు, భూగర్భ వనరుల శాఖ 1754.51 కోట్లను సాధించింది. ఈ సారి సెప్టెంబర్ నాటికి 836.66 కోట్లను ఆర్జించింది.
- ఐటి రంగంలో రికార్డుస్థాయిలో ఎగుమతులు నమోదయ్యాయి. ఈ రంగంలో రాష్ట్రం 24.5 శాతం వృద్ధి సాధించింది. 2008-09 ఆర్థిక సంవత్సరంలో ఐటి రంగం రూ. 32,509 కోట్ల టర్నోవర్ సాధించింది. ఇతర రాష్ట్రాల ఐటి ఎగుమతులతో పోల్చుకుంటే మన రాష్ట్రమే 52.09 శాతం వృద్ధి నమోదు చేసింది.
- రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 26.81 లక్షల మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు.నెట్‌వర్క్ అసుపత్రుల ద్వారా 15,353 వైద్య శిబిరాలు నిర్వహించారు. 7.2లక్షల మందికి చికిత్సలు జరిగాయి. 4.94 లక్షల మంది రోగులు చికిత్స పొందుతున్నారు. దీనికోసం రూ. 147.56 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది.
- డాక్టర్ వైఎస్ఆర్ అభయహస్తం పథకం కింద 41 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వారికోసం 15 కోట్లను కేటాయించింది. గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం 44.37 లక్షల నివాసాలను నిర్మించింది. ఇందులో 40.69 లక్షల గృహాలు గ్రామీణ ప్రాంతాల్లోనివి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 119.08 లక్షల జాబ్ కార్డులను అందజేసింది. 15.64 లక్షల కుటుంబాలు వంద రోజుల పని దినాలను పూర్తి చేశాయి. 73.41 కోట్ల పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గతేడాది నవంబర్ వరకు 66,36 లక్షల మేర పింఛన్లను మంజూరు చేసింది. భ్రూణ హత్యలు 52 తగ్గాయి. గతేడాది ఈ సంఖ్య 54 ఉండేది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (ప్రస్తుత ధరలలో) (రూ.కోట్లలో)

| వ.సంఖ్య | పరిశ్రమ | 2001-02 | 2002-03 | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 (R) | 2007-08(P) | 2008-09(Q) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** | **10** |
| **1** | వ్యవసాయం, అడవులు, మత్స్య పరిశ్రమ | | | | | | | | |
| 1.1 A | వ్యవసాయం | 26984 | 22613 | 29282 | 31168 | 35170 | 38826 | 52397 | 64502 |
| 1.1 B | పశుసంపద | 11001 | 12761 | 13925 | 15500 | 17157 | 18355 | 20776 | 23834 |
| 1.2 | అడవులు | 1432 | 1502 | 1564 | 1648 | 1718 | 1789 | 1833 | 2000 |
| 1.3 | మత్స్యసంపద | 5028 | 6250 | 6475 | 6397 | 6769 | 7141 | 8128 | 9076 |
| | ప్రాథమికరంగం | **44444** | **43125** | **51246** | **54712** | **60814** | **66112** | **83126** | **99412** |
| **2** | మైనింగ్ అండ్ క్వారీయింగ్ | 4730 | 5220 | 5509 | 6235 | 7606 | 12014 | 13963 | 13011 |
| **3** | **తయారీరంగం** | | | | | | | | |
| 3.1 | రిజిస్టర్డ్ | 12872 | 14426 | 16281 | 18958 | 20460 | 23729 | 27068 | 29016 |
| 3.2 | అన్ రిజిస్టర్డ్ | 5191 | 5766 | 6666 | 7370 | 8193 | 9250 | 10332 | 11487 |
| **4** | ఎలక్ట్రిసిటీ, గ్యాస్&వాటర్ సప్లయ్ | 3599 | 4902 | 4925 | 5310 | 5852 | 6274 | 8352 | 8897 |
| **5** | నిర్మాణ రంగం | 9204 | 9489 | 10739 | 14388 | 19462 | 24765 | 29535 | 35106 |
| | ద్వితీయ రంగం | **35595** | **39803** | **44119** | **52261** | **61573** | **76032** | **89250** | **97517** |
| **6** | వాణిజ్యం, హోటల్ రంగం | 20979 | 22402 | 25746 | 28255 | 32434 | 37273 | 44298 | 51152 |
| **7** | **రవాణా, కమ్యూనికేషన్స్** | | | | | | | | |
| 7.1 | రైల్వేస్ | 2154 | 2425 | 2619 | 2949 | 3253 | 3161 | 3642 | 4017 |
| 7.2 | ఇతర రవాణా & స్టోరేజ్ | 6933 | 7698 | 9133 | 10164 | 11548 | 113501 | 15672 | 18684 |
| 7.3 | కమ్యూనికేషన్స్ | 2847 | 3099 | 3622 | 4220 | 5120 | 4992 | 5751 | 6700 |
| **8** | ఇన్సూరెన్స్, రియల్ఎస్టేట్ & బిజినెస్ సర్వీసెస్ | | | | | | | | |
| 8.1 | బ్యాంకింగ్ & ఇన్సూరెన్స్ | 7627 | 8697 | 9589 | 9992 | 10253 | 12463 | 14133 | 16860 |
| 8.2 | రియల్ఎస్టేట్ | 13314 | 144834 | 16679 | 18926 | 21624 | 25325 | 29112 | 33586 |
| **9** | **కమ్యూనిటీ, సోషల్ & పర్సనల్ సర్వీసెస్** | | | | | | | | |
| 9.1 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ | 7620 | 8250 | 8822 | 9755 | 10170 | 12136 | 13683 | 16277 |
| 9.2 | ఇతర సర్వీసులు | 15197 | 16763 | 18441 | 20568 | 22894 | 26292 | 27882 | 33142 |
| | తృతీయ రంగం | **76671** | **84168** | **94652** | **104830** | **117296** | **135142** | **154172** | **180418** |
| | రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి | **156711** | **167096** | **190017** | **211802** | **239683** | **277286** | **326547** | **377346** |

(P: Provisional , Q: Quick, A; Advance)

**మూలం :** డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ స్టాటిస్టిక్స్

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి

| వ.సంఖ్య | పరిశ్రమ | 2001-02 | 2002-03 | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 (R) | 2007-08(P) | 2008-09(Q) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | **వ్యవసాయం, అడవులు, మత్స్య పరిశ్రమ** | | | | | | | | |
| 1.1 A | వ్యవసాయం | -4.71 | -16.20 | 29.49 | 6.44 | 12.84 | 10.40 | 34.95 | 23.10 |
| 1.1 B | పశుసంపద | 18.79 | 16.00 | 9.12 | 11.31 | 10.69 | 6.98 | 13.14 | 14.77 |
| 1.2 | అడవులు | -2.24 | 4.91 | 4.10 | 5.37 | 4.28 | 4.16 | 2.43 | 9.10 |
| 1.3 | మత్స్యసంపద | 20.35 | 24.30 | 3.61 | -1.21 | 5.81 | 5.50 | 13.82 | 11.66 |
| | ప్రాథమికరంగం | 2.83 | -2.97 | 18.83 | 6.76 | 11.15 | 8.71 | 25.74 | 19.59 |
| 2 | మైనింగ్ అండ్ క్వారీయింగ్ | 13.45 | 10.37 | 5.53 | 13.19 | 21.98 | 57.95 | 16.23 | -6.82 |
| 3 | **తయారీరంగం** | | | | | | | | |
| 3.1 | రిజిస్టర్డ్ | 14.36 | 12.07 | 12.86 | 16.44 | 7.92 | 15.98 | 14.07 | 7.20 |
| 3.2 | అన్ రిజిస్టర్డ్ | -0.42 | 11.08 | 15.61 | 10.57 | 11.16 | 12.91 | 11.69 | 11.18 |
| 4 | ఎలక్ట్రిసిటీ, గ్యాస్&వాటర్ సప్లయ్ | -10.99 | 36.23 | 0.46 | 7.82 | 10.22 | 7.21 | 33.11 | 6.53 |
| 5 | నిర్మాణ రంగం | 11.64 | 3.09 | 13.17 | 33.98 | 35.27 | 27.25 | 19.26 | 18.86 |
| | ద్వితీయ రంగం | 8.11 | 11.82 | 10.84 | 18.45 | 17.82 | 23.48 | 17.38 | 9.26 |
| 6 | వాణిజ్యం, హోటల్ రంగం | 8.52 | 6.78 | 14.93 | 9.74 | 14.79 | 14.92 | 18.85 | 15.47 |
| 7 | **రవాణా, కమ్యూనికేషన్స్** | | | | | | | | |
| 7.1 | రైల్వేస్ | 8.51 | 12.57 | 8.01 | 12.59 | 10.31 | -2.83 | 15.20 | 10.30 |
| 7.2 | ఇతర రవాణా & స్టోరేజ్ | 12.13 | 11.03 | 18.64 | 11.28 | 13.62 | 16.91 | 16.09 | 19.22 |
| 7.3 | కమ్యూనికేషన్స్ | 32.48 | 8.86 | 16.87 | 16.53 | 21.33 | -2.51 | 15.20 | 16.50 |
| 8 | ఇన్సూరెన్స్, రియల్ఎస్టేట్ & బిజినెస్ సర్వీసెస్ | | | | | | | | |
| 8.1 | బ్యాంకింగ్ & ఇన్సూరెన్స్ | 28.18 | 14.02 | 10.26 | 4.20 | 2.61 | 21.56 | 13.40 | 19.30 |
| 8.2 | రియల్ఎస్టేట్ | 12.26 | 11.42 | 12.44 | 13.47 | 14.25 | 17.11 | 14.95 | 15.37 |
| 9 | **కమ్యూనిటీ, సోషల్ & పర్సనల్ సర్వీసెస్** | | | | | | | | |
| 9.1 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ | 4.93 | 8.27 | 6.93 | 10.57 | 4.26 | 19.33 | 12.75 | 18.96 |
| 9.2 | ఇతర సర్వీసులు | 9.67 | 10.30 | 10.01 | 11.54 | 11.31 | 14.84 | 6.05 | 18.87 |
| | తృతీయ రంగం | 11.80 | 9.78 | 12.46 | 10.75 | 11.89 | 15.21 | 14.08 | 17.02 |
| | రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి | 8.28 | 6.63 | 13.72 | 11.47 | 13.16 | 15.69 | 17.77 | 15.56 |

(P: Provisional , Q: Quick, A; Advance )

**మూలం : డైరెక్ట్ రేట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ స్టాటస్టిక్స్**

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి ( 1999-2000 స్థిర ధరలలో) (రూ.కోట్లలో)

| వ.సంఖ్య | పరిశ్రమ | **2001-02** | **2002-03** | **2003-04** | **2004-05** | **2005-06** | **2006-07 (R)** | **2007-08(P)** | **2008-09(Q)** |
|---|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** | **10** |
| **1** | వ్యవసాయం, అడవులు, మత్స్య పరిశ్రమ | | | | | | | | |
| 1.1 A | వ్యవసాయం | 25859 | 20545 | 25463 | 26834 | 29953 | 31173 | 37727 | 37050 |
| 1.1 B | పశుసంపద | 10365 | 11694 | 12500 | 13189 | 13949 | 13982 | 15318 | 16371 |
| 1.2 | అడవులు | 1394 | 1399 | 1393 | 1417 | 1433 | 1457 | 1424 | 1443 |
| 1.3 | మత్స్యసంపద | 3751 | 4520 | 4580 | 4449 | 4610 | 4697 | 5492 | 5816 |
| | ప్రాథమికరంగం | **45678** | **42956** | **43936** | **45889** | **49945** | **51309** | **59962** | **60680** |
| **2** | మైనింగ్ అండ్ క్వారీయింగ్ | 4309 | 4798 | 4996 | 5291 | 5873 | 8995 | 9743 | 8448 |
| **3** | **తయారీరంగం** | | | | | | | | |
| 3.1 | రిజిస్టర్డ్ | 11868 | 12956 | 13817 | 15006 | 15853 | 17894 | 19301 | 19399 |
| 3.2 | అన్ రిజిస్టర్డ్ | 5004 | 5348 | 5999 | 6344 | 6840 | 7384 | 7894 | 8199 |
| **4** | ఎలక్ట్రిసిటీ, గ్యాస్&వాటర్ సప్లయ్ | 3286 | 4238 | 4070 | 4269 | 4521 | 4554 | 5740 | 5491 |
| **5** | నిర్మాణ రంగం | 8853 | 9468 | 8985 | 115766 | 15014 | 17772 | 19834 | 21112 |
| | ద్వితీయ రంగం | **29011** | **32009** | **37867** | **42487** | **48102** | **56599** | **62511** | **62649** |
| **6** | వాణిజ్యం, హోటల్ రంగం | 19370 | 20062 | 22136 | 23445 | 25901 | 28474 | 31282 | 33314 |
| **7** | **రవాణా, కమ్యూనికేషన్స్** | | | | | | | | |
| 7.1 | రైల్వేస్ | 2103 | 2277 | 2390 | 2563 | 2779 | 2856 | 3210 | 3486 |
| 7.2 | ఇతర రవాణా & స్టోరేజ్ | 6403 | 6797 | 7737 | 8397 | 9217 | 10115 | 11034 | 11866 |
| 7.3 | కమ్యూనికేషన్స్ | 3020 | 3679 | 4416 | 5446 | 7031 | 8759 | 9845 | 12375 |
| **8** | ఇన్సూరెన్స్, రియల్ఎస్టేట్ & బిజినెస్ సర్వీసెస్ | | | | | | | | |
| 8.1 | బ్యాంకింగ్ & ఇన్సూరెన్స్ | 6897 | 7558 | 7672 | 8331 | 9080 | 11235 | 12549 | 14294 |
| 8.2 | రియల్ ఎస్టేట్ | 11908 | 12769 | 13673 | 14747 | 16126 | 18263 | 19890 | 21419 |
| **9** | **కమ్యూనిటీ, సోషల్ & పర్సనల్ సర్వీసెస్** | | | | | | | | |
| 9.1 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ | 7032 | 7386 | 7602 | 8110 | 8066 | 8971 | 9508 | 10382 |
| 9.2 | ఇతర సర్వీసులు | 14122 | 14787 | 15656 | 16965 | 18191 | 19559 | 19581 | 20966 |
| | తృతీయ రంగం | **70854** | **75316** | **81282** | **88003** | **96390** | **108232** | **116900** | **128102** |
| | రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి | **145185** | **149142** | **163085** | **176379** | **194437** | **216140** | **239372** | **251431** |

(P: Provisional , Q: Quick, A; Advance)

**మూలం :** డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ స్టాటిస్టిక్స్

## ఆంధ్రప్రదేశ్ జిఎస్‌డిపి & ఇండియా జిడిపి
## (ప్రస్తుత, స్థిరధరలలో) (రూ.కోట్లలో)

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | | | ఇండియా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ప్రస్తుత ధరలు | వృద్ధిరేటు(%) | స్థిరధరలు | వృద్ధిరేటు(%) | ప్రస్తుత ధరలు | వృద్ధిరేటు(%) | స్థిరధరలు | వృద్ధిరేటు(%) |
| 2000-2001 | 144723 | 12.37 | 139312 | 8.16 | 1925016 | 7.75 | 1864300 | 4.35 |
| 2001-2002 | 156711 | 8.28 | 145185 | 4.22 | 2097726 | 8.97 | 1972605 | 5.81 |
| 2002-2003 | 167096 | 6.63 | 149142 | 2.73 | 2261415 | 7.80 | 2048287 | 3.84 |
| 2003-2004 | 190017 | 13.72 | 163085 | 9.35 | 2538170 | 12.24 | 2222759 | 8.52 |
| 2004-2005 | 211802 | 11.47 | 176379 | 8.15 | 2877701 | 13.38 | 2388768 | 7.47 |
| 2005-2006 | 239682 | 13.16 | 194437 | 10.24 | 3282385 | 14.06 | 2616101 | 9.52 |
| 2006-2007 (R) | 277286 | 15.69 | 216140 | 11.16 | 3779384 | 15.14 | 2871120 | 9.75 |
| 2007-2008 (P) | 326547 | 17.77 | 239372 | 10.75 | 4320893 | 14.33 | 3129717 | 9.01 |
| 2008-2009 (Q) | 377346 | 15.56 | 251431 | 5.04 | 4933183 | 14.17 | 3339375 | 6.70 |

(P: Provisional , Q: Quick, A: Advance)

మూలం : డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ స్టాటిస్టిక్స్

## ఆంధ్రప్రదేశ్ , ఇండియా తలసరి ఆదాయం (రూపాయలలో)
## (ప్రస్తుత, స్థిరధరలలో)

| సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ | | | | ఇండియా | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | ప్రస్తుత ధరలు | వృద్ధిరేటు(%) | స్థిరధరలు | వృద్ధిరేటు(%) | ప్రస్తుత ధరలు | వృద్ధిరేటు(%) | స్థిరధరలు | వృద్ధిరేటు(%) |
| 2000-2001 | 17195 | 11.46 | 16574 | 7.44 | 16688 | 5.08 | 16173 | 1.84 |
| 2001-2002 | 18573 | 8.02 | 17213 | 3.86 | 17782 | 6.56 | 16769 | 3.69 |
| 2002-2003 | 19434 | 4.64 | 17340 | 0.74 | 18885 | 6.20 | 17109 | 2.03 |
| 2003-2004 | 21931 | 12.85 | 18819 | 8.53 | 20871 | 10.52 | 18301 | 6.97 |
| 2004-2005 | 23925 | 9.09 | 19963 | 6.08 | 23198 | 11.15 | 19331 | 5.63 |
| 2005-2006 | 26662 | 11.44 | 21728 | 8.84 | 26003 | 12.09 | 20868 | 7.95 |
| 2006-2007 (R) | 30439 | 14.17 | 23898 | 9.99 | 29524 | 13.54 | 22580 | 8.20 |
| 2007-2008 (P) | 35600 | 16.96 | 26229 | 9.75 | 33283 | 12.73 | 24295 | 7.60 |
| 2008-2009 (Q) | 40902 | 14.89 | 27362 | 4.32 | 37490 | 12.64 | 25494 | 4.94 |

(P: Provisional , Q: Quick, A: Advance)

మూలం: డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ స్టాటిస్టిక్స్

## రాష్ట్ర సొంత పన్నుల ఆదాయం (రూ.కోట్లలో)

| Sl.No. | Tax/Revenue | 1998-99 | 1999-00 | 2000-01 | 2001-02 | 2002-03 | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 (RE) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
